శనివారం 24-6-2023

సత్యమేవ జయతే


సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+4 వెల: ₹ 5.50


సంపుటి: 16
సంచిక: 93

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'నేను కలలుగన్న మరో ప్రపంచానికి మహిళలే మూలస్తంభాలు'

IF IT'S A HOME IT'S GOT TO BE APARNA



For more details please scan this QR-Code

73370 02022 / 70953 33335

sales@aparnaconstructions.com I www.aparnaconstructions.com

*Conditions Apply. All norms, requirements pertaining to environment, fire services, rules and regulations have been adhered to while designing Aparna Amaravati One. This ad is conceptual and not a legal offering for Sale/Agreement.

AP RERA Reg. No.: P07110030185

AP CRDA APPROVED

Project financed by & mortgaged to ICICI Bank

Join us on:

ఆల్కహాల్, స్మోకింగ్, డ్రగ్స్‌లాంటి దురలవాట్లకు బానిసలై చీకటి నింపుకుంటున్న కుటుంబాలు ఎన్నో. వీటినుంచి బయట పడాలంటే ఏం చేయాలి?! ఈ వ్యసనం కుటుంబాలలో రేపుతున్న చిచ్చును ఆర్పేదెలా?! పరువు పోతుందనే భయంతో సమాజంలో దాక్కుంటున్న మనుషుల్లో ధైర్యం నింపేదెలా?! సమస్యను దాచిపెడితే పెంచి పోషించినట్టే. అందుకే, మనం మాట్లాడుకోవాల్సిందే వ్యసనంపై పోరాడటానికి.

వ్యసనం వ్యక్తిని, ఇంటిని, సమాజాన్ని పతనం వైపు నడిపిస్తుంది. పరువు అని భయపడకుండా సరైన మార్గాన్ని వెతుకుదాం. అందుకు తగిన సమాచారాన్ని ప్రతివారం మీ ముందుకు తీసుకువస్తున్నాం. ఈవారం మద్యపానంపై...



ప్రతీకాత్మక చిత్రం

* మనం మాట్లాడుకోవాల్సిందే!

వ్యసనంపై పోరాటం

సమస్యను ఎదుర్కొంటున్న ఒక కుటుంబ కథనం,,,

‘బాబూ.. ఏమీ అనుకోకుండా ఈ బ్రాండ్ లిక్కర్ తెచ్చిపెట్టగలవా?!’ అపార్ట్‌మెంట్ పైఫ్లోర్ నుంచి దిగుతున్న ఓ అపరిచిత అబ్బాయిని పిలిచి అడిగింది శారద (పేరుమార్చడమైనది). ఆ అబ్బాయి ఆమెను ఎగాదిగా చూశాడు. పక్కపోర్షన్ వాళ్లు చూస్తే ఏమనుకుంటారో అనే భయంతో.. ‘మా వారికి డ్రింక్ చేసే అలవాటుంది. ఎంతకీ మార్చుకోవడం లేదు. ఆయన్ని బయటకు వెళ్లనివ్వడం లేదు. నేనుగా ఆ వైన్ షాప్‌కి వెళ్లలేను. అందుకే అడుగుతున్నాను’ అంది బతిమాలుతున్నట్టుగా.

‘ఓ.. అలాగే తెచ్చిస్తాను’ అని డబ్బులు తీసుకొని వెళ్లిపోయాడు.

అతను తెచ్చిన బాటిల్‌ను ఎవరూ గమనించట్లేదని నిర్ధారించుకుని, థాంక్స్ చెప్పి లోపలికి తీసుకెళ్లింది.

కొన్నాళ్లుగా ఈ సమస్య కారణంగా నరకం చూస్తోంది శారద.

•••

శారద ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్. భర్తది కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగం. ఇద్దరు పిల్లలు. చుట్టుపక్కల వారిలో గౌరవ మర్యాదలకు లోటు లేని కుటుంబం. ‘వాళ్లకేం.. ఇద్దరూ సంపాదిస్తున్నారు. చిన్న కుటుంబం చింతల్లేవు’ అంటుంటారు. నలుగురిలో ఎంతో గొప్పగా ఉండే తమ కుటుంబం నేడు దిగజారిపోయిన పరిస్థితి చూస్తూ కొన్నాళ్లుగా కంటిమీద కునుకు లేకుండా గడిపేస్తోంది.

మొదట్లో పార్టీలకు వెళ్లినప్పుడు కొద్దికొద్దిగా డ్రింక్ చేసేవాడు శారద భర్త.

వద్దని వారిస్తే ‘డ్రింక్ అనేది ఒక పార్టీ కల్చర్, నలుగురిలో కలుపుగోలుగా ఉండాలంటే ఇలాంటివి పట్టించుకోవద్ద’ని చెప్పేవాడు.

‘నిజమే, కదా! దాదాపుగా చుట్టూ అందరూ అలాగే ఉన్నారు’ అనుకుంది శారద.

పిల్లల చిన్నప్పుడు తక్కువగానే ఉన్న ఈ డ్రింక్ అలవాటు, ఇప్పుడు వారికీ అన్నీ తెలిసే వయసు వచ్చేసరికి పెరిగింది.

పార్టీల నుంచి అలవాటు రోజూ రాత్రిపూట తీసుకోవడం, ఆ తర్వాత పగటికి కూడా మారింది. అదేమంటే, ఆరోగ్యంగా ఉండాలంటే ఆ మాత్రం తప్పదని కొన్నాళ్లు, బాధగా ఉందని, ఆనందంగా ఉందని, ఈ మాత్రమైనా ఉంటున్నాను కదా!’ అంటూ ఏదో ఒక వంకన తాగడం పెరిగింది.

పగటిపూట తాగి కాలేజీకి వెళితే, యాజమాన్యం డిస్మిస్ చేసింది. దీంతో జాబ్ పోయిందనే ఆలోచన, డిప్రెషన్‌తో ఇంకా తాగడం పెరిగింది.

తాగి బయటకు వెళ్లినా, ఆ మత్తులో ఎవరితోనైనా గొడవ పెట్టుకున్నా నలుగురిలో పరువు పోతుందని, తనే మందుబాటిళ్లు ఇంటికి తెచ్చిస్తాను, ఎక్కడకూ వెళ్లద్దు అని బతిమాలడం మొదలుపెట్టింది.

•••

ఇద్దరిలో ఒకరి సంపాదన ఎలాగూ పోయింది. తన ఒక్కదాని సంపాదనతో ఇల్లు, పిల్లల ఫీజులు నెట్టుకొస్తోంది. దానికితోడు మందుకు కూడా డబ్బులు ఖర్చు పెట్టాలంటే కష్టంగా ఉంటుంది. కానీ, తప్పడం లేదు. పైగా, రోజు రోజూ భర్త ఆరోగ్య పరిస్థితి ఏమౌతుందో అని ఆందోళన పెరుగుతోంది.

•••

కొన్నాళ్లుగా బంధుమిత్రుల వేడుకలు, పార్టీలకు వెళ్లడం బాగా తగ్గించేసింది. అదేమని అడిగితే ముఖ్యమైన పని ఉందని తప్పించుకుని తిరుగుతుంది. ఒక విధంగా స్వీయ సామాజిక బహిష్కరణకు గురైంది.

•••

పార్టీ ఉందని చెప్పి వెళ్లిన పెద్దబ్బాయి ఇంకా ఇంటికి రాకపోవడంతో ఆందోళన పడిపోయింది శారద. వచ్చాక వాడిని గమనిస్తే మందు వాసన వస్తోంది. అదేమని నిలదీస్తే.. ‘డాడీని ఏమీ అనవు. పైగా నువ్వే మందు తెప్పించి ఇస్తావు. నన్ను మాత్రం ఎందుకు తిడుతున్నావు!’ అని ఎదురు తిరిగాడు. ఆ మాటలతో తల తిరిగిపోయింది శారదకు. ఇంట్లో అందరివైపు బిక్కుబిక్కుమని చిన్నకొడుకు చూసే చూపులు ఆమెను పూర్తి అగాధంలోకి తోసేసినట్టుగా అనిపించాయి.

ఇలాంటి బయటికి చెప్పుకోలేని గాథలు మన చుట్టూ ఉన్నవారిలో ఎన్నో ఉన్నాయి.

– నిర్మలారెడ్డి

ఇది ఒక జబ్బు అని గుర్తించాలి

నియంత్రణ కోల్పోవడం వ్యసనం ప్రధాన లక్షణం. నూటికి నూరుపాళ్లు నయం అవడం ఉండదు కానీ, నియంత్రణ కోల్పోకుండా చికిత్స చేయవచ్చు. మన మెదడు గుర్తించడం, గుర్తుపెట్టుకోవడం, గుర్తుచేయడం అనే మూడు విధాలుగా పనిచేస్తుంది. బ్రెయిన్‌లో డోపమైన్ కెమికల్ ఉంటుంది. మిగతా సమయాల్లో కంటే తాగినప్పుడు డోపమైన్ రసాయనాలు ఎక్కువ రిలీజ్ అవడంతో ఆనందం అధికంగా ఉంటుంది అనుకుంటారు. మత్తు దిగాక మళ్లీ మామూలే అవుతుంది. అందుకే, ఆ మందు మళ్లీ మళ్లీ తీసుకోవాలని, మోతాదు ఇంకా పెంచమనే బ్రెయిన్ సూచనల ప్రకారం మనిషి నడుచుకుంటాడు. అందుకే, మొదట్లో తక్కువ తాగే వారు కొన్నాళ్లకు డోసు పెంచుతూ ఉంటారు. తాగడానికి ఏవో కారణాలు చెబుతున్నారంటే సమస్య ఉందని అర్థం చేసుకోవాలి. నిపుణుల సూచనలు తీసుకోవాలి.



– డాక్టర్ గిడియన్, డి-అడిక్షన్ థెరపిస్ట్, లివింగ్ సోబర్, హైదరాబాద్

ఆశలు పెంచుతోంది..

చదువు ఉండి, నలుగురిలో ఎలా మెలగాలో తెలిసిన మేమే ఇలాంటి సమస్యతో బాధపడుతుంటే దీని తీవ్రత సమాజంలో ఎంత ఉందో అర్థమవుతుంది. ఒక తల్లిగా నా పిల్లలకు చెప్పలేక, టీచర్‌గా స్కూల్లో పిల్లలకు ఏ మంచీ బోధించలేక జీవితం శూన్యంగా అనిపించేది. ఓ రోజు నా ఫ్రెండ్‌తో చెప్పాక సమస్యకు పరిష్కారం దొరికింది. థెరపిస్ట్‌లను కలిసి, అడిక్షన్ నుంచి నా కుటుంబాన్ని కాపాడుకోవాలని కృషి చేస్తున్నాను. ఇప్పుడు నా కుటుంబంలో వచ్చిన మార్పు భవిష్యత్తుపైన ఆశలు పెంచుతోంది.

– శారద, బాధితురాలు

కుటుంబమంతా కలిసి...

బయట మద్యం అందుబాటులో ఉంటుంది కాబట్టి, వీళ్లు తాగుతున్నారు అని చాలామంది కంప్లైంట్ చేస్తుంటారు. ఉదయం లేచిన దగ్గర నుంచి మన చుట్టూ మంచీ–చెడు అంశాలు ప్రతి దానిలోనూ చూస్తుంటాం. దేనిని మనం ఏ విధంగా తీసుకోవాలో మన మెదడు చేసే పనితీరును బట్టి ఉంటుంది. లోపం ఎక్కడ ఉందో గుర్తించి, దానికి విరుగుడు ఏంటా.. అని ఆలోచించడం మన ముందున్న అసలు కర్తవ్యం.

- కుటుంబం అంతా వ్యసనంపై పోరాటానికి సిద్ధం అన్నట్టుగా ఉండాలి.
- చుట్టుపక్కల వాళ్లు ఏమనుకుంటారో, బంధుమిత్రుల్లో పరువు పోతుందేమో అనే ఆలోచనకు తావివ్వకుండా ఈ సమస్య గురించి నలుగురితో చర్చించాలి.
- అపార్ట్‌మెంట్, కాలనీ, సొసైటీ మీటింగ్స్ సమయాల్లో ‘మద్యం అలవాటు’ తప్పనిసరి టాపిక్ అయి ఉండాలి. సమస్య పరిష్కారానికి ఏం చేయాలి అనే ఆలోచనలు పంచుకోవాలి.



- మద్యం తాగినప్పుడు బాగుంటుందనే ఆలోచన రావడమే సరైనది కాదు. ఇలాంటప్పుడు తమ ఆలోచనల్లోనే తేడాలు వస్తున్నట్టు గుర్తించి, ఇంట్లో వారికి చెప్పి, నిపుణుల సలహా తీసుకోవడం, కంట్రోలింగ్ పవర్‌ని పెంచుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- ‘కుటుంబంలో ఉన్న అందరూ (పిల్లలు – పెద్దలు) క్రమశిక్షణ పాటించాలి..’ అనే కఠిన నిర్ణయాన్ని అమలు చేయాల్సిందే.
- ఇంట్లో ఎవరైనా మద్యం తాగుతున్నారు అంటే మొదట్లోనే అలెర్ట్ చేయాలి. కొన్నిసార్లు మాత్రమే కదా, వాళ్లే మారుతారులే అనే ఆలోచనా ధోరణిని దరి చేరనీయకూడదు. సమస్య పెరిగాక తగ్గిద్దామనుకుంటే ‘అలవాటు’ కుటుంబంలోని మిగతా వ్యక్తులపై దాడి చేయడానికి వెనకాడనీయదు. మద్యం తెచ్చుకోవడానికి డబ్బు లేకపోతే ఇంట్లో దొంగతనాలు చేయడం, వస్తువులను అమ్మడం, చావడం, చంపడం .. వంటి నేరాలకు దారులు తెరుస్తుంది. అందుకే, సమస్యను పెంచనీయకూడదు.
- సమస్య గుర్తించిన వెంటనే ఫ్యామిలీ కౌన్సెలింగ్ తీసుకోవడం, నిపుణుల సలహాలు పాటించడం అత్యవసరం.

డి-అడిక్షన్ సెంటర్‌లో...

ఏ కారణం చేత తాగుతున్నారో వారి ట్రిగ్గర్ పాయింట్స్ గుర్తించి సమస్యను తగ్గించే ప్రయత్నం చేస్తారు. దీనితోపాటు మోటివేషనల్ థెరపీ, బిహేవియరల్ థెరపీ, పర్సనాలటీ డెవలప్‌మెంట్‌కి ఏవి అవసరమో అందుకు తగిన కౌన్సెలింగ్ చేస్తారు. మద్యం తాగాలనే క్రేవింగ్ కలగనివ్వకుండా ప్రయత్నిస్తారు. నమ్మకాలు, ఆలోచనా విధానాలు సవ్యంగా సాగేందుకు ప్రయత్నిస్తారు.

బ్యూటిప్స్ / హెయిర్ కేర్

ఇలా కడగండి.. అలా పెరుగుతుంది

కప్పునీళ్లల్లో టేబుల్ స్పూను టీ పొడి, టేబుల్ స్పూను మెంతులు వేసి ఐదు నిమిషాలు మరిగించాలి. మరిగిన నీటిని వడగట్టి పిప్పి తీసేయాలి. మిగిలిన నీటిలో రోజూ వాడే షాంపుని వేసి కలపాలి. ఈ మిశ్రమంతో తలస్నానం చేస్తే జుట్టు ఒత్తుగా పెరగడంతోపాటు సిల్కీగా మెరిసిపోతుంది.



కిచెన్ టిప్స్

మార్కెట్లో దొరికే డిష్‌వాష్ బార్‌లు, లిక్విడ్‌లు మన చేతులకు హాని చేస్తాయి. రసాయనాలతో తయారయ్యే ఈ వాష్ బార్లు మన చర్మంలోని తేమని హరించి వేసి వివిధరకాల చర్మ సమస్యలకు దారి తీస్తాయి. అందువల్ల వీటికి ప్రత్యామ్నాయంగా గంజినీళ్లు, బేకింగ్ సోడా, నిమ్మరసాన్ని గిన్నెలు తోమడానికి వాడుకోవచ్చు. అవేంటో చూద్దాం...



- వెనిగర్‌లో పదినిమిషాలు గిన్నెలను నానబెట్టి తరువాత కొబ్బరిపీచుతో బేకింగ్ సోడాని అద్దుకుని తోమితే చక్కగా శుభ్రపడతాయి.
- గంజినీళ్లలో బేకింగ్ సోడా వేసి పదినిమిషాలు ఉంచాలి. తరువాత ఈ నీటితో గిన్నెలను తోమితే మురికితోపాటు, జిడ్డు కూడా పూర్తిగా పోతుంది.
- బేకింగ్ సోడాలో నిమ్మరసం కలిపి గిన్నెలు తోమితే జిడ్డు, వాసన వదిలి చక్కగా శుభ్రపడతాయి.

వేదిక

ఆత్మవిశ్వాసం-ఆనందం-అందం

అందాల పోటీల గురించి ఉండే సంప్రదాయ ఆలోచనలను బ్రేక్ చేసింది మిసెస్ ఇండియా ఎంప్రెస్ ఆఫ్ ది నేషన్. పుణెలో జరిగిన ఈ అందాల పోటీలలో డెబ్బై సంవత్సరాల బామ్మలు కూడా పాల్గొన్నారు. ఎంతో ఆత్మవిశ్వాసాన్ని బహుమానంగా గెలుచుకున్నారు....



అభిలాష చహాలియ



ఎలిట్ కేటగిరీ (50 సంవత్సరాల పైన): ఫస్ట్ రన్నరప్: సీమా సిన్హా, విన్నర్: సుజాతా శర్మ, సెకండ్ రన్నరప్: కకోలి ఘోష్



గోల్డ్ కేటగిరీ (39-49 సంవత్సరాల మధ్య): సెకండ్ రన్నరప్: రక్షా కర్వ, విన్నర్: ఆపేక్షా దబ్రాల్, ఫస్ట్ రన్నరప్: డా. మృణాళిని భరద్వాజ్



సిల్వర్ కేటగిరీ (21-38 సంవత్సరాల మధ్య): ఫస్ట్ రన్నరప్: అభిలాష చహాలియ, విన్నర్: ప్రియాంక గడియ, సెకండ్ రన్నరప్: డా. నేహా సల్గావ్‌కర్

‘ఏజ్ ఈజ్ జస్ట్ ఏ నంబర్’ అనేది ‘మిసెస్ ఇండియా ఎంప్రెస్ ఆఫ్ ది నేషన్–2023 (సీజన్4) నినాదం. సిల్వర్, గోల్డ్, ఎలిట్ విభాగాలలో 21 నుంచి 70 ఏళ్ల వయసు ఉన్న మహిళలు పాల్గొన్నారు. ర్యాంప్‌పై నడిచి ప్రేక్షకులను హుషారెత్తించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో పాటు సినీ నటులు, గత పోటీల విజేతలు కూడా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రతి విభాగంలో ‘టాప్ 3’ని ఎంపిక చేశారు.

సిల్వర్ కేటగిరి (21 నుంచి 38 సంవత్సరాలు)లో పుణెకు చెందిన ప్రియాంక గడియ, ఆ తరువాత స్థానంలో దిల్లీకి చెందిన అభిలాష చహాలియ, గోవాకు చెందిన డా. నేహా ప్రభు సల్గావ్‌కర్ నిలిచారు. గోల్డ్ కేటగిరి (39 నుంచి 49 సంవత్సరాలు)లో భోపాల్‌కు చెందిన అపేక్ష దబ్రాల్, ఆ తరువాత స్థానంలో పుణెకు చెందిన డా. మృణాళిని భరద్వాజ్, ముంబైకి చెందిన రక్షా కర్వ నిలిచారు. ఎలిట్ కేటగిరీ (50 సంవత్సరాల పైన) బెంగళూరుకు చెందిన సుజాత శర్మ, ఆ తరువాత స్థానంలో దిల్లీకి చెందిన సీమా సిన్హా, కోల్‌కత్తాకు చెందిన కకోలి ఘోష్ నిలిచారు.

సిల్వర్ కేటగిరీ విజేతలలో ఒకరైన అభిలాష చహాలియ వృత్తిరీత్యా న్యాయవాది.

‘వివాహం తరువాత మనలోని కలలను పక్కన పెట్టడం సరికాదు’ అంటుంది.

అభిలాషకు చిన్నప్పటి నుంచి లైట్లు, కెమెరాలతో కూడిన గ్లామర్ ఇండస్ట్రీ అంటే ఇష్టం. అయితే చదువు, కెరీర్, పెళ్లి వల్ల తనకు ఇష్టమైన రంగానికి దూరం కావాల్సి వచ్చింది. గ్లామర్ ఇండస్ట్రీపై తన ఇష్టం, కలలు మాత్రం చెక్కుచెదరలేదు. 37 సంవత్సరాల వయసులో ‘మిసెస్ ఇండియా ఎంప్రెస్ ఆఫ్ ది నేషన్’లో పాల్గొనడం, ర్యాంప్ వాక్ చేయడం తనకు చెప్పలేనంత సంతోషాన్ని ఇచ్చింది.

‘ఆలస్యం అయితేనేం! చిన్నప్పటి కలను నెరవేర్చుకున్నాను’ అనే సంతోషం అభిలాష మాటల్లో కనిపిస్తుంది.

ఇద్దరు పిల్లలకు తల్లి అయిన అభిలాష...

‘చిన్నప్పటి కల నెరవేరడం కంటే గొప్ప సంతోషం ఏముంటుంది. కన్న కలను గుండెలో సజీవంగా ఉంచుకోగలిగితే అది నెరవేరడం అసాధ్యం కాదు. కుటుంబసభ్యులు నాకు ప్రోత్సాహం ఇచ్చి ముందుకు నడిపించారు. ఏమనుకుంటారో అనే సందేహం వదిలేయండి. మనసులో ఉన్న మాట నిస్సంకోచంగా బయటపెట్టండి చాలు. కుటుంబసభ్యుల ప్రోత్సాహం మనలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది’ అంటుంది అభిలాష.

‘పదిమందిలో గుర్తింపు అనేది ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఆత్మవిశ్వాసం ఆనందాన్ని ఇస్తుంది. ఆనందం అందాన్నిస్తుంది’ అంటుంది ఎలిట్ కేటగిరి విజేతలలో ఒకరైన కోల్‌కత్తాకు చెందిన కకోలీ ఘోష్.

‘మనకు ఉండే బరువు బాధ్యతల వల్ల మనసులోని కలలను సాకారం చేసుకోవడం అసాధ్యమేమో అనిపిస్తుంది. కానీ ఇది నిజం కాదు. సాధించాలి అని గట్టిగా అనుకుంటే అసాధ్యమైనది లేదు. నా కలను సాకారం చేసుకున్నాను అనే సంతోషాన్ని మాటల్లో చెప్పలేం’ అంటుంది గోల్డ్ కేటగిరిలో విజేత అయిన భోపాల్‌కు చెందిన అపేక్ష దబ్రాల్.

‘విజేతల కళ్లలో కనిపించిన సంతోషం, ఆత్మవిశ్వాసం వారికి మాత్రమే పరిమితం కావు. ఎంతోమందికి స్ఫూర్తి ఇచ్చి తమ కలను సాకారం చేసుకోవడానికి ముందుకు నడిపిస్తాయి’ అంటుంది ఈ కార్యక్రమ అతిథుల్లో ఒకరైన నటి నీలమ్ కొఠారి.

మ్యాంగో మ్యాన్

**ఒకే మామిడి చెట్టుకు 300 కాయలు కాస్తాయి.
అయితే ఆ కాయలు ఒక్కోటి ఒక్కో రకం.
ఒక కొమ్మకు రసాలైతే ఒక కొమ్మకు తోతాపురి..
ఇలా ప్రపంచంలో ఏ చెట్టూ కాయదు.
దీనిని సాధ్యం చేసి ‘మ్యాంగో మేన్ ఆఫ్ ఇండియా’గా పేరు పొందాడు లక్నోకు చెందిన కలీముల్లా ఖాన్.
జీవితం మొత్తాన్ని మామిడి సాగుకు అంకితం చేసిన కలీముల్లా మామిడి తోట ఒక దర్శనీయ స్థలం.**



కలీముల్లా ఖాన్

‘ప్రపంచంలో మామిడి పండు అంత అందమైన పండు మరొకటి లేదు’ అంటారు కలీముల్లా ఖాన్. ఆయనికిప్పుడు 80 దాటాయి. లక్నో నుంచి ముప్పై కిలోమీటర్ల దూరంలో ఉండే మలిహాబాద్‌లో ఆయన మామిడి ఉద్యానవనం ఉంది. ‘ఇది ప్రపంచ మామిడి చెట్లకు కాలేజీ లాంటిది. ఎవరైనా మామిడి పండ్ల గురించి ఇక్కడ చదవాల్సిందే’ అంటాడాయన.

మలిహాబాద్ ఉత్తరప్రదేశ్‌లో మామిడితోటలకు ప్రసిద్ధి. కలీముల్లా కుటుంబం కూడా మామిడి తోటల పెంపకంలో తాత తండ్రుల కాలం నుంచి ఉంది. ‘నేను సెవెన్త్ ఫెయిల్ అయ్యాను. మా ఊళ్లో పిల్లల్ని ఇళ్ల నుంచి కూడా బయటకు రానీయరు తల్లిదండ్రులు. అలా పెరిగాను. కొన్నాళ్లు ఆ పనీ ఈ పనీ చేసి మామిడి నర్సరీలో పని చేయడం మొదలుపెట్టాను. నాకు 18 ఏళ్ల వయసులో అంటు కట్టి మొదటి మామిడి మొక్కను నాటాను. కాని ఆ రోజు నుంచి భారీ వర్షం. దేవునికి ఇష్టం లేదనుకున్నాను. ఆ మొక్క బతకలేదు. కాని అంటు కట్టే విధానంతో కొత్త కొత్త మామిడి రకాలు సృష్టించాలన్న నా పిచ్చి పోలేదు. 1970లో నా పెళ్లయ్యింది. అప్పుడే ఈ మామిడి తోటలో ప్రయోగాలు మొదలెట్టాను’ అంటాడాయన.

ఒకేచెట్టుకు 315 రకాలు

ఒకేచెట్టు కొమ్మలకు రకరకాల పండ్ల అంటు కడుతూ చెట్టును విస్తరించడమే కాదు, దాని ప్రతికొమ్మకూ కొత్తరకం కాయలను సృష్టించాడు కలీముల్లా. ‘ఇన్ని రకాల కాయలు ఒకే చెట్టుకు కాసినప్పుడు మనుషులందరూ ఒకే రీతిన ఎందుకు కలిసి ఉండకూడదు’ అని ప్రశ్నిస్తాడాయన. ‘నేను సృష్టించిన ఒకరకం కాలాపహాడ్ పండును జుర్రుకుంటే మూడు రకాల రుచులు వస్తుంది’ అంటాడాయన. కొన్ని రకాల అంటు మామిళ్లకు కలీముల్లా ‘అమితాబ్’, ‘సచిన్’, ‘నమో’ అనే పేర్లు పెట్టాడు. కరోనాలో సేవచేసి మరణించిన డాక్టర్లకు నివాళిగా ఒక మామిడి రకాన్ని సృష్టించి ‘డాక్టర్’వెరైటీ అని నామకరణం చేశాడు.



కలీముల్లాకు 2008లో పద్మశ్రీ వచ్చింది. ఇప్పటికి ప్రపంచ వ్యాప్తంగా నాకు 400 అవార్డులు ఉద్యానవన విభాగంలో వచ్చాయి. చాలా వాటిని మా పిల్లలు వెళ్లి తీసుకొస్తుంటారు అంటాడాయన. ‘నాకు మన దేశం అంటే ప్రేమ. అమెరికా నుంచి చాలామంది వచ్చి నా విధానాలు తెలుసుకుని వెళ్లారు. మన దేశం వాళ్లే నా వల్ల ఎక్కువ ప్రయోజనం పొందడం లేదని అనిపిస్తోంది. నా జ్ఞానాన్ని నా వాళ్లకు పంచాలనే నా తపన అని భావోద్వేగంతో అంటాడు కలీముల్లా.


‘మా తోటకు రండి. మామిడి తినిపోండి’ అని సదా ఆహ్వానిస్తుంటాడాయన.

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+4 వెల: ₹ 5.50
సంపుటి: 16
సంచిక: 93
శనివారం 24-6-2023
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'


పుజారాపై వేటు.. యశస్వికి చోటు
వెస్టిండీస్‌తో సిరీస్‌కు భారత టెస్ట్ జట్టును ప్రకటించిన బీసీసీఐ - 11లో


మేడిన్ ఇండియా ఈ-చిప్
ఈ చిప్‌లు 2024 చివరికి మార్కెట్లోకి.. కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ - 11లో


130 కోట్ల మందికి మధుమేహం
ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య 2050కి 130 కోట్లకు చేరనుందని లాన్‌సెట్ పత్రిక వెల్లడించింది.
వివరాలు 6లో ▸


'బయోమెట్రిక్' హాజరు
ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానంలో ఉద్యోగుల హాజరును నమోదు చేయాలని కేంద్రం అన్ని శాఖలను ఆదేశించింది.
వివరాలు 6లో ▸


ప్రయాణం..విషాదాంతం
టైటానిక్ వైపుగా నీటి అడుగుకు ప్రయాణం ప్రారంభించిన కొద్దిసేపటికే 'టైటాన్' బద్దలై పోయిందని అమెరికా కోస్ట్‌గార్డ్ తెలిపింది.
వివరాలు 6లో ▸


'మార్పులకు' ప్రజల ఆమోదం
ఆర్టికల్ 370 రద్దు అనంతర మార్పులను జమ్మూకశ్మీర్ ప్రజలు ఆమోదించారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు.
వివరాలు 6లో ▸

ఉద్యమంగా 'జగనన్న సురక్ష'

కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తూ సీఎం వైఎస్ జగన్

- పేదలకు మేలు చేయడమే లక్ష్యం
- ప్రతి ఇంటికీ వెళ్లి సమస్యలు అడుగుతున్న తొలి ప్రభుత్వమిదే
- పేదలపై ఇలా మమకారం చూపిస్తున్న ప్రభుత్వం బహుశా ఎక్కడా ఉండదు
- ఇప్పటికే 99% మంది అర్హులకు లబ్ధి
- మిగిలిన వారికీ న్యాయం చేస్తాం
- అర్హులై ఉండి ఫలానా సేవ అంద లేదన్న పరిస్థితి ఉండకూడదు
- అందుకే జల్లెడ పట్టి మరీ అర్హులను గుర్తించి లబ్ధి చేకూరుస్తున్నాం
- 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో నెల పాటు కార్యక్రమం
- నాడు ఏ పని కావాలన్నా లంచాలు, అవినీతి, వాళ్ల చుట్టూ ప్రదక్షిణలు
- నేడు ప్రజల చెంతకే 600 రకాల సేవలు.. డీబీటీ ద్వారా రూ.2.16 లక్షల కోట్లు జమ
- ప్రతిపక్షాలకు అజెండా కరువు



> పేదవాడు ఎలా ఉన్నా ఏ ఒక్కరూ పట్టించుకోని పరిస్థితులు పోయి.. ప్రతి పేదవాడికి మంచి జరగాలన్న తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేస్తున్నాం. ఇలాంటి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడా ఉండదు. రాష్ట్రంలో 99 శాతానికిపైగా అర్హులందరికీ పథకాలు అందుతున్న పరిస్థితి ఉంది. అయితే సాంకేతిక కారణాలో, మరే ఇతర కారణాల వల్లో మిగతా ఒక్క శాతం మంది కూడా మిగిలిపోకూడదన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా, దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నాం.
> - ముఖ్యమంత్రి వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: పేదలకు మేలు చేసేందుకు 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ఉద్యమంగా నిర్వహిస్తున్నామని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. దేశ చరిత్రలో ప్రతి ఇంటికీ వెళ్లి.. ఏమైనా సమస్యలున్నాయా అని అడుగుతున్న తొలి ప్రభుత్వం ఇదేనని స్పష్టం చేశారు. పేదల పట్ల ఇంతగా ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వం.. ఇంతగా మమకారం చూపిస్తున్న ప్రభుత్వం బహుశా ఎక్కడా ఉండకపోవచ్చని చెప్పారు. అర్హులైన ఏ ఒక్కరూ కూడా ఫలానా సేవలు, ఫలానా పథకం లబ్ధి అందలేదని చెప్పే అవకాశం ఉండకూడని విధంగా సమస్యలు పరిష్కరించాలన్నదే ధ్యేయమని పునరుద్ఘాటించారు. అందులో భాగంగానే జల్లెడ పట్టి.. అర్హులను గుర్తించి, పథకాలే కాదు వారికి కావలసిన డాక్యుమెంటేషన్లను కూడా ఈ కార్యక్రమంలో ఇస్తారని తెలిపారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం 'జగనన్న సురక్ష'ను శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి
మిగతా 2వ పేజీలో ▶


వైట్‌హౌస్‌లో ఇచ్చిన విందులో బైడెన్, మోదీ

భారత్ అభివృద్ధే ప్రపంచాభివృద్ధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టీకరణ

- ఉగ్రవాదాన్ని కఠినంగా అణచివేయాల్సిందే
- భారత్‌కు అమెరికా అత్యంత కీలకమైన రక్షణ భాగస్వామి
- వైవిధ్యం.. భారత్‌లో ఒక సహజ జీవన విధానం
- దేశంలో సాంకేతిక విప్లవం
- డిజిటల్ చెల్లింపుల్లో శరవేగంగా అభివృద్ధి
- అమెరికా కాంగ్రెస్‌లో మోదీ

6లో

ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. భారతదేశ అభివృద్ధిని తెలుసుకోవాలని, అక్కడి ప్రజాస్వామ్యాన్ని, వైవిధ్యాన్ని అర్థం చేసు కోవాలని అందరూ కోరుకుంటున్నారని చెప్పారు. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందన్నారు. భారత్ అభివృద్ధి చెందితే మొత్తం ప్రపంచం అభివృద్ధి చెందుతుందన్నారు. భూగోళంపై ఆరింట ఒక వంతు జనాభా భారత్‌లోనే ఉందన్న సంగతి మర్చిపోవద్దని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్‌లో మోదీ ప్రసంగించారు.

న్యూస్‌రీల్

పశు బీమా ఇస్తున్నా 'బాదుడే'నా!?


ఫ్యాక్ట్ చెక్

మూగ జీవాల ఆరోగ్య పరిరక్షణకు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోంది. రామోజీరావు వాస్తవాలకు ముసుగేసి 'ఈనాడు'లో ప్రభుత్వంపై అవాస్తవాలను ప్రచురించారు.
వివరాలు 9లో ▸

టెన్త్ 'సప్లిమెంటరీ' ఫలితాలు విడుదల



టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి. ఫలితాల్లో 63.10% ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో బాలురు 59.32%, బాలికలు 68.48% మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 91.21 శాతం మంది పాసయ్యారు.
వివరాలు 3లో ▸

వైఎస్సార్ జిల్లాలో సాహితీ సౌరభాలు



వైఎస్సార్ జిల్లాకు చెందిన ఇద్దరు రచయితలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు లభించాయి. యువ, బాల సాహిత్య పురస్కారాల విభాగాల్లో తెలుగు భాషకు సంబంధించి పులివెందులకు చెందిన తక్కెడశిల జానీకి, ప్రొద్దుటూరుకు చెందిన చదువుల బాబుకు పురస్కారాలు వరించాయి.
వివరాలు 12లో ▸

19 పార్టీలకు 'స్థానిక' ఎన్నికల్లో రిజర్వు గుర్తులు



రాష్ట్రంలో స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలకు మొత్తం 19 రాజకీయ పార్టీలకు గుర్తులు కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. జనసేనకి రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీ విత్ రిజర్వ్‌డ్ సింబల్ గుర్తిస్తున్నట్టు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొంది.
వివరాలు 9లో ▸

ఒప్పంద పత్రాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఈటీఎస్ ప్రతినిధులు


సర్కారు బడిలో 'టోఫెల్' ట్రైనింగ్

- అంతర్జాతీయ సంస్థ 'ఈటీఎస్'తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం..
- 3వ తరగతి నుంచే శిక్షణ ఇచ్చేలా సన్నద్ధం
- ప్రైమరీ, జూనియర్ విభాగాల్లో పరీక్షలు
- ప్లస్1, ప్లస్ 2కి కూడా విస్తరించాలని సీఎం ఆదేశం.. జూలై నాటికి 50 శాతం తరగతి గదులు డిజిటలైజేషన్
- డిసెంబర్ నాటికి మొత్తం డిజిటలైజేషన్
- 8వ తరగతి విద్యార్థులకు డిసెంబరు 21న మళ్లీ ట్యాబ్‌ల పంపిణీ

2లో



ఇదండీ సంగతి


సిమ్లా తరువాత ఓసారి ఊటీలో మరోసారి గోవాలో పెట్టుకుందాం ఆహ్లాదంగా ఉంటుంది!

అయితే కాకినాడ.. లేదంటే పిఠాపురం



- తేల్చుకుందామంటూ పవన్‌కళ్యాణ్‌కు లేఖ రాసిన ముద్రగడ
- సందిగ్ధంలో ఉన్న నన్ను యుద్ధానికి సిద్ధం చేసినందుకు సంతోషం
- మీరు సినిమాల్లోనే హీరో.. రాజకీయాల్లో కాదు.. కత్తిపూడిలో మీ కాళ్లు మొక్క లేదనే నన్ను తిడుతున్నారా?
- కాపులపై మాట్లాడే నైతిక హక్కు మీకెక్కడిది? ఏనాడైనా ఆలోచించారా?

8లో

కర్ణుడిలా కావొద్దు!



- పవన్ కళ్యాణ్‌కు పోసాని హితవు
- కాపుల మధ్య నిలబడి కాపు నాయకుడిపైనే దూషణలా?
- మీ కులాన్ని, నాయకుడిని మీరే తిడుతుంటే సీఎం అయ్యేదెప్పుడు?
- ముద్రగడ గొప్పతనం గురించి కాస్త వెనక్కి వెళ్లి తెలుసుకోండి
- రంగా చావుకు కారకులను అధికారంలోకి తీసుకొస్తానంటావా?

- వివరాలు 8లో

కేపీ చౌదరి డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలు



- రిమాండ్ రిపోర్టులో పలువురు ప్రముఖుల పేర్లు
- డ్రగ్స్ సరఫరా చేశానని చౌదరి అంగీకారం

8లో

కలసికట్టుగా పోరుబాట

- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 17 పార్టీలు ఉమ్మడిగా పోటీ.. పట్నాలో విపక్ష సమావేశంలో ముందడుగు
- వచ్చే నెల సిమ్లాలో జరిగే సమావేశంలో ఉమ్మడి కార్యాచరణ
- బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామన్న నితీశ్ కుమార్

6లో



క్లుప్తంగా...

గవర్నర్‌తో సుప్రీంకోర్టు న్యాయమూర్తి మిశ్రా భేటీ



గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా

సాక్షి, అమరావతి: గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా శుక్రవారం భేటీ అయ్యారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.

ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కాంట్రాక్ట్ లెక్చరర్లతో సజ్జల

సాక్షి, అమరావతి: ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. తాడేపల్లిలోని సజ్జల రామకృష్ణారెడ్డి క్యాంప్ కార్యాలయం వద్ద రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన కాంట్రాక్ట్ లెక్చరర్లు శుక్రవారం ఆయన్ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. తమను రెగ్యులరైజ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సజ్జల మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్‌కు సంబంధించి ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉద్యోగులకు ప్రయోజనాలు కల్పించే విషయంలో సీఎం జగన్ రాజీపడొద్దంటున్నారని తెలిపారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను అధికారులు సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి మేలైన నిర్ణయం తీసుకునేందుకు సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తామన్నారు. కాంట్రాక్టు లెక్చరర్ల సంఘ నేతలు కె.శ్రీనివాస్, రత్నకుమారి, దీప, సురేష్ పాల్గొన్నారు.

సర్కారు బడిలో 'టోఫెల్' ట్రైనింగ్

అంతర్జాతీయ సంస్థ 'ఈటీఎస్'తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ప్రపంచ స్థాయికి ఎదిగేలా అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నట్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెప్పారు. విద్యారంగంలో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులను చేపట్టిన నేపథ్యంలో పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను 'టోఫెల్' పరీక్షకు సన్నద్ధం చేస్తూ ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సర్వీసెస్ (ఈటీఎస్)తో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఒప్పందం చేసుకుంది. సీఎం జగన్ సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో 'ఈటీఎస్' ఇండియా చీఫ్ రెవెన్యూ ఆఫీసర్ లెజో సామ్ ఊమెన్, సర్వశిక్ష అభియాన్ రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, మిడ్ డే మీల్స్ డైరెక్టర్ నిధి మీనా, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ఈటీఎస్ అసెస్మెంట్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రుయి ఫెరీరా, డేనియల్, యూఫిఎస్ లెర్నింగ్ సహ వ్యవస్థాపకుడు అమిత్ కపూర్, చీఫ్ గ్రోత్ ఆఫీసర్ కపిల్, వైస్ ప్రెసిడెంట్ డిజిటల్ సేల్స్ ఇండియా కే-12 రాజీవ్ రజ్దాన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అట్టడుగు వర్గాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యారంగంలో తమ ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను పరిశీలించాలని ఈటీఎస్ బృందాన్ని ఆహ్వానించారు. సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..

డిసెంబరు 21న మళ్లీ ట్యాబ్‌లు

రాష్ట్రంలో 6వ తరగతి, ఆపై తరగతులకు సంబంధించి మొత్తం 63 వేల తరగతి గదులకు గాను 30,230 క్లాస్ రూమ్‌లు అంటే 50 శాతం జూలై చివరి నాటికి డిజిటలైజ్ చేస్తున్నాం. మిగిలిన వాటిని డిసెంబరు నాటికి సిద్ధం చేస్తాం. 8వ తరగతిలోకి అడుగు పెడుతున్న ప్రతి విద్యార్థికి ట్యాబ్‌లు పంపిణీ చేశాం. ఈ ఏడాది డిసెంబరు 21న మళ్లీ ట్యాబ్‌ల పంపిణీ చేపడతాం. బైజూస్ సంస్థతో చేసుకున్న ఒప్పందం ప్రకారం విద్యార్థులకు ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో కూడా కంటెంట్‌ను అందుబాటులో ఉంచుతున్నాం. 1 నుంచి 9వ తరగతి వరకు ద్విభాషా (బైలింగ్యువల్) పాఠ్యపుస్తకాలను సరఫరా చేశాం. వచ్చే ఏడాది 10వ తరగతికి కూడా ద్విభాషా పుస్తకాలను అందిస్తాం. టెన్త్ విద్యార్థులు 2025లో సీబీఎస్ఈ పరీక్షలకు ఇంగ్లిష్ మీడియంలో హాజరవుతారు.

మానవ వనరులపై పెట్టుబడి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నాం. దాదాపు 45 వేల ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాడు - నేడు ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. తొలిదశలో ఇప్పటికే 15,750కిపైగా స్కూళ్లను అభివృద్ధి చేయగా డిసెంబరు నాటికి మరో 16 వేలకు పైగా స్కూళ్లలో రెండో దశ పనులు కూడా పూర్తవుతాయి. వచ్చే ఏడాది మిగిలిన స్కూళ్లలో పనులు చేపడతాం. విద్యార్థులకు అత్యుత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో ప్రతి విద్యార్థికి ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీని ఉచితంగా అందిస్తున్నాం. వీటికి అదనంగా ఇప్పుడు టోఫెల్ ప్రైమరీ, టోఫెల్ జూనియర్, టోఫెల్ సీనియర్ పరీక్షలను కూడా ప్రవేశపెడుతున్నాం. ఇది మంచి మార్పులకు దారితీస్తుంది. ఇదంతా మానవ వనరులపై పెడుతున్న పెట్టుబడిగా భావిస్తున్నాం. కచ్చితంగా ఈ కార్యక్రమం ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుంది.



ఈటీఎస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

> మనం ఏ కార్యక్రమం తలపెట్టినా పేద వర్గాలను దృష్టిలో పెట్టుకోవాలి. వారి పట్ల సహృదయంతో పని చేయాలి. వారి జీవితాల్లో మార్పు తేవడం దేవుడి దృష్టిలో గొప్ప సేవ చేసినట్లే. ఇదొక సవాల్‌తో కూడుకున్న కార్యక్రమం. టోఫెల్ శిక్షణను కేవలం జూనియర్ స్థాయికే పరిమితం చేయకుండా ప్లస్ వన్, ప్లస్ టూ (ఇంటర్) వరకూ విస్తరించాలి. 11, 12వ తరగతులు పూర్తి చేసిన తర్వాత అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సుల కోసం విద్యార్థులు విదేశాలకు వెళ్తుంటారు. అందుకే జూనియర్ లెవెల్‌తో ఆపేయకుండా సీనియర్ లెవెల్ వరకూ విస్తరించాలి.
>
> - ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ఒప్పందంలో ముఖ్యాంశాలు..

- టోఫెల్ పరీక్షలు నిర్వహించే అంతర్జాతీయ సంస్థ ఈటీఎస్‌తో ఒక రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఒప్పందం చేసుకోవడం ఇదే ప్రథమం.
- ఈ ఒప్పందం ద్వారా అమెరికన్, యూరోపియన్ ఉచ్చారణలో పిల్లల నైపుణ్యాలను పెంపొందిస్తారు.
- విదేశీ యాసను అర్థం చేసుకోవడమే కాకుండా విద్యార్థులు చక్కగా మాట్లాడేలా శిక్షణ ఇస్తారు.
- 3, 4వ తరగతి పిల్లలకు విద్యా సంవత్సరం చివరలో మార్చిలో సర్టిఫైడ్ సన్నాహక పరీక్ష నిర్వహిస్తారు.
- 5వ తరగతి పిల్లలకు అక్టోబరులో మరో సన్నాహక పరీక్ష అనంతరం మార్చిలో తుది పరీక్ష టోఫెల్ ప్రైమరీని నిర్వహిస్తారు.
- 6 - 8వ తరగతి విద్యార్థులకు విద్యా సంవత్సరం చివరిలో సర్టిఫైడ్ సన్నాహక పరీక్ష ఉంటుంది.
- 9వ తరగతి విద్యార్థులకు అక్టోబరులో మరో సర్టిఫైడ్ సన్నాహక పరీక్ష నిర్వహిస్తారు. తుది పరీక్ష టోఫెల్ జూనియర్ విద్యా సంవత్సరం చివరిలో జరుగుతుంది.
- 10వ తరగతి విద్యార్థులకు టోఫెల్ జూనియర్ స్పీకింగ్ టెస్ట్ నిర్వహిస్తారు.
- పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయడంలో భాగంగా 3 - 5 తరగతుల వారికి వారానికి మూడుసార్లు గంట సేపు స్మార్ట్ టీవీల ద్వారా ఆడియో, వీడియో కంటెంట్‌ను వినిపిస్తారు.
- 6 - 10వ తరగతి పిల్లలకు ఐఎఫ్‌పీల ద్వారా వారానికి మూడుసార్లు వీడియోలు ప్రదర్శిస్తారు.
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 30 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతారు.
- అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు చదివే స్కూళ్లలో ఇంగ్లిష్ టీచర్లను మెరుగైన శిక్షణ, అవగాహన కోసం అమెరికాలోని ప్రిన్స్‌టన్‌కు మూడు రోజులపాటు పంపిస్తారు.
- ఒప్పందంలో భాగంగా టోఫెల్ పరీక్షలను సీనియర్ లెవెల్‌కూ (ప్లస్ -1, ప్లస్ -2) విస్తరించాలని సీఎం ఆదేశించారు.

ఏపీ విద్యార్థులకు మంచి అవకాశాలు

> ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దార్శనిక నాయకత్వంలోని ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈటీఎస్‌తో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం విద్యలో నాణ్యత పెంచేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. తద్వారా ప్రపంచంలోని ఏ ప్రాంతంతోనైనా విద్యార్థులు సులభంగా అనుసంధానం అవుతారు. విద్యాపరంగా, వృత్తిపరంగా ఏపీ విద్యార్థులకు మంచి అవకాశాలు దక్కుతాయి. నా తల్లిదండ్రులు ఫ్రాన్స్‌కు చెందినవారు కావడంతో ఇద్దరికీ ఇంగ్లిష్ రాదు. నేను ఆంగ్ల భాష నేర్చుకుని అమెరికాలో స్థిరపడి పౌరసత్వం పొందా. ఈటీఎస్ 75 ఏళ్లుగా ప్రపంచ వ్యాప్తంగా విద్యారంగంలో నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తోంది. మాది ప్రపంచంలోనే అతిపెద్ద ఎడ్యుకేషనల్ టెస్టింగ్ సంస్థ. 180 దేశాల్లో 9 వేల ప్రాంతాల్లో ఇప్పటికే 50 మిలియన్లకు పైగా పరీక్షలు నిర్వహించాం. రాష్ట్ర ప్రభుత్వం ఏటా 52 మంది టీచర్లను అమెరికాలోని ప్రిన్స్‌టన్‌కు పంపనుంది. వారికి అత్యుత్తమ శిక్షణ అందిస్తాం.
>
> - అలైన్ డౌమాస్, ఈటీఎస్ సీనియర్ డైరెక్టర్

ఉద్యమంగా 'జగనన్న సురక్ష'

▶ మొదటి పేజీ తరువాయి

లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు, మండల, గ్రామ, వార్డు సచివాలయాల అధికారులు, సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, గృహ సారథులు, మనందరి ప్రభుత్వాన్ని అభిమానించే ఉత్సాహవంతులు అందరూ.. నేరుగా పేద లబ్ధిదారుల దగ్గరకు వెళ్లడమే జగనన్న సురక్షా కార్యక్రమం అన్నారు. నోరు తెరిచి అడగలేని, అర్హత ఉండీ పొరపాటున ఎక్కడైనా మిగిలిపోయిన అర్హుల తలుపు తట్టి, లబ్ధి చేకూర్చే మంచి కార్యక్రమం అని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఇంకా ఏమన్నారంటే..



'జగన్న సురక్ష' ప్రారంభం సందర్భంగా వర్చువల్‌గా హాజరైన జిల్లాల అధికారులతో సీఎం వైఎస్ జగన్

అర్హుల కోసం జల్లెడ పడతాం

- అర్హులెవ్వరూ మిగిలిపోకూడదని ప్రతి ఆరు నెలలకు ఒకసారి జూలై, డిసెంబర్ మాసాల్లో పథకాలు మంజూరు చేస్తున్నాం. దీనికి మరో ప్రయత్నంగా 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని ప్రారంభించాం. ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా కూడా ఇంకా ఎక్కడైనా, ఎవరైనా మిగిలిపోయే పరిస్థితి రాకూడదన్న ఉద్దేశంతో మిగిలిపోయిన అర్హుల కోసం జల్లెడ పట్టే ఈ కార్యక్రమం నెల పాటు కొనసాగుతుంది.
- ఆదాయం, కులం, బర్త్, కొత్త రేషన్ కార్డులు, సీసీఆర్సీ కార్డులు, ఆధార్‌కు బ్యాంక్ లింకేజీ, ఆధార్ కార్డుల్లో మార్పులు తదితర సేవలన్నీ ఈ కార్యక్రమం కింద చేపడతారు. దాదాపు 11 రకాల సేవలు ఎలాంటి సర్వీసు చార్జీ లేకుండా అందించేలా అడుగులు వేస్తున్నాం. ఆధార్ కార్డుల మార్పుల కోసం కేంద్రంతో మాట్లాడి 2,500 సెంటర్లు ఏర్పాటు చేయించాం.

రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపు తడుతూ..

- అందరూ ఒక బృందంగా ఏర్పడి వారం రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న 1.60 కోట్ల ఇళ్లకు వెళ్లి ప్రతి ఇంటి తలుపు తడతారు. లబ్ధి అందని వారు, ఏదైనా సమస్యను ఎదుర్కొంటున్న వారిని గుర్తించి, పరిష్కారానికి ప్రయత్నిస్తారు. వారి దగ్గర నుంచి డాక్యుమెంట్లు సేకరించి సచివాలయంలో సమర్పిస్తారు.
- ఒక టోకెన్ నంబరు జనరేట్ చేసి, సర్వీసు రిక్వెస్ట్ నంబర్ కేటాయించి.. దానిని ఆయా కుటుంబాలకు అందిస్తారు. సంబంధిత సచివాలయాల పరిధిలో ఎప్పుడు క్యాంపులు పెడతారు, మండల అధికారులు ఎప్పుడు వస్తారన్న తేదీ చెప్పి, ఆ రోజున వారిని క్యాంపులకు తీసుకు వచ్చి సమస్యలు పరిష్కరించేలా చూస్తారు.
- ఈ నెల రోజుల్లో క్యాంపుల సందర్భంగా మండల స్థాయి అధికారులతో కూడిన బృందాలు ఒక రోజంతా సచివాలయాల్లోనే ఉండి ఈ సమస్యలను పరిష్కరించి, సర్టిఫికెట్లు ఇస్తారు. తహసీల్దార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఈవో ఒక టీంగా, డిప్యూటీ తహసీల్దార్, ఎంపీడీఓ రెండో టీంగా ఏర్పడతారు.
- ప్రతి మండలంలో ప్రతిరోజూ రెండు సచివాలయాలు కవర్ అవుతాయి. జూలై 1 నుంచి ఈ క్యాంపులు నిర్వహిస్తారు. రాష్ట్రంలోని దాదాపు 5.3 కోట్ల మంది పౌరులందరికీ చేరువయ్యేలా 1.6 కోట్ల కుటుంబాలకు సంబంధించిన ఇళ్లను సందర్శించేలా ఈ కార్యక్రమం జరుగుతుంది.

లక్షల మంది ఉద్యోగులు, వలంటీర్లు

- రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాలకు అనుబంధంగా సురక్ష క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో 1.50 లక్షల మంది సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, 2.60 లక్షల మంది వలంటీర్లు ఇందులో పాల్గొంటున్నారు.
- 26 జిల్లాలకు ప్రత్యేక సీనియర్ ఐఏఎస్ అధికారులను పర్యవేక్షక అధికారులుగా నియమించాం. జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఇతర అధికారులు అన్ని క్యాంపుల్లో పాల్గొంటారు. అక్కడ సేవలు అందుతున్న తీరుపై వీరు తనిఖీలు చేస్తారు. ఈ కార్యక్రమం జరుగుతున్న తీరుపై జిల్లా కలెక్టర్లు రోజువారీ సమీక్షలు చేస్తారు. వారానికి ఒకరోజు సీఎంఓ, చీఫ్ సెక్రటరీ కూడా మానిటరింగ్ చేస్తారు.

క్యాంపుల నిర్వహణలో జాగ్రత్తలు

- సచివాలయాల్లో క్యాంపులు నిర్వహించేటప్పుడు తాగునీరు, భోజనం, కూర్చోవడానికి తగిన సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ప్రతి క్యాంపును ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కచ్చితంగా సందర్శించాలి. లబ్ధిదారులకు క్యాంపుల గురించి సరైన సమాచారం అందించాలి.
- జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి వాటిని కూడా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలి. ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలి. ఒకవేళ వాళ్లు అడిగింది సాధ్యం కాని పరిస్థితులు ఉంటే ఆ విషయాన్ని వాళ్లకు అర్థమయ్యేలా వివరించాలి. రెవెన్యూ డివిజన్ల వారీగా కూడా ఈ కార్యక్రమంపై పర్యవేక్షణ అవసరం. దీనిపై కూడా కలెక్టర్లు ధ్యాస పెట్టాలి.
- ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ) బూడి ముత్యాలనాయుడు, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు, విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అప్పుడు, ఇప్పుడు పరిస్థితి గమనించండి

- నాలుగేళ్ల క్రితం గత ప్రభుత్వంలో పరిస్థితులను చూడండి. ఏ పట్టణాన్ని, ఏ గ్రామాన్ని, ఏ వార్డును తీసుకున్నా.. ఏ పని కావాలన్నా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, ప్రభుత్వ అధికారుల చుట్టూ, జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి లంచాలు ఇచ్చుకునే పరిస్థితి ఉండేది. మరో వైపు వివక్షకు గురవుతూ ప్రజలు ఇబ్బంది పడేవారు. మీరు ఏ పార్టీ వారనే ప్రశ్న ఎదురయ్యేది.
- మనం అధికారంలోకి వచ్చాక నాలుగేళ్లలో ఆ పరిస్థితిని పూర్తిగా మార్చాం. గ్రామ స్వరాజ్యాని సాక్షాత్కరింప చేస్తూ.. పెన్షన్ కావాలన్నా.. రేషన్ కావాలన్నా నేరుగా ఇంటికే వచ్చే గొప్ప వలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చాం. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఆరు నెలల్లోనే దాదాపు 600 రకాల పౌరసేవలు గ్రామ స్థాయిలో ప్రజల ముంగిటకు తీసుకు వచ్చాం.
- అర్హతే ప్రామాణికంగా కులం, మతం, పార్టీ చూడకుండా, రాజకీయాలకు తావే లేకుండా.. ఎక్కడా ఒక్క రూపాయి లంచం ఇవ్వాల్సిన అవసరం లేకుండా, అవినీతికి, వివక్షకు తావు ఇవ్వకుండా పారదర్శకంగా పౌర సేవలు అందించడం మన ప్రభుత్వంలోనే మొదలైంది.
- అందువల్లే ఇవాళ ప్రతిపక్షాలకు అజెండా అన్నది మిగల్లేదు. ఇంతకు ముందు రేషన్ కార్డులు కావాలని, ఇళ్ల పట్టాలు కావాలని, పెన్షన్లు కావాలని.. ఉద్యమాలు జరిగే పరిస్థితులు ఉండేవి. ఈ రోజు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు, బర్త్, డెత్, ఇన్‌కం సర్టిఫికెట్లు గ్రామ స్థాయిలోనే అందుతున్నాయి.
- ఈ నాలుగేళ్లలో నవరత్నాల ద్వారా రూ.2.16 లక్షల కోట్లు బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లో డీబీటీ ద్వారా నేరుగా జమ చేశాం. నాన్ డీబీటీలో ఇళ్ల స్థలాల విలువ కూడా కలుపుకుంటే అది రూ.3.10 లక్షల కోట్లు దాటింది.

ప్రజల కళ్లలో ఆనందం

> ఇది ఒక మంచి కార్యక్రమం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు చక్కగా అందుతున్నాయన్న ఆనందం ప్రజల కళ్లల్లో కనిపిస్తోంది. మేం గడప గడపకు వెళ్లినప్పుడు పథకాల గురించి వారంతట వారే చెబుతుండటం పట్ల చాలా సంతోషంగా ఉంది. మీ (సీఎం) గురించి ప్రజలు.. మా జగనన్న, మా పెద్ద కొడుకు, మా మనవడు.. అంటూ ఆనందంగా చెబుతున్నారు. మీ ప్రభుత్వంలో నేను మంత్రిగా పని చేయడం గర్వంగా భావిస్తున్నా.
>
> - బూడి ముత్యాలనాయుడు, డిప్యూటీ సీఎం

దేశానికే ఆదర్శం

> ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా, పసి బిడ్డల నుంచి పండు ముదుసలి వరకు ఉపయోగపడే ఎన్నో పథకాలు తీసుకొచ్చారు. అడక్కముందే ప్రజల అవసరాలు తెలుసుకుని, వాటిని తీరుస్తున్న జగనన్నకు జనం జేజేలు పలుకుతున్నారు. ఎన్నో పథకాలు రూపొందిస్తున్న మీకు ప్రజలంతా రుణపడి ఉంటారు. అయినా పరిష్కారం కాని సమస్యలకు జవాబుదారీతనంతో మరో కొత్త కార్యక్రమాన్ని రూపొందించారు. ఇవన్నీ దేశానికి ఆదర్శంగా నిలుస్తాయనడంలో సందేహం లేదు.
>
> - ఆదిమూలపు సురేష్, పురపాలక శాఖ మంత్రి

యూపీఎస్సీ ర్యాంకర్లకు సీఎం అభినందన



రాష్ట్రానికి చెందిన యూపీఎస్సీ ర్యాంకర్లతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- సీఎం జగన్‌ను కలిసిన 17 మంది 2022 బ్యాచ్ ర్యాంకర్లు
- మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలి
- ప్రజా సేవలో మీదైన ముద్ర వేయాలన్న సీఎం





సాక్షి, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యూపీఎస్సీ ర్యాంకర్లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏపీకి చెందిన 17 మంది యూపీఎస్సీ(సీఎస్ఈ)-2022 బ్యాచ్ ర్యాంకర్లు సీఎం జగన్‌ను కలిశారు. ఈ సందర్భంగా ర్యాంకర్ల కుటుంబ నేపథ్యం, విద్యార్హతలు, సివిల్స్ ప్రిపరేషన్‌కు సంబంధించిన వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ముందుండాలని, మంచి పరిపాలనలో భాగస్వాములై ప్రజా సేవలో తనదైన ముద్ర వేయాలని వారికి సూచించారు. సీఎంను కలిసిన వారిలో జీవీఎస్ పవన్ దత్తా-తిరుపతి (ర్యాంక్ 22), ఎం.శ్రీ ప్రణవ్- గుంటూరు (60), ఎల్.అంబికా జైన్- కర్నూలు (69), షేక్ హబీబుల్లా- కర్నూలు (189), కేపీఎస్ సాహిత్య- వైజాగ్ (243), బి.ఉమామహేశ్వర రెడ్డి- కదిరి (270), పి.విష్ణువర్ధన్ రెడ్డి- విజయవాడ (292), వి.లక్ష్మీసుజాత- మార్టూరు (311), బి.వినూత్న- ఒంగోలు (462), సి.సమీర్ రాజా- ఆదోని (464), ఆర్.నవీన్ చక్రవర్తి- తాళ్లచెరువు, పల్నాడు జిల్లా (550), వైయూఎస్ఎల్ రమణి- ఎదురాడ, బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా (583), టి.హేమంత్- చిలకలూరిపేట (593), పి.భార్గవ్- విజయనగరం (772), కె.శ్రీకాంత్ రెడ్డి- శిరిగిరిపాడు, పల్నాడు జిల్లా (801), ఎం.సుజిత్ సంపత్- నందిగామ (805), ఎస్.కృపాకర్- కడప (866) ఉన్నారు.

చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జోకర్లు

- వారు యాత్ర చేస్తే జోకర్లు బస్సులెక్కి తిరుగుతున్నట్టే ఉంటుంది
- వ్యక్తిగత అంశాలతో జరిగిన సంఘటనలపైనా 'ఈనాడు' తప్పుడురాతలు
- కులమే గట్టెక్కిస్తుందని, ఎవరినైనా చెడగొట్టొచ్చనేది పవన్ ఆశ
- ప్రజలు మాత్రం ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని చూపిస్తోన్న చరిత్ర
- ముద్రగడ నిజాయితీపరుడు.. కాపుల కోసం గట్టిగా నిలబడిన నేత
- ముద్రగడను తెర వెనుక ఒక పార్టీ నడిపిస్తుందని అంటే ఎవరూ నమ్మరు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



సాక్షి, అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఏ యాత్రలు చేసినా జోకర్లు బస్సులు ఎక్కి తిరుగుతున్నట్టుగా ఉంటుందని, అంతకు మించి వాటికి విలువ ఉండదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. ఆయన శుక్రవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు వంద మంది అర్హుల్లో ఐదారుగురికే పథకాల లబ్ధి చేకూర్చేవారని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్హతే ప్రామాణికంగా, పారదర్శకంగా సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకూ మంచి చేస్తున్నారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందాలన్న తపన, ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. సీఎం వైఎస్ జగన్ వచ్చాకే మేనిఫెస్టోకు నిర్వచనం వచ్చిందన్నారు. జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని తెలిపారు. మహానాడులో చంద్రబాబు మేనిఫెస్టో ఫేజ్-1 విడుదల చేసి ఎంత నవ్వులపాలయ్యాడని ఎద్దేవా చేశారు.

పెయిడ్ ఆర్టిస్టని అందరికీ అర్థమైంది

'వైఎస్సార్‌సీపీ వ్యతిరేక ఓటు చీలకుండా చూస్తానని ప్రకటించినప్పుడే పవన్ దివాలాకోరుతనం బయటపడింది. ఆయన నాయకుడు కాదు.. బాబు ఇచ్చే ప్యాకేజీ తీసుకుని, టీడీపీ కోసం రాజకీయాలు చేసే పెయిడ్ ఆర్టిస్టు. ప్రభుత్వాన్ని వేలెత్తిచూపడానికి ఏ అంశమూ దొరక్క ప్రతిపక్షాలు వ్యక్తిగత అంశాలతో జరిగిన సంఘటనలను కూడా భూతద్దంలో చూపిస్తున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ఈనాడు, ఆంధ్రజ్యోతి రాస్తే.. దానిపై చంద్రబాబు, పవన్, కమ్యూనిస్టులు, బాబు సహకారంతో పార్టీ పెట్టిన శ్రవణ్‌కుమార్ పెయిడ్ ఉద్యమాలు చేయిస్తారు. అంటే.. వీరందరికీ అజెండాను ఎల్లో మీడియానే అందిస్తోంది. టీడీపీ హయాంలో ఒక ఘటన జరిగితే.. ప్రతి వ్యక్తి దగ్గర పోలీసును పెట్టలేనని చంద్రబాబు బాధ్యతారాహిత్యంగా మాట్లాడారు. పుష్కరాల్లో 29 మంది చనిపోతే.. కుంభమేళాలో చనిపోలేదా అంటూ దబాయించారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక పోలీసు వ్యవస్థను పటిష్టం చేశారు. మహిళల రక్షణకు దిశ యాప్, పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. దర్యాప్తు పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయించి, నేరస్తులకు వెంటనే శిక్ష పడేలా చేస్తున్నారు. గంజాయిని నిర్మూలించారు' అని చెప్పారు. 'విశాఖ ఎంపీ ఎంవీవీ వ్యాఖ్యలను 'ఈనాడు' వక్రీకరించింది. వైఎస్సార్‌సీపీ ఎంపీనే ఇక్కడ వ్యాపారం చేయలేకపోతున్నాడంటూ విశాఖపట్నంపై రామోజీరావు కడుపుమంటను వెళ్లగక్కారు. దీన్నిబట్టి చూస్తే.. రాజకీయ అజెండాతో నడిచే మీడియాగా ఉండే అర్హత కూడా రామోజీరావు కోల్పోయాడు' అని మండిపడ్డారు.

ఏ వ్యూహంతో ముద్రగడపై రాయేశారు?

'కులం ఒక్కటే గట్టెక్కిస్తుందని, ఎవరినైనా చెడగొట్టొచ్చనే ఆశ పవన్‌కు ఉండొచ్చుగానీ ప్రజలు మాత్రం ఉన్నతంగా ఆలోచించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటారని చరిత్ర చూపిస్తూనే ఉంది. ముద్రగడ పద్మనాభంపై నిందలేసి లబ్ధిపొందాలని పవన్ అనుకోవడం పొరపాటు. ముద్రగడ నిజాయితీపరుడు. కాపుల కోసం రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టారు. పవన్‌లా కులాన్ని తాకట్టు పెట్టే ప్రయత్నం చేయలేదు. అలాంటి ముద్రగడపై రాయేసిన పవన్ దగ్గర ఏ వ్యూహం ఉందో అర్థం కావడంలేదు. ముద్రగడను ఒక పార్టీ తెర వెనుక నుంచి నడిపిస్తుందని అంటే ఎవరైనా నమ్ముతారా? అలాగన్న వారు నాయకులే కాదు' అని తెలిపారు.

తెలంగాణలోనే కరెంటు కోతలు

'రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గతేడాదికంటే 28 శాతం పెరిగినా కోతల్లేకుండా సమర్థంగా కరెంటు సరఫరా చేశాం. తెలంగాణలోనే కరెంటు కోతలున్నాయి. హైదరాబాద్‌లో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో వంద ఎకరాలు కొనొచ్చని చంద్రబాబు అన్నారని తెలంగాణ సీఎం కేసీఆర్ చెప్పడం రాజకీయం కోసమే. చంద్రబాబును అత్యంత డర్టీ పొలిటీషియన్ అన్నదే కేసీఆర్.. ఇప్పుడు అదే చంద్రబాబు మాటలనే చెప్పడం రాజకీయ అవసరాల కోసమేనన్నది సుస్పష్టం' అని సజ్జల చెప్పారు.

సీఎం జగన్ మానవత్వం

ఎంపీటీసీ సభ్యుడి కుటుంబానికి రూ.10 లక్షల సాయం



బాధిత కుటుంబానికి రూ.10 లక్షల చెక్కును అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

సాక్షి, పాడేరు : మూడు నెలల క్రితం గుండెపోటుతో మృతి చెందిన జి.మాడుగుల మండలం బీరం ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ నేత కొటారి పెదబాలన్న కుటుంబానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రూ.10 లక్షల ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. పేద కుటుంబానికి చెందిన పెదబాలన్న మృతి చెందిన విషయాన్ని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అప్పట్లో సీఎం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు సీఎం కార్యాలయం రూ.10 లక్షల చెక్కును పంపించింది. ఈ చెక్కును శుక్రవారం ఉదయం ఆమె తన క్యాంపు కార్యాలయంలో మృతుడు ఎంపీటీసీ బాలన్న భార్య లక్ష్మి, కుమార్తె నమోమి, కుమారుడు రాంబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు మృతి చెందితే భుజం తట్టి వెళ్లిపోయిన నేతలనే ఇంత వరకు చూశామని, అయితే సీఎం జగన్ మాత్రం బాధిత ఎంపీటీసీ కుటుంబానికి ఇంత పెద్ద మొత్తంలో ఆర్థిక సాయం చేసి అండగా నిలిచారన్నారు. పెదబాలన్న కుటుంబ సభ్యులు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

టెన్త్ 'సప్లిమెంటరీ' ఫలితాలు విడుదల

- ఆన్‌లైన్‌లో విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్
- 63.10 శాతం ఉత్తీర్ణత

సాక్షి, అమరావతి : ఈనెల జూన్ 2 నుంచి 10 వరకు జరిగిన టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో 63.10 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇందులో బాలురు 59.32 శాతం, బాలికలు 68.48 శాతం మంది పాసయ్యారు. ప్రకాశం జిల్లాలో అత్యధికంగా 91.21 శాతం, కృష్ణాజిల్లాలో అత్యల్పంగా 40.56 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేష్‌కుమార్ శుక్రవారం ఆన్‌లైన్‌లో ఈ ఫలితాలను విడుదల చేశారు. సప్లిమెంటరీ పరీక్షలకు 2,12,239 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 1,87,923 మంది పరీక్ష రాస్తే 1,18,588 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా నాలుగు రోజుల్లో www. bse.ap.gov.in వెబ్‌సైట్‌లో మార్కుల జాబితాలను అందుబాటులో ఉంచనుంది.

29లోగా రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు..

కమిషనర్ మాట్లాడుతూ.. ఒక్కో సబ్జెక్టుకు సీఎఫ్ఎంఎస్ ద్వారా రూ.500 చెల్లించి జవాబుపత్రాల రీకౌంటింగ్, రూ.1,000 చెల్లించి రీవెరిఫికేషన్‌కు ఈ నెల 29లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తును పూరించి, హెచ్ఎం సంతకం చేసిన హాల్‌టికెట్ ఫొటో కాపీ, చలానాను జతచేసి ఆయా జిల్లాల్లోని డీఈఓ కార్యాలయాల్లో సమర్పించాలన్నారు. ఉత్తీర్ణులైన వారికి త్వరలో ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్లను నేరుగా పాఠశాలలకు పంపిస్తామన్నారు.

పాసైన విద్యార్థులకు పాలిటెక్నిక్‌లో ప్రవేశం

ఇక టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులూ పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు జూలై 3లోగా ఆన్‌లైన్ ద్వారా ప్రాసెసింగ్ రుసుము చెల్లించి, సమీప హెల్ప్‌లైన్ సెంటర్‌లో ఒరిజినల్ సర్టిఫికేట్‌తో వెబ్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. పాలిసెట్‌కు హాజరై ర్యాంకులు పొందిన వారికి కేటాయించిన తర్వాత మిగిలిన సీట్ల ఆధారంగా వీరికి కేటాయింపు ఉంటుందన్నారు. అయితే, సప్లిమెంటరీలో ఉత్తీర్ణులైన వారు పాలిసెట్లో అర్హత సాధించిన వారే అర్హులన్నారు. ఇందుకు సంబంధించి త్వరలో షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సమీప ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లోని సహాయ కేంద్రాలను నేరుగా సందర్శించి సమాచారాన్ని పొందాలన్నారు. పూర్తి వివరాల కోసం https://appolycet.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని నాగరాణి సూచించారు.

స్పార్క్ ర్యాంకింగ్స్‌లో ఏపీ టాప్

- పట్టణ పేదరిక నిర్మూలనలో దేశానికే ఆంధ్రా ఆదర్శం
- కేరళలో అవార్డు అందుకున్న ఏపీ మెప్మా డైరెక్టర్ విజయలక్ష్మి

సాక్షి, అమరావతి: పట్టణ పేదరిక నిర్మూలనలో ఆంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది. గృహ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్(ఎన్‌యూఎల్ఎం) 2021–22వ ఆర్థిక సంవత్సరానికి ప్రకటించిన సిస్టమాటిక్ ప్రోగ్రెసివ్ అండ్ రియల్ టైం ర్యాంకింగ్స్ (స్పార్క్)లో ఏపీ ప్రథమ స్థానం పొందింది. కేరళలో శుక్రవారం నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌లో ఆ రాష్ట్ర మంత్రి ఎంబీ రాజేష్ చేతుల మీదుగా ఏపీ మెప్మా మిషన్ డైరెక్టర్ వి.వి జయలక్ష్మి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఎన్‌యూఎల్ఎం ద్వారా పట్టణాల్లో పేదరిక నిర్మూలనకు అమలు చేస్తున్న అన్ని విభాగాల్లో ఏపీ మెరుగైన ప్రతిభతో నంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకుందని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లోని పేద మహిళలను సంఘటితం చేసి వ్యక్తిగత వ్యాపారాలతోపాటు కో–ఆపరేటివ్ విధానంలో జగనన్న మహిళా మార్టుల ద్వారా సుస్థిర జీవనోపాధిని కల్పిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ వంటి పథకాలతోపాటు బ్యాంకు లింకేజీ ద్వారా ఆర్థిక సహకారం పొంది స్వయం సహాయక సంఘాలు బలోపేతమయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ జాయింట్ సెక్రటరీ, సీఎం స్వనిధి మిషన్ డైరెక్టర్ రాహుల్ కపూర్, ఈడీ అనుకుమారి, ఏపీ మెప్మా మేనేజర్లు రంగాచార్యులు, ఆదినారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



కేరళ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విజయలక్ష్మి

జూలై 10, 11న ఏడీసెట్-23 కౌన్సెలింగ్

ఏఎఫ్‌యూ: వైఎస్సార్ జిల్లా కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీలో ప్రవేశాలకు జూలై 10, 11 తేదీల్లో ఏడీసెట్–23 (ఆర్ట్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని ఏడీసెట్–23 చైర్మన్ ఆచార్య ఆంజనేయప్రసాద్, కన్వీనర్ ఆచార్య సురేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కడపలోని డాక్టర్ వైఎస్సార్ ఏఎఫ్‌యూలో నిర్వహించిన సమావేశంలో ప్రవేశాల ప్రక్రియ షెడ్యూల్‌ను ప్రకటించారు. వారు మాట్లాడుతూ..బీఎఫ్ఏ పెయింటింగ్, శిల్పం, యానిమేషన్, అప్‌లైడ్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, బ్యాచ్‌లర్ ఆఫ్ డిజైన్ కోర్సుల్లో 2023–24 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన పథకాల కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ కావలసిన వారు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికెట్‌లు, జిరాక్స్‌ప్రతులు, 6 పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కౌన్సెలింగ్ రోజే సీట్లు కేటాయిస్తామని చెప్పారు.

కడపలో వైఎస్సార్‌సీపీ నేత దారుణహత్య

- జిమ్ నుంచి వెళుతుండగా కొడవళ్లు, పిడిబాకులతో దాడి
- బురఖాలు ధరించి సమీపంలో మాటువేసి దాడిచేసిన దుండగులు
- మృతుడు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డికి ప్రధాన అనుచరుడు



శ్రీనివాసులరెడ్డి మృతదేహం

సాక్షి ప్రతినిధి, కడప: వైఎస్సార్ జిల్లా కడప నగరంలోని సంధ్యాసర్కిల్ సమీపంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు సి.శ్రీనివాసులరెడ్డి (42) దారుణహత్యకు గురయ్యాడు. బురఖాలు ధరించి మాటువేసిన దుండగులు ఒక్కసారిగా కొడవళ్లతో దాడిచేశారు. పిడిబాకులతో విచక్షణారహితంగా పొడిచారు. దుండగుల నుంచి తప్పించుకునే క్రమంలో పరుగెత్తిన శ్రీనివాసులరెడ్డి వందడుగుల దూరంలో కుప్పకూలిపోయాడు. సినిమా ఫక్కీలో హత్యచేసిన దుండగులు పరారయ్యారు. పోలీసుల కథనం మేరకు.. కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డిగారిపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులరెడ్డి కొన్నేళ్లుగా కడపలో నివాసం ఉంటున్నాడు. వైఎస్సార్‌సీపీలో చురుగ్గా పనిచేస్తూ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డికి ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్నాడు. రోజూ సంధ్యాసర్కిల్ సమీపంలో ఎర్రముక్కపల్లి దారిలో ఉన్న రాబిట్ జిమ్‌కు వ్యాయామానికి వెళ్లేవాడు. ఆయన కదలికలను గమనించిన దుండగులు శుక్రవారం ఉదయం జిమ్ సమీపంలో బురఖాలు ధరించి మాటువేశారు. శ్రీనివాసులరెడ్డి జిమ్ నుంచి బయటకు రాగానే మారణాయుధాలతో ఒక్కసారిగా దాడిచేశారు. కత్తిపోట్లకు గురైన శ్రీనివాసులరెడ్డి దుండగుల నుంచి రక్షించుకునేందుకు కొద్దిదూరం పరుగెత్తి కుప్పకూలిపోయాడు. అతడు రక్తపుమడుగులో తీవ్రగాయాలతో పడిపోవడంతో నిందితులు పరారయ్యారు. సమాచారం అందుకున్న శ్రీనివాసులరెడ్డి భార్య మౌనిక అక్కడికి చేరుకుని స్థానికుల సహకారంతో భర్తను రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌కు చేరిన కొద్దిసేపటికే శ్రీనివాసులరెడ్డి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శ్రీనివాసులరెడ్డి హత్యకు నిందితులతో ఉన్న ఆర్థిక లావాదేవీలు, భూ తగాదాలే కారణమని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. నిందితుల్ని పట్టుకునేందుకు కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ సారథ్యంలో నాలుగు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. వైఎస్సార్‌సీపీలో చురుగ్గా పనిచేస్తున్న శ్రీనివాసులరెడ్డి హత్యపట్ల ఎమ్మెల్యే పోచిమరెడ్డి రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి భార్య మౌనిక ఫిర్యాదు మేరకు మోపూరి ప్రతాప్ రెడ్డి, పాలెంపల్లి సుబ్బారెడ్డి, జమీల్ మొబైల్స్ యజమాని జమీల్, గుంటి నాగేంద్రలపై క్రైమ్ నంబర్ 252/2023 కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇద్దరు కుమారులు మహాదీప్‌రెడ్డి (14), హనుదీప్‌రెడ్డి (12) ఉన్నారు. శ్రీనివాసులరెడ్డి స్వగ్రామంలో శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

'లోకేశ్ పర్యటనలోనే హత్యకు బీజం'

శ్రీనివాసులరెడ్డి హత్యకేసులో నిందితులు పావులు మాత్రమేనని కమలాపురం ఎమ్మెల్యే పోచిమరెడ్డి రవీంద్రనాథరెడ్డి చెప్పారు. ఇటీవల టీడీపీ నేత లోకేశ్ యువగళం పాదయాత్రలో ఈ హత్యకు బీజం పడిందని ఆరోపించారు. శ్రీనివాసులరెడ్డిని హత్యచేసి అందరినీ భయాందోళనలకు గురిచేయాలని కుట్ర చేసినట్లు భావిస్తున్నామన్నారు. సూత్రధారులపై లోతైన దర్యాప్తుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

టెన్త్ సప్లిమెంటరీ పరీక్షల్లో సత్తా చాటిన ఎస్సీ గురుకులాలు

- 94.97 శాతానికి పెరిగిన తరగతి
- సత్ఫలితాలనిచ్చిన ప్రత్యేక శిక్షణ
- మంత్రి మేరుగు నాగార్జున



సాక్షి, అమరావతి: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు 75.17శాతం ఫలితాలు సాధించారని రాష్ట సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ప్రస్తుతం ఈ ఫలితాలతో కలిపి పదో తరగతిలో ఎస్సీ గురుకులాల విద్యార్థుల ఉత్తీర్ణత 94.97 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో శుక్రవారం ఆయన మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది ఎస్సీ గురుకులాల నుంచి 13,734 మంది పరీక్షలు రాయగా 11,033 మంది గత ఏప్రిల్లో ఉత్తీర్ణులయ్యారని, ఫెయిల్ అయినవారిలో చాలా మంది సింగిల్ సబ్జెక్టు వారే ఉన్నారని గుర్తించినట్టు తెలిపారు. వారికి ప్రత్యేకంగా ట్యూటర్లను పెట్టి శిక్షణ ఇప్పించడంతో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని పేర్కొన్నారు. రాష్ట వ్యాప్తంగా ఎస్సీ గురుకులాల నుంచి 2,674 మంది అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రాయగా.. 2,010 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఎస్సీ గురుకులాల నుంచి పదో తరగతి పరీక్షలు రాసిన మొత్తం 13,734 మందిలో 13,043 మంది ఉత్తీర్ణులు కావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి ఆర్.పావనమూర్తి, ఏఎంవో ఎస్.సంజీవరావు తదితరులను మంత్రి అభినందించారు.

ఆర్బీకేల్లో 10 లక్షల టన్నుల ఎరువులు

- వర్షాలు ఆలస్యమైతే కంటింజెన్సీ ప్రణాళిక
- రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్లతో ప్రత్యామ్నాయ పంట విత్తనాలు
- మీడియాతో వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ హరికిరణ్



సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో ఈ ఖరీఫ్ సీజనుకు అవసరమైన ఎరువులు పుష్కలంగా ఉన్నాయని వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సీహెచ్.హరికిరణ్ చెప్పారు. ఈ సీజన్‌లో పంటలకు 15 లక్షల టన్నుల ఎరువులు అవసరమవుతాయని అంచనా వేశామని, ఇప్పటికే 10 లక్షల టన్నులను రైతుభరోసా కేంద్రాల్లో (ఆర్బీకేల్లో) అందుబాటులో ఉంచామని తెలిపారు. వచ్చే ఏడాది రబీ సీజన్ పంటలకు కనీస మద్దతు ధరలు నిర్ణయించేందుకు జరిగిన దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సమావేశంలో పాల్గొనేందుకు శుక్రవారం విశాఖ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్ కోసం ఐదులక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం కాగా, ప్రస్తుతానికి నాలుగు లక్షల క్వింటాళ్లను సిద్ధం చేశామని చెప్పారు. వీటిలో కోస్తాంధ్రకు వరి, రాయలసీమకు వేరుశనగ విత్తనాలు ఎక్కువగా అవసరమవుతాయన్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉందన్న వార్తల నేపథ్యంలో అందుకు తగిన చర్యలు ఇప్పటినుంచే తీసుకుంటున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం దక్షిణాది రాష్ట్రాలపై అంతగా ఉండకపోవచ్చని వాతావరణశాఖ అంచనా వేసిందన్నారు. అయినప్పటికీ ముందుజాగ్రత్త చర్యగా ఆగస్టు 15 వరకు రాష్ట్రంలో వర్షాలు కురవకపోతే ప్రత్యామ్నాయ పంటలపై అన్ని జిల్లాల నుంచి సమాచారాన్ని రప్పించి సమగ్ర కంటింజెన్సీ ప్రణాళికను రూపొందించినట్టు చెప్పారు. ఇందుకోసం రూ.25 కోట్ల నుంచి రూ.30 కోట్లు వెచ్చించి ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా ఉలవలు, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, తృణధాన్యాలు తదితర మెట్టపంటల సాగుకు అనువైన విత్తనాలను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఒకవేళ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులేర్పడితే ప్రస్తుతం ఇస్తున్న 40 శాతానికి రెట్టింపు అంటే 80 శాతం సబ్సిడీపై రైతులకు ఈ విత్తనాలను పంపిణీ చేస్తామని చెప్పారు. గతంలో తూర్పుగోదావరి జిల్లాలో వరదలు సంభవించినప్పుడు కంటింజెన్సీ ప్రణాళికను అమలు చేశామని ఆయన గుర్తుచేశారు.


కుప్పకూలిన టీడీపీ బహిరంగ సభావేదిక

- పలువురు నేతలకు స్వల్పగాయాలు
- బత్తులవారిగూడెంలో చినరాజప్ప మాట్లాడుతుండగా ఘటన



కుప్పకూలిన టీడీపీ సభా వేదిక

నూజివీడు: ఏలూరు జిల్లా నూజివీడు మండలం బత్తులవారిగూడెంలో శుక్రవారం రాత్రి టీడీపీ బహిరంగసభ జరుగుతుండగా ఒక్కసారిగా వేదిక కుప్పకూలింది. మాజీ హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎంపీ మాగంటి బాబు, భీమడోలు ఏఎంసీ మాజీ చైర్మన్ దూసనపూడి పుల్లయ్యానాయుడు తదితరులకు స్వల్పగాయాలయ్యాయి. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం తుక్కులూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రారంభమైన బస్సుయాత్ర నూజివీడు, యనమదల మీదుగా బత్తులవారిగూడెం చేరింది. అక్కడ నిర్వహించిన బహిరంగసభలో నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతుండగా రాత్రి ఏడుగంటల సమయంలో ఈదురుగాలి ప్రారంభమైంది. ఈ గాలులకు సభావేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. చినరాజప్ప స్టేజీపై నుంచి ముందుకు పడిపోయారు. ఆ సమయంలో పార్టీ నేతలు పితాని సత్యనారాయణ, గన్ని ఆంజనేయులు, పీతల సుజాత, చింతమనేని ప్రభాకర్ తదితరులు 40 మంది వరకు వేదికపై ఉన్నారు. వేదిక కూలడంతో నాయకులు, కార్యకర్తలు స్టేజీ వద్దకు పరుగులు పెట్టారు. ఆ ప్రాంగణమంతా గందరగోళంగా మారింది. మాగంటి బాబు ఏలూరుకు, చినరాజప్ప రాజమహేంద్రవరానికి వెళ్లినట్టు పార్టీవర్గాలు తెలిపాయి. స్వల్పంగా గాయపడిన ఒకరిద్దరు నూజివీడులోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని వెళ్లారు. వేదికను వరిపొలంలో ఏర్పాటు చేయడం, రెండురోజులుగా వర్షపు జల్లులు కురుస్తుండటంతో వేదికపై బరువు ఎక్కువై ఒక పక్కకు కూలిందని అక్కడివారు చెబుతున్నారు.



ఓ అర్జునా! వేడి నిచ్చువాడను నేనే. వర్షమును నిరోధించువాడను నేనే. అమృతత్వమును, మూర్తీ భవించిన మరణమును నేనే. ఆధ్యాత్మికత్వము, భౌతికత్వము నాయందే కలవు.
– భగవద్గీత

సాక్షి
శనివారం, 24 జూన్ 2023

‘ద్వైపాక్షికం’లో కొత్త అధ్యాయం

భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా యాత్ర విజయవంతమైంది. భారత్–అమెరికా సంబంధాలకు ఆకాశమే హద్దని మోదీ... ఇంత పటిష్టంగా, ఇంత సన్నిహితంగా, ఇంత క్రియాశీలంగా సంబంధాలు ఏర్పడటం ద్వైపాక్షిక సంబంధాల చరిత్రలో ఇదే తొలిసారని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వ్యాఖ్యానించటంలో అతిశయోక్తులు లేవు. లక్ష్యాన్ని నిర్దేశించుకోవటమే కాదు... అందుకనుసరించాల్సిన మార్గాన్ని కూడా ఆ లక్ష్యంతో సరిగా అనుసంధానించుకోవటం సమర్థ దౌత్య నైపుణ్యానికి చిహ్నం అంటారు. అమెరికాతో మన దేశానికి కుదిరిన భిన్న ఒప్పందాలను పరికిస్తే మన దౌత్య నైపుణ్యం ఆశించిన రీతిలోనే సాగిందని చెప్పవచ్చు. అయితే ఇందుకు అంతర్జాతీయ స్థితిగతులు కూడా దోహదపడ్డాయి. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాల్లో అత్యాధునిక సాంకేతిక సహకారం మొదలుకొని వాతావరణ మార్పులకు సంబంధించిన సహకారం వరకు ఎన్నో ఉన్నాయి. చంద్రుడిపైకి వెళ్లే మూన్ మిషన్‌లో మనకూ భాగస్వామ్యం ఇవ్వటానికి అంగీకరించటంతో మొదలెట్టి ఫైటర్ జెట్ ఇంజన్ల ఉత్పత్తి, సెమీకండక్టర్ల రంగంలో పెట్టుబడులు, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనటానికి అవసరమైన సాయం అందివ్వటం వరకూ అనేకం ఈ ఒప్పందాల్లో ఉన్నాయి. అక్కడుండే భారతీయులకు తమ హెచ్ 1బి వీసాలను అమెరికాలోనే నవీకరించుకునే వెసులుబాటు కల్పించటం వేలాదిమందికి తోడ్పడుతుంది. భారత్–అమెరికా సంబంధాలు తాజా ద్వైపాక్షిక ఒప్పందాలతో సరికొత్త దశకు చేరుకున్నాయి. దేశాల మధ్య సాన్నిహిత్యం కేవలం అమ్మకందారు–కొనుగోలుదారు సంబంధాల వల్ల ఏర్పడదు. భిన్న రంగాల్లో పరస్పరం ఎదిగేందుకు చిత్తశుద్ధితో ఆ దేశాలు ప్రయత్నించినప్పుడే ఆ సాన్నిహిత్యం సాధ్యపడుతుంది. అమెరికాకు చెందిన ప్రముఖ మెమొరీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ గుజరాత్‌లో అక్కడి ప్రభుత్వ భాగస్వామ్యంలో 270 కోట్ల డాలర్ల వ్యయంతో సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమ స్థాపించడానికి అంగీకరించటం, తేలికపాటి యుద్ధ విమానం తేజస్‌కు అమర్చే ఫైటర్ జెట్ ఇంజన్లను భారత్‌లోనే తయారుచేయటానికి అంగీకరించటం, ఇరు దేశాల రక్షణ విభాగాలూ సైనిక సాంకేతికతలో సహకరించుకునే ఇండస్‌ఎక్స్ ఒప్పందం ఎన్నదగ్గ నిర్ణయాలు. ఇక క్వాంటమ్ టెక్నాలజీ, కృత్రిమ మేధ, అత్యాధునిక సైనిక డ్రోన్‌లు తదితరాలపై ఒప్పందాలు సరేసరి.

ఆసియా ఖండంపై అమెరికా నూతన దృక్పథానికి ఈ ఒప్పందాలు నిదర్శనం. కేవలం చైనాను దృష్టిలో పెట్టుకోవటం వల్లే చాలా అంశాల్లో అమెరికా దిగొచ్చిందన్న విశ్లేషణల్లో కొంతమేర వాస్తవం ఉండొచ్చు. ఈ ఒప్పందాలు సాకారమైతే ఆసియాలో చైనా పలుకుబడికి గండికొడతాయని చెప్పటం అతిశయోక్తి అవుతుందిగానీ, దాని ఏకచ్ఛత్రాధిపత్యాన్ని ఏదోమేరకు నిలువరించటం సాధ్యపడొచ్చు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతిసుస్థిరతలే తన ధ్యేయమని అమెరికా చెబుతోంది. సమతౌల్య ఆసియా తన లక్ష్యమంటున్నది. అయితే ఆ దేశానికి భవిష్యత్తులో తైవాన్ విషయంలోనో, మరే ఇతర అంశంలోనో చైనాతో ఘర్షణ వాతావరణం ఏర్పడితే అది మనకు కూడా సమస్యలు సృష్టిస్తుంది. ఈ విషయంలో అప్రమత్తంగా ఉండటం అవసరం. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో మనం ఆనాటి సోవియెట్ యూనియన్ వైపు మొగ్గటం అమెరికాకు కంటగింపుగా ఉండేది. అందువల్లే ఏ విషయంలోనూ సహకరించేది కాదు. భారత్‌లో 90వ దశకంలో సంస్కరణల అమలు ప్రారంభించాక ఇంత పెద్ద మార్కెట్ వున్న దేశాన్ని వదులుకోవటం అసాధ్యమని అమెరికా గుర్తించింది. మన దేశం సైతం మారిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఆ దేశంతో క్రమేపీ చెలిమిని పెంచుకుంటూ వస్తోంది. అటు చైనాతో సైతం ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణకు అమెరికా ప్రయత్నిస్తోంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను బైడెన్ నియంతతో పోల్చినా ఆ దేశానికి విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్‌ను పంపటం గమనించదగ్గ పరిణామం. మోదీ అమెరికా పర్యటనకు ముందే బ్లింకెన్ బీజింగ్ సందర్శించారు. ఇటు మన దేశం కూడా సరిహద్దుల్లో తగాదాలకు దిగుతున్న చైనాతో మూడేళ్లుగా ఓపిగ్గా చర్చిస్తోంది. చైనా కూడా జరుగుతున్నదేమిటో గమనిస్తూనే ఉంటుంది. పరిణతితో ఆలోచించటం మొదలుపెడితే ఎంత జటిల సమస్య అయినా పరిష్కారమవుతుంది.

ఈ పర్యటనలో భారత్‌లో పౌర హక్కుల ఉల్లంఘన తదితర అంశాలను ప్రముఖంగా ప్రస్తావించాలనీ, మోదీని ఇరకాటంలో పెట్టాలనీ కొన్ని వర్గాలు ప్రయత్నించాయి. అధికార డెమొక్రటిక్ పార్టీ సెనెటర్లు కూడా ఈ విషయంలో బైడెన్‌కు లేఖ రాశారు. ఇరు దేశాల అధినేతలూ ఉమ్మడిగా పాల్గొన్న మీడియా సమావేశంలో సైతం ఈ దిశగా ప్రశ్న సంధించారు. దానికి మోదీ ‘భారత్‌ను ప్రజాస్వామిక దేశమని మీరు అంగీకరిస్తే వివక్ష చూపుతున్నారన్న ప్రశ్నకు అర్థమే లేద’ని బదులిచ్చారు. బైడెన్ సైతం ప్రజాస్వామిక విలువలపై తాము చర్చించామంటూ జవాబిచ్చారు. ఈ విషయంలో ఇరు దేశాలూ ఇంకా పరిపూర్ణత సాధించాల్సివుందని తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలపై దృష్టి పెట్టాల్సిన వర్తమానంలో బైడెన్ ఇలాంటి అంశాల విషయంలో బహిరంగంగా ప్రస్తావించాలనుకోవటం అత్యాశే అవుతుంది. 2015 మొదట్లో అప్పటి అధ్యక్షుడు ఒబామా మన దేశంలో పర్యటించినప్పుడు సైతం ఆయనకు ఇలాంటి ప్రశ్న ఎదురైంది. అది మోదీ సమక్షంలో కాదు కాబట్టి, ‘మతవిశ్వాసాల పరంగా చీలనంతకాలమూ మీరు విజయం సాధిస్తార’ని లౌక్యంగా జవాబిచ్చారు. మొత్తానికి మోదీ మూడురోజుల అమెరికా పర్యటన అంచనాలకు మించిన రీతిలో విజయవంతమైంది.


గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం,గ్రీష్మ ఋతువు, ఆషాఢ మాసం, **తిథి:** శు.షష్ఠి సా.6.40 వరకు తదుపరి సప్తమి, **నక్షత్రం:** పుష్య (పూర్తి), **వర్జ్యం:** ప.1.45 నుండి 3.31 వరకు,**దుర్ముహూర్తం:** ఉ.5.31 నుండి 7.15 వరకు, **అమృతఘడియలు:** రా.12.29 నుండి 2.04 వరకు.

సూర్యోదయం : 5.30
సూర్యాస్తమయం: 6.34
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

తక్కువ కాలంలో ఎక్కువ మేలు

విశ్లేషణ



ప్రొ॥ కంచ ఐలయ్య షెపర్డ్

మీరు ఎంతకాలం పాలించారు అనేది ప్రజలకు ముఖ్యం కాదు, అధికారంలో ఉన్నప్పుడు మీరు ఎలా పాలించారన్నది ముఖ్యం. ఆ పదవీ కాలంలో చేసిన కృషి వల్ల తర్వాతి తరాల జీవితాల్లో ఎలాంటి మార్పు వచ్చిందన్నదాన్ని బట్టి వారి స్థానాన్ని చరిత్ర నిర్ధారిస్తుంది. అతి తక్కువ కాలం ప్రధాని పదవిలో ఉన్నప్పటికీ, అనితరసాధ్యమైన మండల్ రిజర్వేషన్ల అమలుకు పూనుకొని దేశంలోని శూద్ర వర్గాలకు ఎనలేని సేవ చేశారు క్షత్రియుడైన వీపీ సింగ్. ఆయన అలా చేసి ఉండకపోతే, భారతదేశ చరిత్రలో ఒక నిశ్శబ్ద విప్లవం జరిగేది కాదు. అందుకే స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో ప్రధానమంత్రిగా ఆయన పాత్రను తిరిగి అంచనా వేయవలసి ఉంది.

జూన్ 25న న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో దివంగత ప్రధాని వీపీ సింగ్ (విశ్వనాథ్ ప్రతాప్ సింగ్: 25 జూన్ 1931 – 27 నవంబర్ 2008) 92వ జయంతి వేడుకల సమావేశాన్ని నిర్వహించేందుకు అనేక సామాజిక న్యాయ అనుకూల సంస్థలు ప్లాన్ చేశాయి. దాదాపుగా మర్చిపోయిన మండల్ మహాపురుషుడు అయిన వీపీ సింగ్ గురించి ఇటువంటి వేడుకలు జరుపుకోవడం ఇదే మొదటిసారి. ఉత్తరప్రదేశ్‌లోని క్షత్రియ రాజ కుటుంబంలో పుట్టి పెరిగిన ఆయన, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని గుర్తుచేసుకోవడానికి పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, రచయితలు ఈ సమావేశంలో పాల్గొంటారని భావిస్తున్నారు.

తనను తాను ఓబీసీ అని చెప్పుకొన్న నరేంద్ర మోదీ నుంచి అనేక ఇతర ప్రధానమంత్రులను దేశం చూసి ఉన్నందున, స్వాతంత్ర్యానంతర భారతదేశ చరిత్రలో ప్రధానమంత్రిగా వీపీ సింగ్ పాత్రను తిరిగి అంచనా వేయవలసి ఉంది. అదే రాష్ట్రంలోని భూస్వామ్య పాలక నేపథ్యం ఉన్న యోగీ ఆదిత్యనాథ్, రాజ్‌నాథ్ సింగ్ వంటి క్షత్రియ పాలకులతో పోలిస్తే ప్రధానమంత్రిగా వీపీ సింగ్ పాత్రను కూడా మనం పునరావలోకనం చేయాల్సి ఉంది.

మండల్ సిఫారసుల అమలు

ఓబీసీలకు జాతీయ ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లను సిఫార్సు చేసిన మండల్ కమిషన్ అమలును సమర్థించడం కోసం ఆనాడు వీపీ సింగ్ చేసిన పోరాటాన్ని చూసిన వ్యక్తిగా... ఆ సమయంలో మోదీ ప్రధానిగా ఉండి ఉంటే వీపీ సింగ్‌లాగా మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి ఉంటారా అని అడగాలనుకుంటున్నాను. అలాగే మండల్ రిజర్వేషన్లతో లబ్ధిదారుడై ప్రధాని అయిన శూద్రుడు దేవేగౌడ అయినా అలా చేసి ఉంటారా అని నేను అడుగుతున్నాను.

నల్లజాతీయుల హక్కుల కోసం నిలబడి, హత్యకు గురవడానికి కూడా అబ్రహాం లింకన్ సిద్ధపడిన విధంగా... సామాజిక న్యాయ పరిరక్షణం కోసం ఆనాడు వీపీ సింగ్ తీసుకున్న సైద్ధాంతిక, నైతిక వైఖరిని మరెవరూ తీసుకుని ఉండరు. అబ్రహాం లింకన్ అమెరికాలో తన జీవితాన్ని త్యాగం చేయగా, వీపీ సింగ్ మండల్ వ్యతిరేక పాలక శక్తులలో తన స్థానంతోపాటు, ప్రతిష్ఠను కూడా త్యాగం చేశారు. ఆ సమయంలో ఆయనకు బద్ధశత్రువుగా ఉన్న కాంగ్రెస్, అన్ని విధాలా ఆయన పని ముగించడానికి సిద్ధపడింది. వీపీ సింగ్ అధికారాన్ని బీజేపీ కూలదోసిన వెంటనే కాంగ్రెస్ అదే ఉత్తరప్రదేశ్ నుంచి మరో క్షత్రియుడైన చంద్రశేఖర్‌ను ప్రధానిగా తీసుకొచ్చింది. ఆయన తన జీవితమంతా సోషలిస్టుగా నటించారు కానీ బలమైన సామాజిక న్యాయ వ్యతిరేక శక్తిగా మిగిలిపోయారు. 1991లో మరొక కాంగ్రెస్ వ్యక్తి పీవీ నరసింహారావు ప్రధానమంత్రి అయ్యారు. వీపీ సింగ్ తన పదవిని పణంగా పెట్టి ఆ రిస్క్ తీసుకోకపోయి ఉంటే, మండల్



రిజర్వేషన్లను పీవీ అమలు చేసి ఉండేవారని ఎవరూ అనుకోలేరు.

ఆ సమయంలో అనేక ఇతర రాజకీయ శక్తులు మండల్ రిజర్వేషన్ల అమలు కోసం డిమాండ్ చేసిన మాట నిజం. అయితే వీపీ సింగ్ అలా చేసి ఉండకపోతే, భారతదేశ చరిత్రలో ఒక నిశ్శబ్ద విప్లవం జరిగేది కాదు. ఎందుకంటే ఆనాటి శూద్ర ఓబీసీలు ఆ సమయంలో సామాజిక న్యాయానికి సంబంధించిన సైద్ధాంతిక, తాత్విక సమస్యను నిర్వహించడంలో పూర్తిగా అసమర్థులుగా ఉండేవారు. మండల్ రిజర్వేషన్ అమలు కోసం డిమాండ్ చేసి దాన్ని అమలు చేయడానికి ఉత్తర భారతదేశంలో కొంతమంది రాజకీయ నాయకులు ఉండి ఉన్నప్పటికీ, శత్రుత్వంతో కూడిన అధికార నిర్మాణాలు, మీడియా నుంచి పూర్తిగా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న మండల్ రిజర్వేషన్‌ని రక్షించడానికి తగిన మేధో శక్తులు ఆనాటి శూద్ర ఓబీసీలలో లేవు. మీడియాలోని అరుణ్ శౌరీ తరహా సామాజిక న్యాయ వ్యతిరేక శక్తులు, అన్ని పేపర్లు, ఎలక్ట్రానిక్ మీడియా (దూరదర్శన్‌తో సహా) మండల్ రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉన్నప్పుడు వీరంతా ఓబీసీ నాయకులను చాలా తేలికగా కట్టిపడేసేవారు. వారు ద్విజ యువకులను ఆత్మాహుతి చేసుకునేలా పురికొల్పడమే కాకుండా, మండల్ అనుకూల శక్తులను దూషించడం, దాడి చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. కమ్యూనిస్ట్ ద్విజులు కూడా మండల్ రిజర్వేషన్ల అమలుకు వ్యతిరేకంగా ఉండేవారు.

దొరకని జాగా

నేను, నాతోపాటు గెయిల్ ఓంవెద్ వంటి చాలా కొద్దిమంది మండల్ అనుకూల రచయితలు వీపీ సింగ్ విధానానికి మద్దతుగా ఆంగ్లంలో ఒక చిన్న కథనాన్ని కూడా ప్రచురించడానికి స్థలం కోసం కష్టపడాల్సి వచ్చేది. ‘ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ’ వంటి పత్రికలు మాత్రమే కనీసంగా చోటిచ్చాయి. అప్పట్లో సోషల్ మీడియా అంటూ ఏమీ లేదు. మేము నిస్సహాయంగా ఒంటరిగా ఏడవడం తప్ప ఏమీ చేయలేకపోయాం. కానీ ఏకైక బలం ఏమిటంటే, ఆగస్ట్ 15న ఎర్రకోట నుండి చేసిన అత్యంత ధైర్యంతో కూడుకున్న ప్రసంగంతో సహా సాధ్యమైన ప్రతి ప్రజా వేదిక నుండి మండల్ రిజర్వేషన్ అమలును వీపీ సింగ్ పట్టువిడవకుండా సమర్థించడమే. ఆయన రాజీనామా లేఖ, తాను రాజీనామా చేయడానికి ముందు దేశాన్ని ఉద్దేశిస్తూ చేసిన ప్రసంగం... ఆయనకు ముందు, ఆ తర్వాత ఉండిన ఇతర ప్రధాన మంత్రులందరినీ అవమానం, అపరాధంతో కూడిన చీకటి మేఘాలలో ఉంచింది. స్వయం ప్రకటిత ఓబీసీగా చెప్పుకొని, ఆ విధంగా మరిన్ని ఓట్లు తెచ్చుకున్న ప్రధాని మోదీ, క్షత్రియ నేపథ్యం ఉన్న వీపీ సింగ్ ఆనాడు సామాజిక న్యాయంపై చేసిన ఆ తాత్విక పరిరక్షణ ఉపన్యాసాలను చదివితే, నిజంగానే తల వంచుకోవాల్సి వస్తుంది. ధైర్యంగా, దృఢనిశ్చయంతో మండల్ రిజర్వేషన్‌ని అమలు చేసిన భారతదేశ అసాధారణమైన ప్రధాన మంత్రిగా ఆ వ్యక్తి పేరును మోదీ ఎన్నడూ తలవరు. ఆయన పుట్టిన రోజున ఎప్పుడూ ప్రకటన ఇవ్వరు.

నిశ్శబ్ద విప్లవం

వీపీ సింగ్ ప్రధానమంత్రి పదవిలో ఉన్న ఆ కొంతకాలం (2 డిసెంబర్ 1989 – 10 నవంబర్ 1990), గ్రామాల్లో చెప్పుకొనే ఒక సామెతను గుర్తు చేస్తుంది. ‘మీరు ఎంతకాలం పాలించారు అనేది ప్రజలకు ముఖ్యం కాదు, అధికారంలో ఉన్నప్పుడు మీరు ఎలా పాలించారన్నది ముఖ్యం’. వీపీ సింగ్ ఏడాది కంటే తక్కువ పాలనతో పోలిస్తే... నెహ్రూ పదిహేడేళ్ల పాలన, ఇందిరాగాంధీ పద్నాలుగేళ్ల కష్టతరమైన పాలన, ఇప్పుడు మోదీ పదేళ్ల పాలన మసకబారి పోతుంది. ఒక సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలోనే, ఐదు వేల సంవత్సరాల దేశ చరిత్రను ఆయన మార్చేశారు.

తీన్ మూర్తి హౌస్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ప్రైమ్ మినిస్టర్ల సంగ్రహాలయంలో వీపీ సింగ్‌కు ఎంత స్థలం కేటాయించారో నాకు తెలియదు. కానీ నెహ్రూ, ఇందిరా గాంధీ, అటల్ బిహారీ వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్, నరేంద్ర మోదీతో సహా మిగతా ప్రధానులందరికీ లభించినంత స్థలానికి ఆయన పూర్తిగా అర్హులు.

ప్రస్తుత, గత పాలక పార్టీలు ఆయనను మరచిపోవాలని కోరుకున్నప్పుడు ప్రజలు ఆయనను వారి జ్ఞాపకాలలోకి తప్పక తీసుకురావాలి. అంతేకాకుండా ఆయన పుట్టిన రోజును సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకోవడం చాలా ముఖ్యం. సామాజిక న్యాయ రాష్ట్రంగా ఉంటున్న తమిళనాడు దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ వీపీ సింగ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో అలాంటి ప్రయత్నాలు తప్పక జరగాలి.

వ్యాసకర్త ప్రముఖ రచయిత, సామాజిక కార్యకర్త

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల ‘మనసులోని మాట’లు తాజాగా ఇలా...!



సోషల్ మీడియా

మారిన కథనం



ఇరవై ఏళ్ల క్రితం భారత ప్రధాన మంత్రులు యూఎస్ పర్యటించినప్పుడు కశ్మీర్, పాకిస్తాన్ పతాక శీర్షికల్లో ఉండేవి. ఇప్పుడంతా వ్యాపారం, టెక్నాలజీ, అవును, చైనా కూడా. ఎజెండా మారిపోయింది.

– రాజ్‌దీప్ సర్దేశాయి, జర్నలిస్ట్

బేరీజు వేయాలి



లాక్‌డౌన్ల వల్ల కలిగిన నష్టాలను చర్చించడానికి తిరస్కరించడమంటే, మనం అవే తప్పుల్ని మళ్లీ చేసే ప్రమాదం ఉంది. ఈ సంవత్సరమో, వచ్చే సంవత్సరమో కాకపోవచ్చు– కానీ తర్వాతి భయోత్పాతం సంభవించినప్పుడు లాక్‌డౌన్లు విధించాలన్న పిలుపులు మళ్లీ ఊపందుకుంటాయి. అందుకే ఆ చర్చ ఇప్పుడే జరగాలి.

– కరోల్ సైకోరా, డబ్ల్యూహెచ్‌ఓ క్యాన్సర్ ప్రోగ్రామ్ మాజీ డైరెక్టర్

ఆ కత్తులు వేరే!



అదేపనిగా ‘మాస్టర్‌షెఫ్ ఆస్ట్రేలియా’ చూసిన తర్వాత, నేను కూడా కూరగాయల్ని వాళ్లలా స్టైలుగా చకచకా కోయడానికి ప్రయత్నించాను. కానీ నా చాకు బుధవారం మార్కెట్లో ఇరవై రూపాయలకు కొన్నది అన్న విషయం మరిచిపోయాను.

– రీతూపర్ణా ఛటర్జీ, జర్నలిస్ట్

కొడితే కొట్టాలిరా...



మన మూలాల్లోకి వెళ్లి, ముడివర్కవుట్లు ప్రయత్నించాను. కట్టెలు కొట్టడం అనేది మంచి వ్యాయామ రూపం. శరీర పైభాగం మొత్తం ప్రభావితమవుతుంది. ఎప్పుడైనా ప్రయత్నించి చూడండి, మీకు నచ్చుతుంది.

– సంజయ్ దత్, నటుడు

నవ్వాల్సినవి వేరే!



ప్రధాన మంత్రి మోదీ ఆంగ్ల ఇబ్బంది మీద జోకులు వేయడం మంచి అభిరుచి కాదు. ఇంకెవరి విషయంలోనైనా అదే వర్తిస్తుంది. జవాబుదారీగా నిలబెట్టాల్సిన ఆయన నిశ్శబ్దాలు, ప్రసంగాలు ఎన్నో ఉన్నాయి – ఆయన మాటల్లో, చేతల్లో విషయం లేకపోవడంతో సహా!

– నితిన్ సేథీ, జర్నలిస్ట్

విభజన తీరు



హిందుస్థాన్‌ను మౌంట్ బాటన్ విభజించారు. 1947 జూన్ 2 నాటి తన ‘ఫర్మానా’లో హిందూ ఇండియా (భారత్), ముస్లిం పాకిస్తాన్ ఉంటాయన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ స్వచ్ఛందంగా ముస్లింలు భారత్‌లో ఉండొచ్చని ప్రకటించింది. అందువల్ల భారత్‌లోని ముస్లింలు హిందూ సంస్కృతిని అంగీకరిస్తారనేది అంచనా!

– సుబ్రమణియన్ స్వామి, కేంద్ర మాజీ మంత్రి

ఇలాగైతే బాధ ఉండదా?



మెడిసిన్ వైపు రాని, సప్లిమెంటరీలతో గట్టెక్కిన నా మొద్దుసుద్దలైన బ్యాచ్‌మేట్లు కూడా చక్కగా ఉద్యోగాలు చేస్తూ, హిల్ స్టేషన్లలో సెలవులు ఎంజాయ్ చేస్తున్నారు. స్కూల్ టాపర్లలో ఒకడినైన నేనేమో ఇంకా తరగతులకు హాజరవుతూ, అమ్మానాన్న డబ్బుల మీద ఆధారపడుతున్నాను. మళ్లీ జనమేమో మెడికల్ విద్యార్థులకు డిప్రెషన్ ఎందుకు అని అడుగుతుంటారు.

– హార్దిక్ దశోరా, ఎంబీబీఎస్ విద్యార్థి

సాక్షి ఎడిటోరియల్ పేజీకి వ్యాసాలను, అభిప్రాయాలను యూనికోడ్‌లో పంపాలి. ఎక్కడా పరిశీలనలో లేనట్టు హామీపత్రం జతచేయాలి. ఈ–మెయిల్: editpage@sakshi.com

విజయ ఢంకా మోగిస్తున్నాం!

అభిప్రాయం



పామర్తి లక్ష్మీదేవి

మా జగన్ మామ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పాఠశాలలకు స్వర్ణయుగమనే చెప్పవచ్చును. ఎందుకనగా, ఈ కాలంలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్కూళ్లపై విజయకేతనం ఎగురవేస్తున్నాయి. అప్పటిదాక నడచిన ప్రైవేట్ స్కూలు ఆధిపత్యానికి జగన్‌గారు గండి కొట్టారు. అందుకు మేము ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

గతంలో మనకు ప్రైవేటు స్కూళ్లు చాలా తక్కువ ఉండేవి. ప్రభుత్వ బడులే ఎక్కువ. ప్రభుత్వ బడిలో విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉండేది కానీ ఉపాధ్యాయులు తక్కువగా ఉండేవారు. కనీస వసతులు ఉండేవి కాదు. అందువలన ఉత్తీర్ణతా శాతం చాలా తక్కువగా ఉండేది. చాలా మంది విద్యార్థులు పబ్లిక్ ఎగ్జామ్స్‌లో తప్పి చదువు మానేసి ఏదో ఒక పని నేర్చుకునేవారు.

కార్పొరేట్ స్కూళ్ల వారు ప్రభుత్వ బడుల బలహీనతను సొమ్ముచేసుకుని 2020 వరకు జయ కేతనం ఎగురవేశారు. ప్రభుత్వ స్కూలు విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లకు వలస వెళ్ళారు. ఎంతగా వెళ్ళారంటే ప్రభుత్వ స్కూళ్లు మూతపడే పరిస్థితి వచ్చింది.

వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారి రాకతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడుల దశ తిరిగింది. మొదటగా ఆయన విద్యా వ్యవస్థను శత్రుదుర్భేద్యమైన కోటగా తీర్చిదిద్దారు. అనేక మంది ప్రముఖులను ఎదిరించి ప్రభుత్వ బడులలో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారు. ‘మన బడి’, ‘నాడు నేడు’ పథకాల్లో భాగంగా కొన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ప్రభుత్వ బడులను రేకుల షెడ్ల నుండి అతి సుందర భవనాలుగా తీర్చిదిద్దారు.

‘అమ్మ ఒడి’ పథకం వల్ల మా అమ్మ వాళ్లు మమ్మల్నందరినీ తప్పకుండా బడికి పంపుతున్నారు. ఆకర్షణీయమైన యూనిఫామ్, నాణ్యత గలిగిన పుస్తకాలు, బ్యాగ్స్, అధునాతన వసతులతో హాస్టల్ వసతి కల్పించారు జగన్ మామ. మధ్యాహ్న భోజన పథకం పాతదే అయినా దాన్ని గొప్పగా మెరుగు పరచారు. ఇప్పుడు కార్పొరేట్ స్కూళ్ల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు వస్తున్నారు. అదీ ఈ ప్రభుత్వం సాధించిన ఘనత.

స్కూళ్లలో బయోమెట్రిక్ పద్ధతి ప్రవేశపెట్టారు. స్కూల్ టీచర్లకు వినూత్న శిక్షణ ఏర్పాటు చేశారు. ప్రతి విద్యార్థి మీద వ్యక్తిగత పర్యవేక్షణ మొదలైనది. దాని ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే మేము గొప్ప విజయం సాధిస్తున్నాము. 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. బాలబాలికల పౌష్టిక ఆహారంలో భాగంగా చిక్కి, గుడ్లు, రాగిజావ అందిస్తున్నారు. వైద్య సేవలు కూడా అందిస్తున్నారు.

బాగా మాట్లాడే విద్యార్థినీ, విద్యార్థులను జగన్ మామే స్వయంగా కలిసి వాళ్ల ప్రసంగం విని ఆనందించడం వలన వాళ్లలో ఆత్మస్థైర్యం పెరిగి గొప్పవారిగా ఎదగటానికి దోహదపడుతోంది. నేను ఈ రాష్ట్రంలో పుట్టడం గర్వకారణంగా భావిస్తున్నాను.

వ్యాసకర్త 8వ తరగతి విద్యార్థిని,
ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల, అద్దంకి

వైద్యం కాదు... వ్యాధి నివారణ ముఖ్యం

జబ్బు చేశాక వైద్యం చేసుకోవడం మంచిదా, అసలు జబ్బే చేయకుండా నివారించుకోవడం మంచిదా అనే ప్రశ్న తలెత్తినప్పుడు అందరూ నివారణ వైపే మొగ్గు చూపుతారు. చికిత్స కంటే నివారణ మెరుగనే నానుడి ఎప్పటినుంచో ప్రాచుర్యంలో ఉన్నదే కదా. ఒక వ్యక్తికి ఎలాంటి జబ్బు చేసిందనే దానికంటే ఆ జబ్బు ఎలాంటి వ్యక్తికి వచ్చిందనే అంశం కూడా ఈ ప్రశ్నని మరో కోణం నుంచి చూస్తుందని విలియం ఓస్లేర్ ఎంతో చక్కగా వివరించారు.

వ్యాధులను పరిశోధించడం, వాటి కారణాలను అన్వేషించడం, వాటికి తగిన చికిత్సని కనుగొనడం అనే ప్రక్రియలో తేలిన నిజం ఏమిటంటే... త్వరిత గతిన వ్యాధిని నిర్ధారించి, మంచి చికిత్సను అందించినంత మాత్రాన జబ్బులను నిర్మూలించలేం. కానీ, నివారణ చర్యలవల్ల వ్యాధులను రూపుమాపవచ్చు. ఈ విషయాన్ని మనం మశూచిని నిర్మూలించడం ద్వారా నిరూపించాము. ఇటీవల పోలియో వ్యాధి విషయంలో కూడా ఇది రుజువయింది. చైనా విముక్తి చెందిన కొత్తలో, కాలువల వెంట నత్తలు పట్టుకుంటూ, వీధుల్లో ఈగల్ని చంపుతూ అక్కడ ప్రజలు విడ్డూరంగా ప్రవర్తిస్తున్నారనే వార్తలు వచ్చాయి. షిస్టోసోమియాసిస్, కలరా, టైఫాయిడ్, అతిసారం వంటి వ్యాధుల నివారణకు అలా చెయ్యమని చైనా ప్రభుత్వమే ప్రజలను ప్రోత్సహించింది. దీంతో చైనాలో శాశ్వతంగా షిస్టోసోమి యాసిస్‌ను నిర్మూలించగలిగారు. ఒక్క నివారణ చర్య యాభై రకాల చికిత్సా విధానాలకు సమానం.

మన దేశంలో మన తల్లిదండ్రుల కాలం వరకు శారీరక శ్రమకి ప్రాధాన్యత ఉండేది. కానీ పట్టణీకరణ పెరిగే కొద్దీ, కూర్చొని చేసే ఉద్యోగాల శాతం పెరుగుతోంది. దాని వల్ల అనేక జీవనశైలి అనారోగ్యాలు ముప్పిరిగొంటున్నాయి. మన శరీర కణాలు తరతరాల శ్రమకి అలవాటు పడి, ఆహారాన్ని నిల్వ ఉంచుకుని, శక్తిని అందించే విధంగా రూపుదిద్దుకున్నాయి. ఇప్పుడు, ఆ కణాలు అలాగే ఉండిపోయాయి. అయితే మనం ఆకలి వేస్తే తినడం కాక, ఆహారం కనిపించగానే తినేయడంవల్ల, ఆ అధిక కేలరీలన్నీ ఈ కణాల్లో పేరుకుపోయి, బరువు పెరగడం, బీపీ, షుగర్లు పెరగడం, గుండె జబ్బులు సంభవించడం జరుగుతోంది. దీన్నే ‘మెటబాలిక్ సిండ్రోమ్’ అంటారు. దీన్ని నివారించాలంటే, మన జీవన శైలిని మార్చు కోవాలి. ఆహారాన్ని



మితంగా టైమ్ ప్రకారం తీసుకోవాలి. కొవ్వు, మాంసం, పొగాకు, మద్యం వంటివాటి వినియోగం తగ్గించాలి. వారానికి కనీసం ఐదు రోజులు నడవాలి, వ్యాయామం చేయాలి. అలా జీవనశైలి వ్యాధులను నివారించవచ్చు. ఇది కేవలం మన చేతుల్లో ఉంది. చేతులు కాలాక ఆకులు పట్టుకోకుండా, చిన్నప్పటి నుంచి అప్రమత్తంగా ఉంటే, ఈ వ్యాధులు సంభవించవు. ‘మనలో ఉండే ప్రకృతి సిద్ధమైన అంశాలే మనల్ని నియంత్రిస్తాయి, నయం చేస్తాయి’ అనే హిపోక్రటీస్ మాటలూ; ‘ప్రతి వ్యక్తి తన ఆరోగ్యానికీ, అనారోగ్యానికి కూడా తానే కారకుడు’ అనే గౌతమ బుద్ధుని మాటలూ ఈ సందర్భంగా గమనార్హం.

అంటువ్యాధులను పరిశుభ్రత ద్వారా, టీకాల ద్వారా, శుభ్రమైన తాగునీటి ద్వారా, తాజా ఆహారం ద్వారా, గృహ వసతి ద్వారా, పరిసరాల శుభ్రత ద్వారా నివారించవచ్చు. సరైన లైంగిక ప్రవర్తనల ద్వారా హెచ్‌ఐవీ వంటి లైంగిక వ్యాధులను పారదోలవచ్చు. మెరుగైన మానవ సంబంధాలు, ఆనందమయమైన కుటుంబ సంబంధాలు, ఉద్యోగ భద్రతల ద్వారా మానసిక వ్యాధులను, ఆత్మహత్యలను నివారించవచ్చు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడం వల్ల శ్వాసకోశ వ్యాధులను అరికట్టవచ్చు. ఆహార భద్రత, ఆహారంపై సరైన అవగాహనల ద్వారా రక్తహీనతను, తత్సంబంధిత వ్యాధులను నివారించవచ్చు. పారిశ్రామిక నిబంధనల వల్ల పరిశ్రమల్లో ప్రమాదాలను, పరిశ్రమల్లో ప్రబలే వ్యాధులను నియంత్రించవచ్చు. మత్తు పదార్థాలకూ, తాగుడుకూ బానిసలైన వారికి చేయూతనిస్తూ వారిని ఆ రుగ్మతల నుండి బయటకి లాగవచ్చు.

గర్భిణీ స్త్రీల పరిరక్షణవల్ల మాతా శిశు సంరక్షణ గావిస్తూ, పుట్టే పిల్లలకు బంగారు బాటలు వేయవచ్చు. వారిని వేయి కళ్ళతో కాపాడుతూ, ముందస్తు జాగ్రత్తలతో, మేలైన ఆహారపు అలవాట్లతో వారి ఎదుగుదలను నియంత్రించవచ్చు. ప్రతి ఆడపిల్లను అన్ని దశల్లో కాపాడుకుంటూ, స్త్రీల వ్యాధులను నివారించవచ్చు. నివారణ చర్యల వల్ల, సత్వర వైద్యం వల్ల ఎన్నో జబ్బులు రాకుండా ఆపవచ్చు. వచ్చినా మొగ్గలోనే తుంచి వేయవచ్చు.

ఇలాంటి అవగాహన కల్పించడం కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు చెందిన ఫ్యామిలీ ఫిజీషియన్లు ఉమ్మడిగా తమ మొదటి మహాసభలను జూన్ 24, 25 తేదీల్లో హైదరాబాద్ గ్రీన్ పార్క్ హోటల్లో జరుపుకుంటున్నారు. అనేక నివారణ అంశాలపై కూలంకషమైన చర్చ జరపడం కోసం, ‘వైద్యంలో వ్యాధి నిరోధక సేవలు – ఫ్యామిలీ డాక్టర్ల పాత్ర’ అనే మూలాంశంపై అనేక పత్రాలు సమర్పించి, చర్చ జరపబోతున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇలాంటి చర్చలు ఎంతో అవసరం.

– డాక్టర్ టి. నళిని, డాక్టర్ వి. శ్రీనివాస్
ఫ్యామిలీ మెడిసిన్ నిపుణులు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899


DMart®
Daily Discounts Daily Savings
మీ కాలేజ్
చదువును స్టైల్‌గా
ప్రారంభించండి
DMart ready
Google Play
App Store
కాలేజ్ మర్చండైస్
ఎంఆర్‌పిపై 20%-30% తగ్గింపు
బ్రాండెడ్ నోట్‌బుక్‌లు
ఎంఆర్‌పిపై కనీసం 20% తగ్గింపు
పెన్నులు
₹ 299# నుంచి
కాలేజ్ బ్యాగులు
₹ 399# నుంచి
లాప్ టాప్ బ్యాగులు
₹ 149# నుంచి
లంచ్ బాక్స్ + వాటర్ బాటిల్ కాంబో
₹ 359# నుంచి
ట్రిమ్మర్
₹ 399# నుంచి
హెయిర్ డ్రైయర్
₹ 349# మాత్రమే
ఫుట్ బాల్
ఎంఆర్‌పి ₹ 470
₹ 199# నుంచి
స్టీల్ బాటిల్
₹ 449# నుంచి
జెల్ రెయిన్ సూట్
₹ 229# నుంచి
అంబ్రెల్లా
SUN
₹ 229* నుంచి
మెన్స్ క్లాగ్
1 జత
డైలీ ఎసెన్షియల్స్
₹ 108* మాత్రమే
సన్‌ఫీస్ట్
డార్క్ ఫాంటసీ
చోకో ఫిల్స్
300 గ్రాములు
ఎంఆర్‌పి ₹ 170
Dark Fantasy Choco Fills
₹ 365* మాత్రమే
బ్రూక్ బాండ్
తాజ్ మహల్ టీ
500 గ్రాములు
ఎంఆర్‌పి ₹ 425
TAJ MAHAL
₹ 330* మాత్రమే
కెల్లాగ్స్
ముయెస్లీ ఫ్రూట్
అండ్ నట్
750 గ్రాములు
ఎంఆర్‌పి ₹ 480
Kellogg's MUESLI 21% FRUIT
₹ 224* మాత్రమే
బూస్ట్
ప్యాక్
500 గ్రాములు
ఎంఆర్‌పి ₹ 249
Boost
₹ 225* మాత్రమే
కాంటినెంటల్
ఎక్స్‌ట్రా కాఫీ
జార్
200 గ్రాములు
ఎంఆర్‌పి ₹ 360
₹ 92* మాత్రమే
మ్యాగీ మసాలా నూడుల్స్
560 గ్రాములు
ఎంఆర్‌పి ₹ 112
కొనండి 1 పొందండి 1 ఉచితంగా
పార్క్ అవెన్యూ
వాయేజ్ పెర్ఫ్యూమ్
స్ప్రే
220 మి.లీ
ఎంఆర్‌పి ₹ 390
PARK AVENUE
కొనండి 1 పొందండి 1 ఉచితంగా
మీరా స్ట్రాంగ్ అండ్
హెల్తీ షాంపూ
650 మి.లీ
ఎంఆర్‌పి ₹ 699
₹ 149* మాత్రమే
మామ ఎర్త్
ఉబ్టాన్ టర్మెరిక్
మరియు సాఫ్రాన్
ఫేస్ వాష్
100 మి.లీ
ఎంఆర్‌పి ₹ 259
mamaearth
₹ 196* మాత్రమే
గ్లో అండ్ లవ్లీ
మల్టీ విటమిన్
ఫేస్ క్రీమ్
110 గ్రాములు
ఎంఆర్‌పి ₹ 246
₹ 165* మాత్రమే
ఫాగ్ మార్కో
1000 స్ప్రే
150 మి.లీ
ఎంఆర్‌పి ₹ 275
FOGG
₹ 210* మాత్రమే
స్టేఫ్రీ సెక్యూర్
ఎక్స్‌ట్రా లార్జ్
40 ప్యాడ్‌లు
ఎంఆర్‌పి ₹ 260
Stayfree secure
గ్రోసరీ
₹ 50* మాత్రమే
లూస్ సోనా మసూరి
కర్నూల్ రైస్
1 కిలో
₹ 29.50* మాత్రమే
లూస్ ఇడ్లీ రవ్వ
1 కిలో
₹ 29* మాత్రమే
లూస్ గోధుమ పిండి
1 కిలో
₹ 39* మాత్రమే
లూస్ చిన్న చక్కెర
1 కిలో
₹ 115* మాత్రమే
లూస్ మినపగుళ్ళు
1 కిలో
₹ 93* మాత్రమే
లూస్ బిర్యానీ రైస్
1 కిలో
అప్పారెల్స్
₹ 199# నుంచి
లేడీస్ ఎథినిక్
షార్ట్ /లాంగ్ కుర్తా
₹ 99# నుంచి
లేడీస్
దుపట్టా / స్టోల్
₹ 199# నుంచి
లేడీస్ ఆంకిల్
కాటన్ స్ట్రెచ్ లెగ్గింగ్
₹ 499# నుంచి
లేడీస్ డ్రెస్సెస్
₹ 99# నుంచి
లేడీస్ టీ-షర్ట్
₹ 149# నుంచి
లేడీస్ టాప్
₹ 349# నుంచి
లేడీస్
డెనిమ్/జెగ్గింగ్
₹ 99# నుంచి
లేడీస్ కాజ్యువల్ లోయర్
₹ 199# నుంచి
లేడీస్ సాండల్స్
₹ 299# నుంచి
మెన్స్ షూస్
₹ 99# నుంచి
మెన్స్ ఫాన్సీ టీ-షర్ట్
₹ 199# నుంచి
మెన్స్ కాజ్యువల్
ఫార్మల్ షర్ట్
₹ 349# నుంచి
మెన్స్ ఫార్మల్
ట్రౌజర్ /జీన్స్
₹ 399# నుంచి
మెన్స్ కాటన్ చినోస్
₹ 99# నుంచి
బెల్ట్
₹ 149# నుంచి
మెన్స్ ఫాషన్ షర్ట్
ఎంఆర్‌పిపై కనీసం
25% తగ్గింపు
అన్ని బ్రాండెడ్
పురుషుల అండర్ గార్మెంట్స్
ట్రెండింగ్
వార్డ్‌రోబ్ లుక్స్
మెన్స్ క్యారెక్టర్ టీ-షర్ట్ @
₹ 199# నుంచి
మెన్స్ కాజ్యువల్ షర్ట్స్ @
₹ 499# నుంచి
మెన్స్ ఫాషన్ జీన్స్ @
₹ 699# నుంచి
లేడీస్ ఫాషన్ టీ-షర్ట్ అండ్ టాప్స్ @
₹ 199# నుంచి
లేడీస్ కాజ్యువల్ బాటమ్ వేర్ @
₹ 299# నుంచి
లేడీస్ డ్రెస్సెస్ @
₹ 499# నుంచి
లేడీస్ ఫాషన్ జీన్స్@
₹ 499# నుంచి
కనీసం 6% డిస్కౌంట్
విజయవాడ: 0866-2434675 • విజయవాడ - 2 ఎయిర్‌పోర్ట్ రోడ్: 0866-2841026 • బెంజ్ సర్కిల్: 0866-2473752 • గొల్లపూడి: 0866-2410021 • నున్న: 0866-2411080 • మచిలీపట్నం: 0867-2254001 • ఖమ్మం (తెలంగాణ): 08742-220003 • గుడివాడ: 08674-241801
• తాడేపల్లి: 8645247269 • నాజ్ సెంటర్ గుంటూరు: 0863-2228329 • గుంటూరు రింగ్ రోడ్: 0863-2335002 • ఒంగోలు: 0859-2234057 • మధురవాడ (వైజాగ్ 1): 0891-2524275 • మర్రిపాలెం: 0891-2976630 • గాజువాక: 0891-2744230 • సూర్యబాగ్: 08912521120
• విజయనగరం: 8922294861 • కాకినాడ: 0884-2371630 • ఏలూరు(గోదావరి): 08812-242993 • రాజమండ్రి (పాలకుంపేట): 0883-2979701 • రామదాసుపేట: 0883-2475777 తుని-వైజాగ్: 08854-252001 • భీమవరం: 9154846430 • ధణుకు: 08819-295903
• తిరుపతి -1 -ఎయిర్‌బైపాస్: 9059226944/844 • తిరుపతి -2- కరకంబాడి: 8712609182/183/184 • నెల్లూరు: 0861-2351669 • తూరంగి కాకినాడ: 088-2944895 **విజయవాడలో మాత్రమే అందుబాటులో ఉంది
1N
Impulse/06/23

భారత్ అభివృద్ధే ప్రపంచాభివృద్ధి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టీకరణ

- త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- ఇండో–పసిఫిక్‌పై బలప్రయోగం, ఘర్షణ నీలినీడలు ప్రసరిస్తున్నాయి
- అమెరికా కాంగ్రెస్‌లో ప్రధాని మోదీ ప్రసంగం


కాంగ్రెస్‌లో ప్రసంగిస్తున్న ప్రధాని మోదీ, వెనుక కమలా హ్యారిస్, హౌస్ స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ

వాషింగ్టన్: మానవాళికి ముప్పుగా పరిణమించిన ఉగ్రవాదాన్ని కఠినంగా అణచివేయడంలో 'అయితే, కానీ'లకు ఎంతమాత్రం తావులేదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చి చెప్పారు. కొన్ని దేశాల్లో ప్రభుత్వాలే ఉగ్రవాదాన్ని నిస్సిగ్గుగా ప్రోత్సహిస్తున్నాయని పరోక్షంగా పాకిస్తాన్‌పై మండిపడ్డారు. ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. ప్రధాని మోదీ గురువారం వాషింగ్టన్ డీసీలో అమెరికా కాంగ్రెస్ (పార్లమెంట్) ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. దాదాపు 60 నిమిషాలపాటు మోదీ ప్రసంగం కొనసాగింది. పార్లమెంట్ సభ్యులు, సెనేటర్లతోపాటు సందర్శకుల గ్యాలరీల నుంచి వందలాది మంది భారతీయ–అమెరికన్లు మోదీ ప్రసంగాన్ని వీక్షించారు. అమెరికాలో 9/11 దాడులు జరిగి రెండు దశాబ్దాలు, భారత్‌లో 26/11 దాడులు జరిగి దశాబ్దం పూర్తయినా ఉగ్రవాదం, తీవ్రవాదం ప్రపంచానికి ఇప్పటికీ సవాలు విసురుతూనే ఉన్నాయని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. మతి తప్పిన సిద్ధాంతాలు కొత్తరూపును, కొత్త గుర్తింపును సంతరించుకుంటున్నాయని, అయినప్పటికీ వాటి ఉద్దేశాలు మాత్రం మారడం లేదని ఆక్షేపించారు. ఉగ్రవాదం ప్రపంచ మానవాళికి ముమ్మాటికీ శత్రువేనని స్పష్టం చేశారు. ముష్కర మూకలను అణచివేయడంలో ఎవరూ రాజీ పడొద్దని సూచించారు. ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తూ పొరుగు దేశాలను ఎగుమతి చేస్తున్న దుష్ట దేశాలకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మోదీ ఏం మాట్లాడారంటే..

భారీగానే కాదు.. వేగంగానూ అభివృద్ధి

''గత దశాబ్ద కాలంలో వంద మందికిపైగా అమెరికా పార్లమెంట్ సభ్యులు భారత్‌లో పర్యటించారు. భారతదేశ అభివృద్ధిని తెలుసుకోవాలని, అక్కడి ప్రజాస్వామ్యాన్ని, వైవిధ్యాన్ని అర్థం చేసుకోవాలని అందరూ కోరుకుంటున్నారు. భారత్ ఇప్పుడేం చేస్తోంది? ఎలా చేస్తోంది? అన్నదానిపై అందరికీ ఆసక్తి ఉంది. ప్రధానమంత్రి హోదాలో అమెరికాలో నేను మొదటిసారి పర్యటించినప్పుడు భారత్ ప్రపచంలో పదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోంది. మేము భారీగానే కాదు, వేగంగానూ అభివృద్ధి సాధిస్తున్నాం. భారత్ ప్రగతి సాధిస్తే మొత్తం ప్రపంచం ప్రగతి సాధిస్తుంది. అన్నింటికంటే ముఖ్యమైన విషయం .. భూగోళంపై ఆరింట ఒక వంతు జనాభా భారత్‌లోనే ఉంది.

ఇండో–పసిఫిక్‌లో స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం..

వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను గౌరవించాలని ఐక్యరాజ్యసమితి చార్టర్ సూచిస్తోంది. ప్రపంచ క్రమాన్ని(గ్లోబల్ ఆర్డర్) అన్ని దేశాలూ అనుసరించాలి. చార్టర్‌ను గౌరవించాలి. కానీ, ఇండో–పసిఫిక్‌పై బలప్రయోగం, ముఖాముఖి ఘర్షణ అనే నీలినీడలు ప్రసరిస్తున్నాయి. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం. భారత్–అమెరికా భాగస్వామ్యానికి ఇది కూడా ఒక ప్రాధాన్యతాంశమే. స్వేచ్ఛాయుత ఇండో–పసిఫిక్ ఆవశ్యకతపై అమెరికాతో మా అభిప్రాయాలు పంచుకున్నాం. ఈ ప్రాంతంలో శాంతి, సౌభాగ్యం పరిఢవిల్లాలన్నదే మా ఆకాంక్ష. ఇందుకోసం ప్రాంతీయ, అంతర్జాతీయ సంస్థలతో, భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నాం. 'క్వాడ్' వంటి కూటములు ఈ ప్రయత్నంలో ఒక భాగమే. ఇండో–పసిఫిక్ బాగు కోసం క్వాడ్ కృషి చేస్తోంది. ఉక్రెయిన్ సంఘర్షణ ఆసియా ప్రాంతంలో సమస్యలు సృష్టించిన మాట వాస్తవమే. ఇది యుద్ధాల శకం కాదని, చర్చలు, దౌత్యమార్గాల్లో వివాదాలను పరిష్కరించుకోవాలని సూటిగా చెప్పా.

ఇదొక గొప్ప గౌరవం

140 కోట్ల మందికి ప్రాతినిధ్యం వహిస్తూ అమెరికా పార్లమెంట్‌లో ప్రసంగించే అవకాశం రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. రెండుసార్లు ఈ అవకాశం దక్కడం గర్వకారణం. మనం ఒక ముఖ్యమైన కూడలిలో ఉన్నాం. గత కొన్నేళ్లుగా కృత్రిమ మేధ(ఏఐ)లో ఎన్నో ఆవిష్కరణలు వెలుగులోకి వస్తున్నాయి. అదేసమయంలో మరో ఏఐ(అమెరికా, ఇండియా)లో మరిన్ని ముఖ్యమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ శతాబ్దం ఆరంభంలో రక్షణ సహకారం విషయంలో మనం(భారత్, అమెరికా) అపరిచితులమే. పెద్దగా రక్షణ సహకారం లేదు. కానీ, ఇప్పుడు భారత్‌కు అమెరికా అత్యంత కీలకమైన రక్షణ భాగస్వామిగా మారింది.

75 ఏళ్ల స్వాతంత్య్ర ప్రయాణం

ప్రజాస్వామ్య వ్యవస్థకు భారత్ తల్లిలాంటిది. భారత్, అమెరికా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా వర్ధిల్లుతున్నాయి. సమానత్వం, ప్రజల గౌరవానికి స్ఫూర్తినిచ్చేదే ప్రజాస్వామ్యం. ఆలోచనకు, వ్యక్తీకరణకు రెక్కలు తొడిగేది ప్రజాస్వామ్యం. ప్రాచీన కాలం నుంచి ప్రజాస్వామ్య విలువలకు భారత్ ఆయువుపట్టుగా నిలుస్తోంది. వెయ్యి సంవత్సరాల పరాయి పాలన తర్వాత భారత్ స్వేచ్ఛావాయువులు పీల్చుకుంది. 75 ఏళ్ల స్వాతంత్య్ర ప్రయాణాన్ని పండుగలా జరుపుకుంది. ఇది కేవలం ప్రజాస్వామ్య ఉత్సవం కాదు, వైవిధ్య వేడుక. సామాజిక సాధికారత, ఐక్యత, సమగ్రత వేడుక.

డిజిటల్ చెల్లింపుల అడ్డా భారత్

యువ జనాభా అధికంగా ఉన్న ప్రాచీన దేశం భారత్. సంప్రదాయాలకు పెట్టింది పేరు భారత్. నేటి యువత భారత్‌ను టెక్నాలజీ హబ్‌గా మారుస్తున్నారు. భారత్‌లో డిజిటల్ చెల్లింపులు వేగంగా వృద్ధి చెందుతున్నాయి. దేశంలో ప్రత్యక్ష నగదు బదిలీల విలువ 320 బిలియన్ డాలర్ల మార్కును దాటింది. ఈ ప్రక్రియలో 25 బిలియన్ డాలర్లు ఆదా చేశాం. భారత్‌లో ఇప్పుడు అందరూ స్మార్ట్‌ఫోన్ల ద్వారానే చెల్లింపులు చేస్తున్నారు. వీధి వ్యాపారుల సైతం యూపీఐ సేవలను వాడుకుంటున్నారు. గత ఏడాది ప్రపంచంలో జరిగిన ప్రతి 100 రియల్ టైమ్ డిజిటల్ చెల్లింపుల్లో 46 చెల్లింపులు భారత్‌లోనే జరిగాయి. వేలాది మైళ్ల పొడవైన ఆప్టికల్ ఫైబర్ కేబుళ్లు, చౌక డేటాతో భారత్‌లో సాంకేతిక విప్లవం కొనసాగుతోంది.

సంస్కరణల సమయమిది..

ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాల్సిన తరుణం వచ్చింది. ప్రపంచం మారుతోంది. అంతర్జాతీయ సంస్థలూ మారాల్సిందే. భారత్–అమెరికా మరింత సన్నిహితమవుతున్నాయి. పరస్పర సంబంధాల విషయంలో నూతన ఉషోదయం కనిపిస్తోంది. భారత్–అమెరికా సంబంధాలు కేవలం ఈ రెండు దేశాలనే కాదు, ప్రపంచ భవితవ్యాన్ని కూడా నిర్ధారిస్తాయి. మహాత్మా గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్‌తోపాటు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం కోసం పోరాడినవారిని మేమే స్మరించుకుంటున్నాం. భారత్‌లో 2,500కు పైగా రాజకీయ పార్టీలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాలను 20 వేర్వేరు పార్టీలు పరిపాలిస్తున్నాయి. దేశంలో 22 అధికార భాషలున్నాయి. వేలాది యాసలున్నాయి. కానీ, మేమంతా ఒకే స్వరంతో మాట్లాడుతాం. ప్రపంచంలోని అన్ని నమ్మకాలు, విశ్వాసాలకు భారత్‌లో స్థానం ఉంది, వాటిని గౌరవిస్తున్నాం. వైవిధ్యం అనేది భారత్‌లో ఒక సహజ జీవన విధానం. అమెరికా పార్లమెంట్‌లో భారతీయ–అమెరికన్ల సంఖ్య పెరుగుతోంది. ఈ సభలో సమోసా కాకస్ ఫ్లేవర్ ఉంది. ఇది మరింత విస్తరించాలి. భారత్‌లోని భిన్న రుచులు ఇక్కడ ఉండాలని కోరుకుంటున్నా'' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

మహిళల సారథ్యంలో అభివృద్ధి

ప్రాచీన కాలం నాటి వేదాలు నేటి మానవాళికి గొప్ప నిధి లాంటివి. మహిళా రుషులు సైతం వేదాల్లో ఎన్నో శ్లోకాలు, పద్యాలు రాశారు. ఆధునిక భారతదేశంలో మహిళలు ఉజ్వలమైన భవిష్యత్తు దిశగా ప్రజలను ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో మహిళల సారథ్యంలో అభివృద్ధి జరగాలన్నదే మా ఆకాంక్ష. గిరిజన తెగకు చెందిన ఓ మహిళ దేశానికి రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల్లో 10.5 లక్షల మంది మహిళలు వివిధ పదవులు చేపట్టారు. సైన్యం, నావికాదళం, వైమానిక దళంలోనూ విశేషమైన సేవలు అందిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక శాతం మహిళా పైలట్లు ఉన్న దేశం భారత్. అంగారక గ్రహంపైకి మనుషులను చేర్చేందుకు చేపట్టిన మార్స్ మిషన్‌లో మహిళామణులు పనిచేస్తున్నారు. మహిళలకు సాధికారత కల్పిసే సమూల మార్పులు రావడం ఖాయం. ఆడపిల్లల చదువులు, వారి ఎదుగుదల కోసం పెట్టుబడి పెడితే వారు మొత్తం కుటుంబాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తారు.


విందుకు హాజరైన ముకేశ్ అంబానీ, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ దంపతులు

నాటు నాటుకి అమెరికన్ యువత స్టెప్పులు

- వైట్‌హౌస్ అధికారిక విందులో ప్రధాని మోదీ
- సరదా సంభాషణలతో సాగిన విందు సమావేశం
- ముకేశ్ అంబానీ, సుందర్ పిచాయ్ తదితరులు హాజరు

వాషింగ్టన్: అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గౌరవార్థం అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్ ఏర్పాటు చేసిన అధికారిక విందు సరదా సంభాషణలతో సందడిగా సాగింది. వైట్‌హౌస్ నార్త్ లాన్‌లో గురువారం రాత్రి ఈ విందుకు 400 మందికిపైగా అతిథుల్ని ఆహ్వానించారు. పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, యాపిల్ సీఈఓ టిమ్ కుక్ తదితరులు ఈ విందుకి హాజరయ్యారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ విందులో అధ్యక్షుడు బైడెన్ ప్రధాని మోదీతో సరదా సంభాషణలతో నవ్వులు పూయించారు. విందులో టోస్ట్ (ఆరోగ్యం కోసం తీసుకునే ఒక పెగ్గు ఆల్కహాల్) సంప్రదాయం గురించి బైడెన్ మాట్లాడుతూ ''మిస్టర్ పీఎం మీరు ఎవరికైనా టోస్ట్ అందించాలనుకుంటే మీ చేతి గ్లాసులో ఆల్కహాల్ లేకపోతే ఎడమ చేత్తో వారికి ఇవ్వాలి. ఈ విషయాన్ని మా తాతయ్య చెప్పేవారు' అని బైడెన్ అంటే మోదీ చిరునవ్వులు చిందించారు. బైడెన్, మోదీ ఇద్దరూ ఆల్కహాల్ తీసుకోరు. దీంతో అందరూ ఫక్కున నవ్వేశారు. బైడెన్ ఆతిథ్యానికి అతిథులందరూ ఫిదా అయిపోయి పాటలు పాడాలని అనుకుంటారని మోదీ అన్నారు. 2014లో అమెరికాకు వచ్చినప్పుడు నవరాత్రుల సందర్భంగా ఉపవాసం ఉండడంతో ఏమీ తినలేదని, అప్పుడు ఉపాధ్యక్షుడిగా ఉన్న బైడెన్ తనని బాగా ఆకలేస్తే ఏదో ఒకటి తినాలని ఆప్యాయంగా అడిగేవారని గుర్తు చేసుకున్నారు. తాను తినాలన్న బైడెన్ కోరిక ఇప్పుడు నెరవేరిందన్నారు. అతిథులందరూ ఆరోగ్యం కోసం ఆల్కహాల్ తీసుకోవాలంటూ మోదీ స్వయంగా టోస్ట్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్, అమెరికా మధ్య బంధాల బలోపేతంలో ప్రవాస భారతీయులు పోషిస్తున్న పాత్రను కొనియాడారు. 'భారతీయులు, అమెరికన్లు ఒకరినొకరు పూర్తిగా తెలుసుకుంటున్నారు. భారత్‌లో పిల్లలు హాలోవిన్ వేడుకల్ని చేసుకుంటూ స్పైడర్ మ్యాన్‌ను చూసి పులకించిపోతూ ఉంటే, అమెరికన్ యువత తెలుగు సినిమా ఆర్ఆర్ఆర్‌లో ఆస్కార్ అవార్డు దక్కించుకున్న నాటు నాటు పాటకి స్టెప్పులేస్తున్నారు' అని ప్రధాని పేర్కొన్నారు.

అధికారిక విందులో మెనూ..!

ప్రధాని కోసం ప్రత్యేకంగా శాకాహారం, తృణధాన్యాలతో చేసిన వంటలను దగ్గరుండి మరీ జిల్ బైడెన్ వడ్డించారు. మారినేటెడ్ మిల్లెట్స్, గ్రిల్డ్ మొక్కజొన్న సలాడ్, పుచ్చకాయ జ్యూస్, అవకాడో సాస్, స్టఫ్‌డ్ మష్‌రూమ్స్, క్రీమీ రిసాట్టో, లెమన్ డిల్ యోగర్ట్ సాస్ వంటివి ప్రత్యేకంగా వడ్డించారు.

నూతన రంగాల్లోనూ కలిసి పనిచేస్తున్న భారత్, అమెరికా

కమలా హ్యారిస్ ఇచ్చిన విందులో మోదీ



వాషింగ్టన్: నూతన రంగాల్లోనూ భారత్, అమెరికా కలిసి పని చేస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. అమెరికాలో పర్యటనలో ఉన్న మోదీ శుక్రవారం శ్వేతసౌధంలో ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్ ఇచ్చిన విందులో పాల్గొన్నారు. నాలుగు రోజుల పర్యటన కోసం వచ్చిన తనకు ఘన స్వాగతం పలికిన అమెరికా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రక్షణ, వ్యూహాత్మక రంగాల్లో పరస్పర సహకారాన్ని ఇరు దేశాలు పెంపొందించుకుంటున్నాయని తెలిపారు. భారత్–అమెరికా సంబంధాలనే శ్రావ్యమైన గానాన్ని ఇరుదేశాల పౌరులే స్వరపర్చారని కొనియాడారు. రెండు దేశాల మైత్రి బలపడానికి భారతీయ–అమెరికన్ అయిన కమలా హ్యారిస్ ఎంతగానో కృషి చేస్తున్నారని మోదీ కొనియాడారు. ఈ విందులో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ పాల్గొన్నారు.

పగటిపూట 20% తక్కువ రాత్రిపూట 20% ఎక్కువ

2024 ఏప్రిల్ 1 నుంచి 'టైమ్ ఆఫ్ ద డే' విద్యుత్ టారిఫ్

న్యూఢిల్లీ: దేశంలో త్వరలో కొత్త విద్యుత్ టారిఫ్ అమల్లోకి రానుంది. పగటిపూట వినియోగం తక్కువగా ఉండే సమయంలో విద్యుత్ వాడుకుంటే చార్జీలు 20 శాతం వరకు తగ్గుతాయి. రాత్రిపూట వినియోగం అధికంగా ఉండే సమయంలో విద్యుత్ ఉపయోగించుకుంటే చార్జీలను 20 శాతం మేర పెంచుతారు. ఈ మేరకు టైమ్ ఆఫ్ ద డే(టీఓడీ) టారిఫ్ పేరిట కొత్త విద్యుత్ నియమాలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కొత్త టారిఫ్‌ను అమలు చేయడం వల్ల పీక్ సమయాల్లో గ్రిడ్‌పై భారంతోపాటు విద్యుత్ డిమాండ్ తగ్గుతుందని తెలియజేసింది. ఈ నూతన విధానం 2024 ఏప్రిల్ 1వ తేదీ నుంచి మొదట వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు అమల్లోకి వస్తుందని ప్రకటించింది. సంవత్సరం తర్వాత.. అంటే 2025 ఏప్రిల్ 1 నుంచి వ్యవసాయ రంగం మినహా మిగతా అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు ఈ నిబంధనలను వర్తింపజేయనున్నట్లు స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, నూతన టారిఫ్ విధానంతో వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కే సింగ్ అభిప్రాయపడ్డారు. లైట్లు, ఫ్యాన్లు, ఏసీల వినియోగం రాత్రిపూటే ఎక్కువ కాబట్టి వినియోగదారులపై భారం పడుతుందని విద్యుత్ రంగ నిపుణులు పేర్కొంటున్నారు.

ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి

అన్ని శాఖలను ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ: ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానంలో ఉద్యోగులందరి హాజరును తప్పనిసరిగా నమోదు చేయాలని కేంద్రం శుక్రవారం అన్ని శాఖలను కోరింది. తమ పరిధిలోని ఉద్యోగులు బయోమెట్రిక్‌లో హాజరు నమోదు చేయనప్పటికీ కొన్ని ప్రభుత్వ శాఖలు అలసత్వంతో వ్యవహరిస్తున్నాయని తేలడంతో సిబ్బంది వ్యవహారాల శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థలు తమ ఉద్యోగుల హాజరును తప్పనిసరిగా నమోదు చేయించుకునేలా చర్యలు తీసుకోవాలని అందులో కోరింది. ఉద్యోగుల సమయపాలనపైనా శ్రద్ధ పెట్టాలని సూచించింది. ఉద్యోగులు తరచూ ఆలస్యంగా విధులకు హాజరు కావడం, ముందుగానే వెళ్లిపోవడం వంటి వాటిని ప్రోత్సహించరాదని, నిబంధనల ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని కోరింది.

కలసికట్టుగా పోరుబాట

- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో 17 పార్టీలు ఉమ్మడిగా పోటీ
- పట్నాలో విపక్ష సమావేశంలో ముందడుగు
- వచ్చే నెల సిమ్లాలో జరిగే సమావేశంలో ఉమ్మడి కార్యాచరణ
- బీజేపీని గద్దె దించడమే లక్ష్యంగా పనిచేస్తామన్న నితీశ్‌కుమార్


భేటీలో పాల్గొన్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, నితీశ్, లాలూ యాదవ్

పట్నా: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అధికార బీజేపీ గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్ష పార్టీలు ఏకం కావడంలో అడుగు ముందుకు పడింది. బిహార్ రాజధాని పట్నాలో శుక్రవారం జరిగిన విపక్షాల మెగా సమావేశం కొంతమేరకు సత్ఫలితాలనిచ్చింది. పార్టీల మధ్యనున్న విభేదాలను పక్కన పెట్టి లోక్‌సభ ఎన్నికల్లో 17 పార్టీలు కలసికట్టుగా పోటీ చేయడానికి అంగీకరించాయి. ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహాన్ని రచించడానికి వచ్చే నెల సిమ్లాలో మరోసారి సమావేశం కావాలని విపక్ష పార్టీలు నిర్ణయించాయి. జూలై 10 లేదా 12వ తేదీన సిమ్లాలో ఈ సమావేశం ఉండవచ్చని సమాచారం. దాదాపుగా 4 గంటల సేపు సమావేశమైన చర్చించిన ప్రతిపక్ష పార్టీల నాయకులందరూ ఐక్యంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విపక్ష పార్టీల సమావేశానికి ఆతిథ్యమిచ్చిన బిహార్ సీఎం నితీశ్ మాట్లాడుతూ.. ''సమావేశం బాగా జరిగింది. చాలా మంది నేతలు తమ అభిప్రాయాల్ని పంచుకున్నారు. ఎన్నికల్లో కలిసి పని చెయ్యడానికి ఒక అంగీకారానికి వచ్చారు'' అని చెప్పారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బీజేపీని ఓడించడమే తమ లక్ష్యమన్నారు. ఎన్నికల వ్యూహం, సీట్ల సర్దుబాటు వంటి అంశాలను త్వరలో నిర్ణయిస్తామని చెప్పారు. మీడియా సమావేశానికి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, తమిళనాడు సీఎం స్టాలిన్ గైర్హాజరయ్యారు. అయితే వారికి ఫ్లైట్ టైమ్ అయిపోవడంతోనే వెళ్లిపోయారని నితీశ్ సమర్థించుకున్నారు.

కాంగ్రెస్ ఆప్ మధ్య ఆర్డినెన్స్ చిచ్చు

ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి లోక్‌సభ ఎన్నికల్ని ఎదుర్కొంటాయని బయటకి చెబుతున్నప్పటికీ సమావేశంలో కాంగ్రెస్, ఆప్ మధ్య మాటల యుద్ధం జరిగిందని తెలుస్తోంది. ఢిల్లీలో అధికారులపై నియంత్రణకు కేంద్రం తెచ్చిన ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరాటం సాగిస్తున్న ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తమకు కాంగ్రెస్ మద్దతుగా ఉంటేనే కలిసి ముందుకు నడుస్తామని పట్టుపట్టారు. దీనిపై సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మౌనం వహించడం కేజ్రీవాల్‌కు మింగుడు పడలేదు. విపక్షాల సమావేశానంతరం ఆప్ ఒక ప్రకటనలో కాంగ్రెస్‌తో తాము కలిసి ముందుకు వెళ్లడం కష్టమంటూ బాంబు పేల్చింది. దీనిపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. ఆర్డినెన్స్ అంశం పార్లమెంటులో తేలాల్సిందే కాబట్టి తాము అక్కడే తమ వైఖరి చెబుతామని, ఇతర వేదికలపై ఎందుకు వెల్లడించాలని ఆయన ప్రశ్నించారు.

''జూలైలో సిమ్లాలో సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చిస్తాం. ఆ సమావేశంలో ఉమ్మడి ఎజెండా రూపొందించాలని నిర్ణయించాం. కేంద్రంలో అధికార బీజేపీని గద్దె దించడానికి ప్రతీ రాష్ట్రానికి ప్రత్యేకంగా ఒక ప్రణాళిక రూపొందిస్తాం''
– మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడు

''వచ్చే ఎన్నికల్లో జరిగేది సిద్ధాంతాల మధ్య యుద్ధం. పార్టీల మధ్య కొన్ని విభేదాలు ఉన్నప్పటికీ కలసికట్టుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం. మా సిద్ధాంతాలను పరిరక్షించుకుంటూనే ఉమ్మడిగా పని చేస్తాం''
– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకుడు

''బీజేపీని గద్దె దింపడానికి పట్నాలో మొదలైన ఈ కార్యక్రమం ఒక ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటుంది. మేమంతా ఒక్కటిగా ఉన్నాం. బీజేపీపై ఐక్యంగా పోరాడుతాం. ఈ నియంత ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే భవిష్యత్‌లో ఎన్నికలు ఉండవు. బీజేపీ చరిత్ర మార్చాలని అనుకుంటోంది. మేము చరిత్రను కాపాడతాం''
– మమతా బెనర్జీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి


''మా ఐక్య ఫ్రంట్‌కు ప్రజా దీవెనలు కచ్చితంగా లభిస్తాయి.''
– శరద్ పవార్, ఎన్సీపీ అధినేత

''పట్నా సమావేశం విస్పష్టమైన సందేశాన్నిచ్చింది. మేమంతా ఐక్యంగా పనిచేసి దేశాన్ని కాపాడతాం''
– అఖిలేశ్ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత

''మేమంతా కలసికట్టుగా పోరాడతాం. విపక్షాలన్నీ చేతులు కలపకపోతే ఓట్లు చీలిపోతాయన్న ఆందోళన అందరిలోనూ ఉంది. భజరంగ భళి మాతో ఉన్నారు''
– లాలూప్రసాద్ యాదవ్, ఆర్‌జేడీ అధినేత

పట్నాలో ప్రతిపక్ష పార్టీ నాయకుల సమావేశం ఒక ఫొటో సెషన్‌కే పరిమితమని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఎద్దేవా చేశారు. విపక్షాల మధ్య ఐక్యత అసాధ్యమని అభిప్రాయపడ్డారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాల ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. జమ్మూలో ఒక ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా పట్నా సమావేశంతో ఒరిగేదేమీ లేదని బీజేపీ 300పైగా సీట్లతో భారీ విజయం సాధిస్తుందని ధీమాగా చెప్పారు.

వచ్చే ఎన్నికల్లో 300 సీట్లు మావే



ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ప్రపంచ దేశాల నాయకులు ప్రశంసిస్తూ ఉంటే ప్రతిపక్షాలకు అసహనంగా ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ జైల్లో పెట్టిన నాయకులు నితీశ్ కుమార్, లాలూప్రసాద్ యాదవ్‌లు ఆమె మనవడు రాహుల్‌తో చేతులు కలపడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాల సమావేశం ఒక స్వార్థ కూటమిగా కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ అభివర్ణించారు. విపక్షాల కూటమిని తోడేళ్లతో పోల్చారు. ''తోడేళ్లు మూకుమ్మడిగా వేటాడతాయని అంటారు. పట్నాలో రాజకీయ మూక కలిశాయి. వారికి ఎర మన దేశ భవిష్యత్'' అని స్మృతి ఇరానీ ధ్వజమెత్తారు.

ప్రయాణం.. విషాదాంతం

బోస్టన్: ఒకరు 'టైటానిక్' నిపుణుడు.. మరొకరు సాహసి..ఇంకొకరు సీఈవో..ఇంకా ప్రముఖ వ్యాపారవేత్త, ఆయన కొడుకు..! వీరంతా 'టైటాన్'అనే మినీ సబ్‌మెరైన్‌లో టైటానిక్ శకలాలను చూసేందుకు వెళ్తూ అట్లాంటిక్ సముద్రంలో గల్లంతయ్యారు. ఈ అయిదుగురూ మృతి చెందినట్లు భావిస్తున్నామని అమెరికా కోస్ట్ గార్డ్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా అందరినీ దిగ్భ్రాంతికి గురి చేసింది. న్యూఫౌండ్‌ల్యాండ్ రాష్ట్రం సెంట్ జాన్స్‌కు సుమారు700 కిలోమీటర్ల దూరంలో ఆదివారం ఉదయం 'టైటాన్'సముద్రాంతర యాత్రకు బయలుదేరింది. టైటానిక్ వైపుగా

- సముద్రంలో బద్దలైన టైటాన్ మినీ సబ్‌మెరైన్
- అందులోని అయిదుగురూ మృతి
- అన్వేషణ కొనసాగుతుందన్న అమెరికా కోస్ట్ గార్డ్

నీటి అడుగుకు ప్రయాణం ప్రారంభించిన 1.45 గంటలకే ప్రధాన నౌక పోలార్ ప్రిన్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. అందులోని ఆక్సిజన్ నిల్వలు గురువారం ఉదయం 6 గంటల వరకు మాత్రమే సరిపోతాయి. దీంతో, అమెరికా, కెనడా విమానాలు, నౌకలు, రోబోల సాయంతో టైటాన్ జాడ కోసం అన్వేషణ మొదలుపెట్టాయి. చివరికి, టైటాన్ శకలాలను తమ రోబో టైటాన్ శకలాలను గుర్తించినట్లు అమెరికా కోస్ట్‌గార్డ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో ఉన్న ఓషన్ గేట్ సంస్థ చీఫ్ పైలట్, సీఈవో స్టాక్టన్ రష్, సాహసి హామిష్ హార్డింగ్,, పాక్ జాతీయుడైన వాణిజ్యవేత్త షహ్‌జాదా దావూద్, ఆయన కొడుకు సులేమాన్, టైటానిక్



నిపుణుడు నర్గియోలెట్ మృతి చెందారని తెలిపింది. అయితే, అది ఎందుకు? ఎలా? ఎప్పుడు? ప్రమాదం బారిన పడి ఉంటుందనే విషయం తెలుసుకునేందుకు అన్వేషణ కొనసాగిస్తామన్నారు.

2050 నాటికి 130 కోట్ల మందికి మధుమేహం

తాజా సర్వేలో వెల్లడి



న్యూఢిల్లీ: ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ వ్యాధిగ్రస్తుల సంఖ్య రానున్న 30 ఏళ్లలో విపరీతంగా పెరిగిపోనుంది. ప్రస్తుతం 50 కోట్లుగా ఉన్న చక్కెర వ్యాధి బాధితుల సంఖ్య 2050 కల్లా రెట్టింపు కంటే ఎక్కువగా 130 కోట్లకు చేరనుంది ఈ విషయాలను లాన్సెట్ పత్రిక వెల్లడించింది. 'డయాబెటిస్ ప్రమాదకర స్థాయిలో పెరుగుతోంది. ప్రపంచ దేశాల ఆరోగ్య వ్యవస్థలన్నిటికీ ఇది సవాలు వంటిదే. ఈ వ్యాధి కారణంగా ముఖ్యంగా గుండెజబ్బుల కూడా పెరుగుతాయి'అని ఈ పరిశోధనలకు సారథ్యం వహించిన యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్‌లోని స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన లియానె ఒంగ్ అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న కేసుల్లో 96 శాతం టైప్ 2 డయాబెటిస్‌వేనని తెలిపారు. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్–2021 సర్వే ఆధారంగా 1990– 2021 సంవత్సరాల మధ్య వయస్సు, లింగం ఆధారంగా 204 దేశాలు, భూభాగాల్లో మధుమేహం విస్తృతి, అనారోగ్యం, మరణాలను బట్టి 2050 వరకు మధుమేహం వ్యాప్తి ఎలా ఉంటోందో వీరు అంచనా వేశారు. వీరి అధ్యయనం ప్రకారం.. మధుమేహం వ్యాప్తి రేటు 6.1%గా ఉంది. మరణాలు, వైకల్యానికి ప్రధాన కారణాలుగా నిలిచే టాప్–10 వ్యాధుల్లో డయాబెటిస్ కూడా ఉండటం గమనార్హం. ఉత్తర ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలలో అత్యధికంగా 9.3% మంది ఈ వ్యాధికి గురికాగా 2050 నాటికి ఇది 16.8%కి చేరుకోనుంది. అదే లాటిన్ అమెరికా, కరీబియన్ ప్రాంతాల్లో అప్పటికల్లా దీని విస్తృతి 11.3% గా ఉంటుందని ఈ సర్వే తెలిపింది. అంతేకాకుండా, 65 ఏళ్లు, ఆపైన వారే ఎక్కువగా డయాబెటిస్ బారినపడుతున్నారని, అన్నిదేశాల్లోనూ ఇదే ఒరవడిని గుర్తించామని లియానె ఒంగ్ పేర్కొన్నారు. అత్యధికంగా ఉత్తర ఆఫ్రికా, మధ్యప్రాచ్యం ప్రాంతాల్లో అత్యధికంగా ఈ వయస్సు వారిలో 39.4 శాతం మంది ఈ జబ్బు బారినపడినట్లు గుర్తించామన్నారు. అత్యల్పంగా మధ్య ఆసియా, మధ్య యూరప్, తూర్పు యూరప్ దేశాల్లో 19.8% మందిలోనే ఉంది. టైప్2 డయాబెటిస్‌కు ప్రధానమైన 16 కారణాల్లో బీఎంఐ ప్రాథమిక కారణమని, టైప్ 2 డయాబెటిస్‌తో సంభవించే మరణాలు, వైకల్యాలకు ఇదే కీలకమని సర్వే తెలిపింది. ఆల్కహాల్, పొగాకు వినియోగంతోపాటు, ఆహార, వృత్తిపరమైన, పర్యావరణ సంబంధ సమస్యలతోపాటు తక్కువ శారీరక శ్రమ ఇందుకు ప్రధానమైన అంశాలని పేర్కొంది. తక్కువ, మధ్యస్థ ఆదాయం కలిగిన దేశాల్లో జన్యుసంబంధ, సామాజిక, ఆర్థిక అంశాలు కూడా ఈ వ్యాధి బారినపడేందుకు కారణాలుగా ఉన్నాయి.

'370' అనంతర మార్పుల్ని కశ్మీర్ ఆమోదించింది: అమిత్ షా

శ్రీనగర్: 2019లో ఆర్టికల్ 370 రద్దు అనంతర మార్పులను జమ్మూకశ్మీర్ ప్రజలు ఆమోదించారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. ఉగ్రవాద చర్యలు, రాళ్లు రువ్వడం వంటి ఘటనలు 70% తగ్గిపోయాయన్నారు. ఇప్పుడు కొత్త జమ్మూకశ్మీర్ రూపుదిద్దుకుంటోందని చెప్పారు. మంత్రి శుక్రవారం శ్రీనగర్‌లో జరిగిన 'వితస్త కల్చరల్ ఫెస్టివల్'కు హాజరయ్యారు. గత 30–40 ఏళ్ల జమ్మూకశ్మీర్ చరిత్ర మాత్రమే తెలిసిన వారు ఇది ఒక సమస్య అని, దీనిని వివాదాస్పద ప్రాంతంగానే భావిస్తారన్నారు. అదే జమ్మూకశ్మీర్ ఇప్పుడు వితస్త ఉత్సవాలు జరుపుకుంటోందని అమిత్ షా పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదంతో బలైన 42 వేల మంది ప్రజల బాధ్యతను ఎవరు తీసుకుంటారని అప్పట్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్సీ), పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్(పీడీపీ)లను ఆయన ప్రశ్నించారు. ఆర్టికల్ 370తో ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. బీజేపీ కార్యాలయంలో పార్టీ సిద్ధాంతకర్త శ్యామాప్రసాద్ ముఖర్జీకి ఆయన నివాళులర్పించారు.

దక్షిణ మధ్య రైల్వే
ఇ-టెండరు నోటీసు నం. DRM/ Works/SC/112-119/2023/OT
తేది: 20.06.2023

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కోసం 17.07.2023న 14.00 గంటల వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.: 01 ఇ-టెండరు నం. 112_CR_ SC_23_ OT పనిపేరు: WD-SC-KZJ సెక్షన్ : DEN/Central/SC సెక్షన్ పరిధిలో (i) 5.093 కి.మీ. మొత్తం పొడవు కోసం 30cmకు బల్లాస్ట్ కుషన్ రీకూప్‌మెంట్ మరియు ఇంక్రీసింగ్ మరియు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ సహా CTR(P) (ii) 5.773 కి.మీ. మొత్తం పొడవు కోసం TRR(P) (iii) 2.79 కి.మీ. మొత్తం పొడవు కోసం 35cmకు బల్లాస్ట్ కుషన్ రీకూప్‌మెంట్ మరియు ఇంక్రీసింగ్ మరియు బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ సహా TSR(P). సుమారు టెండరు విలువ : రూ. 1,86,69,236/- బయానా : రూ. 2,43,400/- పూర్తి చేయు కాల వ్యవధి : 09 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 45 రోజులు.

క్ర.సం.: 02 ఇ-టెండరు నం. 113_CR_ SC_23_ OT పనిపేరు: ADEN/N/KZJ అధికార పరిధిలో SSE/W/N/KZJ సెక్షన్‌లో SW 1) SC-KZJ సెక్షన్ : రఘునాథ్‌పల్లి స్టేషన్ వద్ద ట్రాక్ మెషిన్ సైడింగ్ కోసం కొత్త లైన్ వేయుటకు సంబంధించి 1x3.00x2.575m RCC బాక్స్‌గా ప్రస్తుతమున్న బ్రిడ్జి నం. 406 DN 1x3.00m RCC స్లాబ్ ప్రతిపాదిత విస్తరణ SW 2) HSJ-HYB సెక్షన్ : HYB స్టేషన్ వద్ద ఎండ్ టు ఎండ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి (పబ్లిక్ గార్డెన్ FOB) కూలగొట్టుట. SW 3) SC-KZJ సెక్షన్ : DLS షెడ్ క్రేన్ గ్యాంట్రీ గర్డర్, కాలమ్స్ మరియు స్ట్రక్చరల్ మెంబర్స్ యొక్క పూర్తి పెయింటింగ్ సుమారు టెండరు విలువ : రూ. 77,32,821/- బయానా : రూ. 1,54,700/- పూర్తి చేయు కాల వ్యవధి : 06 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 36 నెలలు.

క్ర.సం.: 03 ఇ-టెండరు నం. 114_CR_ SC_23_ OT పనిపేరు: SC-KZJ సెక్షన్ : DEN/ Central అధికార పరిధిలో ADEN/ N/KZJ సబ్ డివిజన్‌లోని SSE/W/N/KZJ సెక్షన్‌లో OHE డిపో మరియు ఇతర సర్వీస్ భవనములలో OHE టవర్ కార్ షెడ్, స్టోర్ షెడ్స్‌కు మరమ్మతులు. సుమారు టెండరు విలువ : రూ. 73,94,924/- బయానా : రూ. 1,47,900/- పూర్తి చేయు కాల వ్యవధి : 08 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 06 నెలలు.

క్ర.సం.: 04 ఇ-టెండరు నం. 115_CR_ SC_23_ OT పనిపేరు: SC-KZJ సెక్షన్ : ADEN/ North/KZJ సబ్ డివిజన్ పరిధిలో SSE/P.Way/CR/KZJ సెక్షన్‌లో Up & Dn లైన్ సైడ్‌పై ఫెన్స్‌కు ప్రతిపాదిత మరమ్మతులు. సుమారు టెండరు విలువ : రూ. 67,98,012/- బయానా : రూ. 1,36,000/- పూర్తి చేయు కాల వ్యవధి : 12 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 03 నెలలు.

క్ర.సం.: 05 ఇ-టెండరు నం. 116_N_ SC_23_ OT పనిపేరు: PDPL-NZB సెక్షన్ : PDPL మరియు LPJL స్టేషన్ల మధ్య ప్రస్తుతమున్న ఫార్మేషన్ ఫెన్స్‌కు మరియు సబ్ బ్యాంక్‌కు ప్రతిపాదిత మరమ్మతులు. సుమారు టెండరు విలువ : రూ. 1,94,31,421/- బయానా : రూ. 2,47,200/- పూర్తి చేయు కాల వ్యవధి : 12 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 03 నెలలు.

క్ర.సం.: 06 ఇ-టెండరు నం. 117_N_ SC_23_ OT పనిపేరు: BPQ-KZJ సెక్షన్ : ADEN/RDM సబ్ డివిజన్ పరిధిలో RDM & MCL యార్డ్ వద్ద UP &DN లైన్ల మధ్య సెంట్రల్ డ్రెయిన్‌కు మరమ్మతులు మరియు సెంట్రల్ డ్రెయిన్ ఏర్పాటు. సుమారు టెండరు విలువ : రూ. 1,41,30,470/- బయానా : రూ. 2,20,700/- పూర్తి చేయు కాల వ్యవధి : 06 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 36 నెలలు.

క్ర.సం.: 07 ఇ-టెండరు నం. 118_N_ SC_23_ OT పనిపేరు: PDPL-NZB సెక్షన్ : Sr.DEN/North/SC సెక్షన్ పరిధిలో ADEN/KRMR సెక్షన్‌లో కి.మీ 171/1 నుండి 172/5 వద్ద రిటైనింగ్ వాల్. సుమారు టెండరు విలువ : రూ. 74,95,689/- బయానా : రూ. 1,50,000/- పూర్తి చేయు కాల వ్యవధి : 06 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 36 నెలలు.

క్ర.సం.: 08 ఇ-టెండరు నం. 119_W_ SC_23_ OT పనిపేరు: ADEN/Bidar అధికార పరిధిలోని స్టాఫ్ క్వార్టర్‌లో లీకీ రూఫ్స్, డోర్స్ మరియు విండోస్, ఫ్లోరింగ్స్, ప్లాస్టరింగ్, వరండా షెడ్, టాయిలెట్లు మొ॥ వాటికి మరమ్మతులు. సుమారు టెండరు విలువ : రూ. 1,55,87,278/- బయానా : రూ. 2,28,000/- పూర్తి చేయు కాల వ్యవధి : 06 నెలలు. నిర్వహణ కాల వ్యవధి : 06 నెలలు.

1. టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదారులందరూ ఆన్‌లైన్ చెల్లింపులు/BG ద్వారా మాత్రమే బయానా చెల్లించవలసిందిగా కోరబడుచున్నారు.
3. ఎట్టి కారణం తెలియజేయకుండా టెండరును రద్దు చేయుటకు రైల్వేకు హక్కు కలదు.
4. కాగోరు టెండరుదారులందరూ GSTIN గుర్తింపు నంబర్లను పొంది తమ ఆఫర్‌తో సహా దాఖలు చేయాలని సూచించడమైనది.

Sr.DEN/Co-Ord/ సికింద్రాబాద్

టెండరు నం. BZA-GSU-Elec-13-2023-24, తేది : 21-06-2023

భారత రాష్ట్రపతి తరపున చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు ఓపెన్ టెండరు/ సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో దిగువ తెలిపిన పనుల కోసం ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.: 01, టెండర్ నం. BZA-GSU-Elec-13-2023-24, తేది: 21-06-2023. పని వివరణ: గతిశక్తి యూనిట్, విజయవాడ డివిజన్ కోసం జనరల్ కన్సల్టెంట్ (GC) నియామకం. టెండర్ విలువ: రూ. 22734441.00, బయానా: రూ. 263700, పూర్తిచేయు కాలవ్యవధి: 36 నెలలు. టెండరు ఫారం ధర: లేదు. ముగింపు తేది & సమయం: 31-07-2023న 15.00 గం.లు.

1.బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం https://ireps.gov.in కు లాగిన్ కావలెను.
2.బయానా మరియు టెండరు డాక్యుమెంట్ ధర చెల్లింపు IREPS లో ఆన్‌లైన్‌లో లభించే నెట్ బ్యాంకింగ్/ పేమెంట్ గేట్‌వే ఫెసిలిటీస్ ద్వారా మాత్రమే ఉండాలి.
3.టెండరుదారు తమ ఆఫర్లను టెండర్ దాఖలు/ బిడ్డింగ్ కాలంలో ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. ఇది టెండర్ ముగింపుకు పదిహేను రోజులు ముందు ఉంటుంది.
4.టెండరుదారు ఏవేని సవరణల (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేసినవి) కోసం టెండర్ దాఖలు/ బిడ్డింగ్ కాలం ప్రారంభ తేదీ వరకు గమనించవలెను.

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, గతిశక్తి, విజయవాడ
A0953

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

‘శ్రీవాణి’ నిధులపై శ్వేతపత్రం

వాటిని పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణానికి వినియోగిస్తున్నాం

నిరాధార ఆరోపణలు నమ్మొద్దు

- సందేహాలుంటే నివృత్తి చేసేందుకు మేం సిద్ధం
- వెంకన్న భక్తులకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి

తిరుమల: శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్టు (శ్రీవాణి) నిధులపై టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు వైవీ సుబ్బారెడ్డి, ఈఓ ఏవీ ధర్మారెడ్డితో కలిసి శ్వేతపత్రం విడుదల చేశారు. టీటీడీ బోర్డు తీర్మానం ప్రకారం.. సనాతన హిందూ ధర్మ ప్రచారంలో భాగంగా పురాతన దేవాలయాల పునరుద్ధరణ, కొత్త ఆలయాలు, చిన్న ఆలయాల (భజన మందిరాలు) నిర్మాణానికి తోడ్పాటు అందించాలన్న ప్రధాన లక్ష్యంతో 2018 ఆగస్టు 28న శ్రీవాణి ట్రస్టు ఏర్పాటైందని చైర్మన్ తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం వారిరువురూ మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ ఏమన్నారంటే..

- 2019 సెప్టెంబర్ 23న బోర్డు తీర్మానం 23 ప్రకారం శ్రీవాణికి రూ.10వేలు విరాళం ఇచ్చిన దాతలకు ఒకసారి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. అప్పటి నుంచి ట్రస్టు వాస్తవ కార్యాచరణ ప్రారంభమైంది.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మత్స్యకార కాలనీల్లో ఆలయాల నిర్మాణానికి గాను టీటీడీ చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమానికి నిధులు వెల్లువెత్తాయి.
- ఈ ఏడాది మే 31 వరకు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో భక్తులు శ్రీవారికి రూ.860 కోట్లకు పైగా విరాళాలు అందించారు.
- శ్రీవాణి ట్రస్టు ద్వారా 8.25 లక్షల మంది భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు.
- 176 పురాతన ఆలయాల పునరుద్ధరణకు రూ.93 కోట్లు మంజూరు చేశాం.
- వెనుకబడిన ప్రాంతాల్లో ఒక్కోటి రూ.10 లక్షల వ్యయంతో మొత్తం 2,273 ఆలయాల నిర్మాణానికి ఆమోదం తెలిపాం. వీటిలో 1,953 ఆలయాలను ఏపీ దేవదాయ శాఖ, 320 ఆలయాలను సమరసత సేవ ఫౌండేషన్ నిర్మిస్తాయి.



మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, చిత్రంలో ఈఓ ధర్మారెడ్డి

నిరాధార ఆరోపణలు చేస్తే చర్యలు: ఈఓ

టీటీడీపై నిరాధారమైన ఆరోపణలు చేసే ముందు లక్షలాది మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవాలని టీటీడీ ఈఓ ధర్మారెడ్డి హితవు పలికారు. శ్రీవాణి ట్రస్టు నిధుల వ్యవహారంపై కొందరు పీఠాధిపతులు, వీహెచ్‌పీ నేతలు తనను కలిసినప్పుడు అన్ని పత్రాలు, బ్యాంకు ఖాతాలు, బ్యాలెన్స్ మొత్తం వివరాలు చూపానన్నారు. వాటిపై విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు రాఘవులు కూడా పూర్తి సంతృప్తి వ్యక్తంచేశారని చెప్పారు. ఎటువంటి ఆధారాల్లేకుండా టీటీడీపై ఆరోపణలు చేసేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పారదర్శకంగా పరిపాలన..

టీటీడీ పరిపాలన పూర్తి పారదర్శకంగా నడుస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే టీటీడీ ఆస్తులు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, బంగారం డిపాజిట్లపై శ్వేతపత్రం విడుదల చేశాం. శ్రీవాణి నిధుల వినియోగంపై సందేహాలను నివృత్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న నిరాధార ఆరోపణలను భక్తులు నమ్మొద్దు. ఈ నిధులను పురాతన ఆలయాల పునరుద్ధరణ, నూతన ఆలయాల నిర్మాణాలకు వినియోగిస్తున్నాం.

కలలు కంటేనే ఎదగగలం

భారత టెస్ట్ క్రికెటర్ భరత్



భరత్‌ను సన్మానిస్తున్న ఏసీఏ,వీడీసీఏ ప్రతినిధులు

విశాఖ స్పోర్ట్స్: ‘ఆకాశమే హద్దుగా కలలు కనండి..వాటిని సాకారం చేసుకునేందుకు అహర్నిశలు పరితపించండి’ అని ఔత్సాహికులను ఉద్దేశించి భారత టెస్ట్ క్రికెటర్ భరత్ అన్నారు. విశాఖ నుంచి తొలి అంతర్జాతీయ టెస్ట్ క్రికెటర్‌గా ఎదిగిన భరత్‌ను డాక్టర్ వైఎస్సార్ ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. విశాఖ జిల్లా క్రికెట్ సంఘం (వీడీసీఏ), ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భరత్ మాట్లాడారు. ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు వికెట్ కీపర్ స్థాయికి ఎదగడం గర్వకారణంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో ఏసీఏ అధ్యక్షుడు శరత్‌చంద్రారెడ్డి ప్రోత్సాహం ఎంతో ఉందన్నారు. వీడీసీఏ ఉపాధ్యక్షుడు డీఎస్ వర్మ, ఏసీఏ కార్యదర్శి ఎస్ఆర్ గోపీనాథ్‌రెడ్డి, వీడీసీఏ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణుకుమార్‌రాజు, కార్యదర్శి పార్థసారథి, ఏసీఏ సీఈవో శివారెడ్డి మాట్లాడారు. వీడీసీఏ, ఏసీఏ ఆధ్వర్యంలో భరత్‌ను సత్కరించి రూ.లక్ష ప్రోత్సాహకాన్ని అందించారు. భరత్ కోచ్ కృష్ణారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
GVWV & VSWS DEPARTMENT
RFP No:289 of 2023, Dated: 22-06-2023
RFP is floated inviting bids from the interested bidders for Printing and supply of Jagananna Suraksha Hologram Stickers to all 26 Districts of AP. For details pl. visit https//: tender.apeprocurement.gov.in & https://gramawardsachivalayam.ap.gov.in from 3.30 PM onwards on 24-06-2023.
Sd/- DIRECTOR, GSWSD

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పశు సంవర్ధక శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
No. AHF02-TPODRMD/1/2021-H-TP-DAH తేది: 22.06.2023
2023-24 సంవత్సరం కోసం అర్హులైన సరఫరాదార్ల నుండి పశు సంవర్ధక శాఖ వారికి వెటరినరీ డ్రగ్స్ & మెడిసిన్స్ సరఫరా చేసేందుకు గాను సరఫరాదార్ల ప్యానెల్‌ను గుర్తించేందుకు ఇ-ప్రొక్యూర్ మెంట్ టెండర్లు కోరబడుతున్నవి.RFP జారీ/ప్రారంభ తేది: 24-06-2023, బిడ్ దాఖలు ముగింపు తేది:21-07-2023న 17.00గం.లు. వివరాల కోసం దర్శించండి: https://tender.apeprocurement.gov.in ఫోన్ నం.: 0866-2472543/ 2492542.
సం/- డైరెక్టర్
DIPR RO No.9916/CL/Advt/1/1/2021-22, Dt. 23.06.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
ఇ.-ప్రొక్యూరమెంట్ టెండరు నోటీస్
నెం. 14/2023-24 to 22/2023-24, తేది : 22.06.2023
కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్, ఏలూరు పరిధిలోని వివిధ నిధుల క్రింద పనులు చేయుటకుగాను అంచనా విలువ : రూ.121.83 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లలో పాల్గొనుటకు చివరి తేది : 03.07.2023. వివరాలు : www.tender.apeprocurement.gov.in లో పొందగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్, ఏలూరు
DIPR RO No.9912/CL/Advt/1/1/2021-22, Dt: 23.06.2023

Andhra Pradesh Digital Corporation Limited, Guntur Dist. AP
(Government of AP Undertaking)
Tender No: RFP: APDC/MDF/02/2023 (4th call), Dated: 24-06-2023
EXPRESSION OF INTEREST
Sub: Proposal for Engagement of Agency for providing Micro Digital Footprint
APDC invites RFP : APDC/MDF/02/2023 (4th call), for Government of Andhra Pradesh. Guidelines, scope of works, eligibility criteria and other details can be downloaded from the websites www.ipr.ap.nic.in, www.apdc.ap.gov.in. Interested Agencies shall submit their applications along with relevant documents on or before 5:00 PM by 07 July, 2023. For further details, please contact: 7207230966.
Sd/- Vice-Chairman & Managing Director, APDCL, Tadepalli, Guntur District., AP.
DIPR RO No.2168PP/CL/Advt/1/1/2021-22, Dt: 23.06.2023

National Institute for Micro, Small and Medium Enterprises (ni-msme)
An Organization of the Ministry of MSME, GoI & ISO 9001:2015 Certified
Yousufguda, Hyderabad-500045, Telangana
Ph.No.: 040-23633242, 213, www.nimsme.org
Advertisement No. ni-msme/RFP/2023/05 Date: 23.06.2023
NOTICE INVITING e-TENDER
National Institute for MSME (ni-msme) invites online (Technical & Financial) bids from eligible agencies of repute for providing the services on PAN India basis for the project titled "Appointment of an Agency for Creation and Development of Prompt Payment Code to Promote Culture of Good Payment in MSMEs and Run the Code" through CPP Portal only. For further details please visit the institute's website: www.nimsme.org/tenders. The last date for submission of bids online is 14-07-2023.
Sd/- Admin. & Accounts Officer

MUNICIPAL CORPORATION :: RAJAMAHENDRAVARAM
'e' - procurement Tender Notice
Online tenders are invited for "Development of Water body with Walking track and Revetment at Atreyapuram of Kothapeta Constituency(Under RUDA Funds)" vide NIT No.129/MCR/RUDAFunds/2023-24, dt-20-06-2023 E.C. Value of Rs.1,24,69,781/- Last date of receipt of tenders on or before dt.05-07-2023 upto 2.00 P.M. Further details can be seen at www.apeprocurement.gov.in
Sd/- K.Dinesh Kumar, IAS., Commissioner, Municipal Corporation,Rajamahendravaram.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
Nos. 433 to 499/2023-24 తేది: 20.06.2023
JJM ప్రోగ్రామ్ క్రింద విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు అనకాపల్లి, తూర్పు గోదావరి, కాకినాడ, పశ్చిమ గోదావరి, ఏలూరు, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, గుంటూరు, కృష్ణా, NTR, బాపట్ల, పల్నాడు, కర్నూలు, ప్రకాశం, SPSR నెల్లూరు, తిరుపతి జిల్లాలలో 55 LPCD సర్వీస్ లెవల్‌తో 100% FHTC ల ద్వారా అవసరమైన అన్ని నివాస ప్రాంతాలకు త్రాగునీటి సదుపాయాలు కల్పించేందుకు మండలం వారీ ప్యాకేజింగ్ మరియు సింగిల్ పనుల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంలో ఆన్‌లైన్ (రివర్స్ టెండరింగ్) టెండర్లు కోరబడుతున్నవి. అంచనా వ్యయం: రూ. 81265.61 లక్షలు. టెండర్లను 26-06-2023 నుండి 14-07-2023 సా॥4.00 గం. వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం అనగా www.tender.apeprocurement.gov.in లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సంబంధిత అధికారి: సంబంధిత జిల్లాల SE లు.
సం/- చీఫ్ ఇంజినీర్ – II, RWS & S, గొల్లపూడి, విజయవాడ
DIPR RO No.9921/CL/Advt/1/1/2021-22, Dt 23.06.2023

GOVERNMENT OF ANDHRA PRADESH
EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, VIJAYAWADA
e-procurement Tender Notice
NIT No: 44 to 46/MD/APEWIDC/VJA/2023-24, Dated: 23.06.2023
NIT No: 44 to 46, downloading commencement on 26.06.2023 and closing date may be viewedin e-procurement.gov.in
1. Tenders are invited from the Original Equipment Manufacturers (OEM)/ Original Equipment Manufacturing firms / Companies / authorised dealers of Original Equipment Manufacturers (OEM) for Procurement of Green Chalk Boards, Acrylic Board and MDF Board Box for Govt. Schools (Educational Institutions) with an Estimated Cost ranging from Rs.12.10 Cr to Rs.70.02 Cr of Andhra Pradesh.
Further details may be viewed at http://tender.apeprocurement.gov.in Contact No.08645 295758.
Note: 1. Changes / amendment if any will only be communicated through above e-procurement platform.
2. Reverse auction applicable as per G.O.Ms.No.67, dated 16.08.2019 of Water Resources (Reforms) Department and G.O No:79, Dated: 25.08.2020 of the Finance (HR.V-TFR) Dept.
Sd/- Managing Director, APEWIDC, Vijayawada

శ్రీవారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి



ఆలయం వెలుపల కుటుంబ సభ్యులతో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీవీ జ్యోతిర్మయి

తిరుమల: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీవీ జ్యోతిర్మయి శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా, అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు. అలాగే తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని, శ్రీకాళహస్తిలోని జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని జస్టిస్ పీవీ జ్యోతిర్మయి దర్శించుకున్నారు. కాగా, తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వారిలో మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డి.నాగార్జున, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, నిర్మాత దిల్‌రాజు, మహారాష్ట్ర ఎంపీ శ్రీకాంత్ షిండే తదితరులు ఉన్నారు.

‘చోడిమల్ల’కు ఘన నివాళి

సాక్షి, అమరావతి: ఏపీ రాష్ట్ర సచివాలయంలో ప్రైవేట్ సెక్రటరీ (పీఎస్)టు సెక్రటరీ టు గవర్నమెంట్‌గా పనిచేస్తూ ఇటీవల మరణించిన చోడిమల్ల యర్రన్న యాదవ్‌కు ఏపీ స్టేట్ టైపిస్ట్స్ అండ్ స్టెనోగ్రాఫర్స్ అసోసియేషన్ (సచివాలయ యూనిట్) ఘననివాళి అర్పించింది. ఈ మేరకు సంఘం నేతలు యాదవ్ చిత్రపటానికి రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం పూలమాలలు వేశారు. 1993లో నీటిపారుదల శాఖలో టైపిస్ట్ గా తన కెరియర్‌ను ప్రారంభించిన యాదవ్ 1995లో సచివాలయ సర్వీస్‌కు వచ్చి జూనియర్, సీనియర్, స్పెషల్ కేటగిరీ స్టెనోగ్రాఫర్ గాను, పీఎస్ టు సెక్రటరీ టు గవర్నమెంట్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సచివాలయ ఉద్యోగుల సంఘానికి ఉపాధ్యక్షునిగా వ్యవహరించారు. నివాళి కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, జనరల్ సెక్రటరీ సుధాకర్ రావు, ఉపాధ్యక్షులు భాస్కరబాబు, అపర్ణ, గంగాప్రసాద్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమ కార్యక్రమాలు భేష్

ఇథియోపియా ప్రతినిధి బృందం ప్రశంస



డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలిస్తున్న ఇథియోపియా ప్రతినిధులు

పెనుగంచిప్రోలు: ఏపీలో అమలవుతున్న రైతు సంక్షేమ కార్యక్రమాలు బాగున్నాయని ఇథియోపియా ప్రతినిధి బృందం పేర్కొంది. రాష్ట్ర పర్యటనలో భాగంగా ఇథియోపియా బృందంలోని ఆరుగురు సభ్యులు శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలులో సాగవుతున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను పరిశీలించారు. రైతు పెద్ది మోహనరావుతో మాట్లాడి సాగు వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయానికి ఇస్తున్న ప్రోత్సాహకాలు రైతులకు ఎంతో మేలు కలిగేలా ఉన్నాయన్నారు. ఆంధ్రా రైతులు రకరకాల ఉత్పత్తులు లాభసాటిగా పండిస్తున్నారన్నారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాలు ఎన్నో రకాల సేవలందిస్తున్నాయని ప్రశంసించారు. ఇక్కడ వ్యవసాయ రంగంలో అమలవుతున్న ప్రతి కార్యక్రమం తమ దేశంలో రైతులకు అందించేందుకు ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. ఇథియోపియా ప్రతినిధులు రోసి, ఎల్లడే, అబ్రహాం, ఆలీ, ఏడీఆర్ డాక్టర్ జీఎంవీ ప్రసాదరావు, డీడీఈ డాక్టర్ బి.ముకుందరావు, ఏడీ శివప్రసాద్, గరికపాడు కృషి విజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారం సాధిస్తాం

రిలే నిరాహార దీక్షలో బహుజన పరిరక్షణ సమితి నాయకులు



రిలే దీక్షలో బహుజన పరిరక్షణ నేతలు

తాడికొండ: కులవాదుల కుట్రలు తిప్పికొట్టి బహుజన రాజ్యాధికారం సాధిస్తామని బహుజన పరిరక్షణ సమితి నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం తాళ్ళాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 999వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో శుక్రవారం పలువురు మాట్లాడారు. రాష్ట్రంలో బహుజనుల హక్కులను అణగదొక్కి ఓ సామాజికవర్గమే రాజ్యమేలాలనే దుర్మార్గపు యోచనతో చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఇక చెల్లబోవన్నారు. రాజధాని అంటే బాబు అబ్బ జాగీరులా మార్చుకుని పేదలకు స్థానం లేకుండా చేయాలని చూసిన కుల ఉగ్రవాదానికి తగిన శాస్తి జరుగుతుందని హెచ్చరించారు. రాజధాని పేరుతో గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిని వెలికితీసి ఈ ప్రాంతంలో భూ దందాలు చేసి రూ.లక్షల కోట్లు వెనకేసుకున్న నాటి మంత్రులు, కంత్రీలను అరెస్టు చేసి జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇళ్ల స్థలాలు సాధించిన మేము త్వరలో మూడు రాజధానులు, రాజధాని ప్రాంతంలో పేదలకు ఇంగ్లిష్ మీడియం విద్యను సాధించి తీరతామన్నారు. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న బహుజన ఉద్యమం నేటితో 1000 రోజులకు చేరుకున్న సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన పరిరక్షణ సమితి శిబిరంలో సంబరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నాయకులు నూతక్కి జోషి, ఈపూరి ఆదాం, పులి దాసు, బేతపూడి సాంబయ్య, కారుమూరి పుష్పరాజ్, బొలిమేర శ్యామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ రెడ్డప్పరెడ్డికి ఘన నివాళి

సాక్షి, అమరావతి: ఇటీవల కన్నుమూసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రెడ్డప్పరెడ్డికి ఏపీ హైకోర్టు శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించింది. జస్టిస్ రెడ్డప్పరెడ్డి చిత్రపటానికి హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి నేతృత్వంలో న్యాయమూర్తులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవ్యవస్థకు జస్టిస్ రెడ్డప్పరెడ్డి అందించిన సేవలను ఏసీజే జస్టిస్ శేషసాయి కొనియాడారు. అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్, హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జానకిరామిరెడ్డి తదితరులు జస్టిస్ రెడ్డప్పరెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ రెడ్డప్పరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో సీఎస్ దంపతులు



జవహర్‌రెడ్డికి అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఈవో


ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించిన ఖడ్గమాలార్చనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన జవహర్‌రెడ్డి దంపతులకు ఆలయ ఈవో భ్రమరాంబ సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారి ఖడ్గమాలార్చనలో కుటుంబ సమేతంగా సీఎస్ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఆలయ ఈవో అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, పట్టువస్త్రాలతో సత్కరించారు. అనంతరం జవహర్‌రెడ్డి దంపతులు మల్లేశ్వరస్వామి వారి బాలాలయంలో స్వామి వారికి విశేష అభిషేకాలు జరిపించారు.

రూ.400 లంచం కేసులో నాలుగేళ్ల జైలు

సాక్షి, చెన్నై: రూ.400 లంచం కేసులో ఓ పంచాయతీ మాజీ అధ్యక్షురాలికి నాలుగేళ్ల జైలుశిక్ష పడింది. తమిళనాడులోని నామక్కల్ జిల్లా కొల్లిమలై నత్తకులికి చెందిన చిన్నయ్యన్ 2002లో ఇందిరా యోజన కింద గృహం నిర్మించుకున్నాడు. అతనికి ప్రభుత్వం నుంచి వచ్చిన చెక్కు ఇవ్వాలంటే రూ.2 వేలు లంచం ఇవ్వాలని అప్పటి పంచాయతీ అధ్యక్షురాలు పొన్నమ్మాల్ చెప్పడంతో చిన్నయ్యన్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు ఆమెకు రూ.400 లంచం ఇస్తుండగా అరెస్టు చేశారు. ఈ కేసు 20 ఏళ్లుగా నామక్కల్ కోర్టులో విచారణలో ఉంది. పొన్నమ్మాల్‌కు నాలుగేళ్ల జైలు, రూ.6 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శాంతి శుక్రవారం తీర్పు ఇచ్చారు.

జంతు వధ, అక్రమ రవాణా నిరోధానికి చర్యలు తీసుకోండి

- గోవధ నిరోధానికి ఏం చర్యలు తీసుకున్నారో చెప్పండి
- పోలీసులకు, గుంటూరు మునిసిపల్ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశాలు



సాక్షి, అమరావతి: జంతు వధ, అక్రమ రవాణాను నిరోధించేందుకు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు శుక్రవారం పోలీసులను ఆదేశించింది. జంతు వధ, అక్రమ రవాణాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, ఫిర్యాదులు చేసేందుకు వీలుగా నోడల్ అధికారులను నియమించాలని సూచించింది. ఈ ప్రక్రియను మూడురోజుల్లో పూర్తి చేయాలని నిర్దేశించింది. నోడల్ అధికారుల ఫోన్ నంబర్లను, జంతుసంక్షేమ బోర్డు మార్గదర్శకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఇందుకోసం ప్రధాన పత్రికల్లో ప్రకటనలివ్వాలని ఆదేశించింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఉత్తర్వులు జారీచేసింది. బక్రీద్ సందర్భంగా జంతు వధను, అక్రమ రవాణాను అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ యానిమల్ రెస్క్యూ ఆర్గనైజేషన్ కార్యదర్శి గోపాలరావు, మరో ఇద్దరు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ఏసీజే ధర్మాసనం శుక్రవారం విచారించింది.

జంతు హింసను అడ్డుకోవడానికి చర్యలు తీసుకోకపోవడం సరికాదు

ఇదిలా ఉంటే.. జంతు అక్రమ రవాణా, గోవధ నిరోధానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియచేయాలని గుంటూరు మునిసిపల్ కమిషనర్‌ను హైకోర్టు ఆదేశించింది. జంతు హింసను అడ్డుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఎంతమాత్రం సరికాదంది. పూర్తి వివరాలను సమర్పించాలని కమిషనర్‌ను ఆదేశిస్తూ విచారణను ఈ నెల 26కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. గుంటూరులో యథేచ్ఛగా గోవధ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ గుంటూరు జిల్లా జంతుహింస నిరోధక కమిటీ సభ్యులు దాసరి రామమోహనరావు, జె.సురేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వీరి న్యాయవాది జె.వి.ఫణిదత్ వాదనలు వినిపిస్తూ.. జంతు అక్రమ రవాణా, గోవధ నిషేధం విషయంలో చట్టనిబంధనలను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో యథేచ్ఛగా గోవధ జరుగుతోందని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఈ విషయంలో పూర్తివివరాలు సమర్పించాలని మునిసిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

శ్రీవారి అనుగ్రహంతో కౌశిక్ క్షేమం

- బాలుడికి మెరుగైన వైద్యం అందిస్తాం
- టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడి
- చిరుత దాడిలో గాయపడిన బాలుడికి పరామర్శ



కౌశిక్‌ను పరామర్శిస్తున్న వైవీ సుబ్బారెడ్డి

తిరుపతి తుడా/తిరుమల: తిరుమల శ్రీవారి అనుగ్రహం వల్లే అలిపిరి నడక మార్గంలో చిరుత దాడి నుంచి బాలుడు కౌశిక్ క్షేమంగా బయటపడ్డాడని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. తిరుపతి శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఐసీయూలో చికిత్స పొందుతోన్న బాలుడిని శుక్రవారం ఆయన పరామర్శించారు. చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వైవీ మీడియాతో మాట్లాడుతూ..కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన భక్తులు గురువారం రాత్రి అలిపిరి నడక మార్గంలో శ్రీవారి దర్శనార్థం నడిచి వెళ్తుండగా చిరుత కౌశిక్(3) ను గాయపరిచి తీసుకువెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. వేంకటేశ్వరస్వామే బాలుడి ప్రాణాలను కాపాడారని చెప్పారు. కౌశిక్‌కు ప్రాణాపాయం లేదని, క్షేమంగా ఉన్నాడని మరింత మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శ్రీవారి మెట్టు, అలిపిరి నడక మార్గాల్లో వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా 2 వైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రాత్రి పూట రెండు నడక మార్గాల్లో భక్తులను నిలిపివేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని వివరించారు.

200 మందిని ఒకేసారిగా పంపిస్తాం: ఈవో ధర్మారెడ్డి

అలిపిరి కాలినడక మార్గంలో ఏడో మైలు వద్ద బాలుడిపై చిరుత దాడి చేసిన ప్రదేశాన్ని టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈవో మీడియాతో మాట్లాడుతూ..దాడి చేసింది పిల్ల చిరుత కావడంతో బాలుడికి ప్రాణాపాయం తప్పిందన్నారు. దాడి జరిగిన సమయంలో భక్తులు పెద్దగా అరవడం, రిపీటర్ స్టేషన్ నుంచి లైట్లు వేయడంతో చిరుత బాలుడిని వదిలి వెళ్లిపోయిందన్నారు. అటవీశాఖ అధికారులు చిరుత సంచారాన్ని గుర్తించారని, అలిపిరి గాలిగోపురం నుంచి నరసింహస్వామి గుడి వరకు చిరుత సంచరిస్తున్నట్లుగా తెలుస్తోందని చెప్పారు. ఈ కారణంగా రాత్రి 7 గంటల తరువాత అలిపిరి నడక మార్గంలో గాలిగోపురం నుంచి 200 మంది భక్తులను ఒక బృందంగా కలిపి పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు. వీరితోపాటు సెక్యూరిటీ గార్డ్ ఉంటారని చెప్పారు. చిన్నపిల్లలను బృందం మధ్యలో ఉంచుకుని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిరుతను పట్టుకునేందుకు రెండు బోన్లు ఏర్పాటు చేశామని, అలాగే కెమెరా ట్రాప్స్ సిద్ధం చేసినట్లు చెప్పారు. శ్రీవారి మెట్టు మార్గంలో సాయంత్రం 6 గంటల వరకు, అలిపిరి మార్గంలో రాత్రి 10 గంటల వరకు భక్తులను అనుమతిస్తారని తెలిపారు. సాయంత్రం 6 గంటల తర్వాత ఘాట్ రోడ్లలో వెళ్లే ద్విచక్ర వాహనదారుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

“ఇండో-టిబెటన్ బార్డర్ పోలీస్ ఫోర్స్”
(దేశీయ వ్యవహారాల మంత్రిత్వ శాఖ)
భారత ప్రభుత్వం
సవరణ
MOSB-2022 ద్వారా సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్ (BSF, CRPF, ITBP, SSB & అస్సాం రైఫిల్స్)లో మెడికల్ ఆఫీసర్స్ ఉద్యోగాలను భర్తీ చేసేందుకు ఇచ్చిన ప్రకటనను అనుసరిస్తూ, CBC 19143/11/0023/2324 ప్రకారం 3 నుండి 9 జూన్ 2023 వరకు గల వారం కోసం ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ప్రచురించిన సవరణలోని మొదటి పేరాగ్రాఫ్‌లో దిగువ తెలిపిన సవరణలు చేయబడినవి, అవి:

వివరాలు	దిగువ వాటి కొరకు	చదువుకోవలసినది
MOSB	MOSB-2021	MOSB-2022
ప్రకటన నంబరు	DAVP 19143/11/0008/2122	CBC 19143/11/0032/2223

2. సదరు నియామకానికి సంబంధించి అన్ని ఇతర నియమ నిబంధనలు యదాతథంగా ఉంటాయి.
cbc 19143/11/0032/2324 సం/- DIG (Rectt)

క్లుప్తంగా...

జూలై 15లోగా ఇంటర్ 2వ దశ అడ్మిషన్లు ముగించాలి

ఇంటర్ బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్

సాక్షి, అమరావతి: ఇంటర్ రెండో దశ ప్రవేశాలను వచ్చే నెల 15వ తేదీలోగా పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి సౌరభ్‌గౌర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నిర్దేశించిన గడువులోగానే రెండేళ్ల ఇంటర్, ఒకేషనల్ కోర్సుల్లో అడ్మిషన్లు ముగించాలని.. తదుపరి పొడిగింపు ఉందని స్పష్టం చేశారు.

వైద్య శాఖలో ముగిసిన బదిలీల ప్రక్రియ

సాక్షి, అమరావతి: రాష్ట్ర వైద్య శాఖలో బదిలీల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. డీఎంఈ పరిధిలో 150 మంది, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం పరిధిలో 250, ఏపీవీవీపీ పరిధిలో 340 మందికిపైగా వైద్యులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకోగా నిబంధనలకు అనుగుణంగా కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్లిచ్చారు. శనివారం నుంచి బదిలీలపై నిషేధం తిరిగి అమల్లోకి రానుంది. డీఎంఈ పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్‌లుగా ప్రమోషన్ ఇవ్వడంతో ఖాళీ అయిన పోస్టుల భర్తీ చేపడుతున్నారు. వీటిని భర్తీ చేయడానికి ఇదివరకే నోటిఫికేషన్ జారీ చేసి మెరిట్ లిస్ట్‌లను సిద్ధం చేశారు. శుక్రవారం తుది మెరిట్ జాబితాలోని 200 మందిని పోస్టింగ్‌లు ఇవ్వడం కోసం కౌన్సెలింగ్‌కు హాజరవ్వాలని డీఎంఈ ఆదేశించింది. 20 స్పెషాలిటీల్లో 152 మంది కౌన్సెలింగ్‌కు హాజరవ్వగా వారికి పోస్టింగులిచ్చారు.

ట్రైనీ ఐఏఎస్‌లకు విపత్తుల నిర్వహణపై శిక్షణ

సాక్షి, అమరావతి: ఏపీ క్యాడర్ 2022 బ్యాచ్‌కు చెందిన తొమ్మిది మంది ఐఏఎస్ అధికారులకు తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ బీఆర్ అంబేడ్కర్ మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో రాబోయే 10 సంవత్సరాల్లో అధికారుల అవసరాల ఆధారంగా 'విపత్తుల నిర్వహణ' గురించి వారికి వివరించారు. విపత్తుల సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడంలో ఏపీ ముందుందని తెలిపారు. విపత్తుల సంస్థ నిర్మాణం, ముందస్తు హెచ్చరికల వ్యవస్థ, ప్రతిస్పందన బృందాలు, నిధుల జారీ, విపత్తుల నష్టాల గణన వంటి అంశాలపై వివరించారు. విపత్తుల సమయంలో క్షేత్రస్థాయిలో సవాళ్లను అర్థం చేసుకుని ఎప్పటికప్పుడు ముందు జాగ్రత్త చర్యలు, ప్రణాళికలు అమలు చేస్తూ, హెచ్చరికలు జారీచేస్తూ ప్రాణ, ఆస్తి నష్టాల్ని తగ్గించాలన్నారు. అనంతరం అసిస్టెంట్ కలెక్టర్లు స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌ను సందర్శించారు. ముందస్తు హెచ్చరికలు జారీ చేసే విధానం, అదేవిధంగా కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు వినియోగించే శాటిలైట్ ఫోన్స్, శాటిలైట్ బేస్డ్ మొబైల్ డేటా వాయిస్ టెర్మినల్ టెక్నాలజీ, రెస్క్యూ టీమ్ వాడే పరికరాలను ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఐఏఎస్ అధికారులు బి.సహదిత్ వెంకట్ త్రివాంగ్, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, కల్పశ్రీ కె.ఆర్, కుశల్ జైన్, మంత్రిమౌర్య భరద్వాజ్, రాఘవేంద్ర మీనా, శౌర్యమాన్ పటేల్, తిరుమని శ్రీపూజ, వి.సంజన సింహా, విపత్తుల సంస్థ ఈడీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడపై పవన్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా..

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



గాంధీనగర్ (విజయవాడసెంట్రల్) : రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది స్వార్థపరులు కాపు ఉద్యమాన్ని వాడుకున్నారంటూ కాకినాడ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. కాపునేత ముద్రగడ పద్మనాభంపై చేసిన వ్యాఖ్యలను కాపునేత, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 1994లో కాపు ఉద్యమం ప్రారంభానికి ముందే ముద్రగడ, ఆయన తండ్రి ఇద్దరూ రెండేసి పర్యాయాలు ఎమ్మెల్యేలుగా పనిచేశారని గుర్తు చేశారు. ఉద్యమాన్ని భుజానికి ఎత్తుకున్న తర్వాత ఈ 30 ఏళ్లలో ఆయన రాజకీయంగా ఏ పదవులూ చేపట్టలేదని చెప్పారు. ముద్రగడ ఆర్థిక పరిస్థితి ఉద్యమంలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ తెలుసన్నారు. అలాంటి వ్యక్తిపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు, ముద్రగడ లేఖ తర్వాత కొందరు కాపు నేతలు, యువత సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్ చేస్తున్నారని, 30 ఏళ్ల క్రితం నాటి పరిస్థితులు, ముద్రగడ చేసిన సేవలు తెలియని ఈ తరం యువత ఆయన గురించి మాట్లాడటం బాధాకరమన్నారు. కాపులంతా ఒకే కుటుంబమని ఈ తీరుగా అల్లరి చేసుకుని రోడ్డున పడటం మంచిది కాదని హితవు పలికారు. పవన్ కళ్యాణ్ తనకు ముఖ్యమంత్రి కావడానికి సంఖ్యాబలం లేదని తేల్చిచెప్పారని, ఈ తరుణంలో కాపులు రోడ్డున పడి ఈ రచ్చ, రభస చేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఎవరినో ముఖ్యమంత్రిని చేయడానికి కాపులు కొట్లాడుకోవడం మంచిదికాదన్నారు. ఇక ఈ వివాదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని, వచ్చే ఎన్నికల్లో కాపులకు ఏ రాజకీయపార్టీ వల్ల మేలు జరుగుతుందో ఆ పార్టీకి ఓటు వేసుకోవాలని సూచించారు.

అయితే కాకినాడ.. లేదంటే పిఠాపురం

తేల్చుకుందామంటూ పవన్‌కళ్యాణ్‌కు లేఖ రాసిన ముద్రగడ

సాక్షి ప్రతినిధి, కాకినాడ: కాపు ఉద్యమాల్లో వేల మంది యువతపై కేసులు నమోదైతే కనీసం పరామర్శించని పవన్ కళ్యాణ్ రాజకీయ యాత్రల ద్వారా భావోద్వేగాలను రగిల్చే యత్నం చేస్తున్నారని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం విమర్శించారు. తానెప్పుడూ పవన్‌ను విమర్శిస్తూ ప్రకటనలు చేయకున్నా ఆయన అభిమానులతో బండ బూతులు తిట్టిస్తూ మెస్సేజీలు ఎందుకు చేయిస్తున్నారని ప్రశ్నించారు. తాను వాటికి భయపడిపోయి లొంగిపోవడం ఈ జన్మకు జరగదని స్పష్టం చేశారు. బంతిని ఎంత గట్టిగా కొడితే అంత ఎత్తుకు లేస్తుందనే సంగతి మరువవద్దని పవన్‌కు సూచించారు. 'ఎన్నికల బరిలోకి దిగడంపై సందిగ్ధంలో ఉన్న సమయంలో మీరు, జనసైనికులు నన్ను దూషిస్తూ ఎక్కడా లేని ఉత్సాహంతో యుద్ధానికి సిద్ధం కావాలనే వాతావరణం కల్పించినందుకు చాలా సంతోషం. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కోరినట్లుగా కాకినాడ నుంచి పోటీ చేయడానికి సిద్ధం కావాలి. లేదా పిఠాపురం నుంచి బరిలోకి దిగి నన్ను పోటీకి రావాలని సవాల్ విసరండి' అని పవన్‌కు ముద్రగడ సూచించారు. చేగువేరా స్ఫూర్తి, గుండె ధైర్యం బలంగా ఉందని చెప్పుకునే మీరు ఈ రెండు కోరికల్లో ఏదో ఒకటి తీరుస్తారని నమ్ముతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ముద్రగడ శుక్రవారం పవన్ కళ్యాణ్‌కు మరో లేఖ రాశారు.



మీ కాళ్లు మొక్కి బాంచన్ అనలేదనా?

'మీకు డబ్బు ఉందని నన్ను తిట్టిస్తారా? తిట్టించి మీరు పెద్ద హీరో అనుకుంటున్నారు. కానీ మీరు సినిమాల్లో మినహా రాజకీయాల్లో హీరో కాదని గ్రహించాలి. నన్ను తిట్టాలనుకుంటే నేను పూర్వం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్నవరం లేదా కత్తిపూడిలో తిట్టాలి. అలా కాకుండా కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డితో కలిపి నన్ను ఎందుకు తిట్టాలనుకున్నారు? మీ రాజకీయ యాత్ర ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ప్రారంభించినప్పుడు మీ కాళ్లు మొక్కి బాంచన్ అని చెప్పకపోవడంతో నన్ను తిడుతున్నారా?' అని ముద్రగడ తన రెండో లేఖలో పవన్‌ను సూటిగా ప్రశ్నించారు.

ఈ ప్రశ్నలకు బదులివ్వు పవన్..

- 1988లో వంగవీటి రంగా హత్య అనంతరం ఎంతోమంది అమాయకులు జైలు పాలైతే ఆయా కుటుంబాలను ఎప్పుడైనా పరామర్శించారా?
- జైలులో ఉన్న వారికి బెయిల్ తెప్పించేందుకు ఎప్పుడైనా అడ్వకేట్లతో మాట్లాడారా?
- జైలులో ఉన్న వారిపై టెర్రరిస్టుల కోసం రూపొందించిన చట్టంలోని సెక్షన్ల కింద కేసులు పెట్టిన సంగతి తమరెరుగుదురా?
- 1988–89లో 3,500 మంది అమాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డిని కలసి కోరారా?
- 1993–94లో రావులపాలెంలో అప్పటి ముఖ్యమంత్రి సభలో కాపులను గొడ్డును బాదినట్లుగా బాదితే బాధితులను ఏరోజైనా పలకరించారా?
- 1993–94 ఉద్యమ సందర్భంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారా?
- 2016 తుని కాపు గర్జన సభ తరువాత కేసులు నమోదైన వారిని ఎప్పుడైనా కనీసం పలకరించారా?
- అన్యాయంగా పెట్టిన కేసులను ఎత్తి వేయాలని చంద్రబాబు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎప్పుడైనా కోరారా?
- కాపు సామాజికవర్గ మంత్రుల అభ్యర్థన మేరకు 2016 నుంచి నమోదైన కేసులను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎత్తివేసిన సంగతి మీకు తెలుసా? ఈ సంఘటనల్లో ఎవరి పాత్ర ఉందో మీకు, మీ వన్‌మేన్ ఆర్మీకి తెలుసా?
- కాపు కులం కోసం నేను ఏమీ చేయని స్వార్థపరుడినని తిట్టడం సినిమా డైలాగులను మరిపిస్తోంది. గోచీ, మొలతాడు లేని వారితో నన్ను తిట్టించడం మగతనం కాదు. దమ్ము, ధైర్యం ఉంటే మీరే తిట్టండి. గోచీ, మొలతాడు ఉన్న వారితో సమాధానం చెప్పిస్తా.
- కాపుల కోసం మాట్లాడే నైతిక హక్కు మీకెక్కడిది పవన్? ఏనాడైనా కాపుల కోసం ఆలోచించిన సందర్భం ఒక్కటుందా? యువతను భావోద్వేగాలకు గురి చేస్తోంది ఎవరో మీ ప్రసంగాలలోనే తెలుస్తోంది.
- డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు పేరు పెట్టిన సందర్భంగా జరిగిన గొడవలలో అమాయకులపై పెట్టిన కేసులకు బెయిల్ రాని పరిస్థితులున్నాయి. నిత్యం మిమ్మల్నే తరించే అటువంటి వారికోసం కోనసీమకు మీరు ఎందుకు వెళ్ళలేదు?
- అడ్వకేట్స్‌తో మాట్లాడి వారికి బెయిల్ వచ్చే ఏర్పాటు ఎందుకు చేయలేదు?
- మీకోసం అందరూ రోడ్డు మీదకు రావాలా? ఆపదలో ఉన్నప్పుడు వారికి మీరు చేతనైన సహాయం చేయరా?
- ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబంతో మా అనుబంధం ఇప్పటిది కాదు. మీ కోసం వారిని దూరం చేసుకోను. ఈ బంధంపై మీ అభిమానులతో తిట్టిస్తున్నారు. నేనేమీ మీ బానిసను కాదు. మీ మోచేతి నీళ్లు తాగడం లేదు.. తాగను కూడా!
- 2019 ఎన్నికల ముందు తోట త్రిమూర్తులు, ఆమంచి కృష్ణమోహన్ మీకోసం నాతో సుమారు 3 గంటలు మాట్లాడిన సందర్భం గుర్తుండే ఉంటుంది. మీకోసం అంత తాపత్రయపడిన త్రిమూర్తులును చిత్తుగా ఓడించమని అమలాపురం వేదికగా పిలుపునివ్వడం అంతు చిక్కని ప్రశ్న.
- నా భార్య మంగళసూత్రాన్ని తెంచేసి పోలీసులు బూటు కాలితో తన్నినప్పుడు, నా కుమారుడిని లాఠీలతో బాదుకుంటూ తీసుకెళ్లినప్పుడు, నా కోడలిని దూషించినప్పుడు కూడా మాపై సానుభూతి చూపాలని మిమ్మల్ని కోరలేదు. కానీ నా బలమైన కోరిక ఒకటి మీ ముందు పెడుతున్నా. ఎమ్మెల్యే ద్వారంపూడి కోరినట్లుగా కాకినాడ నుంచి పోటీ చేసేలా నిర్ణయం తీసుకోండి. ఏ కారణం చేతనైనా తోక ముడిస్తే పిఠాపురం నుంచి పోటీ చేయండి. ఈ రెండు కోరికల్లో ఏదో ఒకటి తప్పకుండా తీర్చే శక్తి, పౌరుషం మీకు ఉన్నాయని భావిస్తా.

అరాచకం ఆగాలన్నదే నా లక్ష్యం

రోడ్ షోలో జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



సాక్షి అమలాపురం/పి.గన్నవరం : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో భాగంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో శుక్రవారం రోడ్డు షో నిర్వహించారు. అమలాపురం, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల మీదుగా ఈ యాత్ర సాగింది. అమలాపురం శివారు సత్యనారాయణ గార్డెన్స్ నుంచి మొదలైన రోడ్డు షో బైపాస్ రోడ్డు, అంబాజీపేట సెంటరు, పి.గన్నవరం, తాటిపాక, పొదలాడ, రాజోలు, శివకోడు, మలికిపురం సెంటరు మీదుగా దిండి చేరింది. పి.గన్నవరం మూడు రోడ్ల జంక్షన్‌లో మాత్రం ఆయన కొద్ది సేపు మాట్లాడారు. 'హలో ఏపీ.. బైబై వైసీపీ.. జనం బాగుండాలంటే... జగన్ పోవాలి' అంటూ నినాదాలు చేయించారు. తన లక్ష్యం 'అరాచకం ఆగాలని... ఆంధ్రా అభివృద్ధి చెందాలని' అంటూ ప్రకటించారు. పార్టీ అధినేతకు ఆరోగ్యం బాగోనందున మాట్లాడలేదని పార్టీ నాయకులు చెప్పుకొచ్చారు. అంతకుముందు ఆయన అమలాపురం నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. మార్పు కోసం యుద్ధం చేస్తున్నానని, కులాలు ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రస్తుత సమాజంలో దోపిడీ చేసిన కులం, దోపిడీకి గురయ్యే కులాలు మాత్రమే ఉన్నాయన్నారు. మనలో మనం కొట్టుకోకుండా దోపిడీ చేస్తున్నవారిపై కోపం చూపితే జీవితాలు మారుతాయని పవన్ తెలిపారు.

అవినీతి ఎక్కడ జరిగిందో పవన్ ఆధారాలతో చూపాలి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను సీఎం జగన్ అక్కున చేర్చుకున్నారు
- ఎస్సీల పథకాలపై త్వరలో వైట్ పేపర్
- పురపాలక శాఖ మంత్రి సురేశ్



సాక్షి, అమరావతి: ప్రభుత్వంలో ఏ విభాగంలో అవినీతి జరిగిందో పవన్ కల్యాణ్ ఆధారాలతో చూపాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ డిమాండ్ చేశారు. మంత్రి శుక్రవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకునే నాయకులే చరిత్రలో నిలబడతారని, సీఎం వైఎస్ జగన్ ఆ బాటలోనే పయనిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు సేవ చేయడమే ఆయన ధ్యేయమని చెప్పారు. పవన్ అందుకు భిన్నమని, రాజకీయాల్లో జీరోనే అని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ ప్రజల ఆకాంక్షలకు తగినట్లు సుపరిపాలన అందిస్తున్న సీఎం జగన్‌ను పవన్ నోటికొచ్చినట్లు దూషించడం సరికాదని అన్నారు. పవన్‌ని నమ్మితే భవిష్యత్తు ఉండదని చాలా మంది జనసేనకు దూరమయ్యారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను అన్నదమ్ములుగా అక్కున జేర్చుకున్నది సీఎం జగన్ అని చెప్పారు. ఎస్సీలకు 25 పథకాలు ఎత్తివేశారని పవన్ ఆరోపిస్తున్నారని, వీటిపై త్వరలో వైట్ పేపర్ విడుదల చేస్తామని అన్నారు. ఎస్సీల కోసం ప్రభుత్వం ప్రతి పథకాన్ని ఎలా అమలు చేస్తోందో చెబుతామన్నారు. అంబేడ్కర్ ఆశయాలను సీఎం జగన్ నెరవేరుస్తున్నారని తెలిపారు.

జగనన్న సురక్షలో అక్కడికక్కడే సర్టిఫికెట్లు

జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపుల సందర్భంగా మండలస్థాయి అధికారులతో కూడిన బృందాలు ఒక రోజంతా సచివాలయాల్లోనే ఉండి సమస్యలను పరిష్కరించి, అక్కడికక్కడే సర్టిఫికెట్లు కూడా ఇస్తారని చెప్పారు. ఇందుకోసం ఎలాంటి చార్జీలు వసూలు చేయరని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 5.3 కోట్ల మంది పౌరులందరికీ చేరువయ్యేలా 1.06 కోట్ల ఇళ్లను సందర్శించేలా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందులో 1.50 లక్షల మంది సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, 2.60 లక్షల మంది వలంటీర్లు పాల్గొంటున్నారని వివరించారు.

తెలంగాణ వాడు కాబట్టే హలో ఏపీ అంటున్నాడు

- వైఎస్సార్‌సీపీని ఓడించలేక బైబై అంటూ వెళ్లిపోతున్నాడు
- పవన్‌పై ఉప ముఖ్యమంత్రి కొట్టు కౌంటర్



తాడేపల్లిగూడెం అర్బన్ : పవన్ కళ్యాణ్ కాపురం ఉంటున్న హైదరాబాద్ తెలంగాణలో ఉందని, ఆయన తెలంగాణవాసి కాబట్టే హలో ఏపీ అని పలకరిస్తున్నాడని, ఇక్కడ వైఎస్సార్‌సీపీని ఓడించలేక అక్కడికి వెళ్లిపోతూ బైబై వైఎస్సార్‌సీపీ అంటున్నాడని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కౌంటర్ ఇచ్చారు. మంత్రి శుక్రవారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు దగ్గర పవన్ కిరాయికి పనిచేస్తున్నాడని విమర్శించారు. కిరాయి ఇచ్చినవాడు ఏది చెబితే అదే చెబుతాడు గానీ సొంతంగా ఏమీ చెప్పలేడని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు, సమర్థవంతమైన పరిపాలనతో పోటీ పడలేక.. తోక ముడిచి తిరిగి తెలంగాణకు వెళ్లిపోతూ బైబై చెబుతున్నారని ఎద్దేవా చేశారు.

పవనిజం కాదు.. బ్రోకరిజం

- బాబు రాసిచ్చిన ఎల్లో స్క్రిప్టు చదువుతున్న పవన్
- రెండు చోట్ల ఓడించారనే కాపులపై పవన్‌కు కక్ష
- కాపులను నాశనం చేయాలని పవన్ కంకణం కట్టుకున్నారు
- కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు

సాక్షి, అమరావతి: పొలిటికల్ బ్రోకర్ పవన్ కళ్యాణ్ ఓ జోకర్‌లా తయారయ్యాడని, ఆయనది పవనిజం కాదు.. బ్రోకరిజం, జోకరిజం అని కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ చైర్మన్ అడపా శేషగిరి ఎద్దేవా చేశారు. ఆయన శుక్రవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టును ఎల్లో పేపర్‌పై రాసి నాదెండ్ల మనోహర్ అందిస్తుంటే పవన్ చదువుతుండటం సిగ్గుచేటన్నారు. వంగవీటి రాధా, రంగాలను చంపించిన వారికి రాజకీయ మేలు చేసేందుకు పవన్ పడుతున్న తాపత్రయాన్ని చూసి కాపులు రగిలిపోతున్నారన్నారు. ఎక్కడి నుంచి పోటీ చేయాలో పవన్‌కు స్పష్టత లేదని, అది కూడా చంద్రబాబే చెప్పాలని అన్నారు. కాకినాడలో పోటీ చేయాలని ద్వారంపూడి సవాల్ చేస్తే పారిపోయాడన్నారు.



కాపుల కోసం త్యాగాలు చేసిన కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను బూతులు తిడుతూ జన సైనికులు రాస్తున్న లేఖలకు పవనే బాధ్యత వహించాలని అన్నారు. పిఠాపురంలో పోటీ చెయ్యాలని ముద్రగడ చేసిన సవాల్‌ను స్వీకరించాలని, కాపులు ముద్రగడ వైపో, పవన్ వైపో తేలిపోతుందని చెప్పారు. రెండు చోట్ల ఓడించారనే కక్షతో కాపులను నాశనం చేయాలని పవన్ కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబు, పవన్‌కు ఎప్పుడో బైబై చెప్పేశారని, మరోసారి వారికి భంగపాటు తప్పదని అన్నారు. ముద్రగడకు లేఖ రాసే స్థాయి కొబ్బరి చిప్పలు ఏరుకునే బుద్ధా వెంకన్నకు లేదన్నారు. కాపుల కోసం ఉద్యమించిన ముద్రగడతోపాటు పలువురిపై చంద్రబాబు అక్రమ కేసులు బనాయించి వేధిస్తే, సీఎం వైఎస్ జగన్ ఆ కేసులు ఎత్తివేసి అండగా నిలిచారని చెప్పారు.

కర్ణుడిలా కావొద్దు!

- పవన్ కళ్యాణ్‌కు పోసాని హితవు
- కాపుల మధ్య నిలబడి కాపు నాయకుడిపైనే దూషణలా?
- మీ కులాన్ని, నాయకుడిని మీరే తిడుతుంటే సీఎం అయ్యేదెప్పుడు?
- ముద్రగడ గొప్పతనం గురించి కాస్త వెనక్కి వెళ్లి తెలుసుకోండి
- రంగా చావుకు కారకులను అధికారంలోకి తీసుకొస్తానంటావా?

సాక్షి, అమరావతి: కాపుల కోసం, కాపు రిజర్వేషన్ల కోసం పోరాడి చివరకు సొంత ఆస్తులను పోగొట్టుకున్న ముద్రగడ పద్మనాభం లాంటి గొప్ప నాయకుడినే పవన్‌కళ్యాణ్ ద్వారా తిట్టిస్తున్నారంటే టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఎంత టక్కరి వ్యక్తి అనేది తెలుస్తోందని సినీ నటుడు, ఏపీ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాపుల కోసం పోరాడిన ముద్రగడ గొప్పవాడా? లేదంటే పవన్‌కళ్యాణ్ ప్రేమించే చంద్రబాబు గొప్పవాడో కాపు సోదరులే తేల్చుకోవాలని సూచించారు.

పోరాడిన నాయకుడినే తిడతారా?

కాపు కుర్రాళ్లు, చదువుకున్న వాళ్లు, ఆడపడుచులు, అందరూ నువ్వో సినిమా ఆర్టిస్టువి కాబట్టి చూడటానికి వస్తే వాళ్ల కోసం పోరాడిన కాపు నేతనే పవన్ కళ్యాణ్ తిడుతున్నారు. మీ కులాన్ని, మీ నాయకులను మీరే తిట్టుకుంటే ఎప్పటికి కాపు రిజర్వేషన్లు రావాలి? కాపు నాయకుడు ఎప్పుడు సీఎం కావాలి? ఇలాంటి పవన్‌కళ్యాణ్ వల్ల మీకు మీరే అవమానపడుతున్నారు. ముద్రగడ ఎంత గొప్ప వ్యక్తో కాస్త వెనక్కి వెళ్లి తెలుసుకోండి. ముద్రగడ తన రాజకీయ జీవితంలో గానీ, కాపు ఉద్యమంలో గానీ ఒక్క రూపాయి లంచం తీసుకోలేదు. పవన్‌కళ్యాణ్ ఇప్పటికైనా నిజాన్ని గుర్తిస్తే ముద్రగడ దగ్గరకు వెళ్లి సారీ చెప్పాలి. అప్పుడు నువ్వే గొప్పవాడివి అవుతావు.

రంగాని చంపినోళ్లను సీఎం చేస్తావా?

ఇదే చంద్రబాబు అధికారంలో ఉండగా వైఎస్సార్‌సీపీ నుంచి గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలను కొనేశాడు. తెలంగాణలోనూ ఎమ్మెల్యేను కొనడానికి ప్రయత్నించి ఓటుకు కోట్లు కేసులో దొరికిపోయి, ఇక్కడకు పారిపోయి వచ్చాడు. ఇదే చంద్రబాబు నా గురువు లాంటి వంగవీటి మోహన్‌రంగాని చంపించారు. ప్రజారాజ్యం పార్టీ పెట్టినప్పుడు చంద్రబాబు తాను సీఎం అయ్యేందుకు పొత్తు కోసం సహకరించలేదని చిరంజీవిని ఎంత ఘోరంగా తిట్టించారో తెలుసా? అయినా సరే చంద్రబాబే సీఎం కావాలంటావా పవన్?

కర్ణుడు గొప్పవాడే అయినా..

ఎన్నో మంచి పనులు చేసిన సీఎం జగన్‌ను నువ్వు పొగడకపోయినా పర్వాలేదు.. ఇంకా ఏం చేయాలో చెప్పు. బూతులు, కుళ్లు మానేయి. నేను బాగుపడకపోయినా సరే వాడు నాశనం అయితే చాలనే సిద్ధాంతాన్ని అమలు చేయాలనుకుంటున్నావా? కర్ణుడు ఎంతో గొప్పవాడే అయినా దుర్మార్గుల వైపు వెళ్లి నాశనం అయ్యాడని గుర్తు పెట్టుకో!

కాపు జాతి కోసం అన్నీ పోగొట్టుకున్న ముద్రగడ..

చంద్రబాబూ మీకు హ్యాట్సాఫ్. మీ ప్లాన్, స్కెచ్ బాగా వర్క్ అవుట్టైంది. పవన్‌కళ్యాణ్ కాపుల మధ్య నిలబడి కాపు నాయకులనే తిడుతున్నారంటే నువ్వు ఎంత స్కెచ్ వేశావో అన్ బిలీవబుల్ చంద్రబాబూ. నువ్వు ఎంత టక్కరి మనిషివో నాకు తెలుసు. ముద్రగడ పద్మనాభం కాపు ఉద్యమం కోసం, కాపు జాతి కోసం, కాపు రిజర్వేషన్ల కోసం డబ్బులు, ఆస్తులు, ఆరోగ్యాన్ని పోగొట్టుకున్నారు. అవమానాలు ఎదుర్కొన్నారు. చివరకు మంత్రి పదవిని కూడ వదిలేశారు. 1981 నుంచి ముద్రగడ నాకు తెలుసు. తన శాఖలో తనకు తెలియకుండా ఎన్టీఆర్ జోక్యం చేసుకుంటున్నారని మంత్రి పదవినే వదులుకున్న గొప్ప వ్యక్తి ముద్రగడ. పవన్‌కళ్యాణ్ ప్రేమించే చంద్రబాబు వెన్నుపోటు పొడిచి సీఎం సీటులో కూర్చున్నారు. ఎన్టీఆర్ చనిపోవడానికి కారణమయ్యారు.

తెలంగాణ

కేపీ చౌదరి డ్రగ్స్ కేసులో సెలబ్రిటీలు

సాక్షి, హైదరాబాద్: కబాలి తెలుగు సినిమా నిర్మాత కృష్ణ ప్రసాద్ చౌదరి అలియాస్ కేపీ చౌదరి డ్రగ్స్ కేసులో సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. సెలబ్రిటీల చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. బిగ్‌బాస్ తెలుగు రియాల్టీ షో కంటెస్టెంట్ అషురెడ్డితోపాటు పలువురు సినీ సెలబ్రిటీలు, పలువురు ప్రముఖులు, వ్యాపార సంస్థల యజమానులకు కేపీ చౌదరి డ్రగ్స్‌ను సరఫరా చేసినట్లు పోలీసులు గుర్తించారు. వారం రోజుల క్రితం గోవా నుంచి హైదరాబాద్‌కు కొకైన్‌ను సరఫరా చేసి విక్రయించే క్రమంలో మాదాపూర్ స్పెషల్ ఆపరేషన్ టీం (ఎస్ఓటీ), రాజేంద్రనగర్ పోలీసులు కిస్మత్‌పూర్ క్రాస్ రోడ్ వద్ద అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. చౌదరి సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాట్సాప్ చాటింగ్స్, ఫొటోలు, బ్యాంకు లావాదేవీలను విశ్లేషించారు. ఆయా అంశాలపై స్పష్టత కోసం చౌదరిని రెండురోజులు కస్టడీలోకి తీసుకొని విచారించారు. అనంతరం ఉప్పరపల్లి కోర్టులో హాజరుపరిచారు. రిమాండ్ రిపోర్ట్‌లో పలు సంచలన విషయాలను పేర్కొన్నారు.

12 మందికి కొకైన్ విక్రయం

పోలీసుల విచారణలో కేపీ చౌదరి.. సెలబ్రిటీలు, రాజకీయ నేతల కుమారులు, ప్రముఖులు 12 మందికి కొకైన్ విక్రయించినట్లు ఒప్పుకున్నాడు. వివిధ ప్రాంతాలకు చెందిన బెజవాడ భరత్, వందనాల అనురూప, చింతా సాయి ప్రసన్న, చింతా రాకేష్ రోషన్, నల్లా రతన్ రెడ్డి, ఠాగోర్ విజ్ అలియాస్ ఠాగోర్ ప్రసాద్ మోటూరి, తేజ్ చౌదరి అలియాస్ రఘు తేజ, వంటేరు శవన్ రెడ్డి, సనా మిశ్రా, శ్వేత, సుశాంత్, నితినేష్ వీరిలో ఉన్నారు. సెలబ్రిటీల కాంటాక్ట్‌లు, పార్టీ ఫొటోలను కేపీ చౌదరి గూగుల్ డ్రైవ్‌లో భద్రపరుచుకున్నాడు. వాటిని పోలీసులు డీకోడ్ చేశారు.

వందలాది ఫోన్‌కాల్స్..

ఈ ఏడాది మేలో కేపీ చౌదరి, తన స్నేహితుడు బెజవాడ భరత్‌తో కలిసి బెంగళూరుకు వెళ్లి అక్కడ డ్రగ్స్ పార్టీ నిర్వహించాడు. ఈ సమయంలో సురేష్ రాజు, రతన్ రెడ్డి, గోవాలోని మీరాజ్ క్లబ్ మేనేజింగ్ పార్టనర్ దీక్షయ్, సినీ ఆర్టిస్టు జ్యోతి, డాక్టర్ సుధీర్‌లతో కేపీ చౌదరి వందలాది ఫోన్ కాల్స్ మాట్లాడినట్లు గుర్తించారు. పెద్దసంఖ్యలో ఫోన్‌కాల్స్ ఎందుకు చేశారని చౌదరిని ప్రశ్నించగా.. స్పష్టమైన సమాధానం చెప్పలేదని పోలీసులు తెలిపారు.

ఇతర రాష్ట్రాల్లోనూ డ్రగ్స్ కస్టమర్లు..

పలు ఇతర రాష్ట్రాలలో కూడా చౌదరికి డ్రగ్స్ కస్టమర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఐసీఐసీఐ బ్యాంకు ఖాతాలలో 11 అనుమానాస్పద లావాదేవీలు జరిపాడు. వీటిపైనా సరైన వివరణ ఇవ్వలేదు. అమెరికాలో ఉంటున్న దుగ్గిరాల అమర్ రూ.లక్షల్లో, గోవాలో రెస్టారెంట్ నిర్వాహకుడు మనీష్ సాహా రూ.85 వేలు, షేక్ ఖాజా అనే వ్యక్తి రూ.2 లక్షలు, బిహార్‌కు చెందిన కిన్షుక్ అగర్వాల్ రూ.16 వేలు, టి.సుజాత అనే మహిళ రూ.లక్ష నగదును కేపీ చౌదరి బ్యాంకు ఖాతాకు బదిలీ చేసినట్లు వివరించారు.

కనీస మద్దతు ధర తప్పనిసరి చేయాలి

- రైతును ఆర్థికంగా నిలబెట్టే బాధ్యత కేంద్రానిదే
- లాభదాయక సాగుకు చర్యలు తీసుకోవాలి
- సేద్యానికి 'ఉపాధి' పనులు అనుసంధానం చేయాలి
- దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సమావేశంలో రైతులు, నిపుణుల సూచన
- వ్యవసాయానికి ఏపీ పెద్దపీట వేస్తోందని పలువురి కితాబు



మాట్లాడుతున్న సీఏసీపీ చైర్మన్ విజయపాల్‌శర్మ. పక్కన ఎంవీఎస్ నాగిరెడ్డి తదితరులు

సాక్షి, విశాఖపట్నం : రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర తప్పనిసరి చేయాలని దక్షిణాది రాష్ట్రాల రైతు ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ రంగ నిపుణులు కోరారు. వ్యవసాయం లాభసాటి కావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని.. సేద్యానికి 'ఉపాధి' పనులను అనుసంధానం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయం గిట్టుబాటు కావడంలేదని, రైతాంగాన్ని ఆర్థికంగా నిలబెట్టే బాధ్యత కేంద్రానిదేనని వారు స్పష్టం చేశారు. 2024–25 మార్కెటింగ్ సీజన్‌లో రబీ పంటలకు ధరలు నిర్ణయించేందుకు.. వ్యవసాయ ఖర్చులు, ధరల కమిషన్ (సీఏసీపీ) దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ సమావేశం శుక్రవారం విశాఖపట్నంలోని జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్, పుదుచ్చేరి, లక్షద్వీప్‌ల నుంచి కూడా రైతులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు నిపుణులు, శాస్త్రవేత్తలు హాజరయ్యారు.

మద్దతు, గిట్టుబాటు ధరల మధ్య వ్యత్యాసాన్ని సరిచేయాలి : నాగిరెడ్డి

ఏపీ వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయాన్ని వృత్తిగా నమ్ముకున్న రైతులు పంటలకు గిట్టుబాటు ధరరాక నష్టాల పాలవుతున్నారని, ఉత్పత్తి వ్యయానికనుగుణంగా కనీస మద్దతు, గిట్టుబాటు ధరల మధ్య వ్యత్యాసాన్ని సరిచేసి తగిన ధర లభించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలని కోరారు. కనీస మద్దతు ధరను తప్పనిసరి (మ్యాండేటరీ) చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా ఉన్న ఉద్యాన పంటల వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎన్నో చర్యలు తీసుకుంటూ దేశంలో నంబర్–1గా నిలిచారన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ సీహెచ్ హరికిరణ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆర్బీకేల ద్వారా రైతులకు అనేకరకాల సేవలందిస్తున్నామని, పంట కాలానికి సాగుకు ఉపయోగపడేలా కేంద్ర సాయం రూ.6 వేలతో కలిపి ఏటా రూ.13,500 ఆర్థిక సాయం చేస్తున్నామని వివరించారు. ఇంకా పెట్టుబడి సాయం, రైతులకు బీమా, ఉచిత పంటల బీమా వర్తింపజేస్తున్నామని, ధరల స్థిరీకరణ నిధితో పాటు విపత్తుల వేళ ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. రాయలసీమకు చెందిన రైతు వంగల సిద్ధారెడ్డి మాట్లాడుతూ.. ఎంఎస్‌పీని తప్పనిసరి చేయాలని చాన్నాళ్లుగా కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కొమ్ముశనగలను ప్రజాపంపిణీ వ్యవస్థలో చేర్చాలని కోరారు.

రైతుల సంక్షేమానికి ఏపీ పెద్దపీట

మరోవైపు.. ఏపీ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తమిళనాడు రైతు పళని ప్రశంసించారు. తెలంగాణ ఉద్యానశాఖ డైరెక్టర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులను వ్యవసాయానికి అనుసంధానం చేయడం ద్వారా కూలీల భారం తగ్గి రైతు నిలబడే వీలుంటుందన్నారు.

కేంద్రానికి నివేదిస్తాం..

రైతులు, రైతు ప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని, పంటలకు తగిన మద్దతు ధర ఇవ్వాలని సిఫార్సు చేస్తామని సీఏసీపీ చైర్మన్ ప్రొఫెసర్ విజయపాల్‌శర్మ తెలిపారు. చిరుధాన్యాలు పండించే రైతుకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. సాధారణ పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లేలా రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయాలని ఆయన సూచించారు.

క్లుప్తంగా...

వర్జీనియా పొగాకు.. రికార్డు ధర

- కేజీ రూ.280 పలికిన వైనం



జంగారెడ్డిగూడెం వర్జీనియా వేలం కేంద్రంలో వేలానికి వచ్చిన పొగాకు బేళ్లు

జంగారెడ్డిగూడెం: ఈ ఏడాది వర్జీనియా పొగాకు ధర కొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలోని ఎన్ఎల్ఎస్ (ఉత్తర ప్రాంత తేలిక నేలలు) ఐదు వేలం కేంద్రాల్లో శుక్రవారం గతంలో లేనంతగా రికార్డు ధర లభించింది. కేజీ ఒక్కింటికి రూ.280 ధర పలికింది. దీనిని ఆల్‌టైమ్ రికార్డుగా వేలం అధికారులు, రైతులు, వ్యాపారులు పేర్కొంటున్నారు. ఒక దశలో కేజీ ధర రూ.300కు చేరుకుంటుందా అనే విధంగా వ్యాపారులు పోటీ పడ్డారు. దేశీయ అవసరాలకు, ఎగుమతులకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో రికార్డు ధరలు లభిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని దేవరపల్లి కేంద్రంలో రూ.280, గోపాలపురంలో రూ.279, కొయ్యలగూడెంలో రూ.277, జంగారెడ్డిగూడెం–1లో రూ.276, జంగారెడ్డిగూడెం–2లో రూ.275 ధర పలికింది.

ఊపిరి ఉన్నంత వరకు జగన్‌తోనే ఉంటా..

- నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్



నెల్లూరు(బారకాసు): తన ఊపిరి ఉన్నంత వరకు వైఎస్ జగన్‌తోనే ప్రయాణమని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పోలుబోయిన అనిల్‌కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. నెల్లూరు నగరంలోని ఓ కల్యాణ మండపంలో శుక్రవారం జరిగిన నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల కొద్దిరోజుల పాటు నెల్లూరు నగరంలో తాను లేకపోవడంతో కొందరు తనపై తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేశారన్నారు. కొన్ని పచ్చపత్రికలు, మీడియాల్లో కూడా తనపై దుష్ప్రచారం చేస్తూ వార్తలు వచ్చాయని చెప్పారు. 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నెల్లూరు సిటీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసి గెలుపొందుతానని స్పష్టం చేశారు. రాజకీయ పరంగా పార్టీకి సంబంధించిన ఏ విషయమైనా ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెబితే తప్ప.. ఇంకెవరు చెప్పినా తాను పార్టీ నుంచి వెళ్లేది లేదన్నారు. తాను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుంచి ఈరోజు వరకు అవినీతి, అక్రమాలకు పాల్పడలేదని, ఎవరి వద్ద నుంచి కూడా ఒక్కరూపాయి తీసుకోలేదని చెప్పారు. ఎన్నికలకు మరో 9 నెలలు గడువు ఉందని.. ఇక నుంచి నిత్యం నగర ప్రజలతోనే ఉంటానని వివరించారు.

సీమ నీటి ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

- కేంద్ర టెలికాంశాఖ మంత్రి దేవుసిన్హ్‌చౌహాన్

ఎమ్మిగనూరు రూరల్ (కర్నూలు): రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాయలసీమలోని నీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తామని కేంద్ర టెలికాం శాఖ మంత్రి దేవుసిన్హ్‌చౌహాన్ అన్నారు. శుక్రవారం కర్నూలుజిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని తేరుబజార్‌లో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె.ఆర్.మురహరరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా దేవుసిన్హ్‌చౌహాన్, బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్‌దేవధర్ హాజరయ్యారు. దేవసిన్హా చౌహాన్ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

పాస్టర్లకు, మౌలాలకు జీతాలను రద్దు చేస్తాం..

బీజేపీ అధికారంలోకి వస్తే పాస్టర్లకు, మౌలాలకు జీతాలను రద్దు చేస్తామని బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్‌దేవ్‌ధర్ అన్నారు. గతంలో బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుడు తన కుమారుడు లోకేశ్‌కు మాత్రమే జాబు ఇచ్చాడని, జన్మభూమి కమిటీల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నాడని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియాన్ని ప్రవేశ పెట్టి తల్లిలాంటి తెలుగును దూరం చేశారని, అయితే బీజేపీ ఇంగ్లిష్ మీడియంకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.

విమానంలో మహిళకు గుండెపోటు

- సీపీఆర్ చేసి కాపాడిన వైద్యుడు

యశవంతపుర: బెంగళూరులోని కెంపేగౌడ విమానాశ్రయం నుంచి ఇండిగో విమానంలో ఓ మహిళ శుక్రవారం ఢిల్లీ బయల్దేరింది. మార్గ మధ్యలో ఆమెకు గుండెపోటు వచ్చింది. అదే విమానంలో ప్రయాణిస్తున్న బెంగళూరుకు చెందిన వైద్యుడు డాక్టర్ నిరంతర గణేశ్ ఆమెకు సీపీఆర్ చేసి ప్రాణాలు నిలబెట్టారు. ఢిల్లీలో విమానం ల్యాండింగ్ అయిన అనంతరం విమానాశ్రయ అధికారులు ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రమాదం నుంచి బయట పడినట్లు ఇండిగో ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది.

పశుబీమా ఇస్తున్నా 'బాదుడే'నా?

- పూర్వం 50 : 50 శాతం చొప్పున బీమా అమలుచేసే వారు
- టీడీపీ హయాంలో బీమా ఆలోచనే చేయలేదు
- కానీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక తొలుత పశు నష్టపరిహారం పథకం అమల్లోకి..
- 1.13 లక్షల మంది రైతులకు రూ.297.60 కోట్ల పరిహారం పంపిణీ
- మరింత మందికి లబ్ధి చేకూర్చే లక్ష్యంతో వైఎస్సార్ పశు బీమా పథకానికి శ్రీకారం
- దారిద్ర్య రేఖకు దిగువనున్న వారితో పాటు ఎస్సీ, ఎస్టీలకు ప్రీమియంలో 80% రాయితీ
- దారిద్ర్యరేఖకు ఎగువనున్న వారికి 50% ప్రీమియం భారం ప్రభుత్వానిదే
- ఇప్పటివరకు బీమా పథకంలో 1,05,520 మంది చేరితే.. వారిలో బీసీలే 57,753 మంది
- ఆర్బీకేల ద్వారా నాణ్యమైన సంపూర్ణ మిశ్రమ దాణా, పశుగ్రాసం, చాఫ్‌కట్టర్స్ పంపిణీ
- నియోజకవర్గానికి రెండు మొబైల్ అంబులేటరీ క్లినిక్స్.. రైతు ముంగిటే నాణ్యమైన సేవలు
- ఏపీ బాటలో కేరళ, పంజాబ్‌తో సహా పలు రాష్ట్రాలు
- అయినా.. 'పాడి రైతుకు బీమా బాదుడు' అంటూ రామోజీ తాజా ఏడుపు

■ ఆరోపణ : ఒకేసారి మూడేళ్ల ప్రీమియం చెల్లించాలని ఒత్తిడి..

వాస్తవం:
ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ప్రీమియం చెల్లించాలంటే ప్రీమియం రుసుం పెరుగుతుంది. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకునే ఇబ్బందిలేకుండా పశు పోషకుల సౌకర్యార్థం మూడేళ్లకు ఒకేసారి ప్రీమియం చెల్లించేలా పథకాన్ని రూపకల్పన చేశారు. పైగా కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మూడేళ్లకు సాధారణ ప్రాంతాల్లో ప్రీమియం 11శాతంగా నిర్ధారించగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 6.40 శాతానికే అందిస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంత తక్కువ ప్రీమియంలేదు.



సాక్షి, అమరావతి: మూగజీవాల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన నాలుగేళ్లుగా పశుపోషకుల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుచేస్తోంది. ఆర్బీకేల ద్వారా గ్రామస్థాయిలో పశుపోషకులకు అందిస్తున్న సేవలతో పాటు దేశంలోనే తొలిసారిగా సాధారణ అంబులెన్స్‌ల తరహాలో మండల స్థాయిలో వెటర్నరీ అంబులేటరీ క్లినిక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి రైతుల ముంగిటే సేవలందిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో వైపరీత్యాలు, వివిధ రకాల ప్రమాదాల్లో మూగ, సన్నజీవాలు మృత్యువాతకు గురై పశుపోషకులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడితే పైసా నష్టపరిహారం కాదు కదా.. కనీసం బీమా పరిహారం కూడా ఇచ్చిన దాఖలాల్లేవు. కానీ, సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చీ రాగానే దేశంలో ఎక్కడాలేని రీతిలో ఉచిత పశు నష్టపరిహారం పథకం అమలుచేసింది. మరింత ఎక్కువమందికి లబ్ధి చేకూర్చాలన్న లక్ష్యంతో వైఎస్సార్ ఉచిత పశుబీమా పథకానికి శ్రీకారం చుట్టింది. వయోభారంతో సతమతమవుతున్న రామోజీరావు ఇలాంటి వాస్తవాలకు ముసుగేసి అభూత కల్పనలు, అవాస్తవాలు వండి వారుస్తూ ప్రభుత్వంపై తన ఈనాడు పత్రికలో అదేపనిగా బురదజల్లుతున్నారు. అందులో భాగమే 'పాడి రైతుకు బీమా బాదుడు' అంటూ రామోజీ తాజా ఏడుపు. అందులో వాస్తవాలేమిటంటే..

■ ఆరోపణ: గత పథకాలను అటకెక్కించేశారు..

వాస్తవం:
2015–16కు ముందు కేంద్ర ప్రాయోజిత పథకం కింద పశువులు, సన్నజీవాలకు బీమా పథకం అమలుచేసేవారు. ఈ పథకం కింద నిర్దేశించిన ప్రీమియం మొత్తంలో 50 శాతం లబ్ధిదారులు భరించాల్సి ఉండగా, మిగిలిన 50 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించేవి. 2015 తర్వాత కేంద్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ నిలిపివేయడంతో బాబు హయాంలో ఈ బీమా పథకాన్ని పూర్తిగా అటకెక్కించేశారు. వరదలు, తుపానులప్పుడు ఎస్‌డీఆర్ఎఫ్ అండ్ ఎస్‌డీఆర్ఎఫ్ నిబంధల మేరకు అరకొరగా అతికొద్ది మందికి మాత్రమే పరిహారం ఇచ్చేవారు. మిగిలిన సమయాల్లో రోడ్డు, రైలు, అగ్ని ప్రమాదాలు, వడగాడ్పులు, పిడుగుపాటుకు, అడవి జంతువులు, విషప్రయోగాలు, పాముకాట్లు వంటి వాటివల్ల చనిపోయే జీవాలకు పైసా పరిహారం కూడా దక్కేది కాదు. కనీసం బీమా చేయించాలన్న ఆలోచన కూడా అప్పటి పాలకులు చేయలేదు. దీన్నిబట్టి ఎవరి హయాంలో బీమాను అటకెక్కించేశారో అర్థమవుతోందా రామోజీ..

■ ఆరోపణ: పశుపోషకులకు చేసిందేమిటి?

వాస్తవం:
పశుపోషకుల కోసం ఈ ప్రభుత్వం అమలుచేసినన్ని సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడా జరగడంలేదని పలు రాష్ట్రాలే స్వయంగా కితాబిస్తున్నాయి. ఏపీ బాటలో నడిచేందుకు ఉత్సాహం చూపుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో పర్యటిస్తున్న కేరళ రాష్ట్ర బృందంతో పాటు ఇథియోపియా దేశ ప్రతినిధి బృందం సైతం ఈ విషయంలో ప్రశంసలు కురిపించింది. గేమ్ చేంజర్‌గా నిలిచిన ఆర్బీకేల ద్వారా 75 శాతం సబ్సిడీపై 4,760.31 టన్నుల పశుగ్రాసం, 60 శాతం సబ్సిడీపై 64,578.80 టన్నుల సంపూర్ణ మిశ్రమ దాణా, 40 శాతం సబ్సిడీపై 3,909 చాఫ్ కట్టర్స్ పంపిణీ చేశారు. 104, 108 తరహాలోనే నియోజకవర్గానికి రెండు చొప్పున రూ.432.69 కోట్లతో అత్యాధునిక సౌకర్యాలతో 340 మొబైల్ అంబులేటరీ క్లినిక్స్‌ను ఏర్పాటుచేశారు. వీటి ద్వారా ఇప్పటివరకు 3.27 లక్షల జీవాలకు వైద్యసేవలందించారు. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 జంతు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఎన్నెన్నో సంక్షేమ కార్యక్రమాలు. ఇవేమీ పాపం వృద్ధ రామోజీకి కన్పించవు. ఎందుకంటే ఆయన అడుగులకు మడుగులొత్తే చంద్రబాబు సీఎం పీఠంపై లేడు కదా..

■ ఆరోపణ: నాలుగేళ్లుగా పరిహారం అరకొరగానే..

వాస్తవం:
వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక వైపరీత్యాలు, ప్రమాదాల్లో చనిపోయిన మూగ, సన్నజీవాల వల్ల జీవనోపాధి కోల్పోయిన పశు పోషకులకు నష్టపరిహారం చెల్లించారు. వ్యక్తిగతంగా బీమా చేయించుకునే పశుపోషకులకు భరోసా కల్పించారు. ఇలా నాలుగేళ్లుగా ఈ పథకం కింద ఏకంగా 1,13,402 మంది రైతులకు అక్షరాలా రూ.297.60 కోట్ల పరిహారాన్ని జమచేశారు. దేశంలో ఈ స్థాయిలో ఏ రాష్ట్రంలోనూ పశుపోషకులకు ఇంత పెద్ద మొత్తంలో నష్టపరిహారం అందించిన దాఖలాలులేవు. ఇలాంటి వాస్తవాలేవీ పాపం రామోజీకి కనిపించవు.

■ ఆరోపణ: ప్రీమియం మొత్తం భారాన్ని రైతులపై వేశారు..

వాస్తవం:
వైఎస్సార్ పశుబీమా పథకం ద్వారా రాష్ట్రంలో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారితో పాటు ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు చెందిన పశుపోషకులకు మూడేళ్ల కాలపరిమితికి నిర్దేశించిన ప్రీమియం మొత్తంలో 80 శాతం ప్రభుత్వ రాయితీని (రూ.1,536లు) భరిస్తోంది. లబ్ధిదారులు తమ వాటా కింద 20 శాతం (రూ.384లు) చెల్లిస్తే సరిపోతుంది.

■ ఆరోపణ: రూ.30వేలకే బీమా కల్పిస్తే రైతులకెలా న్యాయం చేసినట్లు?

వాస్తవం:
పాడి రైతులు కావాలనుకుంటే తమ పశువులకు రూ.30 వేల నుంచి రూ.1.20 లక్షల వరకు నిర్దేశిత బీమా చేయించుకోవచ్చు. అయితే, ప్రభుత్వ రాయితీ మాత్రం రూ.30వేలకే వర్తిస్తుంది. మిగిలిన ప్రీమియం మొత్తం వారు చెల్లించుకుంటే సరిపోతుంది. ఇదేదో నేరమన్నట్లు రూ.30 వేలు బీమా ఇస్తే రైతులకెలా న్యాయం చేసినట్లు అంటూ ఈనాడు మొసలికన్నీరు కారుస్తోంది.

■ ఆరోపణ: బీసీ వర్గాలకు రాయితీ ఎక్కడ?

వాస్తవం:
పశు పోషకులలో దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాల వారే అత్యధికులు. వీరిలో బీసీలు కూడా ఉంటారన్న కనీస జ్ఞానం రామోజీకి కరువైంది. ఎస్సీ, ఎస్టీలతో పాటు దారిద్ర్యరేఖకు దిగువనున్న బీసీలందరికీ 80 శాతం రాయితీ వర్తిస్తుంది. ఇప్పటివరకు ఈ పథకంలో 1,05,520 పశు పోషకులు నమోదు చేసుకున్నారు. ఇందులో 57,753 మంది బీసీ సామాజికవర్గానికి చెందిన వారే ఉన్నారు. అంటే నమోదు చేసుకున్న వారిలో 60 శాతం మంది బీసీలే. గత ప్రభుత్వాలు పశు బీమా అమలుచేసిన సందర్భాల్లో ప్రీమియం మొత్తంలో 50 శాతం మాత్రమే రాయితీ ఇచ్చేవి. కానీ, సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం 80 శాతం ప్రీమియం రాయితీగా భరిస్తోంది. అత్యల్ప ప్రీమియం మొత్తంతో లబ్ధిదారులకు బీమా సౌకర్యం కల్పిస్తోంది. అడ్డగోలు రాతలకు అలవాటు పడ్డ రామోజీ ఇవేమీ పట్టించుకోరు.

19 పార్టీలకు 'స్థానిక' ఎన్నికల్లో రిజర్వు గుర్తులు

- నోటిఫికేషన్ జారీచేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి
- వైఎస్సార్‌సీపీ, టీడీపీ మాత్రమే రాష్ట్రంలో గుర్తింపు కలిగిన పార్టీలు
- మరో 5 జాతీయ పార్టీలు, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు ఉన్న 11 రాష్ట్ర పార్టీలకు గుర్తులు
- కేంద్ర ఎన్నికల సంఘం జనసేనకు గుర్తు రద్దుచేసినా.. ఎస్ఈసీ కేటాయింపు
- నిబంధనల ప్రకారం స్థానిక సంస్థల్లో నిర్ణీత స్థానాలు గెలిచిన పార్టీలన్నింటికీ రిజర్వు గుర్తు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలకు మొత్తం 19 రాజకీయ పార్టీలకు గుర్తులు కేటాయిస్తూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఈసీ) శుక్రవారం నోటిఫికేషన్ జారీచేసింది. కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల కొన్ని రాజకీయ పార్టీలను గుర్తింపు కలిగిన జాతీయ పార్టీల జాబితాల నుంచి తొలగించి, మరికొన్నింటిని చేర్చడంతోపాటు రాష్ట్రాల్లో గుర్తింపు కలిగిన జాబితాలో మార్పులు చేస్తూ నోటిఫికేషన్ జారీచేసిన విషయం తెలిసిందే. ఆ నోటిఫికేషన్‌కు అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్.. గుర్తింపు కలిగిన జాతీయ, రాష్ట్ర పార్టీల వివరాలతో ఈ కొత్త నోటిఫికేషన్‌ను జారీచేసింది. రాష్ట్రంలో అధికార వైఎస్సార్‌సీపీ, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీతో సహా కేంద్ర ఎన్నికల సంఘం వద్ద జాతీయ పార్టీల గుర్తింపు ఉన్న ఆమ్ ఆద్మీ, బీఎస్పీ, బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు ఆయా పార్టీల ఎన్నికల గుర్తులు కలిగి ఉంటాయని ఆ నోటిఫికేషన్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి కె.ఆర్.బి.హెచ్.ఎన్.చక్రవర్తి పేర్కొన్నారు. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ పార్టీ సహా వివిధ రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన మరో 11 రాజకీయ పార్టీలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తింపు కలిగిన రాజకీయ పార్టీలుగా గుర్తిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం వద్ద ఆయా రాజకీయ పార్టీల గుర్తులనే అవి కలిగి ఉంటాయని వివరించారు. నిబంధనల ప్రకారం.. గత అసెంబ్లీ ఎన్నికల్లో నిర్ణీత ఓట్ల శాతం గానీ, అసెంబ్లీలో సీట్ల సంఖ్యను గానీ పొందలేక, కేంద్ర ఎన్నికల సంఘం వద్ద ప్రత్యేక గుర్తును కలిగి ఉండే రిజిస్టర్డ్ పార్టీ జాబితాలో స్థానాన్ని కూడా కోల్పోయిన జనసేన పార్టీకి రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాత్రం రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీ విత్ రిజర్వుడ్ సింబల్ (ప్రత్యేక గుర్తింపు కలిగి ఉండే రిజిస్టర్డ్ పార్టీగా) గుర్తిస్తున్నట్టు ఆ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం వద్ద ప్రత్యేక గుర్తును కలిగి ఉండే రిజిస్టర్డ్ పార్టీ జాబితాలో లేని పార్టీలకు సైతం రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తుల కేటాయింపు నిబంధనలు 5 (ఏ) (బీ) ప్రకారం.. రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో ఎక్కడైనా 15 ఎంపీటీసీ స్థానాలు లేదా మూడు జెడ్పీటీసీ స్థానాలు లేదా 15 మున్సిపల్ వార్డు స్థానాలు లేదా 15 నగర కార్పొరేషన్ వార్డులు గెల్చుకున్న పార్టీలకు ప్రత్యేక ఎన్నికల గుర్తు కలిగి ఉండే రిజిస్టర్డ్ పార్టీగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తిస్తుందని తెలిపారు. దీనికి తోడు రాష్ట్ర ఎన్నికల కమిషన్ గుర్తుల కేటాయింపు నిబంధనలు 5 (ఏ) (బీ–1)ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీలో కనీస ఒక సభ్యుడు ఉన్న ప్రతి పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వద్ద ప్రత్యేక రిజర్వు సింబల్‌ను పొందే అర్హత ఉంటుందని పేర్కొన్నారు. ఇంకొక 94 రాజకీయ పార్టీలను కూడ రాష్ట్ర ఎన్నికల కమిషన్ రిజిస్టర్డ్ పార్టీలుగా గుర్తించినప్పటికీ, వాటికి మాత్రం ఎటువంటి రిజర్వు సింబల్ కేటాయించని పార్టీల జాబితాల్లో పేర్కొంది.

పూర్ణానంద స్వామి అర్ధరాత్రి అకృత్యాలు

- ఇద్దరు మైనర్లపై అఘాయిత్యం.. ప్రాథమిక ఆధారాలు లభ్యం
- ఏడాది పాటు లైంగిక దాడి చేయడంతో గర్భం దాల్చిన ఓ బాలిక
- రిమాండ్ రిపోర్టులో కీలక విషయాలు
- పూర్ణానందపై పోక్సో కేసు నమోదు



దొండపర్తి (విశాఖ దక్షిణ): విశాఖ వెంకోజీపాలెంలోని జ్ఞానానంద ఆశ్రమంలో పూర్ణానంద సరస్వతి స్వామీజీ అర్ధరాత్రి అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి. ఆధ్యాత్మికత ముసుగులో పూర్ణానంద స్వామి బాలికలను చెరబట్టారు. ఆశ్రయం కోసం వచ్చిన మైనర్లను కాటేశారు. గొలుసులతో కట్టేసి చిత్రహింసలకు గురిచేశారు. పూర్ణానంద స్వామీజీ రిమాండ్ రిపోర్టు ద్వారా ఈ సంచలన విషయాలు వెలుగు చూశాయి. ఆయన ఇద్దరు బాలికలపై అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసులకు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు తెలిసింది. అర్ధరాత్రులు బాలికలను లేపి తన గదికి తీసుకెళ్లి లైంగిక దాడులకు పాల్పడినట్లు వెల్లడైంది. వెంకోజీపాలెంలో దశాబ్దాల క్రితం ఏర్పాటైన జ్ఞానానంద ఆశ్రమాన్ని పూర్ణానంద సరస్వతి స్వామీజీ నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక బోధనలతో పాటు తల్లిదండ్రుల నుంచి దూరమైన, అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పిస్తున్నారు. ఈ ఆశ్రమంపై కొన్నేళ్లుగా అనేక ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. తాజాగా ఆ ఆశ్రమం నుంచి తప్పించుకున్న ఓ బాలిక స్వామీజీ రెండేళ్లుగా తనపై చేసిన అఘాయిత్యాలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టగా ఆశ్రమంలో స్వామీజీ వికృత చేష్టలు వెలుగులోకి వచ్చాయి. దీంతో స్వామీజీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

గతంలోనూ ఓ బాలికపై అఘాయిత్యం

పోలీసుల విచారణలో స్వామీజీ గతంలో కూడా ఒక బాలికపై అఘాయిత్యానికి పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఆ బాలిక గర్భం దాల్చడంతో ఆమె కుటుంబ సభ్యులు బాలికను ఆశ్రమం నుంచి తీసుకెళ్లిపోయారు. బాలికలపై లైంగిక దాడికి పాల్పడినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయని పోలీసులు నివేదికలో పేర్కొన్నారు. దీంతో స్వామీజీపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి ఈ నెల 21న అరెస్టు చేశారు.

లైంగిక పటుత్వ పరీక్ష కోసం పిటిషన్

స్వామీజీ తనకు లైంగిక సామర్థ్యం లేదని పోలీసుల విచారణలో చెప్పినట్లు సమాచారం. దీంతో పోలీసులు ఈ విషయాన్ని నిర్ధారించడానికి అనుమతి కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు నుంచి అనుమతి వచ్చిన వెంటనే స్వామీజీకి లైంగిక పటుత్వ పరీక్ష చేయించనున్నారు.

మానవ వనరులతోనే రాష్ట్రం అభివృద్ధి

- ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి



మాట్లాడుతున్న నారాయణస్వామి

ఆత్మకూరు: ప్రతిపక్షాలు, పచ్చపత్రికలు చెబుతున్నట్లు రోడ్లు, భవనాలే అభివృద్ధికి నిదర్శనం కాదని మానవ వనరులు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నట్లేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలో మేకపాటి గౌతమ్‌రెడ్డి మున్సిపల్ బస్టాండ్ భవనాన్ని, గౌతమ్‌రెడ్డి కాంస్య విగ్రహాన్ని పలువురు మంత్రులతో కలిసి ఆయన ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దళితుడినైన తనను ఉపముఖ్యమంత్రిని చేశారన్నారు.

వైఎస్సార్ శంకుస్థాపన చేస్తే జగన్ ప్రారంభించారు..

వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సంగం బ్యారేజ్‌కి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారని, అనంతరం ప్రభుత్వాలు పట్టించుకోకపోయినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పట్టుదలతో దానిని పూర్తి చేశారన్నారు. మేకపాటి గౌతమ్‌రెడ్డి అకాల మృతితో ఆయన సంగం బ్యారేజ్ నిర్మాణానికి చేసిన కృషికి నిదర్శనంగా ఎంజీఆర్ సంగం బ్యారేజ్ పేరును ముఖ్యమంత్రి పెట్టారన్నారు. ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎన్నికైన ఏడాది కాలంలోనే శభాష్ అనిపించుకున్నారని రూ.4.50 కోట్ల సొంత నిధులతో బస్టాండ్ నిర్మించి తొలి కానుకగా ప్రజలకు అందించారని చెప్పారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ఆరు మల్టీ పర్పస్ గోదాములు మంజూరు చేస్తున్నట్లు మంత్రి కాకాణి ప్రకటించారు. ప్రజల సౌకర్యార్థం ఆత్మకూరు నుంచి హైదరాబాదు, బెంగళూరు, విశాఖపట్నం, చెన్నైలకు ఏసీ బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. ఎంపీలు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, జక్కంపూడి రాజా, దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మేరుగ మురళీధర్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, టి మాధవరావు, ఆత్మకూరు పార్టీ ఇన్‌చార్జి గురుప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బలిమెల నీటి నిల్వలపై సమావేశం

- ఒడిశాకు 14.7065 టీఎంసీలు
- ఆంధ్రాకు 0.7440 టీఎంసీలు

సీలేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా): ఆంధ్రా–ఒడిశా సరిహద్దు బలిమెల నీటి నిల్వలపై ఇరు రాష్ట్రాల అధికారులు శుక్రవారం సమావేశమయ్యారు. రిజర్వాయరులో ఉన్న నీటిని ఏ రాష్ట్రం ఎంతెంత వాడుకోవాలన్న అంశంపై మూడు గంటల పాటు సమీక్షించారు. బలిమెల జలాశయంలో 15.4505 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇందులో ఒడిశాకు 14.7065 టీఎంసీలు కేటాయించగా, ఆంధ్రాకు 0.7440 టీఎంసీలు మాత్రమే కేటాయించారు. ప్రస్తుతం ఇరురాష్ట్రాల విద్యుత్ ఉత్పత్తి, ఇరిగేషన్ అవసరాల నిమిత్తం ఆంధ్రా 2 వేల టీఎంసీలు వినియోగించుకునేందుకు నిర్ణయించారు. ఇలా ఉండగా 2022–23 నీటి ఏడాదిలో ఆంధ్రా జూలై 22 నుంచి మే 23 వరకు 50.4747 టీఎంసీల నీటిని వినియోగించుకుందని సమావేశంలో వెల్లడించారు. ఒడిశా తరఫున చీఫ్ ఇంజినీరు చంద్రశేఖర్ మిశ్రా, ఎస్ఈ రామకృష్ణ పాత్రో, బలిమెల హైడ్రో కార్పొరేషన్ అధికారులు రాధా, పిపుల్ కుమార్‌తో పాటుగా ఏపీ జెన్‌కో అధికారులు, సూపరింటెండెంట్ ఇంజినీరు ప్రశాంత్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ప్రభాకర్‌రావు, ఏడీఈ అప్పలనాయుడు, ఏఈఈ సురేష్ పాల్గొన్నారు.

జిందాల్ స్టీల్ ఇచ్చే ఒరిజినల్ డాక్యుమెంట్లు తీసుకోండి

- ఇతర బిడ్లతో పాటు వాటిని కూడా పరిగణనలోకి తీసుకోండి
- గనులశాఖ అధికారులకు హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: ప్రకాశం జిల్లా అద్దంకివారిపాలెం, లక్ష్మక్కపల్లి ఉత్తరం, దక్షిణం ఐరన్‌ఓర్ బ్లాకుల్లో ఖనిజాన్వేషణ, లీజుల మంజూరుకు జారీచేసిన టెండర్ విషయంలో జిందాల్ స్టీల్ ఆంధ్రా లిమిటెడ్ సమర్పించే టెక్నికల్ బిడ్ ఒరిజినల్ ఫిజికల్ డాక్యుమెంట్లను స్వీకరించాలని, వాటిని ఇతర బిడ్లతో కలిపి పరిగణనలోకి తీసుకోవాలని హైకోర్టు శుక్రవారం గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్‌ను ఆదేశించింది. శుక్రవారం సాయంత్రం 5 గంటలలోపు లేదా శనివారం సాయంత్రం 5 గంటలలోపు టెక్నికల్ బిడ్ భౌతిక కాపీలను సమర్పించాలని జిందాల్ స్టీల్‌ను ఆదేశించింది. ఒకవేళ డిప్యూటీ డైరెక్టర్ లేకపోతే డైరెక్టర్‌కు ఫిజికల్ కాపీలను సమర్పించాలని జిందాల్ స్టీల్‌కు స్పష్టం చేసింది. ఫిజికల్ కాపీలు అందుకున్న తరువాత వాటిని అందుకున్నట్లు అక్నాలెడ్జ్‌మెంట్ ఇవ్వాలని డిప్యూటీ డైరెక్టర్‌కు చెప్పింది. టెక్నికల్ బిడ్ ఫిజికల్ కాపీలు అందజేసేందుకు డైరెక్టర్ కార్యాలయానికి వెళితే తీసుకోలేదన్న జిందాల్ స్టీల్ ఆరోపణల నేపథ్యంలో, కార్యాలయంలోని సీసీ టీవీ ఫుటేజీని భద్రపరిచి, ట్యాంపర్ చేయని ఫుటేజీని తమ ముందుంచాలని గనులశాఖ అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. తమ ఈ–టెక్నికల్ బిడ్‌ను ఆమోదించిన గనులశాఖ అధికారులు ఒరిజినల్ ఫిజికల్ కాపీలను మాత్రం తీసుకోవడం లేదని, వాటిని తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలంటూ జిందాల్ స్టీల్ అధీకృత అధికారి నందకిషోర్‌శర్మ హైకోర్టులో మూడు వ్యాజ్యాలు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలపై జస్టిస్ సుబ్బారెడ్డి శుక్రవారం విచారించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ.. ఒరిజినల్ ఫిజికల్ కాపీలను తీసుకునేందుకు గనుల శాఖ నోడల్ అధికారి తిరస్కరించారని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందన్నారు. తమ ఒరిజినల్ కాపీలను తీసుకోకపోతే తీవ్రంగా నష్టపోతామని, ఏ క్షణమైనా టెక్నికల్ బిడ్‌ను తెరిచే అవకాశం ఉందని తెలిపారు. గనులశాఖ తరఫున ప్రభుత్వ న్యాయవాది కామిరెడ్డి నవీన్‌కుమార్ వాదనలు వినిపిస్తూ.. ఒరిజినల్ డాక్యుమెంట్లు సమర్పించేందుకు పిటిషనర్ సంస్థ ప్రతినిధులు గనులశాఖ అధికారుల వద్దకు రాలేదని చెప్పారు. పిటిషనర్ ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. జిందాల్ స్టీల్ ప్రతినిధులు సమర్పించే ఒరిజినల్ ఫిజికల్ డాక్యుమెంట్లను స్వీకరించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు.

టీడీపీ అధికారంలోకొస్తే అర్హులైన దళితులకు పక్కా ఇళ్లు: నారా లోకేశ్

వెంకటగిరి రూరల్ (తిరుపతి జిల్లా): తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం చేసి స్వయం ఉపాధికి రుణాలిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నారా లోకేశ్ చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఆయన శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం బాలాయపల్లి మండలం నిడిగల్లు, పిగిలాం, హస్తకావేరి గ్రామాల్లో స్థానికులతో సమావేశాలు నిర్వహించారు. తాము అధికారంలోకి వస్తే అర్హులయిన దళితులందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని, దళితవాడల్లో సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులకు పెద్దపీట వేస్తామని చెప్పారు. లోకేశ్ పాదయాత్ర శుక్రవారం వెంకటగిరి నియోజకవర్గంలో పూర్తయి సాయంత్రం సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఇనుగుంట, కొత్తవారిపాళెం పాడు, వజ్జావారిపాళెం వరకూ కొనసాగింది. కాగా, బాలాయపల్లి మండలం కాట్రగుంట వద్ద లోకేశ్‌ను ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ కలిసి పరామర్శించారు.

వైద్య పోస్టుల భర్తీకి బోర్డు

- నియామకాలకు ప్రత్యేక వెబ్‌సైట్



సాక్షి, అమరావతి: ప్రజలకు నిరంతరం నాణ్యమైన వైద్య సేవలందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీగా ఉండకుండా ఎప్పటి పోస్టులు అప్పుడు భర్తీ చేస్తున్నారు. వైద్య శాఖలో పోస్టుల భర్తీ కోసమే ప్రత్యేకంగా ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంఎస్ఆర్‌బీ)ని ఏర్పాటు చేశారు. ఈ బోర్డుకు వైద్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉంటారు. మెంబర్ సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, మరో మెంబర్‌గా జాయింట్ డైరెక్టర్ వ్యవహరిస్తారు. ఈ బోర్డు కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. డీహెచ్, ఏపీవీవీపీ, డీఎంఈ పరిధుల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస్), సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ (సీఏఎస్ఎస్), అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను రాష్ట్ర స్థాయిలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో భర్తీ చేస్తారు. పదోన్నతుల ద్వారా డిప్యూటీ సివిల్ సర్జన్, సివిల్ సర్జన్, అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేస్తుంటారు. ఇప్పటివరకు ఈ ప్రక్రియను సంబంధిత విభాగాధిపతుల కార్యాలయాల ద్వారానే చేపడుతున్నారు. ఇకపై ఈ నియామకాలను బోర్డు చేపడుతుంది. ఇందు కోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను రూపొందించారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఈ నెలాఖరుకు పూర్తి స్థాయిలో బోర్డు కార్యకలాపాలు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నామని మెంబర్ సెక్రటరీ ఎం.శ్రీనివాసరావు 'సాక్షి'కి తెలిపారు.

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోస్టుల భర్తీ

ప్రభుత్వాస్పత్రుల్లో రోగుల తాకిడికి అనుగుణంగా మానవ వనరులను సమకూర్చడానికి సీఎం జగన్ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. వైద్య శాఖ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2019 నుంచి ఇప్పటివరకు 49 వేల వరకు పోస్టులను భర్తీ చేసింది. అంతే కాకుండా ఎప్పటి ఖాళీలను అప్పుడే భర్తీ చేసేలా అత్యవసర అనుమతులను ఇచ్చింది. వైద్య శాఖలో 4 వారాలకు మించి ఏ పోస్టు ఖాళీగా ఉండటానికి వీల్లేదని అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు.

తెలంగాణ

అల్లూరి పేరులోనే త్యాగం, సాహసం

కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి



మాదాపూర్ (హైదరాబాద్): అల్లూరి సీతారామరాజు పేరులోనే త్యాగం, స్ఫూర్తి, సాహసం, చరిత్ర తెలుస్తాయని కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మాదాపూర్‌లోని సీసీఆర్టీలో శుక్రవారం ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో 125వ అల్లూరి సీతారామరాజు జన్మదినోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు నడయాడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. కేంద్రప్రభుత్వం, క్షత్రియ సేవా సమితితో కలిసి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఏడాది కాలంగా అల్లూరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించినందుకు అభినందించారు. ఢిల్లీలో కూడా అల్లూరి జయంతి ఉత్సవాలను నిర్వహించాలనుందని తెలిపారు. నటుడు కృష్ణ.. అల్లూరి సీతారామరాజు సినిమాను తీయకుంటే తనలాంటి వారికి ఆయన గొప్పతనం తెలిసేది కాదని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాను చాలాసార్లు చూశానన్నారు. అల్లూరిపై కార్టూన్ చిత్రాన్ని రూపొందించినట్టు కిషన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, నటుడు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

యూజీ ఆనర్స్.. ఇక జాబ్ ఈజీ

యూజీ ఆనర్స్ నాలుగేళ్ల డిగ్రీ అమలుకు యూనివర్సిటీలు, కాలేజీలు సిద్ధం

- పెద్ద ఎత్తున ప్రచారం... విద్యార్థుల్లో పెరుగుతున్న ఆసక్తి
- దేశంలో ఎక్కడైనా ఉన్నత విద్య అభ్యసించే అవకాశం
- దేశ, విదేశాల్లో మెండుగా ఉద్యోగ అవకాశాలకు చాన్స్

గుణదల(విజయవాడ తూర్పు): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానంలో భాగంగా యూజీ ఆనర్స్ (నాలుగేళ్ల డిగ్రీ) కోర్సుకు రాష్ట్రంలో అనుకూల పరిస్థితులు మెండుగా కనిపిస్తున్నాయి. విద్యార్థులకు దేశ, విదేశాల్లో విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రూపొందించిన యూజీ ఆనర్స్ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రవేశపెట్టేందుకు రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు సిద్ధమయ్యాయి. దీనిలో భాగంగా ఉన్నత విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం యూజీ ఆనర్స్ కోర్సుపై ఈ నెల మొదటి వారం నుంచే రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు పెద్ద ఎత్తున విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాయి. నాలుగేళ్ల డిగ్రీ వల్ల కలిగే ప్రయోజనాలను విద్యావేత్తలు, మేధావులు వివరిస్తున్నారు. దేశంలో ఎక్కడైనా ఉన్నత విద్య అభ్యసించవచ్చని, విదేశాల్లో సైతం ఉపాధి అవకాశాలు సులభంగా లభిస్తాయని చెబుతున్నారు. దీంతో యూజీ ఆనర్స్‌పై విద్యార్థులకు ఆసక్తి పెరుగుతోంది.



విదేశాల్లో ఉద్యోగ, ఉన్నత విద్యా అవకాశాలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ విద్యా విధానం విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుంది. విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు, ఉద్యోగాలు పొందేందుకు అవకాశాలు లభిస్తాయి. యువత ఉన్నత భవిష్యత్తుకు నూతన కోర్సులు బంగారు బాటలు వేస్తాయి.

– డాక్టర్ భాగ్యలక్ష్మి, ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, విజయవాడ



కోర్సులు ఇలా...



- **బీఏ ఆనర్స్ :** హిస్టరీ, టూరిజం మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, స్పెషల్ ఇంగ్లిష్, స్పెషల్ తెలుగు ఒక మేజర్ సబ్జెక్ట్‌గా ఉంటాయి. ఈ కోర్సులోనే మైనర్ సబ్జెక్టులుగా సోషియాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సైకాలజీ ఉంటాయి.
- **బీఎస్సీ ఆనర్స్:** కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్, నానో టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, మాథమేటిక్స్, స్టాటిస్టిక్స్, బోటనీ, హార్టికల్చర్, జువాలజీ, అగ్రికల్చర్, మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ మేజర్ సబ్జెక్టులుగా ఉంటాయి. మైనర్ సబ్జెక్టులుగా ఫుడ్ టెక్నాలజీతోపాటు ఎంపిక చేసుకున్న కోర్సుకు ఆధారంగా మరికొన్ని సబ్జెక్టులు ఉంటాయి.
- **బీ.కాం ఆనర్స్:** బీ.కాం జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్, బీబీఏ జనరల్, బీబీఏ డిజిటల్ మార్కెటింగ్, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ ఫైనాన్సియల్ సర్వీసెస్, అకౌంట్స్ అండ్ టాక్సెస్ మేజర్ సబ్జెక్టులుగా ఉంటాయి.
- యూజీ ఆనర్స్ మొదటి ఏడాది పూర్తి చేస్తే సర్టిఫికెట్ ఇస్తారు. రెండో ఏడాది పూర్తి చేసిన వారికి డిప్లొమా వస్తుంది. మూడేళ్లు పూర్తి చేస్తే డిగ్రీ, నాలుగో ఏడాది ఉత్తీర్ణులైతే ఆనర్స్ పట్టా పొందుతారు. నాలుగేళ్ల ఆనర్స్ పూర్తి చేసిన తర్వాత పీజీ ఏడాది చదివితే నేరుగా పీహెచ్‌డీ చేసే అవకాశం ఉంటుంది.

హౌసింగ్ డీఈఈ ఇళ్లలో ఏసీబీ సోదాలు

- రూ.2.81 కోట్ల విలువైన అక్రమాస్తుల గుర్తింపు
- ఎస్ఈబీ సీఐ ఇంట్లోనూ ఏసీబీ తనిఖీలు..

ఒంగోలు టౌన్/చీరాల/మేదరమెట్ల/నగరంపాలెం/ఆరిలోవ(విశాఖ తూర్పు): ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు గుంటూరులో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డీఈఈగా పని చేస్తున్న చెంచు ఆంజనేయులు ఇళ్లలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. ఏకకాలంలో గుంటూరు, ఒంగోలు, బాపట్ల జిల్లా మేదరమెట్ల, వేటపాలెం మండలం కొత్తపేట, కొరిశపాడు మండలం దైవాలరావూరు గ్రామాల్లోని ఆయన నివాసాలు, బంధువుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఒంగోలులో ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు ఈ సోదాల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఒంగోలులో జీ ప్లస్ త్రీ హౌసింగ్ కాంప్లెక్స్, ఒక ప్లాటు, కొప్పోలులో 8 ఇళ్ల స్థలాలు, చీరాలలో ఒక జీ ప్లస్ వన్ భవనం, రెండు స్థలాలు, కడవకుదురు వద్ద 1.9 ఎకరాల భూమి కొనుగోలుకు సంబంధించి రూ.53 లక్షల సేల్‌డీడ్ పత్రాలు లభించినట్లు తెలిపారు. కిలో బంగారం, 6 కిలోల వెండి ఆభరణాలు, రెండు కార్లు, రెండు బైక్‌లు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ ధరల మేరకు ఆస్తుల విలువ రూ.2.81 కోట్లు ఉన్నట్లు తేలిందన్నారు. ఆంజనేయులును అరెస్టు చేసి ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ చెప్పారు.

ఎస్ఈబీ సీఐ ఇళ్లల్లో రూ.కోటి విలువైన అక్రమాస్తుల గుర్తింపు

శ్రీకాకుళం జిల్లా పొందూరులో లంచం తీసుకుంటూ దొరికిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఈబీ) ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆయన బంధువుల ఇళ్లలో శుక్రవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి రూ.కోటి విలువైన అక్రమాస్తులను గుర్తించారు. విశాఖలోని విశాలాక్షినగర్‌లో నివాసం ఉంటున్న శ్రీనివాసరావు ఇంటితోపాటు విశాఖ, శ్రీకాకుళం జిల్లా సరుబుజ్జిలిలోని ఆయన బంధువుల ఇంట్లోనూ సోదాలు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఏసీబీ డీఎస్పీ బీవీఎస్ఎస్ రమణమూర్తి మీడియాతో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా పొందూరులో ఎస్ఈబీ సీఐగా పనిచేసిన శ్రీనివాసరావు లంచం తీసుకుంటూ ఈ నెల 7న ఏసీబీకి దొరికారని తెలిపారు. అప్పటి నుంచి ఆయన విశాఖ కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో ఉన్నారని చెప్పారు. గతంలో పాడేరు ఎస్ఐగా పనిచేస్తున్న కాలంలోనూ ఆయన గంజాయి కేసులో ఏ8 నిందితుడిగా పట్టుబడి ఏడాది జైలు శిక్ష అనుభవించారని తెలిపారు.



సోదాల్లో బయటపడిన సొత్తుతో ఆంజనేయులు

రాష్ట్ర ప్రభుత్వంపై కృత్రిమ వ్యతిరేకత సృష్టించేందుకు యత్నం

- చంద్రబాబుతో పాటు, ఒక వర్గం మీడియా కుట్రలు
- ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

తెనాలి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై కృత్రిమ వ్యతిరేకతను సృష్టించేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. ఇలాంటివి ప్రతిపక్ష పార్టీలు చేస్తున్నాయంటే అధికారం కోసం అనుకోవచ్చు.. కానీ ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా ఇలా కుట్ర రాజకీయాలకు పాల్పడటం దారుణమన్నారు. మీడియా ఇంత నీచంగా వార్తలు రాయటం తానెన్నడూ చూడలేదని చెప్పారు. 'అవర్ స్టేట్ అవర్ లీడర్ అండ్ వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరమ్' ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు జిల్లా తెనాలిలో ఏపీ పెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో 'సుపరిపాలన దిశగా ఆంధ్రప్రదేశ్ రూపాంతరం' అనే అంశంపై ఏర్పాటైన సభకు ఫోరమ్ వ్యవస్థాపకుడు జి.శాంతమూర్తి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథుల్లో ఒకరైన కొమ్మినేని మాట్లాడుతూ ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5 సంస్థలు పగబట్టినట్టుగా దారుణంగా వ్యవహరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఎంతో మంది సీఎంలను దగ్గరగా చూసిన అనుభవంతో చెబుతున్నానని ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ తెచ్చిన సంస్కరణలు మరే ముఖ్యమంత్రి తీసుకురాలేదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంక అయిపోతోందంటూ ఆరోపిస్తూ.. తాము అధికారంలోకి వస్తే అంతకు నాలుగు రెట్లు ఖర్చయ్యే హామీలివ్వడం చంద్రబాబుకే చెల్లిందన్నారు. తెలుగు–సంస్కృత అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ ఎన్టీఆర్‌ను గద్దె దింపడం దగ్గర్నుంచి.. మీడియాను ఉపయోగించుకుని జగన్‌పై విషప్రచారం వరకు చంద్రబాబు తీరు దారుణమన్నారు. సభలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాచకొండ జాన్‌బాబు, డాక్టర్ కారుమంచి రవికుమార్‌లు ప్రసంగించారు.



మాట్లాడుతున్న కొమ్మినేని, పక్కన శాంతమూర్తి, లక్ష్మీపార్వతి తదితరులు

ఏఎన్‌యూలో ముగిసిన జాబ్ మేళా

- బైజూస్‌తో సహా పలు ప్రముఖ కంపెనీల్లో నియామకాలు

ఏఎన్‌యూ: విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యతో పాటు వారికి ఉత్తమ ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (ఏఎన్‌యూ) వీసీ ఆచార్య పి.రాజశేఖర్ చెప్పారు. ఏఎన్‌యూలో 2 రోజులపాటు నిర్వహించిన జాబ్‌మేళా శుక్రవారం సాయంత్రంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి హాజరైన వీసీ ప్రసంగిస్తూ..విద్యార్థులు మంచి ఉపాధి అవకాశాలు పొందేందుకు జాబ్‌మేళా దోహదం చేసిందన్నారు. వచ్చే ఏడాది మరిన్ని కంపెనీలను జాబ్‌మేళాకు ఆహ్వానిస్తామన్నారు. ఏఎన్‌యూలో విద్యార్థులకు కోర్సులకు సంబంధించిన పాఠ్యాంశాలతోపాటు ఉపాధి సంబంధిత నైపుణ్య లక్షణాల పెంపొందింపుపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ఏఎన్‌యూ సెంటర్ హెచ్‌ఆర్డీ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు ప్రసంగిస్తూ చెన్నైకి చెందిన సిటిజన్ ఫర్ ఛేంజ్ ఇంటర్నేషనల్ సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు అనూహ్య స్పందన లభించిందన్నారు. బైజూస్ సంస్థలో సంవత్సరానికి రూ. 8.5 లక్షల వేతనంతో పది మందికిపైగా విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందారని మరి కొందరికి మరి కొద్ది రోజుల్లో నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. వీటితోపాటు పలు కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగులు పెద్ద ఎత్తున సొంతం చేసుకున్నారని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారికి నియామక ఉత్తర్వులను వీసీ అందజేశారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, సీడీసీ డీన్ ఆచార్య మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలు అందజేస్తున్న వీసీ ఆచార్య పి రాజశేఖర్

విజయవాడ, గుంటూరు మీదుగా పలు రైళ్లు రద్దు

రైల్వేస్టేషన్ (విజయవాడ పశ్చిమ) : దక్షిణ మధ్య రైల్వే విజయవాడ, గుంటూరు డివిజన్‌లలో జరుగుతున్న పలు నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 25 నుంచి జూలై 7 వరకు పలు రైళ్లు పూర్తిగా, కొన్ని పాక్షికంగా రద్దు చేయడంతో పాటు ఇంకొన్నింటిని దారి మళ్లించినట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ నెల 25 నుంచి జూలై 1 వరకు విజయవాడ–బిట్రగుంట (07978), ఈ నెల 26 నుంచి జూలై 2 వరకు బిట్రగుంట–విజయవాడ (07977), ఈ నెల 26 నుంచి జూలై 2 వరకు రాజమండ్రి–విశాఖపట్నం (07466/07467), కాకినాడ పోర్టు–విశాఖ (17267/17268), గుంటూరు–విశాఖ (17239), విజయవాడ–విశాఖ(22702), కాచిగూడ–నడికుడి (07791/07792), విజయవాడ–గుంటూరు (07783/07788), గుంటూరు–మాచర్ల (07779/07780/), మాచర్ల–నడికుడి (075 80/07579), తెనాలి–రేపల్లి (07875/ 07876), గుంటూరు–డోన్ (17228), నర్సాపూర్–గుంటూరు (17282/17281) రైళ్లను రద్దు చేశారు. ఈ నెల 26 నుంచి 30 వరకు బిట్రగుంట–చెన్నై సెంట్రల్ (17237/17267), ఈ నెల 27 నుంచి జూలై 3 వరకు విశాఖపట్నం–గుంటూరు (17240), డోన్–గుంటూరు (17227), ఈ నెల 27 నుంచి జూలై 5 వరకు గుంటూరు–కాచిగూడ (17251), ఈ నెల 28 నుంచి జూలై 6 వరకు కాచిగూడ–గుంటూరు (17252), ఈ నెల 26, 28 తేదీలలో గుడివాడ–మచిలీపట్నం (07868/07869) రైళ్లను పూర్తిగా రద్దు చేశారు.

పాక్షికంగా రద్దు : రేపల్లె–మార్కాపురం రోడ్డు (07889/07890) రైలును ఈ నెల 26 నుంచి జూలై 2 వరకు గుంటూరు–మార్కాపురం మధ్య పాక్షికంగా రద్దు చేశారు. హుబ్లి–విజయవాడ (17329) రైలును ఈ నెల 26 నుంచి జూలై 4 వరకు, విజయవాడ–హుబ్లి (17330) రైలును ఈ నెల 27 నుంచి జూలై 5 వరకు నంద్యాల–విజయవాడ మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ధనాబాద్–అలప్పుజ (13351) రైలును ఈ నెల 27, 30, జూలై 1 తేదీలలో, ఈ నెల 30న హతియ–బెంగళూరు (12835), టాటా–బెంగళూరు (12889) రైళ్లను, జూలై 1న హతియ–బెంగళూరు (18637) రైలును నిడదవోలు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ మీదుగా దారి మళ్లించి నడపనున్నారు.

జిల్లా వార్తలు

వచ్చే ఎన్నికల్లో టీడీపీ భూ స్థాపితం కావడం ఖాయం

ఏపీ నూర్ బాషా సంఘం అధ్యక్షుడు రసూల్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రతిపక్ష నేత చంద్రబాబుకు 2024 ఎన్నికలే చివరివని, ఆ ఎన్నికల్లో టీడీపీ పార్టీ భూ స్థాపితం కావడం ఖాయమని ఆంధ్రప్రదేశ్ నూర్ బాషా(దూదేకుల) సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓ రసూల్ అన్నారు. శుక్రవారం విజయవాడలోని ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను నిలువునా ముంచాడన్నారు. మళ్లీ అధికారం కోసం అబద్ధపు హామీలతో ప్రజల ముందుకు వస్తున్న చంద్రబాబుకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. బాబు మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. టీడీపీకి అధికారం ఇస్తే రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలు తీవ్రంగా నష్టపోతారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సర్వతోముఖాభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం పూర్తి చేశారన్నారు. విద్య, వైద్యం పేదలకు అందుబాటులోకి తెచ్చారని, రేషన్, పెన్షన్ ఇలా ప్రతి ఒక్కటీ ఇంటి వద్దకే డోర్ డెలివరీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను ప్రజల ఇంటి ముంగిటకు పంపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని కొనియాడారు. పేదల పక్షాన నిలిచి పోరాడుతున్న సీఎంకు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలోని పేద బడుగు వర్గాలకు వచ్చే ఎన్నికలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. మోసపూరిత హామీలతో వస్తున్న చంద్రబాబును తరిమికొట్టాలన్నారు. పేదల పక్షాన నిలిచి పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌ను తిరిగి సీఎం చేసుకోవాల్సిన ఆవశ్యకత ప్రతి పేదవాడిపై ఉందన్నారు. అనంతరం నూర్ బాషా సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ బాజీ, డి.హుస్సేన్‌ను నియమించారు. ఈ సమావేశంలో నూర్ బాషా సంఘం అధికార ప్రతినిధి సయ్యద్ బాజీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నూర్ బాషా సంఘం అధ్యక్షుడు ఓ రసూల్

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యానాదయ్య
- నూతన డైరెక్టర్‌గా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సిద్ధవటం యానాదయ్య అన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కాపవరపు శ్రీదేవి శుక్రవారం విజయవాడలోని బీసీ సంక్షేమ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యానాదయ్యతోపాటు పలువురు సంఘీయులు ఆమెను సత్కరించి అభినందించారు. అనంతరం యానాదయ్య మాట్లాడుతూ నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకురాలిగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన శ్రీదేవిని ప్రభుత్వం తమ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించటం అభినందనీయమన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాయీ బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం 5 జీఓలను తీసుకువచ్చామని తెలిపారు. తమ సమస్యల పరిష్కారం కోసం చంద్రబాబును కలిసిన నాయీబ్రాహ్మణులను 'తోకలు కత్తిరిస్తా', 'దేవాలయాల్లో అడుగు పెట్టనివ్వనని' అవమానిస్తే సీఎం జగన్ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పాలకమండళ్లలో నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పించి సామాజిక గౌరవాన్ని అందించారని తెలిపారు. అదేవిధంగా అనేక మందికి రాజకీయ అవకాశాలు కల్పించి గుర్తింపు తీసుకువచ్చారని చెప్పారు. నూతన డైరెక్టర్‌గా నియమితురాలైన శ్రీదేవి మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తున్న తనను కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించటం ద్వారా మరిన్ని సేవలు అందించే అవకాశం కల్పించినట్టయిందని చెప్పారు.

వాయిద్య కళాకారుల సమస్యలపై సమావేశం..

ఈ సందర్భంగా సిద్ధవటం యానాదయ్య చాంబర్‌లో రాష్ట్రంలోని వాయిద్య కళాకారుల సమస్యలపై బోర్డ్ మీటింగ్ నిర్వహించారు. ఇందులో రాష్ట్రంలోని దేవాలయాల్లో ఖాళీగా ఉన్న వాయిద్య కళాకారుల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి అర్హతగల నాయీబ్రాహ్మణులతో భర్తీ చేయాలని, రాష్ట్రంలోని ప్రభుత్వ సంగీత కళాశాలల్లో డోలు, సన్నాయి అధ్యాపకుల్లా నాయీబ్రాహ్మణులను నియమించాలని, దేవాలయాల్లో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ వాయిద్య కళాకారులను పర్మినెంట్ చేయాలని, గుర్తింపు పొందిన వాయిద్య కళాకారులకు పింఛన్ ఇవ్వాలని తీర్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ఎండీ కృష్ణమోహన్, బీసీ కార్పొరేషన్ల కోఆర్డినేటర్ అగ్రహారం ప్రవీణ్, ఏపీ నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు మల్కాపురం కనకారావు (విజయవాడ), తొండమల్లు పుల్లయ్య (తిరుపతి), రామారావు (విజయనగరం), శ్రీనివాసరావు (అనంతపురం), సూర్యనారాయణ (శ్రీకాకుళం), నాగలక్ష్మి(గుంటూరు), నూకరాజు (వైజాగ్), దేవాలయాల జేఏసీ అధ్యక్షులు గుంటుపల్లి రామదాసు, పలువురు నాయీబ్రాహ్మణ సంఘ నాయకులు పాల్గొన్నారు.



డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవిని సత్కరించి అభినందిస్తున్న చైర్మన్ యానాదయ్య

బీసీల అభివృద్ధే అజెండాగా ముందుకు..

ప్రభుత్వ విప్ ఉదయభాను

జగ్గయ్యపేట అర్బన్: బీసీలంటే కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా వారి అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా జగనన్న పాలన ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కోదాడ రోడ్‌లోని బి.కన్వెన్షన్ హాల్‌లో వైఎస్సార్ సీపీ బీసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన జగ్గయ్యపేట నియోజకవర్గ బీసీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర్య భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రికి సాధ్యం కాని సాహసోపేత నిర్ణయంతో బీసీలకు పెద్ద పీట వేసిన ఘనత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. బీసీలు ఓటర్లుగా మాత్రమే కాకుండా పాలకులుగా ఉండాలన్న లక్ష్యంతో అధికారంలోకి రాకముందే జంగా కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఒక కమిటీని వేసి రాష్ట్రవ్యాప్తంగా బీసీలలో ఎన్ని కులాలు ఉన్నాయో గణన చేయించారని, 150 కులాలుగా గుర్తించి తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత వారిని ప్రగతి పథంలో ముందుకు తీసుకువచ్చేందుకు 56 బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేశారని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో కూడ సింహభాగం కేటాయించడంతో పాటు ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర మంత్రివర్గంలో 75 శాతం బీసీలకు కేటాయించి చరిత్రను తిరగరాశారన్నారు. అలాగే జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా బీసీ సోదరులకు రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లుగా, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ యార్డు చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితర అనేక మందిని ఉన్నత పదవుల్లో నిలిపింది వైఎస్సార్ సీపీ మాత్రమేనన్నారు

ఇంటింటికీ వెళ్లి సంక్షేమాన్ని తెలియజేయాలి..

వైఎస్సార్ సీపీ బీసీ ప్రచార కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులంతా ఇంటింటికీ వెళ్లి జగనన్న బీసీలకు చేస్తున్న సంక్షేమాన్ని తెలియజేయాలని, చంద్రబాబు చేసిన మేలులు, జగనన్న పాలనలో చేసిన మేలులు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంపతి విజిత, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఉదయభాను

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బులు వసూలు చేసి మోసం చేసిన ఇద్దరు వ్యక్తులపై విజయవాడ భవానీపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు.... భవానీపురం ఔట్ ఏజెన్సీకి చెందిన జెర్రిపోతు అనిల్ కుమార్ ఎంబీఏ పూర్తి చేసి అరబిందో ఎమర్జెన్సీ సర్వీసెస్‌లో ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నాడు. అతని భార్య అన్న చేవెళ రాంబాబు తనకు తెలిసిన వారి ద్వారా ప్రభుత్వోద్యోగం వస్తుందని గుడివాడకు చెందిన మోచెర్ల వెంకట శ్రీకాంత్ అనే వ్యక్తిని పరిచయం చేశాడు. శ్రీకాంత్ రూ. 5 లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించలేని పక్షంలో డబ్బు వాపసు ఇస్తానని నమ్మబలికాడు. ఉద్యోగం వస్తుందంటూ శ్రీకాంత్ మోచెర్ల మహేష్ అనే మరో వ్యక్తిని పరిచయం చేశాడు. తాను సీఎంఓలో పని చేస్తానని, అక్కడి అధికారులతో పరిచయాలు ఉన్నాయంటూ అనిల్‌ను నమ్మించాడు. అనిల్‌కుమార్‌కు టూరిజం డిపార్ట్‌మెంట్‌లోనూ, అనిల్ సోదరుడు భరత్‌కుమార్‌కు కంట్రీ అండ్ టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని మహేష్ రూ.14 లక్షలు వసూలు చేశాడు. ఉద్యోగాలు వస్తాయని నమ్మి మహేష్ అడిగిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఉద్యోగం గురించి అడిగిన ప్రతిసారీ అధికారుల పేర్లు చెపి ఫైల్ వాళ్ల దగ్గర ఉందని చెబుతూ వచ్చాడు. ఇంటర్వ్యూ పేరుతో ఫేక్ జీవోలు చూపించాడు. అనిల్‌కుమార్, భరత్ కుమార్‌లో ఇద్దరూ శ్రీకాంత్, మహేష్‌తో జరిపిన లావాదేవీలకు సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉంచుకున్నారు. ఈ వ్యవహారానికి సంబంధించిన కాల్ రికార్డింగ్స్, వాట్స్ అప్ చాట్, శ్రీకాంత్ మహేష్‌లు తమకు ఇచ్చిన ఇచ్చిన ఫేక్ డాక్యుమెంట్స్ తమ వద్ద ఉంచుకున్నారు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తుంటే అనుమానం వచ్చి విచారించగా వారు ఏ ప్రభుత్వాధికారి వద్ద పని చేయడం లేదని తేలింది. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

రేపు ప్రతిష్టాత్మకంగా ఒలింపిక్ రన్

విజయవాడ స్పోర్ట్స్: క్రీడాకారుల్లో క్రీడా స్ఫూర్తి నింపేందుకు విజయవాడలో జిల్లా స్థాయి ఒలింపిక్ రన్ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశామని ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.బ్రహ్మాజీ, పి.పద్మజబాల వెల్లడించారు. ఇందిరాగాంధీ స్టేడియంలోని వాలీబాల్ హాల్ నందు ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్రహ్మాజీ, పద్మజబాల మాట్లాడుతూ 23వ అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒలింపిక్ వారోత్సవాల్లో భాగంగా ఈనెల 25వ తేదీ ఆదివారం ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ రన్ ఉదయం 6 గంటలకు స్టేడియం నుంచి ప్రారంభమవుతుందన్నారు. 4 కిలోమీటర్లు కొనసాగే ఈ రన్‌ను అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు, అర్జున, ద్రోణచార్య అవార్డులు గ్రహీత ఎ.రమణరావు, అంతర్జాతీయ ఆర్చర్, అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతిసురేఖ జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. రన్‌కు ప్రాతినిధ్యం వహించే వారికి జెర్సీలు, సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. అనంతరం రన్ లోగోను ఆవిష్కరించారు.

హాల్‌మార్క్‌పై వినియోగదారుల్లో విశ్వాసం పెంచాలి

బీఐఎస్ విజయవాడ బ్రాంచ్ సీనియర్ డైరెక్టర్ హెడ్ ఎంఏజే వినోద్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బంగారు ఆభరణాల హాల్ మార్క్‌పై వినియోగదారుల్లో విశ్వాసం పెంచాలని ఇండియన్ బ్యూరో ఆఫ్ స్టాండర్డ్స్(బీఐఎస్) విజయవాడ బ్రాంచ్ సీనియర్ డైరెక్టర్ హెడ్ ఎంఏజే వినోద్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఐలాపురం హోటల్‌లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధ్వర్యంలో హాల్ మార్క్ సెంటర్ల నిర్వాహకుల సమావేశంలో జరిగింది. ఆయన మాట్లాడుతూ హాల్ మార్క్ సెంటర్ల నిర్వాహకులు నిరంతరం నాణ్యత పరీక్షలు చేసి వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వినియోగదారుల నష్ట నివారణ కోసం అనేక నాణ్యతా ప్రమాణాలు పాటిస్తోందన్నారు. హాల్‌మార్క్, వస్తువుల నాణ్యతను ప్రజలకు వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రతి నెలా ఒక్క స్టాండర్డ్ కోసం సంబంధిత వర్గాలతో చర్చించి మెరుగుపరచడం జరుగుతుందన్నారు. ఐఎస్ఐ 5820 స్టాండర్డ్‌లో చేయబోయే మార్పులను హాల్ మార్క్ సెంటర్ల నిర్వాహకులకు వివరించారు. 70 హాల్ మార్క్ సెంటర్లకు చెందిన 150 మందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఐఎస్ టి సుజాత, శాంత పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఏజే వినోద్

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

భవానీపురం(విజయవాడపశ్చిమ): గతంలో మున్నెన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం మైనార్టీలకు పెద్ద పీట వేస్తుందని వక్ఫ్‌బోర్డ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గౌస్ మొహిద్దీన్ అన్నారు. 'హర్ దిల్ మే వైఎస్సార్ – హమ్ సబ్ జగన్‌కే సాత్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విజయవాడ భవానీపురం బ్యాంక్ సెంటర్‌లోగల సుమయ మసీదులో జుహర్ నమాజ్‌ను ఆచరించారు. అనంతరం మసీదు ప్రాంగణంలో స్థానిక ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించి మసీదు వద్ద నెలకొన్న సమస్యలను నమోదు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరత్నాల పథకం నుంచి మసీదు ఇమామ్, మౌజాన్‌ల జీతాల పెంపు, హజ్ యాత్రికులకు సౌకర్యాల కల్పన, ఉర్దూకు అధికార భాష హోదా వరకు అన్ని విషయాల్లోనూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. మన కోసం, భవిష్యత్ తరాల కోసం సీఎం జగన్‌ను బలపరచాలని కోరారు. అలాగే పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావుకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు షేక్ బడే మియా, షేక్ ఇక్బాల్‌తోపాటు మసీదు కమిటీ ప్రెసిడెంట్ ఎ ఖాసీం, సెక్రటరీ షేక్ సుభాని, వైస్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు		
సెన్సెక్స్ ▽	260	62,979
నిఫ్టీ ▽	106	18,666

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (తొలి సెషన్ రాత్రి 11.00 గంటలకు)			
నాస్‌డాక్	13,558	▽	73
డోజోన్స్	33,816	▽	130
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,462	▽	40
డాక్స్	15,830	▽	158
షాంఘై (శుక్రవారం ముగింపు)	3,198	▽	42
నికాయ్	32,781	▽	483

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

బులియన్ రూ.లలో — ముంబై		
బంగారం (99.9 స్వచ్ఛత)		
58,395	▽	259
బంగారం (99.5 స్వచ్ఛత)		
58,161	▽	358
వెండి (కిలో)		
68,304	▽	705

భారతి సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.

ఎల్‌ఐసీ నుంచి 'ధన వృద్ధి'

సింగిల్ ప్రీమియం ప్లాన్ ఆవిష్కరణ

ముంబై: బీమా దిగ్గజం ఎల్‌ఐసీ కొత్తగా 'ధన వృద్ధి' పేరుతో క్లోజ్ ఎండెడ్ ప్లాన్‌ను ఆవిష్కరించింది. జూన్ 23 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఈ ప్లాన్‌ను విక్రయించనున్నట్టు ప్రకటించింది. ఇది నాన్ లింక్డ్ (ఈక్విటీతో సంబంధం లేని), నాన్ పార్టిసిపేటింగ్ ప్లాన్. పొదుపుతో కూడిన సింగిల్ ప్రీమియం ప్లాన్. జీవిత బీమా రక్షణతోపాటు పొదుపును ఆఫర్ చేస్తుంది. పాలసీదారు దురదృష్టవశాత్తూ మరణానికి గురైతే కుటుంబానికి పరిహారం అందిస్తుంది. గడువు ముగిసే



వరకు జీవించి ఉంటే మెచ్యూరిటీ మొత్తం తిరిగి వస్తుంది. ఈ ప్లాన్‌లో రెండు రకాల బీమా ఆప్షన్లు ఉన్నాయి. మరణ పరిహారం చెల్లించే ప్రీమియానికి 1.25 రెట్లు లేదంటే పది రెట్లలో ఒకదాన్ని ఎంపిక చేసుకోవచ్చు. 10, 15, 18 ఏళ్ల కాల వ్యవధిపై తీసుకోవచ్చు. కనీసం రూ.1,25,000 బీమా నుంచి ఎంత మొత్తమైనా ఎంపిక చేసుకోవచ్చు. ప్రతి పాలసీ సంవత్సరం ముగిసిన తర్వాత గ్యారంటీడ్ అడిషన్స్ జమ అవుతాయి. ఈ గ్యారంటీడ్ అడిషన్ అనేది మొదటి ఆప్షన్‌లో ప్రతి రూ.1,000 సమ్ అష్యూర్డ్‌పై రూ.60–75 మధ్య, రెండో ఆప్షన్‌లో రూ.25–40 మధ్య ఉంటుంది. ఈ ప్లాన్‌లో మెచ్యూరిటీ లేదా మరణ పరిహారాన్ని కావాలంటే వాయిదాల పద్ధతిలోనూ తీసుకోవచ్చు. పాలసీపై రుణ సదుపాయం కూడా ఉంటుంది.

ఎంపీపీతో హైదరాబాద్ కంపెనీల ఒప్పందం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: రక్త కణ క్యాన్సర్ చికిత్సకు ఉపయోగించే జనరిక్ ఔషధం తయారీకై హైదరాబాద్‌కు చెందిన మూడు కంపెనీలు మెడిసిన్స్ పేటెంట్ పూల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాయి. వీటిలో అరబిందో ఫార్మా అనుబంధ కంపెనీ అయిన యూగియా



ఫార్మా స్పెషాలిటీస్ తోపాటు డాక్టర్ రెడ్డీస్, హెటిరో ఉన్నాయి. నిలోటినిబ్ జనరిక్ క్యాప్సూల్స్ అభివృద్ధి, విక్రయం కోసం మెడిసిన్స్ పేటెంట్ పూల్ (ఎంపీపీ) నుంచి ఈ కంపెనీలు సబ్-లైసెన్స్ పొందాయి. 44 తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో ఔషధాన్ని విక్రయిస్తారు. నిలోటినిబ్ డ్రగ్‌ను నోవార్టిస్ అభివృద్ధి చేసింది. జనరిక్ ఆంకాలజీ మెడిసిన్స్ విభాగంలో కంపెనీ స్థానాన్ని ఈ ఔషధం మరింత బలోపేతం చేస్తుందని అరబిందో ఫార్మా వైస్ చైర్మన్, ఎండీ కె.నిత్యానంద రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

చెల్లింపుల సేవలపై యాపిల్ కన్ను

- హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌తో కలసి యాపిల్ కార్డ్
- యాపిల్ పే ఆవిష్కరణ పట్ల ఆసక్తి

న్యూఢిల్లీ: స్మార్ట్‌ఫోన్ దిగ్గజ సంస్థ యాపిల్ భారత్‌లో కొత్త వ్యాపార అవకాశాలను పరిశీలిస్తోంది. ఫిన్‌టెక్ పరిశ్రమలోకి అడుగు పెట్టాలని చూస్తోంది. ఇందులో భాగంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌తో కలసి యాపిల్ కార్డ్‌ను తీసుకువచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. యాపిల్ సీఈవో టిమ్‌కుక్ ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత్‌లో పర్యటించిన సందర్భంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఈవో, ఎండీ శశిధర్ జగదీశన్‌తో భాగస్వామ్యంపై చర్చలు నిర్వహించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేకాదు 'యాపిల్ పే' (యూపీఐ)ను కూడా తీసుకువచ్చేందుకు ఆసక్తిగా ఉన్నట్టు సమాచారం. దీనిపై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ)ను సైతం సంప్రదించింది. అయితే, క్రెడిట్ కార్డ్‌ను రూపే నెట్‌వర్క్‌పై తీసుకురానుందా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. యూపీఐ కార్డ్ అయితే యూపీఐ నెట్‌వర్క్‌తో అనుసంధానించుకునే వెసులుబాటు ఉండడం తెలిసిందే. మొబైల్



ఫోన్ ద్వారా చెల్లింపులు మన దేశంలో గణనీయంగా పెరిగిన నేపథ్యంలో యాపిల్ ఈ విభాగం పట్ల ఆసక్తి చూపిస్తుండడం గమనార్హం. ఇప్పటికే గూగుల్, అమెజాన్ యూపీఐ సేవల్లో ఉన్నాయి. అమెజాన్ ఐసీఐసీఐ బ్యాంక్‌తో కలసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డు వ్యాపారాన్ని కూడా నిర్వహిస్తోంది. శామ్‌సంగ్ కూడా ఈ విభాగం పట్ల ఎప్పటి నుంచో ఆసక్తి చూపిస్తున్నప్పటికీ బలమైన అడుగులు ముందుకు పడలేదు. తీవ్ర పోటీ ఉన్న ఈ విభాగంలో నిలబడడం అంత సులువు కాదన్నది వాస్తవం. అధిక జనాభా ఉండడం, ఎక్కువ మంది ప్రజలు డిజిటల్ చెల్లింపులకే మొగ్గు చూపిస్తుండడంతో దిగ్గజ కంపెనీలన్నీ ఈ విభాగం పట్ల ఆకర్షితులవుతున్నాయి.

ఆర్‌బీఐతోనూ సంప్రదింపులు

క్రెడిట్ కార్డు విషయంలో ఆర్‌బీఐని సైతం యాపిల్ సంప్రదించినట్టు సమాచారం. ప్రస్తుత విధానంలో కంటే కొత్త నమూనాలో కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డు తేవడం పట్ల ఆసక్తి చూపించగా.. కోబ్రాండెడ్ క్రెడిట్ కార్డు విషయంలో భారత్‌లో ఉన్న చట్టబద్ధమైన ప్రక్రియలను అనుసరించాలని ఆర్‌బీఐ సూచించినట్టు తెలిసింది. క్రెడిట్ కార్డు ఆవిష్కరణ పట్ల ఆసక్తిగా ఉన్నప్పటికీ చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నట్టు ఈ వ్యవహారం తెలిసిన వర్గాలు వెల్లడించాయి. యాపిల్ అమెరికాలో ప్రీమియం క్రెడిట్ కార్డు సేవల్లో ఉంది. గోల్డ్‌మ్యాన్ శాక్స్, మాస్టర్‌కార్డ్ భాగస్వామ్యంతో ఈ వ్యాపారం నిర్వహిస్తోంది. అదే మాదిరి భారత్‌లోనూ క్రెడిట్ కార్డు, యూపీఐ సేవల్లోకి అడుగు పెట్టాలని చూస్తోంది. యాపిల్ ఫోన్లకు భారత్ పెద్ద మార్కెట్ అని తెలిసిందే. 2022–23లో రూ.50,000 కోట్ల విలువైన యాపిల్ ఉత్పత్తులను భారత్‌లో విక్రయించింది. అంతకుముందు ఏడాది ఆదాయంతో పోలిస్తే 50 శాతం పెరిగింది. దీంతో ఇక్కడ తన సేవలను మరింత విస్తరించడం పట్ల యాపిల్ ఆసక్తి చూపిస్తున్నట్టు తెలుస్తోంది.

2024 చివరికి మేడిన్ ఇండియా ఈ-చిప్

- నాలుగైదు సెమీకండక్టర్ ప్లాంట్లు ఏడాదిలో ఏర్పాటు అవుతాయి
- కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్



న్యూఢిల్లీ: భారత్‌లో తయారైన (మేడ్ ఇన్ ఇండియా) తొలి ఈ-చిప్‌లు 2024 డిసెంబర్ నాటికి మార్కెట్లోకి వస్తాయని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ ప్రకటించారు. ఏడాదిలోపు నాలుగు నుంచి ఐదు వరకు సెమీకండక్టర్ ప్లాంట్‌లు దేశంలో ఏర్పాటు కావొచ్చని చెప్పారు. అమెరికాకు చెందిన కంప్యూటర్ మెమొరీ చిప్ తయారీ సంస్థ మైక్రాన్ టెక్నాలజీస్ 2.75 బిలియన్ డాలర్ల వ్యయంతో గుజరాత్‌లో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు చేసిన ప్రకటనను మంత్రి గుర్తు చేశారు. ఈ ప్లాంట్‌కు అనుసంధానంగా 200 చిన్న యూనిట్లు కూడా ఏర్పాటు అవుతాయని మంత్రి చెప్పారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, భారత ప్రధాని మోదీ సంయుక్త ప్రకటన అనంతరం అశ్వని వైష్ణవ్ మీడియాకు వివరాలు వెల్లడించారు. మైక్రాన్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించి పన్ను నిబంధనలు, ఫ్యాక్టరీ డిజైన్, భూ కేటాయింపులపై ఒప్పందం కూడా పూర్తయినట్టు తెలిపారు. మైక్రాన్ టెక్నాలజీస్ నుంచి మొదటి చిప్ ఆరు త్రైమాసికాల తర్వాత మార్కెట్లోకి వస్తుందన్నారు. మైక్రాన్ ఏర్పాటు చేసే 2.75 బిలియన్ డాలర్ల ప్రాజెక్టుకు సంబంధించి సంస్థ సొంతంగా రూ.825 మిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేయనుండగా, మిగిలిన మొత్తం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చనుండడం గమనార్హం. ఈ ప్లాంట్‌తో మొత్తం 20వేల ఉద్యోగాలు రానున్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం విలువ బిలియన్ డాలర్ల మేర ఉంటుందని అశ్వని వైష్ణవ్ తెలిపారు.

సెమీకండక్టర్ పథకం సవరణ

సెమీకండక్టర్ పథకాన్ని సవరించామని, కనుక గతంలో దరఖాస్తు చేసిన సంస్థలను మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని కోరినట్టు మంత్రి అశ్వని వైష్ణవ్ తెలిపారు. లేదా దరఖాస్తులు సవరించుకోవాలని సూచించినట్టు చెప్పారు. సవరించిన పథకం కింద సెమీకండక్టర్ ప్లాంట్ వ్యయంలో 50 శాతాన్ని కేంద్రమే ద్రవ్య ప్రోత్సాహకం కింద సమకూరుస్తోంది. గతంలో ఇది 30 శాతంగానే ఉండేది.

'పిల్లో' మూత

న్యూఢిల్లీ: అస్సెల్ మద్దతు కలిగిన క్రిప్టో ఇన్వెస్ట్‌మెంట్ స్టార్టప్ 'పిల్లో' తన కార్యకలాపాలను మూసివేస్తున్నట్టు ప్రకటించింది. జూలై 31 నుంచి ఈ సంస్థ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయి. నియంత్రణల పరంగా అనిశ్చితి, కఠిన వ్యాపార పరిస్థితులను ఇందుకు కారణాలుగా పేర్కొంది. సిరీస్ ఏ రౌండ్‌లో 18 మిలియన్ డాలర్లు (రూ.147 కోట్లు) సమీకరించిన ఎనిమిది నెలలకే ఈ సంస్థ చేతులెత్తేయడం గమనార్హం. ''పిల్లో యాప్ ద్వారా ఇక మీదట సేవలు అందించకూడదనే నిర్ణయం తీసుకున్నామని తెలియజేస్తున్నందుకు



విచారిస్తున్నాం''అని సంస్థ తన యూజర్లకు సమాచారం ఇచ్చింది. యూజర్ల నిధులపై వడ్డీ రాబడి ఇక్కడి నుంచి ఉండదని, రివార్డుల విభాగాన్ని యాక్సెస్ చేసుకోలేరని తెలిపింది. జూలై 31 వరకు క్రిప్టో విత్‌డ్రాయల్, జూలై 7 వరకు బ్యాంక్ విత్‌డ్రాయల్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది.

క్రోమా 'బ్యాక్ టు క్యాంపస్ సేల్'

హైదరాబాద్: కొత్త విద్యా సంవత్సరం(2023–24) ప్రారంభం సందర్భంగా ఎలక్ట్రానిక్స్ రిటైలర్ క్రోమా.. 'బ్యాక్ టు క్యాంపస్ సేల్' పేరుతో గ్యాడ్జెట్లపై అద్భుతమైన ఆఫర్లు ప్రకటించింది. విద్యార్థులు, ఔత్సాహికుల భిన్న అవసరాలను తీర్చేందుకు హెడ్‌ఫోన్లు, ఇయర్‌ఫోన్లు, ల్యాప్ ట్యాప్‌లు, ట్యాబ్లెట్లు, స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలపై భారీ డిస్కౌంట్లు ఇస్తుంది. ఈ ఆఫర్లు పొందేందుకు



సమీప క్రోమా స్టోర్లు లేదా ఆన్‌లైన్‌లో www.croma.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

సూచీలకు వడ్డీరేట్ల పెంపు భయాలు

- 63 వేల దిగువకు సెన్సెక్స్
- 18,700 స్థాయిని కోల్పోయిన నిఫ్టీ
- రెండోరోజూ కొనసాగిన నష్టాలు

ముంబై: ప్రపంచ ఈక్విటీ మార్కెట్లలోని బలహీన సంకేతాల ప్రభావంతో స్టాక్ సూచీలు రెండోరోజూ నష్టాలను చవిచూశాయి. ఫార్మా మినహా అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. ముఖ్యంగా ఐటీ, ఇంధన, ఫైనాన్స్ షేర్లలో భారీ ఎత్తున లాభాల స్వీకరణ చోటు చేసుకుంది. సెన్సెక్స్ ఉదయం 115 పాయింట్లు నష్టపోయి 63,124 వద్ద, నిఫ్టీ 29 పాయింట్లు కోల్పోయి 18,742 వద్ద మొదలయ్యాయి. ట్రేడింగ్ ప్రారంభం నుంచీ ఇన్వెస్టర్లు అమ్మకాలకే మొగ్గుచూపడంతో సూచీలు రోజంతా నష్టాల్లో కదలాడాయి. ఒక దశలో సెన్సెక్స్ 365 పాయింట్లు నష్టపోయి 62,874 వద్ద, నిఫ్టీ 124 పాయింట్లు క్షీణించి 18,647 ఇంట్రాడే కనిష్టాలను తాకాయి. ఆఖరికి సెన్సెక్స్ 260 పాయింట్లు నష్టపోయి 63 వేల దిగువన 62,979 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 106 పాయింట్లు పతనమై



18,666 వద్ద నిలిచింది. అన్ని రంగాల షేర్లలోనూ అమ్మకాలు చోటు చేసుకున్నాయి. బీఎస్‌ఈ మిడ్, స్మాల్ క్యాప్ ఇండెక్సులు వరుసగా 1.24%, 1.17 శాతం నష్టపోయాయి. విదేశీ ఇన్వెస్టర్లు రూ.345 కోట్ల షేర్లను, సంస్థాగత ఇన్వెస్టర్లు రూ.684 కోట్ల షేర్లను విక్రయించారు. ఈ వారం మొత్తంగా సెన్సెక్స్ 405 పాయింట్లు, నిఫ్టీ 160 పాయింట్లు నష్టపోయాయి. పలు దేశాలు వడ్డీరేట్ల పెంపు ఆందోళనలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతున్నాయి. 'కేంద్ర బ్యాంకులు ద్రవ్యోల్బణంపై కట్టడి అంశంపై పునరుద్ఘాటన చేస్తున్నాయి. అంచనాలకు మించి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, స్విటర్జాండ్, నార్వే కేంద్ర బ్యాంకులు వడ్డీ రేట్లను పెంచాయి. అలాగే టెస్టిమోనీ ప్రసంగం సందర్భంగా ఫెడ్ చైర్మన్ పావెల్ కఠిన ద్రవ్య విధాన వైఖరి వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామంతో అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లతో పాటు భారత్‌లో బేరిష్ ట్రెండ్ నెలకొంది' అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ రిటైల్ రీసెర్చ్ హెడ్ దీపక్ జెసానీ తెలిపారు.

మార్కెట్లో మరిన్ని సంగతులు..

- ఐటీ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. పర్సిస్టెంట్ 2%, ఇన్ఫోసిస్, ఎంఫసిస్, కోఫోర్జ్ టీసీఎస్, విప్రో షేర్లు 1% చొప్పున నష్టపోయాయి. ఆర్థిక అనిశ్చితి కారణంగా ఐటీ సర్వీసులకు డిమాండ్ అంతంతగానే ఉండొచ్చనే అంచనాలతో యాక్సెంచర్ భారత కంపెనీల ఆదాయం అంచనాలు భారీ తగ్గించడం ఇందుకు కారణం.
- ఎక్స్చేంజీ కొత్త ట్రేడింగ్ ప్లాట్‌ఫాంపై మాక్ ట్రేడింగ్ సెషన్‌ను రద్దు చేయడంతో ఎంసీఎక్స్ షేరు 3% నష్టపోయి రూ.1,570 వద్ద స్థిరపడింది. ఒక దశలో 6% పైగా పతనమై రూ.1,518 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకింది.

సాక్షి స్పోర్ట్స్



క్వార్టర్ ఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ జోడీ ఓటమి

సించ్ టెన్నిస్ చాంపియన్‌షిప్ ఏటీపీ-500 టోర్నీలో రోహన్ బోపన్న (భారత్)-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జోడీ కథ ముగిసింది. లండన్‌లో జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో బోపన్న-ఎబ్డెన్ ద్వయం 3–6, 6–7 (5/7)తో వెస్లీ కూలాఫ్ (నెదర్లాండ్స్)-నీల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) జోడీ చేతిలో ఓడిపోయింది. బోపన్న జోడీకి 18,190 యూరోల (రూ. 16 లక్షల 24 వేలు) ప్రైజ్‌మనీతోపాటు 90 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి.

ప్రణయ్ పరాజయం

భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ తైపీ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ నుంచి నిష్క్రమించాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ ప్రణయ్ 19–21, 8–21తో ఎన్జీ కా లాంగ్ అంగుస్ (హాంకాంగ్) చేతిలో ఓడిపోయాడు.



పుజారాపై వేటు... యశస్వికి చోటు

వెస్టిండీస్‌తో సిరీస్‌కు భారత టెస్టు జట్టు ప్రకటన • వన్డేల్లోకి సామ్సన్ పునరాగమనం

రంజీల్లో సత్తా చాటి...

ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన యశస్వి ఫస్ట్ క్లాస్ రికార్డు కూడా ఘనంగా ఉండటం అతనికి టెస్టు టీమ్‌లో అవకాశం కల్పించింది. 26 ఇన్నింగ్స్‌లలోనే అతను 80.21 సగటుతో 1845 పరుగులు సాధించాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. ఇటీవల జరిగిన ఇరానీ కప్ మ్యాచ్‌లో అతను రెండు ఇన్నింగ్స్‌లలో 213, 144 పరుగులు చేశాడు. డబ్ల్యూటీసీ ఫైనల్ కోసం కూడా రిజర్వ్‌గా అతను ఇటీవల జట్టుతో పాటు లండన్ వెళ్లాడు. ఫస్ట్‌క్లాస్‌లో 42.19 సగటు ఉన్న రుతురాజ్ రికార్డు గొప్పగా లేకపోయినా, అతని టెక్నిక్ టెస్టు ఫార్మాట్‌కు పనికొస్తుందని భావించి సెలక్టర్లు గత కొంతకాలంగా అతడిపై దృష్టి పెట్టారు. గత మూడు రంజీ సీజన్‌లలో బెంగాల్ రెండు సార్లు ఫైనల్ వెళ్లడంలో పేసర్ ముకేశ్ కుమార్ కీలక పాత్ర పోషించాడు. ఇండియా 'ఎ' తరఫున కూడా రాణించిన అతను 39 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లలో 21.55 సగటుతో 149 వికెట్లు తీశాడు. ఈ ముగ్గురిలో రుతురాజ్ ఇప్పటికే భారత్ తరఫున ఒక వన్డే, 9 టి20లు ఆడగా మిగతా ఇద్దరు ఇంకా అరంగేట్రం చేయలేదు.



న్యూఢిల్లీ: భారత టెస్టు క్రికెట్‌లో కీలక పరిణామం... సుదీర్ఘ కాలంగా జట్టులో కీలక సభ్యుడిగా, పలు చిరస్మరణీయ విజయాల్లో ముందుండి నడిపించిన చతేశ్వర్ పుజారాపై సెలక్టర్లు విశ్వాసం కోల్పోయారు. వచ్చే వరల్డ్ టెస్టు చాంపియన్‌షిప్‌ను (డబ్ల్యూటీసీ 2023–2025) దృష్టిలో ఉంచుకొని బీసీసీఐ చేయబోతున్న మార్పుల్లో భాగంగా అందరికంటే ముందుగా పుజారాపై వేటు పడింది. వెస్టిండీస్‌తో జరిగే టెస్టు సిరీస్ కోసం శుక్రవారం ప్రకటించిన భారత జట్టులో పుజారాకు చోటు దక్కలేదు. అతనితో పాటు ఇటీవల జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆడిన పేసర్ ఉమేశ్ యాదవ్‌ను కూడా జట్టు నుంచి తప్పించారు. వీరి స్థానాల్లో యువ బ్యాటర్

టెస్టు జట్టు వివరాలు: రోహిత్ శర్మ (కెప్టెన్), రహానే (వైస్ కెప్టెన్), శుబ్‌మన్ గిల్, కోహ్లి, రుతురాజ్ గైక్వాడ్, యశస్వి జైస్వాల్, కేఎస్ భరత్, అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దుల్ ఠాకూర్, సిరాజ్, ముకేశ్ కుమార్, జైదేవ్ ఉనాద్కట్, ఇషాన్ కిషన్, నవదీప్ సైనీ.

వన్డే జట్టు వివరాలు: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), శుబ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజూ సామ్సన్, ఇషాన్ కిషన్, శార్దుల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, చహల్, కుల్దీప్, జైదేవ్ ఉనాద్కట్, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్.

యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, పేసర్ ముకేశ్ కుమార్‌లను ఎంపిక చేశారు. 16 మంది సభ్యుల ఈ టీమ్‌లోకి మరో పేస్ బౌలర్ నవదీప్ సైనీ కూడా ఎంపికయ్యాడు. డబ్ల్యూటీసీ ఫైనల్లో రాణించిన అజింక్య రహానే తన స్థానం నిలబెట్టుకోవడంతో పాటు వైస్ కెప్టెన్‌గా కూడా ఎంపిక కావడం విశేషం. భిన్న వర్గాల నుంచి విమర్శలు వచ్చినా ఆంధ్ర వికెట్ కీపర్ కోన శ్రీకర్ (కేఎస్) భరత్ తన స్థానం నిలబెట్టుకోగా... గాయాల నుంచి ఇంకా కోలుకోక పోవడంతో బుమ్రా, కేఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్ పేర్లను పరిశీలించలేదు. మొహమ్మద్ షమీకి విశ్రాంతినివ్వగా, జనవరి 2021 తర్వాత మళ్లీ టెస్టు ఆడని సైనీకి మరో చాన్స్ దక్కింది. భారత్, విండీస్ మధ్య జూలై 12–16, జూలై 20–24 మధ్య డొమినికా, పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లలో రెండు టెస్టు మ్యాచ్‌లు జరుగుతాయి.

అనూహ్య ఎంపికలేమీ లేకుండా...

వెస్టిండీస్‌తో జరిగే 3 వన్డేల సిరీస్ కోసం ప్రకటించిన జట్టులో మాత్రం ఎలాంటి ఆశ్చర్యకర ఎంపికలు లేవు. భారత్ ఆడిన గత 4 వన్డే సిరీస్‌లకు దూరంగా ఉన్న వికెట్ కీపర్ సంజు సామ్సన్ తిరిగి జట్టులోకి ఎంపిక కావడమే చెప్పుకోదగ్గ విశేషం.



ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లలో తొలి బంతికే వెనుదిరిగి చెత్త రికార్డు నమోదు చేసినా... సూర్యకుమార్ యాదవ్‌కు మళ్లీ అవకాశం దక్కింది. స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌పై వేటు పడింది. ఎంపిక చేసిన 17 మందితో పాటు గాయాల నుంచి కోలుకొని బుమ్రా, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ అందుబాటులోకి వస్తే 20 మందితో వచ్చే వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో పెట్టుకొని ఎంపిక సాగినట్లు అర్థమవుతోంది. భారత్, విండీస్ మధ్య జూలై 27, 29, ఆగస్ట్ 1 తేదీల్లో 3 వన్డేలు జరుగుతాయి.

కెరీర్ ముగిసినట్లే!

పుజారాను భారత జట్టు నుంచి తప్పించడం కొత్త కాదు. కొన్నాళ్ల క్రితమే స్వదేశంలో శ్రీలంకతో సిరీస్‌కు అతడిని ఎంపిక చేయలేదు. అయితే కౌంటీల్లో భారీ స్కోర్లు సాధించి మళ్లీ జట్టులోకి వచ్చిన అతను ఇంగ్లండ్‌తో ఏకైక టెస్టు ఆడటంతో పాటు కెరీర్‌లో 100 టెస్టుల మైలురాయిని కూడా అందుకున్నాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో సొంతగడ్డపై విఫలమైనా, అతని అనుభవాన్ని నమ్మి డబ్ల్యూటీసీ ఫైనల్లో మరో అవకాశం ఇచ్చారు. రెండు ఇన్నింగ్స్‌లలో అతను 14, 27 పరుగులే చేశాడు. గత మూడేళ్లుగా అతను పేలవ ఫామ్‌లో ఉన్నా సీనియర్‌గా, ఎన్నో మ్యాచ్‌లు గెలిపించిన గౌరవంతో పుజారాను కొనసాగించారు. బంగ్లాదేశ్‌పై ఆడిన రెండు కీలక ఇన్నింగ్స్ (90, 102)లను పక్కన పెడితే మూడేళ్లలో అతని సగటు 26 మాత్రమే. ఇప్పుడు భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్న సెలక్టర్లు మళ్లీ వెనక్కి వెళ్లి పుజారాను ఎంపిక చేసే అవకాశాలు కనిపించడం లేదు. 103 టెస్టుల్లో 43.60 సగటు, 19 సెంచరీలతో పుజారా 7195 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా రెండు సార్లు టెస్టు సిరీస్ విజయాల్లో ప్రధాన పాత్ర పోషించడం అతని కెరీర్‌లో అత్యుత్తమ క్షణాలు.

గ్యాంజస్ గ్రాండ్‌మాస్టర్స్ గెలుపు



కార్ల్‌సన్, ఆనంద్

దుబాయ్: గ్లోబల్ చెస్ లీగ్‌లో గ్యాంజస్ గ్రాండ్‌మాస్టర్స్ జట్టు రెండో విజయం నమోదు చేసింది. ఆల్పైన్ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గ్యాంజస్ గ్రాండ్‌మాస్టర్స్ జట్టు 11–6తో గెలిచింది. ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్ (ఆల్పైన్ వారియర్స్)తో జరిగిన గేమ్‌లో గ్యాంజస్ జట్టు ప్లేయర్, భారత దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌తో 44 ఎత్తుల్లో ఓడిపోయినా... రాపోర్ట్, బెలా గ్యాంజస్ జట్టు తరఫున నెగ్గడంతో ఆ జట్టుకు విజయం దక్కింది. ఇతర మ్యాచ్‌ల్లో బాలన్ అలస్కాన్ నైట్స్ 14–5తో అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్ జట్టుపై, త్రివేని కాంటినెంటల్ కింగ్స్ 8–7తో చింగారి గల్ఫ్ టైటాన్స్‌పై, ఆల్పైన్ వారియర్స్ 9–7తో బాలన్ అలస్కాన్ నైట్స్‌పై గెలిచాయి.

బయట పోరాడితే... ఎంపికలో మినహాయింపా?

అడ్‌హక్ కమిటీపై రెజ్లర్ యోగేశ్వర్ దత్ విసుర్లు

న్యూఢిల్లీ: లండన్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత యోగేశ్వర్ దత్ ఆరుగురు స్టార్ రెజ్లర్లకు ట్రయల్స్‌లో ఇచ్చిన మినహాయింపును తప్పుబట్టాడు. ఆసియా క్రీడలు, ప్రపంచ చాంపియన్‌షిప్‌ల కోసం నిర్వహించే సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్, సంగీత, సాక్షి మలిక్, సత్యవర్త్, బజరంగ్, జితేందర్‌లకు కేవలం ఒక్క బౌట్ పోటీ పెట్టారు. భారత ఒలింపిక్ సంఘం అడ్‌హక్ కమిటీ తీసుకున్న ఈ నిర్ణయం అనుచితమని బీజేపీ నేత కూడా అయిన యోగేశ్వర్ దత్ అన్నాడు. 'దేని ఆధారంగా ఇలాంటి





మినహాయింపు నిర్ణయం తీసుకున్నారో నాకైతే అర్థం కావడం లేదు. కమిటీ నిర్ణయం ఏమాత్రం సరికాదు. నా సలహా ఏంటంటే జూనియర్ రెజ్లర్లంతా నిరసన చేపట్టో, ప్రధానికి లేఖ రాసో దీనిపై పోరాడాలి' అని యోగేశ్వర్ ట్వీట్ చేశాడు. రెజ్లింగ్ సమాఖ్య మాజీ చీఫ్ బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులపై నియమించిన కమిటీలో యోగేశ్వర్ సభ్యుడిగా ఉన్నాడు.

బ్రిజ్‌భూషణ్ కీలుబొమ్మ దత్..

తమ విన్నపాన్ని మన్నించి అడ్‌హక్ కమిటీ ఇచ్చిన మినహాయింపును తప్పుబట్టిన యోగేశ్వర్ దత్‌పై స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. అతనో వెన్నెముక లేని మనిషని, బ్రిజ్‌భూషణ్ చేతిలో కీలుబొమ్మని విమర్శించింది. 'బ్రిజ్‌భూషణ్ ఎంగిలి మెతుకులు తినే బతుకు యోగేశ్వర్‌ది. అతని అడుగులకు మడుగులొత్తే తొత్తు యోగేశ్వర్. ఇతని చరిత్ర రెజ్లింగ్ లోకానికి బాగా తెలుసు' అని ట్విట్టర్‌లో వినేశ్ మండిపడింది. విచారణ కమిటీలో ఉంటూ ఎవరెవరు బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారో వారి పేర్లను అతనికి చేరవేశాడని దుయ్యబట్టింది. లైంగిక వేధింపులకు పాల్పడినట్లు స్టేట్‌మెంట్ ఇచ్చిన రెజ్లర్లతో రాజీకొచ్చేలా ప్రవర్తించాడని ఆరోపించింది.

మిక్స్‌డ్ డబుల్స్ సెమీస్‌లో సత్యన్-మనిక జోడీ



ట్యూనిస్: వరల్డ్ టేబుల్ టెన్నిస్ కంటెండర్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సత్యన్ జ్ఞానశేఖరన్-మనిక బత్రా (భారత్) జోడీ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వార్టర్ ఫైనల్లో సత్యన్-మనిక ద్వయం 11–8, 11–3, 11–8తో సెడ్రిక్ మెస్నర్-యువాన్ వాన్ (జర్మనీ) జంటను ఓడించింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో ఆకుల శ్రీజ-దియా చిటాలె (భారత్) ద్వయం 7–11, 9–11, 8–11తో వాంగ్ జియోటాంగ్-లి యెక్ (చైనా) జోడీ చేతిలో ఓడిపోయింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో మనిక 13–11, 8–11, 3–11, 11–9, 8–11తో లియు జున్ (చైనీస్ తైపీ) చేతిలో ఓటమి పాలైంది.

శ్రీలంక, స్కాట్లాండ్ ఘనవిజయం

బులవాయో: వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీలంక, స్కాట్లాండ్ జట్లు వరుసగా రెండో విజయం నమోదు చేశాయి. గ్రూప్ 'బి'లో భాగంగా ఒమన్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో శ్రీలంక 10 వికెట్ల తేడాతో గెలుపొందగా... స్కాట్లాండ్ 111 పరుగుల తేడాతో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టును ఓడించింది. శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో ఒమన్ జట్టు 30.2 ఓవర్లలో కేవలం 98 పరుగులకే కుప్పకూలింది. లెగ్ స్పిన్నర్ హసరంగ 13 పరుగులిచ్చి 5 వికెట్లు... పేసర్ లాహిరు కుమార 22 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టి ఒమన్‌ను దెబ్బ తీశారు. అనంతరం శ్రీలంక 15 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 100 పరుగులు చేసి గెలిచింది. దిముత్ కరుణరత్నే (51 బంతుల్లో 61 నాటౌట్; 8 ఫోర్లు), నిసాంక (39 బంతుల్లో 37 నాటౌట్; 5 ఫోర్లు) రాణించారు.





బెరింగ్టన్ సెంచరీ

యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 282 పరుగులు చేసింది. కెప్టెన్ రిచీ బెరింగ్టన్ (136 బంతుల్లో 127; 9 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ సాధించాడు. మైకేల్ లీస్క్ (41; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), మార్క్ వాట్ (31 బంతుల్లో 44 నాటౌట్; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) ధాటిగా ఆడారు. 282 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ 35.3 ఓవర్లలో 171 పరుగులకు ఆలౌటై ఓడిపోయింది. స్కాట్లాండ్ బౌలర్లలో షరీఫ్ (4/20), క్రిస్ సోల్ (3/37) ఆకట్టుకున్నారు.

ఫలించిన 'పవర్' పోరాటం



- ఇంటర్–స్టేట్ ట్రాన్స్‌మిషన్ లైన్లను వాడుకుంటున్న ఇతర రాష్ట్రాలు
- ఏపీ ట్రాన్స్‌కోకి వార్షిక ప్రసార చార్జీలు చెల్లించడానికి మాత్రం వెనుకడుగు
- అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించిన రాష్ట్ర అధికారులు
- 2016–19 మధ్య కాలానికి ఇప్పటికే వచ్చిన రూ.190.2 కోట్లు
- తాజాగా 2014–16 మధ్య రూ.114 కోట్ల వసూలుకు సీఈఆర్‌సీ అనుమతి
- 2025 నుంచి ట్రాన్స్‌మిషన్ చార్జీల వసూలులో మార్పులు

సాక్షి, అమరావతి: రాష్ట్రానికి రావాల్సిన అంతర్రాష్ట్ర విద్యుత్ ప్రసార చార్జీలపై ఆంధ్రప్రదేశ్ పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ ట్రాన్స్‌కో) చేసిన పోరాటం ఫలించింది. దీంతో రాష్ట్రానికి రూ.304.2 కోట్ల ఆదాయం సమకూరుతోంది. ఈ మేరకు ఈ నెల 21న సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సీఈఆర్‌సీ) ఆదేశాలు జారీచేసిందని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ 'సాక్షి'కి వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

40 లైన్లు.. మొత్తం ఐదేళ్లు..

ఏపీ ట్రాన్స్‌కోకు 5,479 సీకేఎం (సర్క్యూట్ కిలోమీటర్లు) మేర 400 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు, 12,191 సీకేఎం మేర 220 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు, 13,636 సీకేఎం పొడవున 132 కేవీ ట్రాన్స్‌మిషన్ లైన్లు ఉన్నాయి. మొత్తం 354 లైన్లలో 40 లైన్లు అంతర్రాష్ట్ర ట్రాన్స్‌మిషన్ లైన్లుగా ఉపయోగపడుతున్నాయి. ఈ మొత్తం లైన్ల ద్వారా రాష్ట్రంలోని తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ సంస్థలకు, ఇతర రాష్ట్రాలకు విద్యుత్‌ను ప్రసారం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 2014–15 నుంచి 2018–19 వరకు ఈ 40 లైన్లను వినియోగించుకున్న పొరుగు రాష్ట్రాల నుంచి వార్షిక ప్రసార చార్జీలను వసూలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని సీఈఆర్‌సీని గతంలో ఏపీ ట్రాన్స్‌కో కోరింది. అయితే 2016–17 నుంచి 2018–19 వరకు మాత్రమే చార్జీల వసూలుకు సీఈఆర్‌సీ అనుమతి ఇచ్చింది. మిగతా కాలానికి నిరాకరించింది. అనుమతి ఇచ్చిన కాలానికి సంబంధించి రూ.190.2 కోట్లు ఏపీకి వచ్చాయి. మిగిలిన రెండేళ్ల కాలానికి సంబంధించిన చార్జీల కోసం ఏపీ ట్రాన్స్‌కో ఢిల్లీలోని అప్పిలేట్ ట్రిబ్యునల్ ఫర్ ఎలక్ట్రిసిటీ (ఏపీటీఈఎల్)ని ఆశ్రయించింది. పలు విచారణల అనంతరం 2014–16 కాలాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిందిగా సీఈఆర్‌సీకి ట్రిబ్యునల్ సూచించింది. ఏపీటీఈఎల్ చెప్పడంతో సీఈఆర్‌సీ కూడా తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంది. ఏపీ ట్రాన్స్‌కో కోరిన మొత్తం కాలానికి ప్రసార చార్జీల వసూలుకు అనుమతి ఇచ్చింది. దీంతో రూ.114 కోట్ల వసూలుకు మార్గం సుగమం అయింది.

గతేడాది నుంచి మార్పులు

అంతర్ రాష్ట్ర విద్యుత్ ప్రసార (ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం – ఐఎస్‌టీఎస్) చార్జీల్లో కేంద్ర ప్రభుత్వం మార్పులు చేసింది. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు అమలులో ఉన్న విధానాలను జలవిద్యుత్ ప్రాజెక్టులకు అన్వయించింది. అయితే.. ఇది కొత్తగా రానున్న ప్రాజెక్టులకు 18 ఏళ్లపాటు వర్తిస్తుందని స్పష్టం చేసింది. 2025 జూన్ 30లోపు ప్రారంభించే.. విద్యుత్ కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకునే జలవిద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు వందశాతం చార్జీలు మాఫీచేస్తామని చెప్పింది. 2025 జూలై 1 నుంచి 2026 జూన్ 30 మధ్య కాలంలో పీపీఏపై సంతకం చేసిన ప్రాజెక్టులకు 25 శాతం ఐఎస్‌టీఎస్ చార్జీలు మాత్రమే వర్తిస్తాయని తెలిపింది. అంటే 75 శాతం రాయితీ లభిస్తుంది. అదేవిధంగా 2026 జూలై 1 నుంచి 2027 జూన్ 30 మధ్య కాలంలో నిర్మాణపనులు మంజూరైన ప్రాజెక్టులకు 50 శాతం చార్జీలు వర్తిస్తాయి. 2027 జూలై 1 నుంచి 2028 జూన్ 30 మధ్య ప్రాజెక్టులకు 75 శాతం చార్జీలు వేస్తారు. 2028 జూలై 1 తరువాత నుంచి హైడ్రోప్రాజెక్టులు 100 శాతం ఐఎస్‌టీఎస్ చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.

వైఎస్సార్ జిల్లాలో సాహితీ సౌరభాలు

జిల్లా వాసులు ఇద్దరికి సాహిత్య అకాడమీ పురస్కారాలు

- తక్కెడ శిల జానీకి యువ పురస్కారం
- వివేచని విమర్శకు అవార్డు
- డీకే చదువుల బాబు 'వజ్రాల వాన'కు బాల సాహిత్య పురస్కారం
- పలు అవార్డులు అందుకున్న బహుభాషా రచయిత జానీ
- పలు భాషల్లోకి ఆయన కవిత్వం అనువాదం
- ఉత్తమ ఉపాధ్యాయుడు చదువుల బాబు
- మహారాష్ట్రలో పాఠ్యాంశాలుగా చదువుల బాబు రచనలు
- విద్యార్థులకు కథ, గేయ, వ్యాస, పద్య రచనల్లో శిక్షణ
- కేంద్ర సాహిత్య అకాడెమీ కార్యక్రమాల్లో పత్ర సమర్పణలు

సాక్షి, న్యూఢిల్లీ/కడప కల్చరల్: వైఎస్సార్ జిల్లాకు చెందిన ఇద్దరు రచయితలకు కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డులు లభించాయి. ఏటా ఉత్తమ రచనలకు పురస్కారాలను అందిస్తున్న సాహిత్య అకాడమీ 2023 సంవత్సరానికి యువ, బాల సాహిత్య పురస్కారాలను శుక్రవారం ప్రకటించింది. ఇందులో తెలుగు భాషకు సంబంధించి వైఎస్ఆర్ జిల్లా పులివెందులకు చెందిన యువ రచయిత, బహుభాషా కవి తక్కెడ శిల జానీకి సాహిత్య అకాడెమీ యువ పురస్కారం లభించింది. ఆయన రాసిన వివేచని అనే విమర్శకు ఈ పురస్కారం లభించింది. సామాజిక సమస్యలే కవితా వస్తువులుగా తెలుగుతో పాటు హిందీ, ఆంగ్లంలోనూ కవిత్వం రాస్తున్న బహు భాషా కవి జాని యువ పురస్కారానికి ఎంపికైనట్లు సాహిత్య అకాడమీ ప్రకటించింది. యువ పురస్కారానికి తెలుగు సహా వివిధ భాషల్లో మొత్తం 20 మంది రచయితలను అకాడమీ ఎంపిక చేసింది.

సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కారం వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన రచయిత, బాల సాహిత్యవేత్త, ఉపాధ్యాయుడు డీకే చదువుల బాబును వరించింది. ఆయన రాసిన వజ్రాల వాన అనే చిన్న కథల సంపుటికి ఈ అవార్డు లభించింది. ఈ పురస్కారానికి తెలుగు సహా వివిధ భాషల్లో మొత్తం 22 మందిని అకాడమీ ఎంపిక చేసింది.

బహుభాషా రచయిత జానీ



తక్కెడ శిల జానీ 1991 జూన్ 8న వైఎస్సార్ జిల్లా పులివెందులలో జన్మించారు. తక్కెడ శిల ఆశా, చాంద్‌బాషాలు తల్లిదండ్రులు. ప్రాథమిక విద్య పులివెందుల, ప్రొద్దుటూరులో అభ్యసించారు. పులివెందుల పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా చేశారు. కడపలో ఎంటెక్ చేశారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లిష్‌లో రచనలు చేస్తూ బహుభాషా రచయితగా పేరు గడించారు. 2016 నుంచి ప్రతిలిపి తెలుగు విభాగం ప్రతినిధిగా సేవలందిస్తున్నారు. అభిలాష, విప్లవ సూర్యుడు, నక్షత్ర జల్లులు, బురద నవ్వింది, గాయాల నుండి పద్యాల దాక, పరక తదితర పుస్తకాలు, వై, ఊరి మధ్యలో బొడ్రాయి తదితర దీర్ఘకావ్యాలు, షరు కథల సంపుటి వెలువరించారు. వివేచని, అకాడెమీ ఆణిముత్యాలు, కవిత్వ స్వరం తదితర సాహిత్య విమర్శ గ్రంథాలు వెలువరించారు. హిందీలో జిందగీకే హీరే పేరిట నానీలను రాశారు. కొన్ని రచనలకు సంపాదకత్వం వహించారు. బాల సాహిత్య విమర్శన గ్రంథాలు రాశారు. మరికొన్ని రచనలు ముద్రణకు సిద్ధంగా ఉన్నాయి. పలు పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. హిందీ, ఇంగ్లిష్, కన్నడం, ఒడియా, మళయాళం, తమిళ భాషల్లోకి ఆయన కవిత్వం అనువాదమైంది. 300 పుస్తకాలపై సాహిత్య విమర్శలు, 30 కథలు, 700కు పైగా కవితలు, మూడు నవలలు, మరి కొన్ని రచనల అనువాదాలు చేశారు.

'చదువుల' బాబు



డీకే చదువుల బాబు ప్రొద్దుటూరుకు చెందిన సాహితీవేత్త. తెలుగు ఉపాధ్యాయుడైన ఈయన కవి, రచయితగా ముఖ్యంగా బాల సాహితీవేత్తగా సుపరిచితులు. 1967 జూన్ 1న వైఎస్సార్ జిల్లా పెద్దముడియంలోని పెద్ద పసుపుల గ్రామంలో జన్మించారు. డి.దస్తగిరమ్మ, ఖాసింసాహెబ్ తల్లిదండ్రులు. కమలాపురం మండలం పెద్దచెప్పలి జెడ్పీ హైస్కూలులో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందారు. 1983 నుంచి ఇప్పటివరకు దాదాపు అన్ని ప్రముఖ దిన, వార, మాస పత్రికల్లో 700కు పైగా బాలల కథలు, 100కు పైగా కవితలు, 50కి పైగా బాలల గేయాలు, వ్యాసాలు, సాంఘిక కథలు రాశారు. కొన్ని నాటికలు కూడా రాశారు. ఆయన రచనలు మహారాష్ట్రలోని 3, 5, 6 తరగతుల పాఠ్యాంశాలుగా ఉన్నాయి. కొన్ని ఆంగ్ల, కన్నడ భాషల్లో అనువాదం అయ్యాయి. 2012లో బాల సాహిత్య సాంస్కృతిక సేవా సమితిని స్థాపించి విద్యార్థులకు కథా, గేయ, వ్యాస, పద్య రచనల్లో శిక్షణ ఇస్తున్నారు. కేంద్ర సాహిత్య అకాడమి కార్యక్రమాల్లో పత్ర సమర్పణలు చేశారు. పలు పురస్కారాలు, సత్కారాలు, బిరుదులు అందుకున్నారు.

అవార్డుల జిల్లా వైఎస్సార్ జిల్లా

వైఎస్సార్ జిల్లా పలు సాహిత్య అకాడెమీ అవార్డులు అందుకుంది. 1996లో జిల్లాకు చెందిన సీనియర్ కథకులు ఆచార్య కేతు విశ్వనాథరెడ్డికి కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది. అకాడెమీ యువ పురస్కారాలు మూడు లభించాయి. 2011లో జిల్లాకు చెందిన సాహితీవేత్త వేంపల్లె గంగాధర్, 2012లో వేంపల్లె షరీఫ్‌లకు ఈ పురస్కారాలు లభించాయి. ఇప్పుడు జానీకి ఈ పురస్కారం లభించింది.

హర్షణీయం

జాని, చదువుల బాబుకు సాహిత్య అకాడమీ పురస్కారాలు లభించడం పట్ల రాష్ట్ర అధికారభాషా సంఘం సభ్యుడు తవ్వా వెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాలు రెండూ వైఎస్సార్ జిల్లా వాసులకే దక్కడంతో జిల్లా సాహిత్య ఖ్యాతి మరింత ఇనుమడించిందని ఆయన ప్రశంసించారు.

– తవ్వా వెంకటయ్య

రెండు రాష్ట్రాల్లో కేన్సర్ ఉచిత స్క్రీనింగ్

- నానక్‌రాంగూడ స్టార్ ఆస్పత్రితో కలిసి నిర్వహించనున్న చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్
- జూలై 9న చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో స్క్రీనింగ్ క్యాంప్



బంజారాహిల్స్/రాయదుర్గం(హైదరాబాద్): రెండు తెలుగు రాష్ట్రాల్లో కేన్సర్ ఉచిత స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు సినీ నటుడు చిరంజీవి ప్రకటించారు. హైదరాబాద్ నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని స్టార్ ఆస్పత్రి కేన్సర్ సెంటర్ సహకారంతో చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జూబ్లీహిల్స్‌లోని బ్లడ్ బ్యాంకులో, నానక్‌రాంగూడ స్టార్ ఆస్పత్రి కేన్సర్ సెంటర్ ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వేర్వేరు సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ప్రాణాంతకమైన కేన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం ఆ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడటమేనని, అందుకే ఈ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహిస్తున్నామని చెప్పారు. జూలై 9న జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి బ్లడ్‌బ్యాంక్‌లో స్క్రీనింగ్ ఉంటుందని, ప్రతిరోజూ వెయ్యి మందికి కేన్సర్ పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం వివిధ రకాల కేన్సర్ స్క్రీనింగ్ జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సినీ కార్మికులకు సూచించారు. రెండుమూడు రోజుల్లో సినీ కార్మిక సంఘాల నాయకులతో సమావేశమై, స్క్రీనింగ్ కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేస్తామన్నారు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి

విజయవాడ సిటీ

ఎన్టీఆర్ జిల్లా

శనివారం । 24 । జూన్ । 2023

I



నిత్యాన్నదానానికి విరాళం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదానానికి విశాఖపట్నం అగనంపూడికి చెందిన గురు కృష్ణ చైతన్య, సిబాని పాడి రూ. లక్ష విరాళాన్ని అందజేశారు.



దుర్గమ్మ సేవలో..

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు శుక్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు.



30,012 బస్తాల మిర్చి విక్రయం

కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు శుక్రవారం 26,331 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 30,012 బస్తాలు అమ్మకాలు జరిగాయి.

న్యూస్‌రీల్

ఉత్సాహంగా ఒలింపిక్ రన్



విజయవాడ స్పోర్ట్స్: అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కాలేజీలో శుక్రవారం ఒలింపిక్ రన్ నిర్వహించారు. కళాశాల పూర్వ విద్యార్థి, ఉమ్మడి కృష్ణాజిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎన్.బ్రహ్మాజీ, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఒలింపిక్ టార్చ్ వెలిగించి రన్‌ను ప్రారంభించారు. 1894 మోడ్రన్ ఒలింపిక్ గేమ్స్‌కు చిహ్నంగా ఒలింపిక్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు బ్రహ్మాజీ తెలిపారు. రన్‌లో అంతర్జాతీయ ఆర్చరీ క్రీడాకారుడు వెంకటాద్రి, జాతీయ స్కేటింగ్ క్రీడాకారుడు వరుణ్‌కృష్ణ, పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారిణి మణిశ్రావణితో పాటు కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్, వ్యాయామ విద్యా విభాగాధిపతి చినబాబు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఎన్టీఆర్ జిల్లా అధికారి నరేష్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ విద్యార్హత కలిగిన వారికి ఎలక్ట్రీషియన్, అసిస్టెంట్ సర్వేయర్ జనరల్ కోర్సుల్లో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రముఖ సంస్థల్లో ఉద్యోగావకాశాలు చూపిస్తామని తెలిపారు. ఆసక్తి, అర్హతలున్న వారు ఈ నెల 27 తేదీలోగా విద్యాధరపురంలోని బీసీ సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ ఆవరణలోని నేషనల్ అకాడమీ ఆఫీస్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఇతర వివరాలకు 98667 95010, 78428 17348 నంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

ఆర్‌బీకేల పనితీరు అద్భుతం



కన్నెవీడు(వత్సవాయి): గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల పనితీరు అద్భుతంగా ఉందని ఇథియోపియా బృందం ప్రశంసించింది. ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం సహ విస్తరణ సంచాలకుడు బి. ముకుందరావు ఆధ్వర్యంలో ఇథియోపియా బృందం ముందుగా గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించింది. కేవీకేలో జరుగుతున్న కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలుసుకుంది. అనంతరం కన్నెవీడులోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడింది. ఆర్‌బీకేల ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ యంత్రాలు, పచ్చిరొట్ట విత్తనాలు తదితరాలను రైతుల ముంగిటకు తేవడం అభినందనీయమని చెప్పింది. కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ శాస్త్రవేత్తలు పీఎస్ శివప్రసాద్, ఇందూరి వెంకటరెడ్డి, ఎస్. రాజశేఖర్, కె. లక్ష్మీకళ, టి. జస్వంత్‌రెడ్డి, ఆర్. ప్రభావతి, ఎం. రాజనరసింహ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ జిల్లా జట్టు ఎంపిక



విజయవాడ స్పోర్ట్స్: అండర్ -16 మల్టీడే ఉమ్మడి కృష్ణాజిల్లా బాలుర జట్టును ఎంపిక చేసినట్లు కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్ అడహాక్ కమిటీ చైర్మన్ టి.త్రినాథరాజు తెలిపారు. ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన డి.నిఖిల్(కెప్టెన్), ఎన్.రాజేష్(వైస్‌కెప్టెన్), జి.చరణ్, జి.ఎస్.ఎల్.వి.విఘ్నేష్, టి.కార్తికేయవర్మ, పి.ధీరు, జి.పవన్‌సాయి, ఎం.సాయి, కె.సాయి విఘ్నేష్, జి.జస్వంత్, యు.నగేష్, షేక్ ఇర్ఫాన్, ఆర్.సుజిత్‌కుమార్, ఆర్. యువరాజ్‌సింగ్, పి.రేనేష్, స్టాండ్‌బైగా కె.సమీత్‌సాయి, వై.శ్రీమన్, ఎస్.చరణ్‌రాజ్, సి.హెచ్. త్రిభువన్, బి.గీతీస్‌నాగసాయి, వి.దక్షజైన్, బి.ఆకార్ష్ ఎంపికైనట్లు చెప్పారు. ఈ జట్టుకు కోచ్‌గా బి.చిరంజీవి వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.

ఎర్ర బంగారంపై మమకారం

- ఏటా పెరుగుతున్న మిర్చి సాగు విస్తీర్ణం
- మార్కెట్‌లో విత్తనాలకు పెరిగిన డిమాండ్
- ఈసారి ఎన్టీఆర్ జిల్లాలో 20 వేల హెక్టార్లలో మిర్చి సాగయ్యే అవకాశం



కల్లాల్లో మిర్చి రాశులు (ఫైల్)

పెనుగంచిప్రోలు(జగ్గయ్యపేట): మార్కెట్‌లో మంచి ధర లభిస్తుండటంతో మిర్చిసాగుపై రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. ఎర్ర బంగారంగా పిలిచే మిరప సాగు జిల్లాలో ఊపందుకుంటోంది. ఆశించిన దిగుబడులు వస్తుండటం, ధర గిట్టుబాటు అవుతుండటం రైతులకు కలిసి వస్తోంది. ఈ ఏడాది పంటకు అవసరమైన విత్తనాలు సమకూర్చుకునే పనిలో రైతులు నిమగ్నమయ్యారు.

ఎన్టీఆర్ జిల్లాలో ఇలా..

మిరప సాగుకు రైతులు సమాయత్తమయ్యారు. ఎన్టీఆర్ జిల్లాలో ఈ ఏడాది అదనంగా 20 శాతం పైగా సాగు విస్తీర్ణం పెరగనుంది. ఎక్కువ మంది రైతులు డబ్బి బాడిగ, తేజ, లావులు, సింజెంటా బాడిగ విత్తనాలపై ఆధారపడుతున్నారు. డబ్బి బాడిగ విత్తనాలు కిలో రూ.1.30 లక్షల నుంచి రూ.1.50 లక్షలు ఉండగా, తేజ రూ.80 వేల నుంచి రూ.90 వేలు, లావులు రూ.80 వేల నుంచి రూ.లక్ష, సింజెంటా బాడిగ రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఉన్నాయి. ఎకరంలో విత్తనం నాటు కోవాలంటే 100 నుంచి 120 గ్రాములు కావాలి.

సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం..

ఎండు మిర్చి ధరలు స్థిరంగా కొనసాగుతున్నందున సాగు విస్తీర్ణం ఈ ఏడాది మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో గత ఏడాది 18,300 హెక్టార్లలో మిర్చి సాగు చేశారు. ఈ ఏడాది సాగు విస్తీర్ణం 20 వేల హెక్టార్లకు పెరుగుతుందని అధికారులు అంటున్నారు. మిర్చి ధరలు క్వింటాకు లావులు నాణ్యమైనవి అయితే రూ.28 నుంచి రూ.29 వేలు, తేజ రకాలు రూ.23 వేల నుంచి రూ.25 వేల వరకు పలికింది. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. కొన్ని ప్రాంతాల్లో 22 నుంచి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. రైతులు ఎకరానికి రూ. 2లక్షల పెట్టుబడి పెడితే రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు ఆదాయం వచ్చింది. దీంతో అదే ఉత్సాహంతో రైతులు సాగు విస్తీర్ణం పెంచేందుకు చర్యలు చేపడుతున్నారు. సాగు విస్తీర్ణం పెరగటంతో కూలీలు చాలక మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా కూలీలు వచ్చి కోతలు కోస్తున్నారు.



శివాపురంలో కోత కోస్తున్న కూలీలు

పదెకరాల్లో సాగుకు సిద్ధం



గత ఏడాది 7 ఎకరాల్లో మిర్చి సాగు చేసి ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి సాధించా. లావులు క్వింటా రూ.26 వేలు ధర పలికింది. కల్లాల్లోనే విక్రయించా. ఈ ఏడాది 10 ఎకరాల్లో మిర్చి సాగు చేసేందుకు సిద్ధపడుతున్నా.

–కూచి శ్రీనివాసరావు, రైతు, వెంకటాపురం

ధర బాగుంది



గత ఏడాది ఎరుపురంగు మిర్చి 4 ఎకరాల్లో సాగు చేశా. దీంతో పాటు పసుపు రంగు మిర్చి ఎకరంలో సాగు చేశా. ధర బాగా వచ్చింది. ఈ ఏడాది సాగు పెంచేందుకు పొలాలను సిద్ధం చేసుకుంటున్నా. కనీసం 7 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచాలని ఆలోచిస్తున్నా. అన్ని అనుకూలంగా ఉంటే ఈసారి కూడా లాభాలు వస్తాయి.

–మీసాల లాజర్, రైతు, సుబ్బాయిగూడెం

20 వేల హెక్టార్లలో సాగు



నాలుగేళ్ల నుంచి మిర్చి సాగు విస్తీర్ణం పెరుగుతూ ఉంది. జిల్లాలో గతేడాది సాగు 18,300 హెక్టార్లు ఉండగా.. ఈ సారి విస్తీర్ణం 20 వేల హెక్టార్ల వరకు పెరిగే అవకాశం ఉంది. ఆర్‌బీకేల్లో విత్తనాల కోసం ఇండెంట్ పెట్టాం. తొలకరి ఆలస్యం కావటంతో ఈ ఏడాది జూలై నెలాఖరు లేదా ఆగస్టు మొదటి వారంలో రైతులు సాగు చేసే అవకాశం ఉంది.

–పి.బాలాజీకుమార్, ఉద్యానవన శాఖాధికారి, ఎన్టీఆర్ జిల్లా

ఉన్నత విద్యలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు

కృష్ణా వర్సిటీ వీసీ రామ్మోహనరావు



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం ఉన్నత విద్యామండలి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని ఏపీ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రామ్మోహనరావు అన్నారు. కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు, సింగిల్ మేజర్ సబ్జెక్ట్ తదితర అంశాలపై అవగాహన సదస్సును శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్యవక్తగా హాజరైన ఆచార్య రామ్మోహనరావు మాట్లాడుతూ ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల విద్యావిధానంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులు కొనసాగుతున్నాయన్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానంలో భాగంగా మన రాష్ట్రంలో కూడా నాలుగేళ్ల డిగ్రీ కోర్సుల ప్రారంభంతో పాటుగా సింగిల్ మేజర్ సబ్జెక్ట్‌ను ప్రవేశ పెడుతున్నామన్నారు. అంతేకాక విద్యార్థుల నైపుణ్యాలకు పదును పెట్టేందుకు మన ముఖ్యమంత్రి విద్యా వ్యవస్థలో అనేక సంస్కరణలను ప్రవేశ పెడుతున్నామన్నారు.

నాలుగేళ్ల డిగ్రీ కోర్సు ఇలా..

గతంలో డిగ్రీ కోర్సులో మూడు సబ్జెక్ట్‌లపై తప్పనిసరిగా పట్టు సాధిస్తేనే మార్కులు ఉండేవన్నారు. కానీ నేడు విద్యార్థి తనకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను ఎన్నుకొని అందులో పట్టు సాధించేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. మిగిలిన మైనర్ సబ్జెక్ట్‌లకు సంబంధించి వారికి పూర్తి స్వేచ్ఛనిచ్చామన్నారు. విద్యార్థి మేజర్ సబ్జెక్ట్‌లో కానీ, మైనర్ సబ్జెక్ట్‌లో గానీ పరిశోధనా రంగంలోకి ప్రవేశించవచ్చని వివరించారు. దీనిపై విద్యార్థులు మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే విద్యార్థులు తమ డిగ్రీ కోర్సు కొనసాగిస్తున్న కాలంలో అనేక నైపుణ్యాలపై పట్టు సాధించేందుకు ఆన్‌లైన్ కోర్సులను పూర్తి చేయాలని, అవి విద్యార్థి ఉపాధి అవకాశాలకు అండగా ఉంటాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు అధ్యక్ష వహించారు. కార్యదర్శి తూని కుంట్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

మాతాశిశు మరణాలను అరికట్టాలి

ఎన్టీఆర్ కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు వైద్య ఆరోగ్యశాఖాధికారులను ఆదేశించారు. దశలవారీగా మాతాశిశు మరణాలను నిరోధించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో వివిధ కారణాలతో సంభవించిన మాతా శిశు మరణాలపై కలెక్టర్ సమీక్షించారు. సమీక్షలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, అంగన్వాడీ, ఆశ కార్యకర్త, మరణాలు సంభవించిన ప్రైవేటు ఆస్పత్రి వైద్యులతో మరణాలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మాతాశిశు మరణాల్లో వైద్యుల నిర్లక్ష్యం లేనప్పటికీ, ఇటువంటివి సంభవించకుండా చూడాల్సిన బాధ్యత వైద్యులపైనే ఉందన్నారు. సకాలంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి ఎప్పటికప్పుడు గర్భిణులకు వైద్య పరీక్షలను నిర్వహించాలన్నారు. రక్త హీనతను నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. మరణాల నివారణకు వైద్యులు అంకిత భావంతో పనిచేయాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే మరణాలు సంభవిస్తున్నాయనే భావన ప్రజల్లో కలగకూడదన్నారు. ప్రభుత్వం వైద్య, ఆరోగ్యరంగానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తోందన్నారు. నూరు శాతం వైద్యులు, సిబ్బందిని నియమించినప్పటికీ మాతాశిశు మరణాలు సంభవించడం బాధాకరమన్నారు. అవి పునరావృతం కాకుండా చూడాలన్నారు. సమావేశంలో మే నెలలో జరిగిన ముగ్గురు తల్లుల మరణాలను, 36 శిశు మరణాలను, సంభవించిన కారణాలను సబ్ కమిటీతో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.సుహాసిని, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ జి. ఉమాదేవి, డెప్యూటీ డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ వై. నళినీదేవి, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కాలేయం.. కష్టకాలం

- మద్యం తాగని వారిలోనూ ఫ్యాటీ లివర్ కేసులు గుర్తింపు
- అశ్రద్ధ చేస్తే లివర్ సిర్రోసిస్‌కు దారితీసే అవకాశం
- ఒక్కసారి సిర్రోసిస్ వస్తే లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఒక్కటే మార్గం
- ఏడాదికోసారి పరీక్షలు చేయించుకోవాలంటున్న వైద్యులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): శ్రమలేని జీవన విధానం, ఆహారపు అలవాట్లు, పెరుగుతున్న మధుమేహులు వెరసి లివర్ సిర్రోసిస్ కేసులు అధికమవుతున్నాయి. ఒకసారి ఫ్యాటీ లివర్ ఉన్నట్లు నిర్ధారణ అయినప్పటికీ జీవనశైలిని మార్చుకోకపోవడంతో అదికాస్త ముదిరి సిర్రోసిస్‌కు దారితీస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. విజయవాడలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు కాలేయ సమస్యలతో వస్తున్న వారిలో ఇటీవల కాలంలో మద్యం అలవాటులేని వారిలో కూడా సిర్రోసిస్ కేసులు చూస్తున్నామని వైద్యులు చెబుతున్నారు. ఒకప్పుడు ఆల్కాహాల్ అలవాటు ఉన్న వారిలోనే ఈ సమస్య వచ్చేదన్నారు. ఫ్యాటీ లివర్ సమస్యను అధిగమించేందుకు ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని వైద్యులు చెబుతున్నారు.



పెరుగుతున్న సిర్రోసిస్..

విజయవాడ ప్రభుత్వాస్పత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓపీకి రోజుకు 150 నుంచి 200 మంది వరకూ వస్తుంటారు. వారిలో అల్సర్స్, అరుగుదల ఇబ్బందులతో పాటు, కాలేయ సమస్యలు ఉన్న వారు కూడా ఎక్కువగా ఉంటున్నారు. హెపటైటిస్ బీ, సీ రోగులు వస్తున్నారు. నెలలో ఇద్దరు, ముగ్గురు లివర్ సిర్రోసిస్ కేసులను చూస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఫ్యాటీలివర్ కేసులు పదుల సంఖ్యలో ఉంటున్నాయని వారు అంటున్నారు. ఆల్కాహాల్ అలవాటులేని వారిలో ఫ్యాటీలివర్ సిర్రోసిస్‌కు దారితీస్తే ప్రాణాంతకం కావచ్చని చెబుతున్నారు.


వీరిలో ఎక్కువ..

కాలేయ సమస్యలు ఎక్కువగా మధుమేహులు, హోపోథైరాయిడ్ ఉన్న వారు, హెపటైటిస్ సీ, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అసాధారణంగా ఉన్న వారిలో వస్తున్నాయి. ఫ్యాటీ లివర్ మామూలే అని భావించి అశ్రద్ధ చేస్తుండటంతో అదికాస్త సిర్రోసిస్‌కు దారితీస్తున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఫ్యాటీలివర్ గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3లో దుష్ఫలితాలు లేకుండా చూడవచ్చని, కానీ సిర్రోసిస్‌కు దారితీస్తే లివర్ గట్టిపడి వెనక్కి వచ్చే పరిస్థితి ఉండదని వైద్యులు అంటున్నారు. కాలేయ పనితీరులో తేడా వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఆ పరిస్థితుల్లో లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయడం ఒక్కటే మార్గమని వారు అంటున్నారు.

ముందు జాగ్రత్త మేలు..

శారీరక శ్రమలేని జీవన విధానానికి ప్రతి ఒక్కరూ అలవాటు పడ్డారు. దానికి తోడు కొవ్వు ఎక్కువగా ఉన్న జంక్ ఫుడ్స్‌ను తింటున్నారు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు విపరీతంగా పెరిగి, కాలేయంపై ప్రభావం చూపుతున్నాయి. వయస్సు 40 ఏళ్లు దాటిన వారు ఏటా లివర్ ఫంక్షన్ టెస్ట్, కొలెస్ట్రాల్ లెవల్స్, థైరాయిడ్, సుగర్ పరీక్షలతో పాటు, అల్ట్రాసౌండ్ స్కానింగ్ కూడా చేయించుకుంటే మంచిది. ఇప్పుడు లివర్ పనితీరును కచ్చితంగా నిర్ధారించేందుకు ఫైబ్రో స్కాన్ అందుబాటులోకి వచ్చింది. ఆయా పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారించుకుని ముందు జాగ్రత్తలు తీసుకుంటే మేలని వైద్యులు సూచిస్తున్నారు.

తరచూ చూస్తున్నాం..



ఒకప్పుడు ఆల్కాహాల్ ఎక్కువగా తాగే వారిలో లివర్ సిర్రోసిస్ వ్యాధి సోకేది. కానీ ఇప్పుడు కొలెస్ట్రాల్ కారణంగా మద్యం అలవాటు లేని వారిలో కూడా సిర్రోసిస్ చూస్తున్నాం. ప్రజల్లో మార్పు రావాలి. వ్యాయామం చేయడమే కాదు, శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పరీక్షించుకోవాలి. ఫాస్ట్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలి. గ్రేడ్-1 ఫ్యాటీ లివర్ వచ్చినప్పుడు అప్రమత్తమై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. మధుమేహం, హైపో థైరాయిడ్, హెపటైటిస్ సీ ఉన్న వారిలో లివర్ సిర్రోసిస్ వచ్చే అవకాశాలు ఎక్కువ.

- డాక్టర్ బీఎస్‌వీవీ రత్నగిరి, అసోసియేట్ ప్రొఫెసర్, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, జీజీహెచ్, విజయవాడ

‘సురక్ష’ను విజయవంతం చేద్దాం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు



సురక్ష కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, ఎమ్మెల్యే మల్లాది

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ‘జగనన్న సురక్ష’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటినీ సందర్శించి, ప్రజా సమస్యలు అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు నినాదంతో ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ తరహా కార్యక్రమాలు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేవన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అన్ని అర్హతలు ఉండీ లబ్ధిపొందని వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూర్చుతారన్నారు.

నేటి నుంచి గృహ సందర్శన..

ఈనెల 24వ తేదీ శనివారం నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో జిల్లాలోని 16 మండలాలు, మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం 605 సచివాలయాల్లో 10,256 మంది వలంటీర్లు వారికి కేటాయించిన ప్రతి ఇంటికీ వెళ్లి వలంటీర్ యాప్ నందు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అవగాహన, సంక్షేమ ఫలాలు అందుతున్న తీరు గురించి నిర్దేశించిన ప్రశ్నావళిని పూరించాలన్నారు.

జూలై ఒకటి నుంచి క్యాంపుల నిర్వహణ..

జూలై ఒకటో తేదీ నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో ప్రతి మండల, మున్సిపల్ పరిధిలో తహసీల్దార్ ఆధ్వర్యంలో ఒక టీం.. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో మరొక టీమ్ రోజుకు రెండు సచివాలయాలు సందర్శిస్తుందని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు అడపా శేషగిరి,టి. శ్రీకాంత్, మాదు శివరామకృష్ణ, బండి పుణ్యశీల, మనోజ్ కొఠారి, కూరపాటి గీతాంజలిదేవి, గామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి కె. అనురాధ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

చిలకలపూడి(మచిలీపట్నం): జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో రోడ్డు భద్రత కమిటీ సభ్యులతో శుక్రవారం సాయంత్రం ఆయన సమావేశం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలకు నివారణ తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రవాణా, పోలీస్, ఆర్టీసీ, జాతీయ రహదారులు, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలన్నారు. రిపోర్టుల ప్రకారం ద్విచక్ర వాహనాల్లో అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులోనూ యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారన్నారు. వీటి నివారణ కోసం రవాణా, పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై కలెక్టర్ రవాణా అధికారులను ఆరా తీయగా జిల్లాలో 695 పాఠశాల బస్సులు ఉన్నాయని వీటిలో 592 బస్సులకు ఫిట్‌నెస్ సరిగా ఉందని, మిగిలిన బస్సులు మరమ్మతులు చేసుకోవాల్సి ఉందని వివరించారు.

‘కాకినాడ’ వారి ‘ఆదిత్య డిగ్రీ కాలేజ్’ ఇప్పుడు విజయవాడలో నూతనంగా ప్రారంభమైనది.

NEET లో మంచి RANK రాలేదా...?

మీరు ఇంటర్మీడియెట్‌లో BiPC చదివి, మెడికల్ సీటు రాలేదని బాధపడుతున్నారా...

ఇంటర్‌లో MPC చేసి ఉంటే ఇంజనీరింగ్ చదివి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయ్యేవారమని అనుకొంటున్నారా...

వర్రీ కాకండి...! మీకు అండగా ఉంది... BCA (BACHELOR OF COMPUTER APPLICATIONS)

ADITYA

2022-23లో BCA విద్యార్థులకు 95% క్యాంపస్ ప్లేస్‌మెంట్స్

ఇంటర్మీడియెట్ ఏ గ్రూపువారైనా BCAలో చేరవచ్చును.

- మీరు BCA చేయడం ద్వారా మంచి Software Engineer కావచ్చు.
- Maths, Physics, Chemistry సబ్జెక్టుల ఒత్తిడి లేకుండా పూర్తిగా Computer Subjectsతో కూడిన కోర్సు.
- 21 కంప్యూటర్ సబ్జెక్ట్‌లతో BCA చేసిన విద్యార్థి, B.Tech. CSE (26 కంప్యూటర్ సబ్జెక్టులు) చేసిన విద్యార్థితో దాదాపు సమానమే.

The early bird catches the worm

అన్ని రెగ్యులర్ కోర్సులతోపాటు అదనంగా JOB ORIENTED NEW COURSES

B.Sc. + COMPUTER SCIENCE + DATA SCIENCE + ARTIFICIAL INTELLIGENCE + FORENSIC SCIENCE + ANIMATION + FISHERIES, B.COM (C.A.)

BBA + BUSINESS ANALYTICS + DIGITAL MARKETING + GENERAL

CRT క్లాసులు : మొదటి సంవత్సరం, మొదటిరోజు నుండి క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్.

కాకినాడ & సూరంపాలెంలలో హాస్టల్ వసతి కలదు.

ADITYA DEGREE COLLEGES

VIJAYAWADA

Patamatalanka, Behind 'Enadu' Office, Benz Circle

Ph: 99492 76665, 91337 16667

ELURU 79970 76664 79970 76663

KAKINADA 97043 76667 79970 86667

క్లుప్తంగా

నేడు ప్రత్యేక ప్రసంగం

మొగల్రాజపురం(విజయవాడతూర్పు):ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమీ, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న డిప్లొమో ఇన్ జర్నలిజం కోర్సులో భాగంగా శనివారం వర్చువల్ విధానంలో ప్రత్యేక ప్రసంగాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు ఆలిండియా రేడియో ప్రోగ్రామ్ హెడ్ (రిటైర్డ్) ఆకుల మల్లేశ్వరరావు హాజరై మీడియా నాడు-నేడు అంశంపై మాట్లాడతారని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీశా హాజరై పరిపాలన సంస్కరణలు-గ్రామ, వార్డు సచివాలయాల పాత్ర అనే అంశంపై మాట్లాడతారని వివరించారు. డిప్లొమో ఇన్ జర్నలిజం కోర్సు చేస్తున్న వారితో పాటుగా ఆసక్తి ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు జూమ్ మీటింగ్ ఐడీ-815 9892 6979, పాస్‌వర్డ్-12345 ద్వారా ఈ ప్రత్యేక ప్రసంగాలను ఆన్‌లైన్‌లో వినవచ్చన్నారు.

డిస్ట్రిబ్యూషన్ పేరిట చీటింగ్

చిట్టినగర్(విజయవాడపశ్చిమ):కంపెనీ డిస్ట్రిబ్యూషన్ ఇప్పిస్తానని నమ్మించి పలువురు నుంచి భారీగా వసూలు చేసి మోసానికి పాల్పడిన వ్యక్తిపై కొత్తపేట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేఎల్‌రావునగర్ 8వ లైన్‌కు చెందిన పిల్ల నాగ వెంకట కనక సింహాచలం ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తుంటాడు. సింహాచలంకు దూరపు బంధువైన కొత్తపేటకు చెందిన జగుపిల్ల రాంగోపాల్ రావిచెట్టు సెంటర్ వద్ద ఎస్ఎస్ఎస్ కమ్యూనికేషన్ పేరిట సెల్‌ఫోన్ షాపు నడుపుతుంటాడు. రాంగోపాల్ తనకు తెలిసిన కంపెనీతో వ్యాపారం చేస్తే లాభాలు బాగా వస్తాయని నమ్మించి సింహాచలం నుంచి పలు దఫాలుగా రూ. 60 లక్షలు వసూలు చేశారు. డబ్బులు ఇచ్చినా డిస్ట్రిబ్యూషన్ ఇవ్వకపోవడంతో సింహాచలం రాంగోపాల్‌ను ప్రశ్నించాడు. సుభశ్రీ జనరల్ స్టోర్స్ పేరిట షాపు ఓపెన్ చేశా, త్వరలోనే డిస్ట్రిబ్యూషన్ ఇస్తారని నమ్మించాడు. కొంత కాలంగా రాంగోపాల్ వ్యవహారం తేడాగా కనిపించడంతో అనుమానం వచ్చి ఆరా తీయగా, తనకు చెప్పినట్లే కొరగంజి మల్లేశ్వరరావు, వసంతరావు, రాంపిల్ల వెంకటేష్, పిల్లా పవన్‌కళ్యాణ్, పిల్లా వెంకట సూర్య భవానీ, పిల్లా గౌతమీ మరి కొంత మంది నుంచి ఇదే రీతిలో డబ్బులు వసూలు చేసినట్లు తేలింది. దీంతో తనతో పాటు మరి కొంత మందిని మోసం చేసిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

పరుగెడుతున్న 'ప్రాధాన్యం'

శరవేగంగా ప్రభుత్వ ప్రాధాన్య భవన నిర్మాణాలు

- ప్రజలకు సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఏర్పాటు
- జిల్లాలో మొత్తం 1,236 ప్రాధాన్య భవనాలు
- వీటికి రూ.314 కోట్లు కేటాయింపు
- సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యం



పెడన మండలం పుల్లపాడులోని వైఎస్సార్ విలేజ్ క్లినిక్

చిలకలపూడి(మచిలీపట్నం): క్షేత్రస్థాయిలో ప్రజలకు పాలన చేరువ చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేశారు. గాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యాన్ని తీసుకురావాలని సీఎం జగన్ ఆలోచన చేసి గ్రామాల్లోనే సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్, పాలసేకరణ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. కృష్ణా జిల్లాలో మొత్తం 1,236 భవనాల నిర్మాణానికి గానూ రూ. 314 కోట్లు మంజూరు చేశారు. వీటిల్లో కొన్ని ఇప్పటికే 339 పూర్తవగా, చివరి దశలో 85, మరికొన్ని వివిధ దశల్లో ఉన్నాయి.

ప్రభుత్వ సేవలు చేరువ చేసేందుకు..

ఇందులో భాగంగా 387 సచివాలయాలు, 378 రైతు భరోసా కేంద్రాలు, 268 వైఎస్సార్ హెల్త్‌క్లినిక్‌లు, 53 పాలసేకరణ, శీతలీకరణ కేంద్రాలు, 150 డిజిటల్ లైబ్రరీలు నిర్మిస్తోంది. వీటిలో 138 భవనాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి సేవలను అందిస్తున్నారు. రూ. 151 కోట్లతో 387 గ్రామసచివాలయ భవన నిర్మాణాలకు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 172 భవనాలు పూర్తి చేశారు. మిగిలిన భవనాలను కూడా త్వరలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

రైతు సేవల కోసం..

రైతులకు వ్యవసాయ సలహాలు, సూచనలు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందించేందుకు ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. జిల్లాలో 378 రైతు భరోసా కేంద్రాలను రూ. 82.40 కోట్లతో నిర్మించేందుకు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే 99 భవనాల నిర్మాణం పూర్తి చేసుకుని రైతులకు సేవలు అందిస్తున్నాయి.

మెరుగైన వైద్యం దిశగా..

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్షణమే మెరుగైన వైద్యం అందించేందుకు వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. వీటి కోసం ఆయా గ్రామాల్లో 268 భవనాలు ఏర్పాటు చేసేందుకు రూ. 46.90 కోట్లు వెచ్చించారు. ఇప్పటికే 67 భవనాల నిర్మాణాలు పూర్తవ్వటంతో వీటి ద్వారా సేవలు అందిస్తున్నారు.

పుస్తక ప్రియుల కోసం..

అలాగే 150 డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు రూ. 24 కోట్ల నిధులు మంజూరు చేశారు. వీటి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, పాఠకులకు అత్యాధునిక వసతులతో సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచేందుకే ఈ లైబ్రరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.

పాడి రైతులకు సేవలు..

పాడి రైతులకు ప్రోత్సాహకం అందించేందుకు గ్రామాల్లో పాలసేకరణ, శీతలీకరణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. నేరుగా రైతే కేంద్రంలో పాలు విక్రయించి మంచి ధర లభించేలా ఏర్పాటు చేశారు. ఇందుకోసం జిల్లాలో 53 కేంద్రాల ఏర్పాటు కోసం రూ. 9.56 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే ఇవి నిర్మాణ దశలో ఉన్నాయి.

సెప్టెంబరు నాటికి పూర్తి..



ప్రాధాన్య భవన నిర్మాణాలను సెప్టెంబరు నాటికి పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. వివిధ దశల్లో ఉన్న భవన నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. త్వరితగతిన భవన నిర్మాణాలు పూర్తయితే అన్ని రకాల సేవలు ప్రజలకు అందుతాయి. వీటి నిర్మాణంపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష కూడా నిర్వహిస్తున్నాం.

– పి. రాజాబాబు, కలెక్టర్, కృష్ణా జిల్లా

ఉత్పత్తుల పెంపుదలకు గ్రోవెరో టెక్నాలజీ దోహదం


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ శ్రీకాంత్, సీఈవో సురేష్, సేల్స్ హెడ్ భాస్కర్, ఉమాకుమార్

గుణదల(విజయవాడ తూర్పు): పంట ఉత్పత్తులను పెంచేందుకు గ్రోవెరో టెక్నాలజీ దోహదపడుతుందని గ్రోవెరో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ డైరెక్టర్ పి.జె.శ్రీకాంత్ అన్నారు. గ్రోవెరో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను రాష్ట్రంలోని ఛానెల్ భాగస్వాములతో కలిసి విజయవాడలోని నోవాటెల్ హోటల్లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు పంటలు పండించే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చడం, పంట ఉత్పాదకతను పెంచడమే లక్ష్యంగా ఈ టెక్నాలజీ పని చేస్తుందన్నారు. వ్యవసాయం, డేటా అనలిటిక్స్, టెక్నాలజీ నిపుణులతో కలిసి వినూత్నంగా పరిష్కారాలు చూపించి రైతులను బలోపేతం చేయడంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. సంస్థ సీఈవో వేముల సురేష్ మాట్లాడుతూ రైతులను శక్తిమంతం చేయడానికి ఈ టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని చెప్పారు. సాగు ఖర్చులు తగ్గించుకుని, అధిక దిగుబడులు సాధించేందుకు క్నాలజీ దోహదం చేస్తుందన్నారు. నేషనల్ సేల్స్ హెడ్ పి.భాస్కర్, బిజినెస్ హెడ్ వై.ఎస్.వి.ఉమాకుమార్, హెచ్‌ఆర్ హెడ్ తోట రవిచంద్ర పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. న్యూ రాజరాజేశ్వరిపేటకు చెందిన షేక్ మస్తాన్‌బీ ఇంటి సమీపంలో టిఫిన్ వ్యాపారం నిర్వహిస్తోంది. ఆమె చిన్న కుమారుడు ఎస్‌కే గాలిబ్ సైదా (21) తల్లితో పాటు టిఫిన్ షాపు వద్ద ఉంటున్నాడు. గాలిబ్‌సైదాకు మద్యం, సొల్యూషన్ తాగే అలవాటు ఉంది. గురువారం రాత్రి 8 గంటలకు మద్యం తాగి పై ఇంట్లోని పై రూమ్‌కు వెళ్లాడు. రాత్రి 9.30 గంటలకు తల్లి మస్తాన్ బీ భోజనానికి పిలిచేందుకు వెళ్లగా సీలింగ్ ఫ్యానుకు ఉరి వేసుకుని చనిపోయి ఉన్నాడు. దీంతో తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన విద్యార్థిని

పెనమలూరు: సైబర్ నేరగాళ్ల చేతిలో ఓ విద్యార్థిని మోసపోయింది. ఆమె వద్ద పలు దఫాలుగా రూ.4,01,750 సొమ్ము కాజేశారు. సీఐ ఎం.కిషోర్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం... పోరంకి సాలిపేటకు చెందిన ఎం.కృష్ణవల్లి ఇండోర్‌లో ఏజీబీఎస్సీ చదువుతోంది. ఆమెకు ఈ నెల 11వ తేదీన వాట్సాప్‌కు లింక్ వచ్చింది. దానిని క్లిక్ చేయగానే రూ.200 బోనస్ వచ్చింది. లింకు పంపిన వ్యక్తుల సూచనతో టెలిగ్రామ్‌లోని గ్రూప్‌లో చేరింది. ఆమె పలు టాస్కులు చేయాలని సూచించంతో ఆమె ఎకౌంట్‌లో రూ.850 సొమ్ము వేశారు. ఆ తరువాత ఎక్కువ ఆదాయం ఆర్జించవచ్చని నమ్మించటంతో సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి పలు దఫాలుగా రూ. 4,01,750 సొమ్ము వారు చెప్పిన ఎకౌంట్‌లో వేసింది. ఇంకా సొమ్ము వేయాలని డిమాండ్ చేయటంతో తాను మోసపోయానని తెలుసుకుని వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

హత్య కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

కంచికచర్ల: భోజనంలో విషం కలిపి మహిళను హతమార్చిన ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి నందిగామ కోర్టులో హాజరుపర్చినట్లు రూరల్ సర్కిల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన కేసు వివరాలు వెల్లడించారు. మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో కన్నేటి జ్యోతికి ఆమె భర్త హనుమంతరావు, అత్త చిట్టెమ్మ, మరిది కోటేశ్వరరావులు కలసి భోజనంలో విషం కలిపారు. భోజనం తిన్న తర్వాత ఆమె అనారోగ్యానికి గురై విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో 15 రోజుల పాటు చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతి చెందే ముందు విజయవాడలో న్యాయమూర్తి ఎదుట మరణ వాంగ్మూలం ఇచ్చింది. ఆమె మరణ వాంగ్మూలం మేరకు భర్త, అత్త, మరిదిపై పోలీసులు హత్యానేరం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామన్నారు. ముగ్గురు నిందితులను న్యాయమూర్తి ముందు హాజరపర్చగా 15 రోజులపాటు రిమాండ్ విధించారని సీఐ తెలిపారు.

ఎమ్మెల్యే పార్థసారథిపై అసత్య ఆరోపణలు తగదు

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్


కానూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పెనమలూరు: సీనియర్ నేత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి పై గత కొద్ది రోజులుగా కొన్ని పత్రికలు, మీడియా సంస్థలు ఓ పథకం ప్రకారం దుష్ప్రచారం చేస్తున్నాయని, దీనిని వైఎస్సార్ సీపీ తీవ్రంగా ఖండిస్తుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. ఆయన కానూరులోని పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే పార్థసారథి పై వచ్చిన అసత్య వార్తలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మాట్లాడుతూ కానూరులో ఒక ప్రైవేటు భూమి పై కుటుంబ సభ్యుల్లో 1997 సంవత్సరం నుంచి వివాదం ఉందన్నారు. ఇది కోర్టు పరిధిలో విచారణ జరుగుతుందని తెలిపారు. ఈ వివాదం రాజకీయాలకు సంబంధం లేదన్నారు. అయితే వాస్తవాలను కప్పిపుచ్చి కొన్ని మీడియా సంస్థలు పార్థసారథి ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా బురద జల్లుతున్నాయని తెలిపారు. పార్థసారథి ఆరోగ్యం పై వైద్యులు ఇచ్చిన సూచనల మేరకు ఆయన హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారని చెప్పారు. ఇటు వంటి పరిస్థితిలో ఆయన పై అసత్య ఆరోపణలు చేయటం తగదన్నారు. మీడియాలో వచ్చిన వార్తలపై ఎమ్మెల్యే పార్థసారథి సీఎంకు లేఖ రాయనున్నారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధ్యులైన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరనున్నారని తెలిపారు. పెనమలూరు నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే పార్థసారథి జగనన్న ఆశయాల మేరకు అభివృద్ధి, సంక్షేమంలో రాజీలేకుండా పని చేస్తున్నారని తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉండి పని చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి పై మీడియా సంస్థలు ఆరోపణలు చేసే ముందు వాస్తవాలు పరిశీలించాలని పేర్కొన్నారు. సమావేశంలో పెనమలూరు సర్పంచ్ లింగాల భాస్కరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి వల్లే నరసింహారావు, జిల్లా కార్యదర్శి జాండ్‌బాషా, వేమూరి బాలకృష్ణ పాల్గొన్నారు.

పుట్టగుంట దాతృత్వం అభినందనీయం

ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్


సీఐ నవీన్ నరసింహమూర్తికి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే వంశీమోహన్, సతీష్‌కుమార్

హనుమాన్‌జంక్షన్ రూరల్: సమాజ శ్రేయస్సుకై ఇతోధికంగా విరాళాలు అందిస్తున్న పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ దాతృత్వం అభినందనీయమని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. హనుమాన్‌జంక్షన్‌లో నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ సర్కిల్ కార్యాలయం భవన నిర్మాణానికి పుట్టగుంట సతీష్‌కుమార్ రూ.5 లక్షల విరాళాన్ని అందించారు. ఈ మొత్తాన్ని ఆయన నివాసంలో ఎమ్మెల్యే వంశీమోహన్ చేతుల మీదగా సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తికి శుక్రవారం అందించారు. గతంలోనూ హనుమాన్‌జంక్షన్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ కంట్రోల్‌రూం నిర్మాణంలోనూ పుట్టగుంట తన వంతు ఆర్థిక సాయాన్ని అందించారని చెప్పారు. తోటివారికి నిస్వార్థంగా సేవలు అందిస్తున్న పుట్టగుంట సతీష్‌కుమార్ ఆదర్శనీయుడని తెలిపారు. అంతకుముందు ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందుకు ఎమ్మెల్యే వంశీమోహన్ హాజరయ్యారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఆవిర్నేని శేషగిరిరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ యర్రంశెట్టి రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్‌మూర్తి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సుంకర సుభాష్‌చంద్రబోస్, హనుమాన్‌జంక్షన్ ఎస్ఐ ఏడీఎల్ జనార్ధన్ పాల్గొన్నారు.

దుర్గమ్మకు సారె సమర్పించిన భక్త బృందాలు



దుర్గమ్మకు సారె సమర్పించేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేసిన భక్త బృందాలు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై జరుగుతున్న ఆషాఢ మాసోత్సవాల్లో శుక్రవారం పలు భక్త బృందాలు అమ్మవారికి సారెను సమర్పించాయి. కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. మచిలీపట్నంకు చెందిన శ్రీ భ్రమరాంభిక సేవా సంఘానికి చెందిన వంద మంది మహిళలు, గుంటూరు తాడేపల్లి మండలం ఉండవల్లి సెంటర్‌కు లలితా భక్త మండలి, కొత్తపేటకు చెందిన పి.ఆనంద్ బృందంకు చెందిన 5 వందల మంది అమ్మవారికి సారె సమర్పించేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తికి సారెను సమర్పించగా, ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందచేశారు.

కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి...

ఆషాఢ మాసోత్సవాలు, శుక్రవారం పంచమి నేపథ్యంలో అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి నిర్వహించిన పలు ఆర్జిత సేవల్లో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. ఖడ్గమాలార్చన, శ్రీ చక్రనవార్చన, లక్ష కుంకుమార్చన, శాంతి కల్యాణం, చండీ హోమాల్లో ఉభయదాతలు తమ నామగోత్రాలతో పూజలు జరిపించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులతో క్యూలైన్లు కిటకిటలాడాయి. మధ్యాహ్నం మహా నివేదన అనంతరం భక్తుల రద్దీ మరింత పెరిగింది. సాయంత్రం పంచహారతుల సేవ, పల్లకీ సేవ, దర్బారు సేవలు నిర్వహించగా, పలువురు భక్తులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో ఆటోడ్రైవర్ మృతి


మృతదేహం

కృష్ణలంక(విజయవాడతూర్పు): అనుమానాస్పదస్థితిలో ఆటోడ్రైవర్ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఆర్టీసీ సిటీ టెర్మినల్‌లో ఉన్న ఆటోలను ఆర్టీసీ కానిస్టేబుల్ బయటకు పంపిస్తున్నాడు. ఈ క్రమంలో అక్కడే పార్కింగ్ చేసి ఉన్న ఓ ఆటోలో వెనుక సీటులో ఒక వ్యక్తి పడుకొని ఉన్నాడు. ఎంత పిలిచినా పలకడంలేదు. దగ్గరకు వెళ్లి చూడగా నోరు, కళ్లు, ముక్కుల్లో నుంచి రక్తం కారుతుంది. అనుమానం వచ్చి 108కు సమాచారం అందించాడు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతి చెందిన వ్యక్తి తేలప్రోలు గ్రామానికి చెందిన క్లోం నాగిరెడ్డి (32) గా పోలీసులు గుర్తించారు. ఆటోడ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈయను ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో కొంతకాలంగా ఆయన తన తల్లిదండ్రులతో ఉంటున్నాడు. గ్యాస్‌ట్రబుల్, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస ట్యుటోరియల్స్ ఎడ్యుకేషన్. 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940

DISTANCE EDUCATION

■ ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.A., M.Com, M.Sc., MBA, MCA అడ్మిషన్లు జరుగుచున్నవి. భవ్య అకాడమి (Since 2001) ఆదర్శ్ స్టడీ సెంటర్ ✆ 80747 27692

TRAINING

■ TRI Color Man Power Solutions. Training & Placement. Offline-On line Sal:- 3-9 Lakhs. 2 Months Duration, Sale's force, Data Science, Az URE Power BI, Digital Mktg. 7013447739, 6281659660

REAL ESTATE

FLAT FOR SALE

■ విజయవాడ, ప్రజాశక్తినగర్, Nice బార్ వెనుక, మహీధర ఎన్‌క్లేవ్ నందు SF-2, 2 B/R Flat, 750 Sft వెహికిల్ పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94407 77892, 89194 51718.

■ పద్మజ రెసిడెన్సీ బుధవరం రోడ్డు, వాసవి కళ్యాణ మండపం ఎదురుగా. గన్నవరం 2 BHK (1150 Sft.) ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి అమ్మకానికి కలవు. ✆ 98666 27277

■ గుడివాడ పట్టణము, బైపాస్ రోడ్డులో, స్కంద అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెం. 101, 504 బ్యాంకు వారి ద్వారా అమ్మకమునకు కలదు. ఫోన్. 99598 31538, 92901 66166

PLOT FOR SALE

■ కొండపావులూరు 200 SFT వెస్ట్ బైపాస్ అనుకొని తక్షణ ఇంటి నిర్మాణం, సెంటు 5.10 లక్షలు, బందరు రోడ్డు, ఆకునూరు ఇక్కను అనుకొని సెంటు 2.75లక్షలు. ✆ 9247627344.

RENT / LEASE

■ Godown for Rent / Lease 21000 / Sft. Beside NH-16, Hanuman Junction. Conatct: Adapa Anji Babu. ✆ 96524 23822, 93999 99914, 98522 22215

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

SERVICES

BUSINESS OFFER

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 9034424384

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్, సంప్ర ✆ 96590 57777

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81818 97978

MINI GEEZER

■ శ్రీ గాయత్రి మినీ గీజర్స్ (5 sec.లో వేడి నీళ్ళు) సేల్స్ చేయుటకు డీలర్స్ కావలెను. తక్కువ పెట్టుబడి, ఎక్కువ లాభం. సంప్ర. సెల్ : 98663 32323, 95506 92836.

WANTED

■ ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు విద్యారంగంలో అనుభవం గల క్లాస్ ఇన్ ఛార్జెస్ (M), హాస్టల్ వార్డెన్స్ (M) కావలెను. MG Road, VJA ✆ 99499 30394

■ బందరు రోడ్డులో నైట్ సెక్యూరిటీ గార్డులుగా పనిచేయుటకు సెక్యూరిటీ కావలెను. డ్యూటీ: 12 గంటలు, జీతం: 12,000/-. ✆ 95023 85279

■ 5 రూట్, ఆటోనగర్-రామవరప్పాడు ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ :12,000/- to 14,000/- Night Duty available, Q: 10th (P/F), Age: 50 Below ✆ 97034 65118

■ సెక్యూరిటీ గార్డ్స్ & ఆయాలు : రామవరప్పాడు, బందర్ రోడ్డులో పనిచేయుటకు కావలెను. సెక్యూరిటీ గార్డ్స్ & ఆయాలు కావలెను.✆93982 32899, 79817 83436

■ Wanted Lady Teachers for 1 to 5th All Subjects, 6 to 10th Maths, Social, N.S. Teachers. ఆయాలు కావలెను. Ideal (EM) High School, Ratnamamba Street, Mogalarajpuram, VJA-10 ✆ 95023 59059

■ విజయవాడ, గొల్లపూడిలో గల కాలేజికి చదువు, అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. మంచి జీతం + PF, ESIలు కల్పు. సంప్ర॥ ✆ 78938 84421, 94412 39336

■ కెనడా జాబ్ వీసా గైడెన్స్, స్టూడెంట్ వీసా గైడెన్స్ Please Contact: 111visaservices. ✆ 62816 68254

■ స్వీపర్లు (ఆయాలు) కావలెను. జీతం: 12,000/-, ఆసక్తి గలవారు నేరుగా సంప్ర॥ మాంటిస్సోరి కాలేజ్, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ ఎదురు, బంద రోడ్డు, విజయవాడ.

■ అనుభవం గల కారుడ్రైవర్ నెలవారీ జీతానికి కావలెను. విజయవాడ. సంప్ర. ✆ 70135 11502

■ సింగపూర్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 8 (గం) 11, 12 (గం) 13 వేల అర్హత: 10th ఆపైన లేడీ రిసెప్షనిస్ట్ సూపర్‌వైజర్ కావలెను. మంచి జీతం ✆ 9440229592, 9246400592

■ భవానీపురం, పున్నమి ఘాట్ దగ్గరలో దోశపిండి తయారుచేయు కంపెనీ నందు పని చేయుటకు లేడీస్ మరియు జంట్స్ కావలెను. సంప్ర: Ph: 89194 97160

■ Wanted High School English, Primary English, Maths, Social & Lady Computer Teacher. N.B.L. Jain E.M. High School, Preferred Vijayawada Local candidates. ✆ 0866-2971116, 79890 05626

■ సెక్యూరిటీ గార్డ్స్ 45 సం॥ లోపు (మగ) 8 గం. డ్యూటీ 10,000/- 12 గం॥కు 15,000/- & 12 గం॥కు 12,000/- 55 సం॥ వరకు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. ✆ 82970 79198

■ Wanted sales counter incharge cum Assistants, Telecallers (F) with min. experience Qly: Any Degree for a reputed computer, printers & accessories showroom. ✆ 90320 41574

■ గుడివాడ మరియు మచిలీపట్నంలలో 12 గం. డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్ర: ✆ 9866793288.

■ Wanted Marketing Vice Principals, Marketing Executives. Qualification: Any Degree. Salary: 12,000/- to 20,000/- Experienced persons preferable, Age: 25 to 45. Job Location: Vijayawada. Master Minds College. Contact: 89784 80388, 89781 80832

■ మా సంస్థను మీ జిల్లాలో అభివృద్ధి చేయుటకు మార్కెటింగ్ ఫీల్డ్‌లో అనుభవమున్న వారు కావలెను. Mega Group Manpower & Security. Cell : 70326 10569, 70931 25169

■ ప్రైవేటు బ్యాంకు (Out Sourcing Job) అకౌంటెంట్, క్లర్క్, క్యాషియర్, కంప్యూటర్, సేల్స్‌మేనేజర్, పీల్డ్, రికవరీ టెలికాలర్స్, సెక్యూరిటీ గార్డ్స్. ✆ 96424 85033, 88855 77591

■ విజయవాడలో SBS మాడ్యులర్ కిచెన్, కబోర్డ్స్ నందు వర్క్ చేయుటకు 2 వీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 9949445899, 7396223698

■ ఇంటిపని, వంటపని చేయుటకు ఏ బాదరబందీ లేని ఆడమనిషి బెంగళూరు లో పనికై కావలెను Age: 35-40 సం॥లు సంప్రదించండి. ఫోన్ : 9731274722

■ Wanted Submersible Motor Rewinders Hands on Five Years Exp. in Rewinding 50 HP to 200 HP Electrical Submersibel Motors, Good Salary. Ph: 9121735083, Email:mdnationalmining@gmail.com

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి+భోజనం, జీ: 18K హైదరాబాద్ : 9640258899. విజయవాడ: 9640648899

■ తాడేపల్లి బైపాస్‌లోగల ప్రముఖ S.S రెస్టారెంట్ లో పని చేయుటకు సర్వింగ్ స్టాఫ్ (Male/Female) వెంటనే కావలెను. మంచి జీతం: 8247406087/7489748748

■ RBL Credit Cards Agency నందు పనిచేయుటకు Recovery Executives కావలెను.జీతం+అలవెన్సు:16వేలు.వివరాలకు సంప్ర: 79816 57599, 89190 11907

■ Nouveau Medicament, Pharma Company needs Area Sales Managers. Medical Represntatives with 3-4 years experience and holding a good performence record are eligible. Age between 25-35 years. Compensation negotiable. 98490 91550, 92464 21550.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ దినపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ ప్రకటన రేటెంత! స్పందన కొండంత!

సాక్షి దినపత్రికలో ప్రకటనల కై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ వెస్ట్ భవానీపురం విజయవాడ టౌన్ 7995092112 | విజయవాడ సెంట్రల్ గాంధీనగర్, ఎస్.ఎన్. పురం, బిసెంట్‌రోడ్, సూర్యారావుపేట 9010131135 | విజయవాడ ఈస్ట్ కృష్ణలంక, మొగల్రాజపురం 9505507329 | ఉయ్యూరు, కంకిపాడు 9010577706 గన్నవరం 9010210382

ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా వాక్యం లైన్లు రూ.600/- ప్రతి అదనపు లైను రూ.150/- + 5% GST

కెనరా బ్యాంక్ Canara Bank (సిండికేట్ బ్యాంక్)

ఎ.ఆర్.ఎం బ్రాంచ్, గవర్నర్‌పేట, విజయవాడ, కృష్ణా జిల్లా. ఫోన్: 8331011695, బ్రాంచ్ ఇ-మెయిల్ ఐడి: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible]

ఇ-వేలం తేదీ & సమయం: 10.07.2023, ఉ. 10.30 గం.లకు | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేదీ: 07.07.2023

	ఋణగ్రహీత / హామీదారుల & బ్రాంచ్ వివరములు	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	[illegible]	రూ. 202.71 లక్షలు	[illegible]	రూ. 37.00 లక్షలు	రూ. 2.70 లక్షలు
2	[illegible]	రూ. 197.81 లక్షలు	[illegible]	రూ. 37.00 లక్షలు	రూ. 2.70 లక్షలు
3	SMC [illegible]	రూ. 384.50 లక్షలు	[illegible]	రూ. 85.00 లక్షలు	రూ. 8.50 లక్షలు

[illegible] www.canarabank.com [illegible] 8331011695

[illegible] నెం. 209272434, [illegible] CNRB0006682 [illegible] 07.07.2023 [illegible] 4.30 [illegible]

తేది: 19.06.2023, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): రింగ్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ సిద్ధార్థనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ గుణదల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.హరిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్ధార్థనగర్‌లోని 1 నుంచి ఆరో అంతర్గత రహదారి వరకు, నవోదయ కాలనీ, మోడరన్ సూపర్ మార్కెట్ ఏరియా, ఎస్‌బీహెచ్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఎస్ఆర్ఆర్ కళాశాలకు ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేత



మధురానగర్(విజయవాడసెంట్రల్): ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శుక్రవారం మాచవరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రూ. 30 వేల విలువైన ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మికి అందజేశారు. ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కళాశాలకు 15 సీలింగ్ ఫ్యాన్లు, 20 ట్యూబ్‌లైట్లు అందజేయడం అభినందనీయమన్నారు. వాకర్స్ అసోసియేషన్ నాయకులు సుబ్బారావు, నాగరాజు, పీఆర్‌కే రెడ్డి మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థులుగా కాలేజీ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

వారాహిదేవికి ప్రత్యేక పూజలు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): పాల ప్రాజెక్టు సమీపంలోని లలితాంబికా పీఠంలో వారాహిదేవి నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజు శుక్రవారం బృహత్ వారాహిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి విశేష కుంకుమార్చన చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని యాగశాలలో హోమం జరిగింది. అమ్మవారికి పీఠాధీశ్వరి శివలీల మాతాశ్రీ పూజలు నిర్వహించగా, పలువురు ఉభయదాతలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించుకున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



కృష్ణలంక(విజయవాడతూర్పు): మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పొట్టి శ్రీరాములు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రూపకుమారి అన్నారు. కృష్ణలంకలోని శ్రీ పొట్టి శ్రీరాములు నగరపాలక సంస్థ పాఠశాలలో, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యాన శుక్రవారం అంతర్జాతీయ మత్తు పదార్థాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు డ్రాయింగ్, ఎస్సే రైటింగ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల మైదానంలో అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో చైల్డ్ సేఫ్టీ నెట్ కో ఆర్డినేటర్ సీహెచ్ సుకన్య, ప్రోగ్రాం మేనేజర్ రాఘవకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మహా మండపం వద్ద స్థల పరిశీలన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి మహామండపం వద్ద మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన స్థల పరిశీలన చేశారు. శుక్రవారం ఆలయ పాలక మండలి సభ్యులు బుద్దా రాంబాబు, ఇంజినీరింగ్ అధికారులు డీఈ రవీంద్ర, ఏఈ రాజులు మహామండపం పరిసరాలను పరిశీలించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా మరుగుదొడ్లు నిర్మించాలని రాంబాబు ఆలయ అధికారులకు సూచించారు. మహామండపం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వర్షాకాలం నేపథ్యంలో వాన నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థల పరిశీలన పూర్తయిన తర్వాత మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలన్నారు.

సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

- ప్రజలకు చేరువలో 11 రకాల సర్వీసులు
- నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభించాలి
- మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

భవానీపురం(విజయవాడపశ్చిమ): ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమమని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలి పోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం 'జగనన్న సురక్ష' అని పేర్కొన్నారు. సర్కిల్–2 పరిధిలో 26వ డివిజన్ మారుతీనగర్ మసీదు వీధిలోని 28, 29, 30, 31 వార్డ్ సచివాలయాల్లో శుక్రవారం 'జగనన్న సురక్ష' కార్యక్రమానికి సంబంధించి సచివాలయ సిబ్బంది, వలంటీర్ల శిక్షణలో ఆయన పాల్గొన్నారు. శనివారం నుంచి వలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. నాలుగు వారాల పాటు నిర్వహించనున్న క్యాంప్‌లో ఎలాంటి ఫీజు లేకుండా అర్హులకు సర్టిఫికెట్లు అందజేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. శిక్షణ కార్యక్రమంలో కమిషనర్ ఏమన్నారంటే...



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

- 'జగనన్న సురక్ష' కార్యక్రమం జూలై 1వ తేదీ నుంచి జరగనుంది
- నేటి నుంచి వలంటీర్లు 'జగనన్న సురక్ష' యాప్‌లో ఇంటింటి సర్వే ప్రారంభించాలి
- ప్రతి వలంటీర్ తప్పకుండా ప్రతి ఇంటి వద్ద కనీసం 10 నిముషాలు గడిపి గుణాత్మక సర్వే చేయాలి
- యాప్‌లో ఇచ్చిన ప్రశ్నపత్రాన్ని వలంటీర్ చదివి ప్రోగ్రామ్ రోజున జారీ చేయాల్సిన సర్టిఫికెట్లపై అవగాహన కల్పించాలి.
- ఎవరికైనా ఏదైనా సర్టిఫికెట్ అవసరమైతే సమర్పించాల్సిన సహాయక పత్రాల గురించి తెలియజేయాలి
- ప్రోగ్రామ్ రోజున వలంటీర్ తప్పనిసరిగా పౌరులతోపాటు వెళ్లి అవసరమైన సర్టిఫికెట్ పొందడంలో సాయం చేయాలి.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అవినాష్, పక్కన సయ్యద్ సలీం, ప్రవల్లిక తదితరులు

ప్రజలకు అత్యంత చేరువలో 11 రకాల సేవలు

'జగనన్న సురక్ష'లో భాగంగా 11 రకాల సర్వీసులను ప్రభుత్వం ప్రజలకు అత్యంత చేరువలోకి తీసుకువచ్చింది. కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్‌కు ఫోన్ అనుసంధానం, పంట సాగు, పంట సాగు హక్కు కార్డ్(సీసీఆర్‌సీ), రైస్ కార్డ్ షిఫ్టింగ్ ఈ క్యాంప్‌లలో ఉచితంగా అందజేస్తారన్నారు. వినతుల స్వీకరణ, రిజిస్ట్రేషన్లు, వెరిఫికేషన్, సర్వీస్ రిక్వెస్ట్‌లకు వేర్వేరు డెస్క్‌లను ఏర్పాటు చేస్తామని కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలియ చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ జీ సృజన, ప్రత్యేక అధికారి (ఎస్ఎమ్ఓ) డాక్టర్ బాబు శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హుల సంక్షేమమే సురక్ష లక్ష్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు): అర్హులకు సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా 'జగనన్న సురక్ష' జరుగుతుందని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగనన్న సురక్షలో 11 అంశాలపై సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు.. పాలన ఎలా ఉండాలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చూసి నేర్చుకోవాలన్నారు. రాష్ట్రంలో పవన్ కల్యాణ్ చేస్తోంది వారాహి యాత్ర కాదని, నారాహి యాత్ర అని ఎద్దేవా చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సమస్యలను పట్టించుకునే వారు లేరని, జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కారమవుతున్నాయని అవినాష్ పేర్కొన్నారు. టీడీపీ 'తూర్పు' ఎమ్మెల్యే షో రాజకీయాలకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ప్రజలు వారికి గుణపాఠం చెబుతారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా మళ్లీ వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అలీం, కార్పొరేటర్ భీమిశెట్టి ప్రవల్లిక, వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొరివి చైతన్య పాల్గొన్నారు.

మునిసిపల్ వర్కర్స్ సమావేశం

కృష్ణలంక(విజయవాడతూర్పు): దశాబ్దాల నుంచి మునిసిపాలిటీల్లో చేస్తున్న దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజినీరింగ్, ఎన్ఎంఆర్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో ఫెడరేషన్ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులు ఎవ్వరూ చేయలేని విధులు నిర్వహిస్తున్నారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కితాబు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.నాగభూషణం, ఉపాధ్యక్షులు నాయుడు, సూకరాజు, కార్యదర్శులు ముత్యాలరాజు, రాజు పాల్గొన్నారు.

కేబీఎన్ విద్యార్థినికి అభినందన

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కేబీఎన్ కళాశాల విద్యార్థిని జ్యోతిమల్లిక ఏపీ ఉన్నత విద్యామండలి ప్రకటించిన ఎక్సలెన్స్ అవార్డును గెలుచుకొని రూ. లక్ష నగదు బహుమతిని కైవసం చేసుకుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. కమ్యూనిటీ సర్వీస్ విభాగంలో మొదటి బహుమతిని అందుకున్నామని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతిని తమ విద్యార్థి అందుకుందని వివరించారు. కళాశాల కమిటీ కార్యాలయంలో జ్యోతిమల్లికను కళాశాల కమిటీ సభ్యులు అభినందించారు.

వైఎస్సార్ సీపీతో కొండప్రాంత అభివృద్ధి

దేవినేని అవినాష్



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న దేవినేని అవినాష్, మేయర్ భాగ్యలక్ష్మి

గుణదల(విజయవాడతూర్పు): వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే 'తూర్పు' పరిధిలోని కొండప్రాంత అభివృద్ధి జరిగిందని, అక్కడ మెట్ల మార్గాలు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా ఏర్పాటు చేశామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ అన్నారు. మూడో డివిజన్‌లో వైఎస్సార్ కాలనీ, కనకదుర్గ నగర్, రామచంద్రనగర్ ప్రాంతాల్లో రూ. 87 లక్షల వ్యయ అంచనాతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఆ ప్రాంతంలో పార్కును ప్రారంభించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మితో కలిసి అవినాష్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ టీడీపీ ఐదేళ్ల పాలనలో మేయర్, ఎంపీ, ఎమ్మెల్యేలు ఆ పార్టీ వాళ్లే ఉన్నా నగరాభివృద్ధికి చేసిందేమి లేదని విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే వందల కోట్ల రూపాయలు వెచ్చించి రిటైనింగ్ వాల్, ఫ్లై ఓవర్లు, రోడ్లు, పార్కులు అభివృద్ధి చేశారని తెలిపారు. చేశాం కాబట్టే దమ్ము, ధైర్యంగా జనాల్లోకి వచ్చి చేసింది చెబుతున్నామని, మరి మీరు ఏమి చేశారో చెప్పగలరా అని టీడీపీ నాయకులను ప్రశ్నించారు. స్థానిక టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రచారయావతో ఫొటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ఆయన నివసించే డివిజన్‌లో కూడా ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తూర్పులో పార్కు ప్రారంభించడం, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పక్కనున్న ఖాళీ స్థలంలో వాటర్ ట్యాంక్ నిర్మించి కాలనీ వాసుల మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో వీలైనంత త్వరగా పనులు మొదలుపెట్టి నిర్మాణం పూర్తి చేస్తామని మేయర్ హామీ ఇచ్చారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా అవినాష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన పూర్తవుతున్నాయని తెలిపారు. మేము శంకుస్థాపనలు చేస్తుంటే ఆ చుట్టుపక్కల కాలనీ పెద్దలు వచ్చి ఎప్పుడో 15ఏళ్ల క్రితం రోడ్లు వేశారని మళ్లీ ఇప్పుడు వేస్తున్నారు అని తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీన్ని బట్టే టీడీపీ హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని అర్థమవుతోందని చెప్పారు. అప్పుడు టీడీపీ ప్రభుత్వంలో చేపట్టిన పనులు, ఇప్పుడు వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనుల వివరాలు కావాలంటే కార్పొరేషన్ ద్వారా అందిస్తామన్నారు. అవినాష్‌కు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వీఎంసీలో వైఎస్సార్ సీపీ ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యనారాయణ, డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, కో ఆప్షన్ సభ్యులు ముసునూరు సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు భీమిశెట్టి నాని, డేవిడ్ రాజు, కోటేశ్వరరావు, సీతారామయ్య, నాంచారయ్య, తదితరులు పాల్గొన్నారు.

పూడికతీత పనులు ముగించాలి



మట్టిని తొలగించడాన్ని పరిశీలిస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

భవానీపురం(విజయవాడపశ్చిమ): వర్షాలు పూర్తిస్థాయిలో పడటానికి ముందే పూడికతీత పనులు ముగించాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్ ఆదేశించారు. తన నగర పర్యటనలో భాగంగా శుక్రవారం ఇంజినీరింగ్, ప్రజారోగ్య శాఖ అధికారులతో కలిసి బెంజిసర్కిల్ సమీపంలోని రిలయన్స్ ట్రెండ్జ్ ముందు జరుగుతున్న పూడికతీత పనులను పరిశీలించారు. రోడ్డు అంచున ఉన్న మట్టి వర్షం నీటి ద్వారా డ్రెయిన్లలోకి వెళ్లి అవి బ్లాక్ అవుతున్న నేపథ్యంలో తీసుకోవల్సిన చర్యలపై ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. వానాకాలం దృష్ట్యా మురుగునీరు సక్రమంగా పారడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడుతూ నగరంలో ఇప్పటి వరకు జరిగిన పూడికతీత పనుల శాతం, పెండింగ్‌లో ఉన్న ప్రాంతాల్లో తీసుకోవల్సిన చర్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నిర్లక్ష్యంగా ఉంటే సంబంధిత అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కాలువల్లో తీసిన పూడికను ఎప్పటికప్పుడు తరలించాలన్నారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పిజరత్నావళి, ఏడీహెచ్ శ్రీనివాసు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి.చంద్రశేఖర్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కరీముల్లా, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఇక్బాల్ హుస్సేన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

● నల్ల మబ్బు కమ్ముకొనగా.. చినుకు కుమ్మరించగా..





ఆకాశంలో మబ్బుల ముసుగు..పర్యావరణం.. చల్లని వాతావరణం.. మొన్నటి వరకు ఎండలతో అవస్థలు పడిన ప్రజానీకానికి వాన జల్లులు కురిసిన వేళ ఆహ్లాదకరంగా మారిన దృశ్యం శుక్రవారం రాత్రి నగరంలోని వన్‌టౌన్‌లో సాక్షాత్కరించింది.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

పారిశుద్ధ్య సేవల్లో లోపాలుంటే చర్యలు

వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలిస్తున్న కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

భవానీపురం(విజయవాడపశ్చిమ): పారిశుద్ధ్య సేవల్లో లోపాలుంటే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం సర్కిల్–3 పరిధిలోని 14వ డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో చెత్త తొలగింపులో సిబ్బంది అలసత్వాన్ని గుర్తించారు. మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ఎన్నో పాలనా సంస్కరణలు అమలు చేస్తున్నా కొంతమంది దిగువ స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. అంబేడ్కర్‌నగర్ సచివాలయ పరిధిలో జరుగుతున్న శానిటేషన్ పనులపై అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రోజూ మున్సిపల్ శానిటేషన్ వర్కర్లు ఇంటింటికీ వచ్చి చెత్తను సేకరిస్తున్నారా లేదా అని స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించటంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటరీ సెక్రటరీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. కాలువల్లో పూడిక తీయాలని శానిటరీ మేస్త్రీకి ఆదేశాలిచ్చారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరుగా ఇవ్వాలని స్పష్టం చేశారు. సచివాలయ పరిధిలో ఉన్న ప్రతి ఒక్క ఇంటి నుంచి వచ్చే చెత్తను తప్పనిసరిగా వారి వద్దకు వస్తున్న క్లాప్ ఆటోకి అందించాలని చెప్పారు. రోడ్లు, కాలువలను శుభ్రం చేయాలన్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ ప్రజల్లో శానిటేషన్ గురించి అవగాహన కల్పించటం ద్వారా ఈ క్లాప్ యూజర్ చార్జీల వసూళ్లలో పురోగతిని సాధించవచ్చని తెలిపారు.

50 శాతం రాయితీపై వైద్య సేవలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): తమ ఆస్పత్రి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఓపీడీ సేవలతో పాటు, అన్ని రకాల డయాగ్నోస్టిక్ పరీక్షలపై 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు ఆపిల్ హాస్పటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, యూరాలజిస్ట్ డాక్టర్ డి.కిరణ్‌కుమార్ చెప్పారు. శస్త్ర చికిత్సలపై కూడా ప్రత్యేక తగ్గింపు ఉంటుందన్నారు. సూర్యారావుపేట గోవిందరాజుల నాయుడు వీధిలోని ఆస్పత్రి ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూరాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, చర్మ వ్యాధులు, జనరల్ ఫిజీషియన్ విభాగాల్లో ఏడాది పాటు సేవలు అందించి, 7500 మంది రోగులను పరీక్షించి, 750 శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 24 నుంచి 30వ తేదీ వరకూ అమలయ్యే రాయితీ వైద్య సేవలు పొందాలనుకునే వారు 9032606099లో సంప్రదించి అపాయింట్‌మెంట్ పొందవచ్చునని సూచించారు. సమావేశంలో ఆస్పత్రి మరో ఎండీ, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కేవీ గురువర్ధన్‌కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఐహెచ్ఎస్ కాత్యాయని, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

క్రీడల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవాలి



ఒలింపింక్ డే సందర్భంగా అవగాహన ర్యాలీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): క్రీడల్లో ప్రావీణ్యం పెంపొందించుకోవాలని ఎస్ఆర్ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి చెప్పారు. మాచవరం ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వ్యాయామ విద్య విభాగం ఆధ్వర్యాన శుక్రవారం అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఆరోగ్యం ఏర్పడుతుందని వివరించారు. చీఫ్ కోచ్ ఎస్ఏ అజీజ్, ఫుట్‌బాల్ కోచ్ ఎండీ సిరాజుద్దీన్ , కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ వి. శ్రీనివాసరావు, డాక్టర్ రాజ్యలక్ష్మి క్రీడల ప్రాముఖ్యాన్ని వివరించారు. అనంతరం కార్ల్‌మార్క్స్ రోడ్డులో అవగాహన ర్యాలీ జరిగింది. కార్యక్రమాలను వ్యాయామ విద్యా విభాగ అధిపతి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ యుగంధర్ పర్యవేక్షించారు.

శిశువుకు రక్తదానం

అవగాహన ర్యాలీ సమయంలో తలసీమియా వ్యాధితో బాధపడుతున్న నాలుగేళ్ల చిన్నారికి రక్తం కావాలని వచ్చి అడిగారు. దీంతో కళాశాల విద్యార్థి నయాబ్ రసూల్ రక్తదానం చేశారు. దీంతో కళాశాల సిబ్బంది అతన్ని సత్కరించారు. ఏజీ కార్యాలయంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ యుగంధర్‌తో పాటు ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహించిన విద్యార్థులు పి. మౌనిక, శ్రుతిని సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

'పది' సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

- ఎన్టీఆర్ జిల్లాలో 57 శాతం ఉత్తీర్ణత
- కృష్ణా జిల్లాలో 40.56 శాతం పాస్

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఎన్టీఆర్ జిల్లా విద్యార్థులు 57 శాతం ఉత్తీర్ణతను సాధించగా, కృష్ణాజిల్లాలో 40.56 శాతం ఉత్తీర్ణులయ్యారు. మార్చి మాసంలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు విద్యాశాఖ ఈ నెల రెండో తేదీ నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను చేపట్టింది. ఈ నెల పదో తేదీ వరకూ పరీక్షలు కొనసాగాయి. అనంతరం 13, 14 తేదీల్లో పరీక్ష పత్రాల వాల్యూయేషన్‌ను నిర్వహించారు. పరీక్ష ఫలితాలను శనివారం ఉన్నత విద్యాశాఖ ప్రకటించింది. అందులో ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి 8,477 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. వారిలో బాలురు 4,813 మంది ఉండగా, బాలికలు 3,664 మంది ఉన్నారు. పరీక్ష రాసిన వారిలో 4,832 మంది ఉత్తీర్ణులయ్యారు. వారిలో 2,579 మంది బాలురు, 2,253 మంది బాలికలు ఉన్నారు. ఉత్తీర్ణత 57 శాతంగా ఉంది. అందులో బాలురు ఉత్తీర్ణత శాతం 53.58 ఉండగా, బాలికల ఉత్తీర్ణత శాతం 61.49గా ఉంది. అదేవిధంగా కృష్ణాజిల్లాకు సంబంధించి 5,880 మంది హాజరవ్వగా అందులో 3,626 మంది బాలురు, 2,254 మంది బాలికలు ఉన్నారు. ఉత్తీర్ణులైన వారు 2,385 మంది ఉండగా అందులో బాలురు 1,346 మంది, బాలికలు 1,039 మంది ఉన్నారు. ఉత్తీర్ణత శాతం 40.56గా ఉంది. అందులో 37.12 శాతం బాలురు, 46.10 శాతం బాలికలు ఉత్తీర్ణులైనట్లు అధికారులు ప్రకటించారు.

రీకౌంటింగ్‌కు 29 వరకూ గడువు..

ఈ నెల 29వ తేదీ లోపు విద్యార్థులు రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కొక్క సబ్జెక్ట్‌కు రూ.500 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని విద్యాశాఖ ప్రకటించింది. అదే విధంగా విద్యార్థులు ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు ఇబ్బందులు లేకుండా నాలుగు రోజుల్లో విద్యార్థుల మార్కుల జాబితాలను వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. అలాగే త్వరలోనే విద్యార్థులు ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్లను సంబంధిత పాఠశాలలకు పంపించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

అలరించిన సంగీతోత్సవాలు



శివరామకృష్ణక్షేత్రంలో చెంగల్వల రంజని గానం

విజయవాడ కల్చరల్: సంగీత సద్గురువులు సుసర్ల దక్షిణామూర్తి, పారుపల్లి రామకృష్ణయ్య పంతులు ఆరాధన సంగీతోత్సవాల సందర్భంగా దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో నిర్వహిస్తున్న సంగీత కార్యక్రమాలు భావరస గంగా ప్రవాహంలా సాగుతున్నాయి. చెంగల్వల రంజని గాత్రంతో శుక్రవారం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రాగంపూడి అమూల్య, హేమాద్రి చంద్రకాంత్, బీవీ దుర్గాభవాని, ద్రోణేంద్రఫణికుమార్, ఆకాశవాణి నిలయ విద్వాంసురాలు బీవీ దుర్గాభవాని వాగ్గేయకారుల కీర్తనలను ఆలపించారు. కార్యక్రమంలో వాయిద్య సంగీత కళాకారులు సద్గురు చరణ్, పెరవలి నంద కుమార్, గజ్జెల సతీష్‌బాబు, జగన్మోహిని పాల్గొన్నారు. నిర్వాహకుడు మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ 25వ తేదీ ఆదివారం ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు సంగీత ఉత్సవాలు జరుగుతాయని ఉదయం పంచరత్న కీర్తనల గోష్ఠి గానం ఉంటుందని తెలిపారు.

1 నుంచి కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ

కృష్ణలంక(విజయవాడతూర్పు): గవర్నర్‌పేటలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో జూలై 1వ తేదీ నుంచి కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఎం.బి.విజ్ఞాన కేంద్రం శిక్షణ విభాగం కన్వీనర్ యు.వి.రామరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్యాలీ ఇన్ అడ్వాన్స్, ట్యాలీ ఇన్ జీఎస్టీ, ఎంఎస్ ఆఫీస్, అడ్వాన్స్‌డ్ ఎక్సెల్, పవర్ బీఐ, ఇంటర్‌నెట్ కాన్సెప్ట్స్, సీ లాంగ్వేజ్, పైథాన్ కోర్సుల్లో కొత్త బ్యాచ్‌లకు శిక్షణ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోపు 0866 2578044లో సంప్రదించాలని సూచించారు.

అమ్మవారికి కుంకుమ పూజ

పెనమలూరు: యనమలకుదురులో శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ పార్వతీదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమ పూజ చేశారు. మహిళా భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీరామలింగేశ్వరస్వామివారికి ప్రత్యేకాభిషేకం చేశారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com



ఫుల్లుగా తిన్నారా... ఆందోళన వద్దు

కొంద రికి జిహ్వాచాపల్యం ఎక్కువ. ఏవైనా విందులు, వినోదాలు ఉంటే చాలు ఫుల్లుగా లాగించేస్తుంటారు. అయితే అలా అప్పుడప్పుడు అతిగా తినడం వల్ల శరీరంపై ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు కానీ, తరచు అతిగా తింటూ ఉంటే మాత్రం, అది మీరు బరువు పెరగటానికి, కొలెస్ట్రాల్ పెరగటానికి దారితీస్తుంది, ఫలితంగా జీర్ణక్రియ సమస్యలు మొదలుకొని రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోవడం, గుండె సంబంధ సమస్యలతో బాధపడవలసి వస్తుంది. అయితే మీరు ఎప్పుడైనా ఎక్కువగా తినేసి కడుపులో అసౌకర్యంగా భావించినపుడు ఈ చిట్కాలు పాటించండి చాలు... తక్షణ ఉపశమనం లభిస్తుంది.







అమ్మమ్మల కాలం నుంచి నేటి వరకు అన్ని రకాల కడుపు సమస్యలకు ఏకైక పరిష్కారం ఏదైనా ఉంటే, అది వాము అని చెప్పవచ్చు. వాము నమలడం వల్ల కడుపులో అసౌకర్యం లేదా నొప్పి, గ్యాస్, వాంతులు, అజీర్ణం , ఆమ్లత్వం వంటి ఇతర సమస్యలను పరిష్కరించవచ్చు. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది అలాగే మంచి విరేచన కారి కావడం వల్ల అజీర్ణంతో ఇబ్బంది పడుతున్నవారు.. కొద్దిగా వాము, నల్ల ఉప్పు, అల్లం కలిపి చూర్ణం చేసి, భోజనం తర్వాత చప్పరించి గోరువెచ్చటి నీళ్లు తాగితే సరి!

పుదీనా టీ

జీర్ణ సంబంధ సమస్యలను దూరం చేయడంలో పుదీనా టీ బాగా సహాయపడుతుంది. మిరియాలు, పుదీనా కలగలిసిన టీ మీ జీర్ణవ్యవస్థకు చాలా మేలు చేస్తుంది. ఇది కడుపు కండరాలను సడలించే అనేక యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను అందిస్తుంది. అంతేకాకుండా అతిగా తినడం వల్ల కలిగే మలబద్ధకం, విరేచనాలు ఇతర కడుపు సంబంధిత సమస్యలను నయం చేస్తుంది.

పెరుగు తినండి

మీరు కడుపులో పట్టనంతగా నిండుగా తిన్నప్పటికీ, ఆపైన కొంచెం పెరుగు తినడం ద్వారా మేలు కలుగుతుంది. పెరుగు అనేది ప్రోబయోటిక్స్ కు మూలం కాబట్టి, ఎప్పుడైనా ఆహారం పెద్ద మొత్తంలో తిన్న తర్వాత పెరుగు తప్పకుండా తీసుకోండి. ఇది కడుపు ఉబ్బరం సహా ఇతర కడుపు బాధలను తగ్గించగలదు. తాజా సాదా పెరుగు ఎంచుకోండి.

చల్లని పాలు తాగాలి

చల్లటి పాలు తాగడం అసిడిటీని ఎదుర్కోవడానికి సులభమైన ఇంటి నివారణలలో ఒకటి. పాలలోని కాల్షియం, కడుపులోని హైడ్రోక్లోరిక్ ఆమ్లాల అదనపు స్రావాన్ని నియంత్రిస్తుంది, తద్వారా కడుపులోని ఆమ్లాలను శోషిస్తుంది. చల్లని పాలు అసిడిటీకి సరైన విరుగుడు, ఇది కడుపులో మంట నుండి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది.

తిన్న వెంటనే నిద్ర వద్దు

బాగా తిన్న తర్వాత నేరుగా వెళ్లి హాయిగా నిద్రపోతారు కొందరు. అయితే ఇది అసలు మంచిది కాదు. దీని వల్ల యాసిడ్ రిఫ్లక్స్ జరిగి, జీర్ణక్రియ ఆటంకాలకు కారణమవుతుంది. దాంతోబాటు మనం తిన్న ఆహారం మూలంగా వచ్చి చేరే కేలరీలు కరిగే అవకాశం ఉండక బరువు పెరుగటానికి దారితీస్తుంది.

అరకిలోమీటరైనా నడవండి

నడక మీ జీర్ణక్రియను ఉత్తేజపరిచేందుకు, మీ రక్తంలో చక్కెర స్థాయిలను సమం చేయడానికి సహాయపడుతుంది. కాబట్టి కడుపు నిండా భోజనం చేసిన తర్వాత మంచం మీద పడుకునే బదులు, కాస్త నడవండి, తేలికగా అనిపిస్తుంది. కేవలం 15 నిమిషాలు చిన్న నడకకు వెళ్లి వచ్చినా చాలు మంచి అనుభూతి చెందుతారు. అయితే పరుగు, జాగింగ్ లేదా వ్యాయామాలు వద్దు. తక్కువలో తక్కువగా రెండు వందలనుంచి ఐదువందల అడుగుల దూరం నడిస్తే చాలు. .

కాబట్టి, అతిగా తిన్నప్పుడు మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడానికి పై చిట్కాలను ప్రయత్నించండి.

పచ్చిగా తినకండి

మనకు ఆహార పదార్థాలలో కొన్ని వండకుండా నేరుగా తినేయవచ్చు, మరికొన్నింటిని తప్పకుండా వండుకొనే తినాలి. మనలో చాలా మంది కొన్ని కూరగాయలను పచ్చిగా తినడమే ఆరోగ్యకరం అని నమ్ముతారు. అయితే అన్ని సందర్భాలలో.. అన్ని కూరగాయల విషయంలో అది మంచిది కాదంటున్నారు నిపుణులు. అలా పచ్చిగా తినకూడని కూరగాయలేమిటో తెలుసుకుందాం.

కొన్ని కూరగాయలలో సహజమైన విషపూరిత సమ్మేళనాలు, జీర్ణం కావడానికి కష్టతరమైన చక్కెరలు ఉంటాయి. ఇవి ఫుడ్ పాయిజన్, జీర్ణ సమస్యలు కలిగించడంతో పాటు గ్యాస్ట్రోనామికల్ వ్యాధులకు దారితీయవచ్చు. అంతేకాదు, కూరగాయలను పండించటానికి ఎరువులు, పురుగుమందులు ఎక్కువగా వాడుతున్నారు. మనం వాటిని ఎంత శుభ్రం చేసినా, వాటి లోపలి భాగంలో ఉండే హానికర సమ్మేళనాలు, బ్యాక్టీరియా వంటివి అలాగే ఉంటాయి. బాగా ఉడికించినపుడు మాత్రమే అవి క్రిమిసంహారం అవుతాయి, అప్పుడే అవి తినడానికి అనువైనవిగా ఉంటాయి.

అయితే పచ్చిగా అస్సలు తినకూడని ఆహార పదార్థాలు ఏమిటో కొన్నింటిని ఇక్కడ తెలుసుకుందాం.



చిలగడదుంప/గెణుసు గడ్డ/రత్నపురి గడ్డ



వీటిని నేరుగా తిన్నా, రుచిగానే ఉంటుంది. అయితే ఇలా తినడం జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. వీటిలో ఉండే పిండి పదార్థం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్‌సమస్యలు ఏర్పడతాయి. ఇలాంటి సమస్యలను నివారించడానికి వీటిని కాల్చడం లేదా ఉడికించడం మంచిది.



బీన్స్

పచ్చిగా తినకూడని మరో వెజిటెబుల్ బీన్స్. కొన్ని రకాల బీన్స్ పచ్చిగా తింటే ప్రమాదకరం కూడా. బీన్స్‌లోని కొన్ని రకాలు హానికరమైన అమైనో ఆమ్లాలను కలిగి ఉంటాయి. అందువల్ల వాటిలోని హానికరమైన టాక్సిన్‌ను తొలగించడానికి ముందు బీన్స్‌ను క్లీనర్ నీటిలో నానబెట్టండి. ఆపైన వండుకొని తినాలి.



రెడ్ కిడ్నీ బీన్స్

ఉడికించని లేదా సరిగ్గా ఉడకని కిడ్నీ బీన్స్ (రాజ్మా)లో పెద్ద మొత్తంలో టాక్సిన్, గ్లైకో ప్రొటీన్ లెక్టిన్ ఉంటుంది. వీటిని తిన్న కొన్ని గంటల్లోనే వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలకు దారితీస్తుంది. లక్షణాల తీవ్రత కూడా మీరు తిన్నపరిమాణంపై ఉంటుంది. ఎక్కువగా తినేస్తే ఎక్కువ మొత్తంలో టాక్సిన్స్ మీ శరీరంలోకి చేరతాయి. కాబట్టి కిడ్నీబీన్స్‌ని ఎప్పుడయినా ఉడకబెట్టి తినాలి.



ఆకు కూరలు

ఆకుకూరల్లో కొన్నింటిని పచ్చిగా తిన కూడదు. క్యాబేజీ కుటుంబానికి చెందిన కాలీ ఫ్లవర్, బ్రస్సెల్స్, బ్రోకలీ, అలాగే మొలకలను పచ్చిగా తినడం వల్ల అనేక గ్యాస్ట్రోనమికల్ సమస్యలు వస్తాయి.



పుట్టగొడుగులు

పుట్టగొడుగులను పచ్చిగా తినవచ్చు, అయితే ఎక్కువ పోషకాలను పొందడానికి ఉడికించిన వాటిని తీసుకోవడం మంచిది. కాల్చిన, వేయించిన లేదా ఉడికించిన పుట్టగొడుగుల్లో ఎక్కువ పొటాషియం ఉంటుంది. అంతే కాకుండా వాటి రుచి కూడా పెరుగుతుంది. కాబట్టి వండుకొని తినండి.

శాకాహారాలు కాకుండా ఏ రకమైన మాంసాహారాన్ని అయినా పచ్చిగా తినడం చాలా ప్రమాదకరం. పచ్చి మాంసంపై రకరకాల హానికర బ్యాక్టీరియాలు ఆవాసం ఏర్పర్చుకుంటాయి. కాబట్టి మాంసాన్ని బాగా ఉడికించుకొని తినాలి. అలాగే కోడిగుడ్లను కూడా పచ్చిగా తినడం హానికరమే!



బరువును జ్యూస్ చేసేయండి

బరువు తగ్గడానికి కొందరు రకరకాల ప్రయత్నాలు చేసి విసిగి పోతుంటారు. అయితే కొన్ని రకాల జ్యూస్‌లు తాగడం వల్ల కూడా సులువుగా బరువు తగ్గవచ్చు. అవేమిటో, ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం...

గోధుమ గడ్డి జ్యూస్ ను పొద్దున్నే కాఫీ టీ బదులుగా తాగటం వల్ల తొందరగా సన్నబడతారు. దీనికి కావాల్సిన గోధుమగడ్డిని ఇంట్లోనే ఈజీగా పెంచుకోవచ్చు. ఇందులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైటో న్యూట్రియెంట్లు,అమైనోయాసిడ్లు, విటమిన్‌లు ఎ, సి, ఇ, కె, బి కాంప్లెక్స్, క్లోరోఫిల్, ప్రొటీన్లు వంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. గోధుమగడ్డి జ్యూస్‌ను తరచూ తీసుకోవడం వల్ల, శరీరంలోని విషపదార్థాలు బయటకు వెళ్లిపోయి, ఈజీగా అధిక బరువు తగ్గిస్తుంది

➡ బీట్రూట్, క్యారెట్ జ్యూస్

రోజు ఉదయాన్నే టిఫిన్ సమయంలో ఒక బీట్రూట్, రెండు క్యారెట్లు కలిపి జ్యూస్‌లా తయారు చేసుకోవాలి. ఇందులోని విటమిన్ ఏ, సి, ఫైబర్ పుష్కలంగా లభించి,అధిక బరువును తొందరగా తగ్గించడానికి ఉపయోగపడతాయి.

➡ కరివేపాకు జ్యూస్

దీనికోసం గుప్పెడు కరివేపాకు తీసుకొని, గ్లాసు నీళ్లలో వేసి మరిగించుకోవాలి. ఇందులో స్పూన్ తేనె, స్పూన్ నిమ్మరసం కలిపి తాగడం వల్ల తొందరగా అధిక బరువును తగ్గించుకోవచ్చు. కరివేపాకులో ఫోలిక్ యాసిడ్, ఐరన్ లభిస్తాయి. ఇందులోని లిపిడ్లు, అమైనో ఆమ్లాలు పొట్ట కొవ్వును తగ్గించడంలో బాగా సహాయపడతాయి.

➡ బొప్పాయి జ్యూస్...

టిఫిన్‌కి బదులుగా బొప్పాయి జ్యూస్ తీసుకోవడం వల్ల ఇందులోని ఫైబర్ పొట్టలోని కొవ్వును కరిగించడంలో సహాయ పడుతుంది. అంతే కాక ఇందులోని విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.

➡ పుచ్చకాయ జ్యూస్...

పుచ్చకాయ జ్యూస్‌ని తరచూ తీసుకోవడం మంచిది. ఎందుకంటే ఇందులో నీటిశాతం ఎక్కువగా ఉండటం వల్ల తొందరగా పొట్ట నిండిన భావన కలుగుతుంది. దీనితో తినాలనే కోరిక తగ్గి, తొందరగా బరువు తగ్గవచ్చు.

➡ నిమ్మ జూస్

నిమ్మరసం తేనె కలిపి తాగుతూ వుంటే తొందరగా పొట్ట నిండిన భావన కలిగిస్తుంది. దీనితో తినాలనే కోరిక తగ్గి, తొందరగా బరువు తగ్గవచ్చు.

సినిమా

ఇప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో 'యాస'ల ట్రెండ్ నడుస్తోంది. పాత్రలకు తగ్గట్టు స్టార్స్ ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ప్రాంతాల యాసలు పలకడానికి 'యస్' చెబుతున్నారు. ఏ యాసకి ఆ యాస ఆడియన్స్‌ని థియేటర్స్‌కి రప్పించడానికి ఉపయోగపడుతోంది. అందుకే 'యాసలందు అన్ని యాసలూ లెస్స' అని చెప్పాలి. ప్రస్తుతం 'పుష్ప 2, హరోం హర'తో పాటు విశ్వక్ సేన్ చిత్రం, అనన్య నాగళ్ల మూవీ వంటి పలు సినిమాలు ఆయా ప్రాంత యాసల నేపథ్యంలో రూపొందుతున్నాయి.. వాటిపై ఓ లుక్కేద్దాం.



● అల్లు అర్జున్

యాసలందు అన్ని యాసలూ లెస్స



● విశ్వక్ సేన్



● సుధీర్‌బాబు

పుష్పగాడి రూలు

'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా.. ఫైరు'... 'తగ్గేదే లే' అంటూ 'పుష్ప' తొలి భాగం 'పుష్ప: ది రైజ్'లో హీరో అల్లు అర్జున్ చెప్పిన డైలాగ్ ఎంత పాపులర్ అయిందో చెప్పక్కర్లేదు. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో హిట్ అయింది. ఈ చిత్రంలో హీరో, హీరోయిన్ సహా దాదాపు అన్ని పాత్రలు రాయలసీమలోని చిత్తూరు యాసలో మాట్లాడతాయి. ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'పుష్ప 2: ది రూల్' కూడా చిత్తూరు యాసలో రూపొందుతోంది. అల్లు అర్జున్, రష్మికా మందన్న జంటగా సుకుమార్ దర్శకత్వంలో నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఇక 'అడవిలో జంతువులు రెండడుగులు ఎనక్కి ఏసినాయంటే పులి వచ్చుండాదని అర్థం.. అదే పులి రెండడుగులు ఎనక్కి ఏసినాదంటే పుష్ప వచ్చుండాడని అర్థం', 'పుష్పగాడి రూలు' వంటి డైలాగులు 'పుష్ప 2: ది రూల్' గ్లింప్స్‌లో ఉన్నాయి.



● అనన్య నాగళ్ల



● అక్షా ఖాన్

ఇంగ సెప్పేదేం లేదు.. సేసేదే

సుధీర్‌బాబు హీరోగా తెరకెక్కుతోన్న చిత్రం 'హరోం హర'. జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో సుమంత్ జి. నాయుడు నిర్మిస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో జరిగిన 1989 నాటి కథతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమా టీజర్‌లో 'సుబ్రహ్మణ్యం అన్న.. జనాలు నీ కోసం సూస్తా ఉండారు.. అట్లా కదలకుండా ఉంటే ఎట్లా.. ఏందోకటి సెప్పు', 'ఇంగ సెప్పేదేం లేదు.. సేసేదే' వంటి చిత్తూరు యాస డైలాగులు వినిపించాయి. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా డిసెంబర్ 22న విడుదల కానుంది

బ్లాక్.. వైట్ ఉండదు..

'సామాజిక నిబంధనలను ధిక్కరించే ప్రపంచంలో బ్లాక్ ఉండదు, వైట్ ఉండదు, గ్రే మాత్రమే ఉంటుంది' అంటూ 'వీఎస్ 11' (వర్కింగ్ టైటిల్) చిత్రం వీడియో రిలీజ్ అయింది. విశ్వక్ సేన్ హీరోగా కృష్ణ చైతన్య దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోని చీకటి సామ్రాజ్యం నేపథ్యంలో పీరియాడిక్ చిత్రంగా ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో విశ్వక్ సేన్ గోదావరి యాసలో మాట్లాడతారు.

శ్రీకాకుళం యాసతో...

అనన్య నాగళ్ల, రవి మహాదాస్యం జంటగా 'వెన్నెల' కిశోర్ కీలక పాత్రలో రాజా రామ్మోహన్ చల్లా దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. బేబీ లాస్య రెడ్డి సమర్పణలో వెన్నపూస రమణారెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రం కథాంశం శ్రీకాకుళం యాస నేపథ్యంలో సాగుతుంది.

నెల్లూరి నెరజాణ

డైరెక్టర్ నాగ్ అశ్విన్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసిన చిగురుపాటి సుబ్రమణ్యం స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'నెల్లూరి నెరజాణ'. ఎంఎస్ చంద్ర, హరి హీరోలుగా, అక్షా ఖాన్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రం పక్కా నెల్లూరు యాసలో రూపొంది నట్లు చిగురుపాటి సుబ్రమణ్యం తెలిపారు. **ఇవే కాదు.. మరికొన్ని చిత్రాల్లో కూడా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ యాస వినిపించనుంది.**

ఇది మరచిపోలేని అనుభూతి - రామ్‌చరణ్



● రామ్‌చరణ్, ఉపాసన

''ఫస్ట్ టైమ్ పాపను ఎత్తుకున్నప్పుడు ఏ తండ్రికైనా ఎంత ఆనందంగా ఉంటుందో నాకూ అలానే అనిపించింది. ఇది మరచిపోలేని అనుభూతి. ఉపాసన, పాప క్షేమంగా ఉన్నారు'' అని రామ్‌చరణ్ అన్నారు. రామ్‌చరణ్ భార్య ఉపాసన హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో ఈ నెల 20న ఒక పాపకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. శుక్రవారం ఉపాసన డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఉపాసన, పాపతో కలిసి రామ్‌చరణ్ మీడియా ముందుకు వచ్చారు. పాప ఎవరి పోలిక అని విలేకరులు అడగ్గా.. 'కచ్చితంగా నాన్నలాగా ఉంటుంది' అన్నారు రామ్‌చరణ్. తాను, ఉపాసన పాప కోసం మంచి పేరును ఎంచుకున్నామనీ, సంప్రదాయం ప్రకారం 21వ రోజున పేరు ప్రకటిస్తామనీ చరణ్ అన్నారు.

క్వాలిటీ ఫిల్మ్‌లా అనిపిస్తోంది - మారుతి



● చైతన్యా రావ్, మారుతి

చైతన్యా రావ్, లావణ్య జంటగా చెందు ముద్దు దర్శకత్వంలో యష్ రంగినేని నిర్మించిన చిత్రం 'అన్నపూర్ణ ఫోటో స్టూడియో'. ఈ సినిమా జూలై 21న రిలీజ్ కానున్న సందర్భంగా శుక్రవారం టీజర్‌ను రిలీజ్ చేసిన దర్శకుడు మారుతి మాట్లాడుతూ– ''1980, 1990 బ్యాక్‌డ్రాప్‌లో ఆ నేటివిటీ ఎక్కడా మిస్ కాకుండా ఈ సినిమాను తెరకెక్కించారు. టీజర్ చూస్తుంటే క్వాలిటీ ఫిల్మ్‌లా అనిపిస్తోంది'' అన్నారు. ''ఇప్పుడొస్తున్న చిత్రాలతో పోలిస్తే మా చిత్రం భిన్నంగా ఉంటుంది'' అన్నారు చెందు ముద్దు.



● మీనాక్షీ చౌదరి

మహేశ్‌కు జోడీగా...?

'**గుం**టూరు కారం' సినిమాలో హీరోయిన్ మీనాక్షీ చౌదరి నటించనున్నారనే టాక్ ఫిల్మ్‌నగర్‌లో వినిపిస్తోంది. హీరో మహేశ్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'గుంటూరు కారం'. కథ రీత్యా ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్స్‌కు చాన్స్ ఉంది. పూజా హెగ్డే, శ్రీలీలను ఎంపిక చేశారు. అయితే డేట్స్ సర్దుబాటు చేయలేక ఈ సినిమా నుంచి తప్పుకున్నారు పూజా హెగ్డే. దీంతో పూజా ప్లేస్‌లోకి మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే పనిలో పడింది టీమ్. ఈ నేపథ్యంలో తాజాగా మీనాక్షీ చౌదరి పేరు వినిపిస్తోంది. రవితేజ 'ఖిలాడి', అడివి శేష్ 'హిట్ 2' వంటి సినిమాలతో మీనాక్షీ చౌదరి తెలుగు ప్రేక్షకులకు సుపరిచితురాలే. ప్రస్తుతం విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న ఓ చిత్రంలో ఈ బ్యూటీ నటిస్తున్నారు. మరి.. 'గుంటూరు కారం'లో మహేశ్‌కు జోడీగా నటించే బంపర్ ఆఫర్‌ని మీనాక్షీ కొట్టేస్తారా? చూడాలి.

పిల్లి బొమ్మ వస్తుంది!

'నెక్స్ట్ టెన్ డేస్‌లో చాలా పెద్ద డీల్ ఉంది. దుబాయ్ నుంచి ముంబైకి ఒక పిల్లి బొమ్మ వస్తుంది. దాన్ని చాలా సేఫ్‌గా మన దగ్గరకు చేర్చాలి' అనే డైలాగ్‌తో 'నారాయణ అండ్ కో' సినిమా ట్రైలర్ విడుదలైంది. సుధాకర్ కోమాకుల హీరోగా చిన్నా పాపిశెట్టి దర్శకత్వం వహించిన చిత్రం 'నారాయణ అండ్ కో'. పాపిశెట్టి ఫిల్మ్ ప్రొడక్షన్స్, సుఖ మీడియా బ్యానర్‌లపై పాపిశెట్టి బ్రదర్స్‌తో కలిసి సుధాకర్ కోమాకుల నిర్మించిన ఈ సినిమా ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను హీరో విశ్వక్ సేన్ రిలీజ్ చేశారు ''చక్కని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'నారాయణ అండ్ కో' రూపొందింది'' అని చిత్రయూనిట్ పేర్కొంది.



● సుధాకర్

కాస్త ముందుగానే..



● రామ్

రామ్ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో శ్రీ లీల నాయిక. జీ స్టూడియోస్, పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని అక్టోబరు 20న రిలీజ్ చేయాలనుకున్నారు. తాజాగా సెప్టెంబరు 15న రిలీజ్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలా అనుకున్న టైమ్‌కంటే ముందుగానే ఈ సినిమా థియేటర్స్‌లోకి రానుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది.

రైతుల నేపథ్యంలో...



● మోహనకృష్ణ, సుమన్

మోహన కృష్ణ, సౌజన్య, హారిణి రెడ్డి హీరో హీరోయిన్లుగా, ఓ ప్రధాన పాత్రలో సుమన్ నటించిన చిత్రం 'మోహన్‌కృష్ణ గ్యాంగ్ లీడర్'. శ్రీ లక్ష్మణ్ దర్శకత్వంలో సింగూలూరి మోహన్‌రావు నిర్మించిన ఈ చిత్రం జూలై 7న రిలీజ్ కానుంది. ఈ చిత్రం విలేకర్ల సమావేశంలో సుమన్ మాట్లాడుతూ– ''రైతులను ఇబ్బంది పెడుతున్న ఓ బర్నింగ్ ఇష్యూపై నా పాత్ర ఉంటుంది'' అన్నారు. ''రైతులు, స్నేహం, రాజకీయం.. అంశాల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుంది'' అన్నారు మోహన కృష్ణ. ''రైతు గురించి మంచి కాన్సెప్ట్‌తో ఈ సినిమా తీశాం'' అన్నారు శ్రీ లక్ష్మణ్.

త్వరలో ఎస్కేప్



● శ్రుతీ పులారి

ఒకే ఒక్క పాత్రతో బాణాల క్రియేటీవ్ వర్క్స్ బ్యానర్ పై శ్రీధర్ బాణాల దర్శకత్వం వహించిన చిత్రం 'ఎస్కేప్'. శ్రుతీ పులారి హీరోయిన్‌గా నటించారు. ''ఈ చిత్రానికి ఉత్తమ కథ, నటి, చిత్రం, సంగీతదర్శకుడు, దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, గాయని, కాస్ట్యూమ్ డిజైనర్.. ఇలా దాదాపు 30 జాతీయ, అంతర్జాతీయ అవార్డులు దక్కాయి'' అని చిత్ర యూనిట్ పేర్కొంది. ''హీరోయిన్‌గా తొలి చిత్రంలోనే సింగిల్ క్యారెక్టర్ చేయడం హ్యాపీ'' అన్నారు శ్రుతి. ''త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తాం'' అన్నారు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతం కుమార్ పీఏ.

శత్రువులెవరో...

ఓ ఫొటోగ్రాఫర్ తన జీవితంలో శత్రువులెవరో, మిత్రులెవరో తెలియని సందిగ్ధంలో ఉంటాడు. అప్పుడు అతనేం చేశాడు? అనేది 'సర్కిల్' చిత్రం ప్రధాన ఇతివృత్తం. సాయి రోనక్, బాబా భాస్కర్ ప్రధాన పాత్రల్లో అర్షిణ్ మెహతా, రిచా పనై, నైనా, పార్థవ సత్య కీలక పాత్రలు చేశారు. ఫొటోగ్రాఫర్‌గా సాయి రోనక్ చేశారు. నీలకంఠ దర్శకత్వంలో ఎమ్వీ శరత్ చంద్ర, టి. సుమలత, అన్విత్ రెడ్డి, వేణుబాబు అడ్డగడ నిర్మించిన ఈ చిత్రం జూలై 7 రిలీజ్ కానుంది.



● రిచా, సాయి రోనక్